
వేదములు

# వేద భూమి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

# వేదభూమి.

(అను విమర్శ గ్రంథము.)

గ్రంథప్రకాశకుడు

కనుపర్తి. మార్కండేయశర్మ.

# వేదభూమి—ఉపోద్ఘాతము.

శ్లో. నమశ్శివాయ వేద్యాయ జగజ్జన్మాదికారిణే।
వేదగీతాయ నిత్యాయ సచ్చిదానందరూపిణే॥

చోదన. [illegible]

శ్రీమత్పరమేశ్వరుప్రచోదితుండైతే మానవు డన్నికర్మలయందును ప్రవేశింప శక్తుండగుచున్నాడు. ఆమహాత్ముని కటాక్షవీక్షణము కొఱతవడెనేని స్వల్పకార్యములుసైతము నుడుగఁబడును. ఈశ్వరుని దేశము నుల్లంఘించి పూరియైన కదలగలదా?

మం. భీషాస్మాద్వాతః పవతే। భీషోదేతి సూర్యః॥ తై. ఉపనిషత్తు.

తా. ఆమహాత్మునకు వెఱచియేకదా వాయువు వీచుచున్నది ఆమహానుభావునకు భయపడిగదా సూర్యు డుదయించుచున్నాడు

అని వేదములుసైతము స్తోత్రము గావించుచున్నవి. ఇంతియె గాక పరమేశ్వరు డంతర్యామియై సర్వమానవకోటియొక్క బుద్ధులను తత్తత్కార్యములందు వారివారి పురాకృతకర్మఫలానుగుణ్యముగా ప్రచోదించి ప్రవేశపెట్టుచున్నాడు. పరమేశ్వరునియం దారోపింపఁబడి నట్టి యీఅంతర్యామిత్వమునే మనము త్రిసంధ్యలయందును గాయత్రీమంత్రముగా పఠించుచున్నాముగదా.

మం. భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్॥

తా. మాబుద్ధులను యేతేజస్స్వరూపము ప్రబోధించి నడిపించగలిగియున్నదో యట్టి దివ్యతేజము నిదే ధ్యానించుచున్నాము. అని గాయత్రీమంత్రార్థము.

కావున మానవుఁడుచేయు స్వల్పకార్యములు సైతము భగవదిచ్ఛాధీనములు. సమస్తకర్మలునేమి. తత్ఫలితములేమి. పరమేశ్వరసంకల్పాధీనములు గావుననే నాబోటిస్వల్పుఁడైనవాని కిట్టి గ్రంథనిర్మాణమునం దీశ్వరేచ్ఛచేతగాబోలు కొంతకొంత కుతూహలముదయించి

నది కాని మానవుని మనోరథములకు ఫలించుతరుణ మెప్పు డేతెంచును? నారువోయువాడే నీరుబోయుక విడుచునా యని వేచియుంటిని.

అంతరము.

ఆంగ్లేయవిద్యాసక్తులు ప్రసరించినకాలదియు, పాశ్చాత్యవిద్యా వ్యామోహము విద్యావంతుల శరీరములు శీర్ణించినకాలదియు స్వజాతీయతాభిమానము సంపూర్ణముగా నశించిపోవుటయు, తత్కారణముచేత మనపూర్వులంతయు వెర్రివారనియు, నాగరికతావాసనయే యెఱుంగని మొరకులనియు, ప్రకటించునట్టి యొకానొక శోచనీయమగు దురభిప్రాయము సర్వత్ర వ్యాపించుట జూచిజూచి చిన్ననాటనుండియు నా మానసమునందు కొంత వేధింపసాగెను. కాని సనాతనార్యవిజ్ఞానగౌరవములు చక్కగా ప్రకటించి ప్రజలయందు సురసుర యంటుకొనివచ్చు నీవ్యామోహాగ్నిని చల్లార్చి మూలచ్ఛేదము గావింపగల గ్రంథము నొకదానిని వ్రాయవలయునని నేను కడుశ్రమపడి కొన్నాళ్లు పొరలాడితిని గాని యానాటికి పరమేశ్వరసంకల్పము నాయుద్యమముపై ననుకూలత జూపినది కాదు. కావున నే నుదరపోషణార్థ మేదో రెండక్షరముల చదువుకొని పరాధీనవృత్తిలోనికి దిగితిని. అట్లగుటంజేసి నానా గ్రంథముల నవలోకించి వైదికార్యోన్నతిని ప్రతిష్ఠింపగల సానుకూలావకాశము లభించలేదు. దానంజేసి నామనోరథము చిరకాలము మొలకయైయుండి పరమేశ్వరకృపాకటాక్షవృష్టికై వేచియుండినది.

ఇట్లుండ నొకానొకనాటి సాయంకాలము మదీయశ్రేయోభిలాషు లగు బ్రహ్మశ్రీ, కనుపర్తి. మార్కండేయశర్మగారి యింటికి కార్యాంతరప్రసక్తిచే నేనేగితిని. సంభాషణవశముగా వారు నాతో ముచ్చటించుకాలమునందు నాకు "కలయు పొత్తములను తా మొసంగెదమనియు, ఆర్యుల ప్రాచీనవాసస్థానమునుగూర్చి వ్యామోహభంజకముగా నొకచిన్నగ్రంథము రచించి ప్రకటింపవలయుననియు" నన్ను ప్రోత్సాహపఱచిరి. నేనందులకుసంతసించి యియ్యకొంటిని. కాని సేవాపరాయణతలో మునిగినట్టి నాకిది యెట్లు ఎంతభారమైనను యెప్పుడెప్పుడు కించిదవకాశముగలిగినను వృథాపుచ్చక క్యానిమారా, యూనివర్సిటీ భాండాగారములకేగి గ్రంథసామగ్రిని కొంతకొంత పరిశీలించుచు మాసమున కొకసంపుటి

చెప్పున వ్రాసి తుదకెట్లో యీగ్రంథమును ముగించితిని. ఈగ్రంథము వ్రాయునప్పుడు పండిత పావగీగారు రచించిన "Aryavartic Home" యను గ్రంథమునుండియు, శ్రీ హరవిలాస గారిచే వ్రాయబడిన "Hindu Superiority" యను గ్రంథమునుండియు చాలవరకు సారాంశములు విపులముగా గ్రహింపబడినవి గాని యితరగ్రంథములుగూడ చాలవరకు శోధించితిని.

## ప్రయోజనము

నేను గ్రంథమారంభించిన కొలదిరోజులకు నాడు ధూమశకటములో నేనేగుచుండగా నొకమిత్రుడు నన్నుజూసి, "ఏమండీ! మీరు పాపము చాల శ్రమపడి కొంపను ప్రవ్వుచున్నారు గాని మీరు వ్రాయు పుస్తక మీరోజులలో చదువుకొనువా రెవరున్నారండీ? నవలా, నాటకాదులన్న సంతసము జదివి యానందింతురు. మీయుద్యమము వృథాయాసమేమోయని నాకు చింతయగుచున్నది" యనెను. దానికై నాకు కడువింతదోచి "అయ్యా! పాశ్చాత్యవ్యామోహము ముగ్గుతో పెట్టి మనల బెంచుటచే నాగ్రంథ మాపరగౌరవావలంబకులకు రుచించక పోవునేమో గాని మనపూర్వుల ప్రశస్తి నెఱుంగుటచే బుట్టునట్టి రమణీయమగు యాత్మగౌరవము చేతను, సనాతన రాజ్యవైభవముల తెలిసికొన్నంతనే పుట్టునట్టి మహత్తరమగు దేశాభిమానము చేతను క్రమక్రమముగా పాఠకులకు ధిషణావైశద్యమును సమకూర్చు సన్మార్గమునకు దారిజూపకుండునా? మనపూర్వులట్లు యాగప్రియులై నప్పుడు మనము సంధ్యావందనమైనను యాచరింపకున్న బాగుండదని పాఠకులు తలంచిరేని వైదికధర్మము తప్పక వృద్ధిజెందగలదు. వేదభూమికి వేదభూమికినివలెనె సార్థకనామధేయము లభించును. భావిపరిస్థితు లభిముఖములు కాకూడదా? మన సుధైర్యపడుట పిరికితనమంటిని. పుస్తకము చదువుకొన్న ప్రతిమానవునకు పరమానందము కలుగును" అని నేను బదులుపల్కితిని. దాని కాతడు నవ్వి వెళ్ళెను. అప్పటినుంచి యీముఖ్యోద్దేశము మానసమునం దిడుకొని గ్రంథము వ్రాయ సమకట్టితిని. పాశ్చాత్యవిద్వాంసుల వాక్యములం దీకాలపువారికి కడుగౌరవముండునని తదభిప్రాయముల నేను విచ్చలవిడిగా నెత్తివ్రాసితిని గాని వేరుగాదు.

తరువాత కొన్నాళ్లకు గౌరవపట్టపరీక్షయం దుత్తీర్ణుండయిన యొక స్నేహితుడు నన్నుజూసి సందర్భానుసారముగ ప్రసంగించుచు దానిట్లు నన్ను మందలించెను.

“మీరు పాశ్చాత్యవిద్వాంసుల ముఖప్రీతిమాటలకు మోసపోయి యేమేమో వ్రాయసాగితిరి. వారివ్రాతలు మనల నానందింపచేయుటకు వ్రాయబడినవిగాని వేరుగాదు. ఇంతదూరమువచ్చి కష్టపడి చదువుకొన్నప్పుడు కొంచెమయినను స్తుతిరూపకముగా వారియభిప్రాయముల నిర్దేశింపకున్న బాగుండదనియు, జనులు తమకు చక్కగా చదువు వొంటబట్టలేదనుకొందురేమో యనియు జంకుచే మనల పొగడసాగిరేగాని వేరుగాదు.” అని పల్కిరి.

ఈమందలింపులకు నాకే మిక్కిలివిచారముపుట్టినది. ఔరా! మన దేశమున కిట్టి దురవస్థవచ్చినదా? యని లోలోన గుందుచు ధైర్యము దెచ్చుకొని నే నిట్లంటిని. అయ్యా! పాశ్చాత్యవిద్యావిధానము మన యాత్మగౌరవమును నిర్మూలించి, పూర్వోన్నతిని మరపించి వేదాదిగ్రంథములను కాళిదాసాదికవులను పదత్రొక్కించి, బైబిలు మిల్టనులపూజించుటకు మనల తయారుచేసినది. మనపూర్వు లంతవారని యింతవారని మనవార లెవ్వరైన మనకుదెలియపరచినప్పు డిదియంతయు యాత్మస్తుతి యని నిరసించితిరి. పరు లెవ్వరైన మన యుత్కర్ష నెఱింగించినచో నది యంతయు ముఖప్రీతివ్రాత లంటిరి. ఇట్లు మనబుద్ధు లెడపెడ త్రొక్కెనేని యిఁకమనకు మోక్ష మెన్నటికినచ్చునో మీరే లెక్క వేసికొనుడు. మీబోటివారు విద్యాయుతులే ఇట్లు విపరీతమతు లైనచో బుస్సబండి జూచి యుస్సురనెడి పామరజాతిగతి యేమిగావలెను? వేదములు పుల్లగా నుండునో తియ్యగానుండునో తెలియనేర్పజాలని యీపట్టపరీక్షలే మనల నీగతికి దెచ్చినవి. ప్రస్తుతవిద్యావిధానములోని లోపముల విషయమై తరువాత చర్చించెదను. కాని మనశాస్త్రగ్రంథములోని యుత్కర్ష మనము గుర్తెఱుంగజాలనప్పుడు పరులెఱింగి తెలియపరచిన తప్పేమిగలదు? నేనొకగాథ చెప్పెదను వినుడు.

కొన్నిసంవత్సరముల క్రిందట నొక తురకడాక్టరుగారు జర్మనీదేశమున కేగినప్పు డొక సుప్రసిద్ధవిద్వాంసునిదర్శించుట కాతడుబోయెను.

ఆ జర్మనీవిద్వాంసుడు తన్నెవరో యిండియానుంచి చూడవచ్చి రని యెఱింగిన వెంటనే సంతసించి లోనికి రావించి యుచితాసన మొసంగి సత్కరించెను. మన తురకడాక్టరుగారు తన్ను ఆజర్మనీవిద్వాంసుడు హిందూదేశరాజ్యాంగపద్ధతివిషయమైగాని లేక ఖిలాఫత్ సమస్యవిష యమైగాని ప్రశ్నించునేమోయని యువ్విళ్లూరుచుండగా యా జర్మనీ విద్వాంసుడు తీవ్రమగు నాతురతతో

జర్మనీవిద్వాంసుడు:—డాక్టరుగారూ! నేనెన్నిమారులు చదివి నను నాకుతనివితీరకున్నదే. మీరు సుమారెన్నిమార్లు యీభగవద్గీతను చదివితిరి? మీతో కొన్నివిషయముల చర్చింపవచ్చునా? యనెను.

తురకసాహెబెక్కడ? భగవద్గీత లెక్కడ? గోకులాష్టమీ పీర్ల పండుగలకుగల బాంధవ్యము. దీని నెఱుంగకయే జర్మనీవిద్వాంసు డడి గినప్రశ్నకు మన డాక్టరుగారికి కుతూహలము చల్లపడినది. తుదకు ధైర్య మవలంబించి

తురకడాక్టరు:—అయ్యా! నేను తురకవాడను. నాకు వేరేధర్మ శాస్త్రములు గలవు. అనెను.

డాక్టరుగారిచ్చిన జవాబుతో జర్మనీవిద్వాంసు డసంతుష్టునిభాతి బల్లజరిచి ప్రత్యుత్తరమునకై తడవుకొనకుండనె చటాలున

జర్మనీవిద్వాంసుడు:— మన మక్కడనే పొరపడుచున్నాము. డాక్టరుగారూ! నేనుమట్టుకు క్రైస్తవుడనుగానా! నాకుమాత్రము వేరే ధర్మశాస్త్రములులేవా? నేనుమాత్ర మేటికి భగవద్గీత జదువవలెను? విజ్ఞానరసప్రకర్షగలగ్రంథము లెవ్వరివైననేమి? హిందూదేశమునందు భగవద్గీత నెఱుంగనిజాతి యొకటికలదని మీమూలముగా తెలుసుకొని కడువగచుచున్నాను, అనెను.

అంతటితో వారిద్దఱు సర్దుకుని తక్కినవిషయముల చర్చించుకొ నిరి. కావున నోమిత్రమా మనముచదువుకొన్న దెంతవిద్యయైనను మన వారల విజ్ఞానోన్నతిని మనకు జూపచాలకున్నది. భగవద్గీతలయందు

సర్వతురుష్కజాతికి పరనోత్కంఠత జనించిగాబోలు దానిని తురకభాష లోనికి తర్జుమా గావించిరి. ఇంక మనగతి యెట్లున్నది.

"భగవద్గీతా కించిదధీతా"

యని చెప్పుకొనుటకైనను యోగ్యత నశించినది. ఇంక

"భగవద్గీతా నైవాధీతా"

యని కన్నీరువెట్టుకొను కాలస్థితి వచ్చినదిగదా. కావున మీబోటి విద్యావంతుల కిట్టివిపరీతప్రవృత్తి జనించుట కాలానుగుణ్యమంటిని. వెంటనే యామిత్రుడు తలయూచి చనెను.

## విద్యావిధానము.

నేటికాలస్థితికి ప్రస్తుతవిద్యావిధు లెట్లు కారణభూతములయ్యెనో నిరూపించెదను. దేశభాషలు, సంస్కృతము సుమారు 1౮ యేండ్లక్రిందటినుండియు ననివార్యపఠనీయశాఖ(Compulsory Subjects Group) నుండి తొలగించబడినవి. ప్రస్తుతవిద్యావిధానమునందు దేశభాషలు మృగ్యములు. పరదేశభాషలు ముఖ్యములు. విద్యార్థులు బి.ఎలు. ఎం.ఏలు ప్యాసైనను గూడ తమదేశభాషనే మరచిపోవుటంజేసి దేశభాషాసంసర్గముచే కలుషితముగాని సంపూర్ణాంగ్లత్వము విద్యార్థులకు సిద్ధించినది. అట్టి విద్యాసిద్ధిని గడించిన విద్యార్థులకు కాలక్రమముగా స్వభాషయందును పిమ్మట స్వజాతీయతయందును గౌరవము మాసిపోయినది. షేక్స్పియరు మిల్టనులే వారికి దగ్గరచుట్టము లగుటంజేసి కాళిదాస తిక్కనాదులు గెంటివేయబడిరి. ఇట్లు జాతీయత నశించినది. 1909 సం॥ నందే దేశభాషాసమాధి తయారుకాబడినది. ఆసమాధిలో వరుసగా

౧. సంస్కృతము చచ్చుబడినది.

౨. తెనుగు బాగా మునిగినది.

౩. అరవ మడుగంటినది.

# ౪. మలయాళము మాయమైనది.
# ౫. కన్నడము మన్నులోబడినది.
# ౬. ఉరియా కురి దగిలినది.

పోనీ! ఇన్నిభాష లంతరించినను విద్యార్థుల ప్రాణములకు తెరిపి జనించలేదు. విద్యావిధానము తేలికబడినదా?

మానవుడు జీవించునట్టి స్వల్పాయుర్దాయములో గట్టి 20 యేండ్లు చదివినంగాని ఇంగ్లీషుచదువు పూర్తికాజాలదు. మనజీవితమునందలి వసంతఋతువంటికాలము కళాశాలలో తీరిపోవుచున్నది. చదువవలసిన సామగ్రి యపారపారావారము

చుక్కలమించిన నానుడితెలుగు టెక్సుటులు (Nondetailed texts)
లెక్కపెట్టనలవిగాకుండ డిటైల్డు టెక్సుటులు (Detailed texts)
కొన్నిపజన్ల డ్రామాలు (Dramas)
కొన్నిగోనుల నవలలు (Novels)
Eighteenth century prose
Twenty Sixth century prose (పుణ్యమా పురుషార్థమా?)

యింకను బండ్లకొలది గ్రంథములు నాల్గేండ్లలో సప్లైకావలెను. దీనిలో విద్యార్థులయాయుర్దాయము కృంగిపోవుచున్నది. చదివిచదివి కండ్లు మసకబారి శరీరము తెల్లబారి రోగగ్రస్తులై, జీవచ్ఛవములై,

మేలిబంగరుచాయ కూలిపోయి,

పాలుగారేడిమోము గోటుపోయి కళాశాలలనుండి బయలువెడలెడి నిస్తేజోవిద్యార్థిప్రతిమల మందము జూచుటలేదా! పరదేశభాషయగు నాంగ్లభాషయందు వ్యవహారపర్యంతపరిచయమున్న (Working Knowledge) చాలదా! దానినికాచి వడగట్టినచో మన యార్యజాతి కేమియుద్ధారకము? యేమి మోక్షప్రదము?

ఇంతగ్రంథబాహుళ్యము పెట్టించి విద్యార్థుల వీచమడచి వారి దేహసారబలమును పీల్చివేయుటయేగాక యేమిఫలమున్నది? ఆంగ్లేయ భాష కొంతకొంతవ్యవహారతకు చాలినంత యలవడినవెంటనే పరభాషాప్రసక్తి వదలి దేశీయ వేదశాస్త్రములు, ధర్మశాస్త్రములు, యార్య విజ్ఞానద్యోతకములు, సనాతనార్యచారిత్రశోధకములు మొదలగు జాతీయవిద్యల జదివి కొంతకొంత యాంగ్లప్రతిభతోపాటుగా నార్యప్రతిభావికాసము రుచిచూపించినచో యింతదుస్థితి సంభవించగలదా? మన విజ్ఞాన మెంతవరకు వ్యాపించినదో యేనాటిదో యేచోటిదో యేపాటిదో తెలుసుకొన్నయెడల నిట్టి స్వదేశవిజ్ఞాననిరసనబుద్ధి మానవులయందుదయించగలదా? మనసంగతియేమిటో మనకు నేర్పక యుగ్గుబాలనుండి పరదేశప్రతిభలనే మనకు నూరిపోసి కోకిలలవలె పెంచుచున్నారు. కావుననే మనల కీస్థితి సిద్ధించినది.

ఇంత గ్రంథబాహుళ్యము లేనిచో సమగ్రముగా తెలివితేటలు లభింపవని విద్యావేత్తలు దురభిప్రాయబడెదరుగాబోలు. చక్కగా చదువుకొన్నచో నొక్కపొత్తముచాలదా. వేలకువేలు గ్రంథములు చదివి M.A. ప్యాసయి నౌకరీలలోజేరి సెలవుచీటీవ్రాయుచు:—

I am too week to attend to office.

యని వ్రాయునప్పుడు మావిద్యావేత్త లేమనగలరో తెలుసుకొనవలసియున్నది. విద్యావేత్తల కీనీరసవిద్యావిధాన మెరుక లేకపోయెనే! లేకపోలేదు. ఎఱిగియెఱింగియేగదా 1909 సం॥లో దేశభాషాసమాధిని గట్టించిరి ఈ 18 యేండ్లలో దేశమునకు కృతార్థత సిద్ధించినది. కావున నింతటనైన మనదేశవిద్యను జాతీయపద్ధతులపై నాధారపరచుటకు కాలమాసన్నమైనవని చెప్పవచ్చును.

## విమర్శక చిత్తవృత్తి.

ఈగ్రంథమునం దచ్చటచ్చట కొన్ని విపరీతసిద్ధాంతముల ఖండింపవలసివచ్చినప్పుడు యత్కించిద్వాక్పారుష్యమేమైన మాచదువరుల

కు స్ఫురించవచ్చును. గాని తాదృశమనః ప్రవృత్తి పరిశోధకులయందనివార్యమగుటంజేసి మాచదువరు లట్టిదానిని మన్నించెదరు గాక. దేనినైనను ఖండించునప్పుడు మానవునిమనస్సునందు కొంతకొంత నిర్దాక్షిణ్య మెట్లుదయించునో యట్లే విపరీతసిద్ధాంతముల ఖండించునప్పుడు గూడ పరిశోధకుల కట్టిచిత్తకాఠిన్యము కలుగును. ఇట్టిచిత్తవృత్తి మాకుమాత్రమే గాదు. విద్వత్పరిషత్తులచే సంగ్రథితమయిన (Cambridge University History of India Vol. I) కేంబ్రిడ్జి హిందూదేశచరిత్రలో నైతము మీశోధకమానసోద్రేకము కనుపించక తప్పదు.

Mr. Kelkar is rash is asserting.
Shameful incorporation of Puranas.

(కేల్కారు మూఢముగా నిర్ణయించెను. పురాణవిషయములు నిర్లజ్జగా సమకూర్చిరి.) కనుక నిట్టిచిత్తవృత్తి మన్నింపదగ్గదని వ్రాసితిని.

— అభిలాషి. —

కావున కాలకర్మవశముచే నిట్టిశోచనీయపరిస్థితు లుదయించినట్టి యీమన దేశమునందున మాతృభాషయందు యిటువంటి గ్రంథములు అనగా సనాతనార్యచారిత్రశోధకములైనట్టియు, వారివిజ్ఞానవైభవద్యోతకములైనట్టియు, వారి వేదవాక్సారబోధకములైనట్టియు గ్రంథముల కావశ్యకత తప్పకయేర్పడినది. ఏనాడు విద్యావిధానములం దిట్టి జాతీయతాప్రక్రియ కవకాశము లభించకపోయెనో యానాడే యిట్టిగ్రంథము లుదయింపవలసివచ్చెను. మేము పైగనుదహరించినరీతిగా ప్రస్తుత మీ "వేదభూమి" గ్రంథము ప్రప్రథమమునం దార్యులెచ్చోటివారో యేనాటివారో యేపాటివారో నిరూపించుటకు గడంగినది. పరమేశ్వరు డిట్లే మాయుద్యమముపై ననుకూలించెనేని

## ౧. వేదసారబోధకమగు "శ్రుతికీర్తి"

## ౨. ఆర్యప్రతిభాశోధకమగు "ఆర్యప్రభ"

యను రెండుగ్రంథములు వ్రాయ సంకల్పించితిమి. ఏమాసమున కామాసము కడుతొందరలో నొక్కొకభాగము నప్పుడప్పుడె వ్రాసియిచ్చుచు నీగ్రంథమును పరిసమాప్తినొందించుటచే కొన్నివిషయములు

లోపించుటగాని ముద్రణాస్ఖాలిత్యములుగానీ యుండవచ్చును. పరమేశ్వరానుగ్రహమువల్లను మాచదువరుల యాదరణమువల్లను ద్వితీయముద్రణమునకు సానుకూలావకాశము లభించెనేని ఆద్వితీయముద్రణమునందు మరింత సంపూర్ణముగను సర్వత్ర ప్రమాణ గ్రంథనిరూపణముల తోడను, స్ఖాలిత్యరహితముగను, మాచదువరుల కందింపగలము. ఈ ప్రథమముద్రణమునందలి లోపములను మన్నింపఁ బ్రార్థించుచున్నాము.

పరమేశ్వరుఁడు మాకాయుర్విద్యాబుద్ధిబలముల నొసంగి మామనోరథముల నీడేర్చుఁగాత.

మేమీయుద్యమమునకు చాలియున్నను చాలకున్నను శ్రీరామచంద్రులవారిపై సేతునిర్మాణకాలమునం దొక చిన్నియుడుతపిల్ల కనుపరిచిన భక్తివంటి యాసక్తితో నీపొత్తము లిఖించితిమి. ఇయ్యదిచాలకున్నచో నిట్టిదే యింకను పెద్దదియైనట్టిగ్రంథజాలమున కిది మార్గదర్శకమై గొప్పగ్రంథముల నిర్మాణమునందు నామిత్రులపురికొల్పి యట్టిగ్రంథముల వెలువరింపఁజాలెనేని నేనుచేసిన శ్రమయంతయు సఫలమయ్యెనని సంతసించెదను. ఈగ్రంథము పాశ్చాత్యవ్యామోహభంజకమై, స్వాత్మవిజ్ఞానవైభవజనకమై, స్వదేశాభిమానోత్పాదకమై, ప్రశస్తిగాంచినచో నాసంకల్పము సిద్ధించునుగాన నూతనగ్రంథనిర్మాణమునకు నన్ను పురికొలుపఁగలదు. ఏలయన,

శ్లో. క్లేశః ఫలేన హి పునర్నవతాం విధత్తే,
శ్రమ ఫలించిన నవనవశక్తి నిచ్చు.

ధర్మాలయము, మాంబళము.
అక్షయ సం॥ ఆషాఢ శు౧౨
గురువారము. 22-7-36

ఇట్లు, బుధజనవిధేయుఁడు,
అచ్యుతుని వెంకటాచలపతిరావు.
"వేదభూమి" గ్రంథకర్త.

# వేదభూమి గ్రంథ విషయసూచిక.


౧-వ ప్రకరణము. సృష్ట్యాది-ఆర్యావర్తము. (పుట ౧-౮) పుట.

సృష్ట్యాదిదశయందు ఆర్యావర్త భూభాగ మెట్టిదనుచర్చనుగూర్చి పాశ్చాత్యపండితుల యభిప్రాయము } ౧-౪

సృష్టిప్రక్రియనుగూర్చి భూగర్భశాస్త్రజ్ఞులసిద్ధాంతము ౪

,, వైదికఋషుల సిద్ధాంతము ,,

సృష్ట్యాదిగతకాలమునుగూర్చి "వాలాస్టు, మెగ్గీ" దొరల యభిప్రాయము ౫

హిందువుల పరంపరాగతాభిప్రాయము ,,

అజాతదశయందే ఆర్యావర్తము భూప్రదేశమను విషయమయి భూగర్భశాస్త్రజ్ఞులగు "మెడ్లికాటు, బ్లాంఫర్డు, ఓల్డుహామ్, నోట్లింగు, యడ్వర్డుక్లాడు, జీడ్డు" అను పాశ్చాత్యవిద్వాంసుల యభిప్రాయములు } ౫-౮

౨-వ ప్రకరణము. మనుష్యవ్యాప్తి. (పుట ౯-౧౬)

పాశ్చాత్యపండితులగు "మ్యాక్సుముల్లరు, రాథ్" పండితులను, వారిపత్రికలును వేదప్రాచీనతనుగూర్చియొసంగిన యభిప్రాయములు } ౯-౧౦

ఆర్యావర్తమునందే మనుష్య ప్రథమసృష్టియనుటకు శ్రుతిప్రమాణములు ౧౧-౧౨

పైయభిప్రాయమునుపోషించుటకు "ప్రఫెసరుడానా, ప్రఫెసరుపోకాకు, ప్రఫెసరులూయీజకోలియటు" అను పాశ్చాత్యపండితుల యభిప్రాయము } ౧౨-౧౩

"సంస్కృతభాష హిందువులదికాదనియు, లిథూనియనుభాషనుండి సంస్కృతభాషపుట్టినదనియు" అనెడి 'ఇసక్ టైలరు, పోకీ' మున్నగుదొరలు వెలువరిచిన విపరీతసిద్ధాంతము } ౧౪-

పై విపరీతసిద్ధాంతమును ఖండించిన మ్యాక్సుముల్లరు, హోపరు, కర్జన్, W. C. టైలరు, లూయీజకోలియటు, లాబైలీ. బీం మున్నగు పాశ్చాత్యవిమర్శకుల యభిప్రాయములు } ౧౫-౧౬

౩-వ ప్రకరణము. ఉత్తరధ్రువఖండసిద్ధాంతము (పుట ౧౭-౨౪)

M. D. పహోర్టా, డాక్టరువారెన్, లోకమాన్య బాలగంగాధరతిలకుగార్ల ఉత్తరధ్రువసిద్ధాంతము } ౧౭-

ఉత్తరధ్రువ సిద్ధాంతఖండనము:—భూగర్భ శాస్త్రజ్ఞులగు 'మెడ్లికాటు, బ్లాంఫర్డు, రైమ, ఇసక్ టైలరు' అను విద్వాంసులొనర్చినది } ౧౮-౨౪

మనుధర్మశాస్త్రసిద్ధాంతము ౨౪

పుట

## ౪-వ ప్రకరణము. ఐరోపాసిద్ధాంతములు. (పుట ౨౫-౩౨)

ఆర్యులజన్మభూమినిగూర్చి 'టొమశ్చెక్కు, వాన్ లోహరు, ఫ్రెడ్రిక్కు ముల్లరు, కూనో' మున్నగుదొరల విపరీతసిద్ధాంతములు ౨౫
కపాలాస్థితర్క సిద్ధాంతములు—తత్ ఖండనము ౨౬
సంస్కృతభాషాతర్క సిద్ధాంతము—తత్ ఖండనము ౨౭ ౨౮
వలసబోయినక్రమమునుగూర్చినసిద్ధాంతము—తత్ ఖండనము ౨౯-౩౨

## ౫-వ ప్రకరణము. మధ్యఏషియాసిద్ధాంతము. (పుట ౩౩-౪౬)

ఆర్యులకు జన్మభూమి మధ్య ఏషియా అని 'ప్రొఫెసరుషెగలు, స్పీగెలు, షీజెల్, బన్సెన్, మెక్డొనెలు' మున్నగుదొరలుచేసిన సిద్ధాంతములు ౩౩-౩౬
తత్ ఖండనము:—మధ్య ఏషియాసిద్ధాంతము ప్రమాణవిరుద్ధమని 'లార్డుయల్ఫిన్‌స్టన్, మూర్, కర్జన్' మున్నగు దొరలు వ్రాసిన విమర్శనము ౩౬-౩౯
దస్యు, దాస, రాక్షస, అసుర జాతులుకూడ ఆర్యజాతులే ౪౦
ఆర్యులితరప్రదేశమునుండి ఇండియాకు వలసరాలేదనువిషయమును ధృవపఱచుచు కర్జన్‌దొరగారు చూపిన ౬ ప్రమాణములు ౪౧-౪౪
పైసిద్ధాంతమును అంగీకరించెడి ఫ్రెంచివిద్వాంసుడగు క్రూయిసరు, మాక్షమ్యాన్ డెల్బ్సదొరల యభిప్రాయము ౪౫-౪౬
ప్రొఫెసరు వీబరుదొరగారి యజ్ఞానము ౪౬

## ౬-వ ప్ర. ఆర్యావర్తసిద్ధాంతము. వేదప్రమాణము (పుట ౪౭-౬౦)

వేదములనుగూర్చి 'రగోజి, మాక్సుముల్లరు' దొరలయభిప్రాయము ౪౭
సప్తసింధువులనుగూర్చి వేదప్రమాణము, వేదభాష్యకారునియభిప్రాయము ౪౮
సప్తసింధువులనుగూర్చి లో. తిలకుగారుచెప్పినవిపరీతసిద్ధాంతము-తత్ ఖండము ౪౯-౫౦
సరస్వతీనదీవర్ణనము — వేదప్రమాణము ౫౧-౫౩
ఇంద్రపరాక్రమములు, ఇంద్రుడు ఆర్యులకు భూమినొసంగుట మున్నగువానినిగూర్చిన శ్రుతిప్రమాణములు ౫౩-౫౭
పైవిషయమును స్థిరపఱచునట్టి స్మృతిప్రమాణములు ౫౮-౬౦
మనుస్మృతి ప్రతిపాదిత సిద్ధాంతములే ప్రపంచమునందంతటవ్యాపించె ననుటకు 'లూయీజకోలియటు' దొరగారిసిద్ధాంతము ౬౦

## ౭-వ ప్ర. ఆర్యావర్తసిద్ధాంతము. సోమపానము (పుట. ౬౧-౭౭)

సోమపానము, అతిపురాతనాచారము ౬౧
సోమపానమునుగూర్చి లోకమాన్యతిలకుగారి యభిప్రాయము ౬౨
,, డాక్టరు విండిష్మన్ దొరగారి యభిప్రాయము ౬౩

పుట.

సోమపానమునకు సంబంధించిన వైదికప్రమాణవచనములు ౬౪

సోమలతల వర్ణనము, తదభావమునం దుపయోగించులతలు ౬౫.౬౬

సోమలతల యుత్పత్తి స్థానములు ౬౬-౬౮

పారసీకులు సోమమునుగూర్చి నిందించి వ్రాసిన వ్రాతలు ౬౯

'జొరాష్ట్రరు' తిరిగి సోమమును స్వీకరించుట ౭౦

'హిల్లెబ్రాండు' ద్వార సోమలతనుగూర్చి చేసినవర్ణనము ౭౧

సోమలతలనుగూర్చి 'హాగు' దొరగారి యభిప్రాయము ౭౨

సోమలతలయుత్పత్తి యార్యావర్తమునం దగుటచేతను, మఱికొన్ని ప్రమాణవచనములచేతను, ఆర్యావర్తమే ఆర్యులయాదిమ జన్మభూమియని నిర్ణయించుట ౭౩.౭౭

## ౮-వ ప్రకరణము. ధ్రువకాలము, హిమప్రళయము. (పుట. ౭౭-౮౮)

ధ్రువఖండ కాలవర్ణనము ౭౭

ధ్రువఖండమునుగూర్చిన వేదఋషులవర్ణనము ౭౮

వేదములందుగల ఆర్యావర్త ఋతువులవర్ణనము ౮౧

శతపథబ్రాహ్మణవర్ణిత హిమప్రళయవర్ణనము ౮౫

గ్రీకుపురాణమునందుగల హిమప్రళయ వర్ణనము ౮౭

పునరాగమనము, హిమాలయమును 'ఉత్తరగిరి' యనుటచేత ధ్రువఖండము ఆర్యులజన్మభూమికాదనియు, ఆర్యావర్తమే జన్మభూమియనియు నిర్ణయించుట ౮౮

## ౯-వ ప్రకరణము. ఆర్యస్పర్ధ. (పుట. ౮౯-౧౧౨)

హైందవులకు పారసీకులకుగల అష్టవిధసాదృశ్యములలో భాషాసాదృశ్యము ౯౦-౯౩

,, దేవతాసాదృశ్యము ౯౩

హైందవులకు పారసీకులకుగల నీరపురుషసాదృశ్యము ౯౪

మతసాంప్రదాయ, యాగవిధాన, గృహాచార, సాదృశ్యములు ౯౫

అభిప్రాయసాదృశ్యము ౯౬

చారిత్రికసాదృశ్యము ౯౬

దేవతలు హైందవులనుటకుగల కారణము ౯౭

పారసీకవేదగ్రంథమగు 'వెండిడాడు'లో జరథూస్త్రాస్పీతముడు పలికినపలుకులు ౯౮

అసురులే పారసీకులనుట ౯౯

యాగీయపశుహింసయే ఉభయులకు కలహబీజము ౧౦౦

పారసీకులు "గాధా ఉస్తైన్వతీ" యను గ్రంథములో ఆర్యులనిందించుట ౧౦౧

యాగదూషకు అసురులనుటకు వేదప్రమాణము ౧౦౨-౧౦౩

పారసీకులు హైందవులతో పోరి పలాయనము చేయుట ౧౦౫

పలాయితుడగు పారసీకసేనాని విలాపము ౧౦౫

పుట.
పారసీకుల 'వెండిడాడు' అను గ్రంథములో చెప్పబడిన ౧౬ రు దేశముల పేరులు ౧౦౫
'వెండిడాడు' లోని దేశనామములు పారసీకుల గమనాగమనమార్గసూచకము గాదని 'స్పీగెలు డార్మిస్టీటరు, మూయిర్' విద్వాంసులు నిర్ణయించుట ౧౦౬
దాశరాజసమిథము అను దేవాసుర యుద్ధప్రసంగము ౧౦౭
పారసీకార్యులనుండి హైందవార్యు లుద్భవించిరను విపరీతసిద్ధాంతము ౧౦౮
తత్ఖండనము నొనర్చునట్టి సంగతి సందర్భములు ౧౦౯
,, పాశ్చాత్య విమర్శకులవ్రాతలు ౧౧౦
ఈ ప్రకరణముయొక్క సారాంశములు ౧౧౧-౧౧౨

## ౧౦-వ ప్ర. ఆర్యజాతులు, ఆర్యవృత్తులు, ఆర్యదైవతములు (పు.౧౧౩-౧౩౨)

ఆర్యులెవ్వరనువిషయము ౧౧౩
దస్యులు, దాసులుకూడ ఆర్యజాతీయులనుటకు శ్రుతి, స్మృతి, భారతాదిప్రాచీనగ్రంథప్రమాణములు ౧౧౪-౧౧౬
పై సిద్ధాంతమునంగీకరించెడి 'రాథ్' యను జర్మన్ విద్వాంసుని యభిప్రాయము ౧౧౭
రాక్షసు లెవ్వరు? ౧౧౮-౧౨౦
అసురు లెవ్వరు? ౧౨౦-౧౨౨
ఆర్యులు దేశద్రిమ్మరులుకారు; వారివృత్తివ్యవసాయము ౧౨౩
'డాక్టరుహాగు, మ్యాక్సుముల్లరు' దొరల యభిప్రాయము ౧౨౪-౧౨౫
వేదప్రమాణములు ౧౨౬-౧౨౮
ఆర్యులు, గోధనము, జినైడిరగోజిన్ పండితుని యభిప్రాయము ౧౨౮
ఆర్యదైవతములు ౧౩౧-౨౩౦

## ౧౧-వ ప్రకరణము. ఆర్యసామ్రాజ్యవైభవము. (పుట. ౧౩౨-౧౬౯)

బ్రహ్మాండకాలము, మహాయుగప్రమాణము ౧౩౨-౧౩౪
హిందువుల కాలపరిమాణమునుగూర్చి దిగ్భ్రమచెందెడి విదేశీయులనుగూర్చి మోనియరువిల్లియం, కాల్డ్వెన్, దొరలయభిప్రాయములు ౧౩౫
ఆర్యావర్తమేనాటిది? ౧౩౭
భారతయుద్ధకాలము, సిద్ధాంతశిరోమణి కలికాలము, కల్హణకృతరాజతరంగిణి, పాటలీపుత్రరాజావళి 8000 సంవత్సరములు. ౧౩౯, ౧౪౦
డబిస్టాకాపత్రమువలన 8000 సంవత్సరములకంటె పూర్వమని నిర్ణయము ౧౪౧
జ్యోతిషప్రమాణమువలన 13000 సంవత్సరములకంటె పూర్వమనినిర్ణయము ౧౪౧-౧౪౩
ఆర్యులకు విదేశీయులతోడ సంబంధించిన వ్యవహారము ౧౪౪-౧౫౩
ఆర్యులకు చారిత్రికజ్ఞానము గలదనుటకు డా, కర్నలుటాడ్, విల్సన్, హీరన్, మున్నగు పాశ్చాత్యపండితుల యభిప్రాయము ౧౪౪-౧౪౬

పుట.

రాజ్యక్రాంతిసమయమునందు విదేశీయరాజు అవివేకముతో నొనర్చిన గ్రంథ భాండాగారముల దహనము ౧౪౭ ౧౪౮

విదేశీయు లార్యావర్తమునకు విద్యాసంపాదనార్థము, వర్తక వ్యాపారమునిమిత్తము వచ్చిపోవుచుండి రనుటకు "డాక్టరుయన్‌ఫీల్డు" దొరగారి నిర్ణయము ౧౯౯ ౧౫౦

ఇప్పటికి 3310 సం. క్రిందట అసీరియారాజ్యమును పరిపాలించిన 'సమరీమసురాణి' ఇండియాకు దండెత్తివచ్చి యుద్ధరంగమున మరణించుట ౧౫౦-౧౫౨

అలెగ్జాండరు యిండియామీదికి దండెత్తివచ్చుట ౧౫౩

ఆర్యులు ఈజిప్టులో వలసరాజ్యమును స్థాపించుట ౧౫౪

,, ఆఫ్రికాలో ,, ౧౫౬

,, పరిషియాలో ,, ౧౫౭

,, టర్కిస్టాన్‌లో ,, ౧౫౮

ఆర్యులు సైబీరియా, బర్మా, సైయాం, సుమత్రా,జావా,బోర్నియో, చైనా,జపాన్, యూరోపు, ఇంగ్లండు,అమెరికామున్నగు దేశములలో వలసరాజ్యములను స్థాపించుట ౧౫౯-౧౬౮

## ౧౨-వ ప్రకరణము. విజ్ఞానవైభవములు. (పుట. ౧౬౯-౧౯౮)

ఆర్యులమేధాశక్తినిగూర్చి "మోనియరువిల్లియమ్సు మెక్డానెలు" మున్నగు పండితులనిర్ణయము ౧౭౦-౧౭౧

శరీరసౌష్ఠవమునుగూర్చి 'మెగాస్థనీసు, మిల్లు,అనెసెక్రిటసు' మున్నగు దొరలవ్రాతలు ౧౨౭-౧౭౩

మనప్రాచీనకాలపట్టణములకును ఇప్పటిపట్టణములకును గల తారతమ్యము ౧౭౪-౧౭౫

ఆర్యుల సత్యవాక్యప్రియత్వమునుగూర్చి 'స్ట్రాబో' మున్నగు 10 రు విదేశీయ విమర్శకులవ్రాతలు ౧౭౫ ౧౭౮

ప్రాచీనపరిశ్రమలను, శిల్పములనుగూర్చి 'తారంటన్' ఆర్మి,ఎల్ఫిన్‌స్టన్ మన్రో, వాట్సన్, కనింగుహాం, పెరిసీ, రాఫెల్సు, గ్రిఫిత్తు, మున్నగు పాశ్చాత్యవిమర్శకుల యద్భుతవర్ణనము ౧౭౯-౧౮౩

క్రీ. పూర్వము 3000 సం. ముందే ఇండియాయందుగల వాణిజ్యము, ధనములనుగూర్చి వర్ణించినవర్ణనములుఇతరదేశీయులతో వర్తకమునందుగల సంబంధములు ౧౮౩-౧౮౫

వేద, వేదాంగ, ఆయుర్వేద, ధనుర్వేద,బీజగణిత,క్షేత్రగణితాదులందు ఆర్యులకుగల ప్రాభవాతిశయము ౧౮౬-౧౮౮

అలెగ్జాండరు దండయాత్రనాడార్యులుపయోగించిన యాగ్నేయాస్త్రములు ౧౮౯

పుట.

ప్రాచీనుల సమ్మోహనాస్త్రములను, గాలిలోయెగిరెడివిద్యను స్వయముగా డాక్టరు మూగ్గరు దొరగారు చూచి వ్రాయుట ౧౯౧ ౧౯౨
ఆర్యవిజ్ఞానవైభవములగూర్చి 'కర్జన్, ఫర్నెలు' దొరగార్ల యభిప్రాయములు ౧౯౪

## ౧౩-వ ప్రకరణము. ఉపసంహారము. (పుట. ౧౯౪-౨౧౦)

మోక్షమూలరుదొరగారి సిద్ధాంతము ౧౯౫
పాశ్చాత్యశోధకులలో నురభిమానులగు 'ఇసక్ టైలరు, మిల్లు' దొరగార్ల యపసిద్ధాంతములు ౧౯౫.౧౯౬
ఈయపసిద్ధాంతమును విల్సన్, మ్యాక్సుముల్లరు విద్వాంసులు ఖండించుట ౧౯౭
వేదకాలము, సంస్కృతప్రాచీనభాషగాదు. అంతకంటె ప్రాచీనమైనభాషమఱొక్కటిగలదనెడి కొందఱు పాశ్చాత్యుల యసంగతాభిప్రాయము ౧౯౮
మనప్రాచీనకాలీనవిషయములన్నియు నిన్నమొన్నటివని వితండవాదము చేయుపాశ్చాత్యవిమర్శకులగూర్చి 'జస్టిసుతెలాంగు,భండార్కరు, జేకాబి' మున్నగువిమర్శకులు చేసిన విమర్శ ౧౯౯,౨౦౦
'వేదములుమాత్రమిటీవలికాలమునను చెందినవి తద్వర్ణితవిషయములుమాత్రము ప్రాచీనతమములను క్రొత్తసిద్ధాంతము—తత్ ఖండనము ౨౦౧ ౨౦౩
సమగ్రగ్రంథమునగల పూర్వపక్షసారాంశములు:—టర్కీస్థానులో పాడుపెట్టబడినతావులు, అసురవాణీపాలుని భాండాగారము, బోగాజుకాయిశాసనము, టెలు అమర్నాలేఖలు, ద్రావిడులు బ్రాహులీలు, కేశవర్ణాదితర్కము, నదిక్రమతర్కము ౨౦౪-౨౦౬
సిద్ధాంతసారాంశములు:—ఆర్యావర్తమాదికాలమునందే చక్కని శీతోష్ణపరిస్థితులుకలిగి నివాసయోగ్యమయియుండుట మున్నగు ౪౧ సారాంశముల నిరూపించుచు ఆర్యావర్తమే ఆర్యుల జన్మభూమియని నిర్ణయించుట ౨౦౬-౨౦౮
గ్రంథకర్తృవిజ్ఞప్తిపద్యములు ౨౦౯

---

# గ్రంథ ప్రవేశము

జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ

పాఠకులారా! సావధానముగ మా విజ్ఞప్తిని నిరీక్షింపుఁడు.

ఈ సృష్టి అనాదియనియు, పరమేశ్వరుని లీలావిభూతియనియు, ప్రతికల్పాదియందు యీసృష్టికొలది భేదముతో గతకల్పమునందు వలెనే సిద్ధసంకల్పుఁడును అమేయ మహిమాన్వితుఁడును అగు పరమేశ్వరునిచేత సృజింపఁబడుచున్నదనియు, వేదశాస్త్రములు చెప్పుచున్నవి. సృష్ట్యాదినుండియు మనము నివసించుచున్న ఈ భరతఖండమునందే ప్రపంచమునకు మూలపురుషుఁడగు మనువు జన్మించెననియు, మన వంశములకు మూలపురుషులగు కశ్యపాత్రిభరద్వాజాది మహర్షులు ఇచటనే జన్మించిరనియు ననువిషయము ఆబాలగోపాలము ప్రసిద్ధమయియున్నది.

మన పూర్వపురుషులును, తపస్స్వాధ్యాయనిరతులును, అతీంద్రియ ద్రష్టలును అగు వాల్మీకి, వ్యాస, మను, పరాశర, యాస్క, పాణిని, పతంజలి, శంకర, రామానుజాది మహాత్ములందఱును, దర్శనశాస్త్రజ్ఞులందఱును, ఐకకంఠ్యముగ పై విషయము నంగీకరించియేయున్నారు.

కాలము అనాదియయినను వ్యవహార సౌకర్యార్థము సంవత్సర అయన, ఋతు, మాసాది, పరిచ్ఛేద మెటుల మనచేత గ్రహింపఁబడుచున్నదో అట్లే సృష్టి అనాదియయినను కల్పమన్వంతరాది పరిచ్ఛేద మటుల మన పూర్వులంగీకరించి ఇప్పటి సృష్టికల్పాదియం దేర్పడినటుల నిర్ణయించిరి. ఆ కల్పాదినుండి యీ రక్తాక్షి సంవత్సరమువఱకు గతించినకాలము:—౧౯౫ కోట్ల ౫౮ లక్షల ౮౫ వేల ౧౫ సంవత్సరములు. మనప్రాచీనాచార్యులంద ఱేకగ్రీవముగ అంగీకరించిన విషయమిది.

ఇఁక ఇప్పటి స్థితిగతుల విచారితము:—ఇప్పటి ఇంగ్లీషు పాఠశాలలయందు చదువుచదివినవారిస్థితి ఇందులకు విపరీతముగానున్నది.

౧. మనము ఆదికాలమునుండియు భరతఖండమున లేము. ౨. మధ్యాశియా ఖండమునుండియో, ఉత్తరధ్రువమునుండియో, యూరోపుఖండమునుండియో బయలువెడలి భరతఖండముచేరి ఇచట నివసించువారిని వెడలగొట్టి మనము నివసించుచున్నాము. ౩. ఈసృష్టి ప్రారంభమయి ౬ వేల సంవత్సరముల కాలమాయెను. ౪. ప్రథమమున కోతులుగానుండి పిదప మనుష్యరూపమునకు క్రమక్రమముగ మనము పరిణమించితిమి. ఇట్టి యూహాలు దాదాపుహూణభాషాభిజ్ఞులలో పలువురకు గలవు.

ప్రాచీన సంప్రదాయములను, వేదశాస్త్రములను ఎఱింగినపండితులు వీరి యూహాలంగాంచి పరిహసించిన పరిహసించవచ్చునుగాని ఇట్టి యూహాలు గలవారలుమాత్రము తామే విద్యాధికు లనియు, ఇతరులు మూఢులనియు చెప్పుచున్నారు. తమ నిర్ణయమునకు వేదశాస్త్రములను ప్రమాణముగా పరిగ్రహింపక జియాలజి, బయాలజి, హిస్టరి మున్నగు క్రొత్తక్రొత్తశాస్త్రములపేరులు చెప్పుచు తాము నిష్పక్షపాతముగ నిర్ణయించితి మనుచున్నారు.

ఒకరిభాషయు, విమర్శపద్ధతియు యింకొకరికి తెలియక ఎవరికి వారు తమవాదమే న్యాయ్యమైనదనియు, ఇతరుల వాదము నిస్సారమయినదనియు వాదించుచుండుటచేత మేమీగ్రంథమునందు సాధ్యమయినంతవఱకు ఇప్పటివారు ప్రమాణములని నమ్ము 'జియాలజి' మున్నగు శాస్త్రముల నాధారముగా గ్రహించితిమి.

"సృష్ట్యాదినుండియు భరతఖండ మనఁబడు మనయార్యావర్తము స్థలజలమయముగా నున్నదనియు, మనపూర్వు లిచటనే జన్మించిరనియు, మనము ఇచట సృష్ట్యాదినుండి నివసించువారలమేగాని దేశదిమ్మరులమయి ఇచటికి చేరలేదనియు" సప్రమాణముగఁ జూపించుటయే మా ముఖ్యాభిప్రాయము కావున మన గ్రంథములనుండి గనంబఱచిన ప్రమాణములకంటె విదేశీయ విద్వాంసుల గ్రంథములనుండియే ఎక్కుడు ప్రమాణవచనముల నిందుదహరించితిమి.

# వేదభూమి

## సృష్ట్యాది—ఆర్యావర్తము

## విజ్ఞాపన

ఓంకారమే మూలకందమై విజ్ఞానసర్వస్వమే స్థూలస్కంధమై షడంగషడ్దర్శనాదివిద్యలే శాఖాసమూహమై వేదాంత సంచయమే లతాంత పుష్ప సంతానమై మోక్షమే సర్వరసఫలమై తనరారు వేదకల్పవృక్ష మెచట మొలచినదో నిర్ణయించుటకు కొందఱు పాశ్చాత్యపండితులు మఱికొందఱుహైందవవిద్వాంసులు పాటుపడి పని చేసి యెన్నెన్నియో రాద్ధాంతముల బయలుపెట్టి యెట్టెట్లో పలువురు పలువిధముల నిర్ధారణగావించియున్నారు. ఇట్టి రాద్ధాంతము లన్నియు పర్యవసానమందు వేదకల్పకమును గొనిపోయి యుత్తరధ్రువ ఖండమందో (North Polar region) మధ్య యేషియాఖండమందో (Central Asia) మధ్య యూరోపుఖండమందో (Central Europe) స్థాపించినట్లు తేలుచున్నది. అట్టి పాశ్చాత్యరాద్ధాంతములన్నింటిని ఖండించి వేదకల్పకమును మనయార్యావర్తమునందు ప్రతిష్ఠించుటయే మా వ్యాసావళియందలి ముఖ్యోద్దేశము. ఇట్టిమాయుద్యమమందు వేదముల యొక్క యపౌరుషేయత్వవిషయమైగాని యనిర్వచనీయ మగు కాల నిర్ణయ విషయమైగాని చదువరులు మాయందు యత్కించిదవిశ్వాసము నారోపించకుందురుగాక. పాశ్చాత్యరాద్ధాంతముల ప్రతిష్ఠితములని మా మిత్రులమానసములందు స్థాపించగలిగినచో మావ్యాసావళి చరితార్థము.

### స్థలమా? జలమా?

ఇటీవల కొలదికాలము క్రిందటివఱ కీయార్యావర్తము సముద్రములో మునిగి యుండె ననియు, తత్సముద్రమే హిమవత్పర్వతపాద

ములవఱకు వ్యాపించియుండెననియు తత్కారణముచే మనయార్యావర్తము సృష్ట్యాదియందు స్థలప్రదేశము కాదనియు కొందఱు విద్వాంసులు దురూహఁ జెందియున్నారు. కావున సృష్ట్యాదియం దార్యావర్తము స్థలమా జలమా యను విషయము ప్రప్రథమమందు విచారణీయము. ఇట్టిసందర్భముల చక్కగా నెఱుంగుటకు సృష్టిక్రమపద్ధతిని కొంచెము తెలిసికొనుట మనకావశ్యకము.

సృష్టిప్రక్రియ

పాశ్చాత్యసిద్ధాంతముల ప్రకార మాలోచించినచో భూమి సృష్ట్యాదియందు మసలుచుండెడి గ్రావరూపమై యుండెననియు పిమ్మట కాలక్రమేణ చల్లఁబడి జలార్ణవమై పరిణమించెననియు ప్రప్రథమమందు భూమిమీఁది స్థలజలవాయుప్రలతితప్తమై యుంటచే జీవకోటి నివసించుటకు వీలు లేకుండె ననియు నిదియే "అజాతదశ" (Azoic age) అనియు నిర్ణయించిరి. తప్తదశ వీడి చల్లనడినవెనుక మొదట నోషధులు మొలచె ననియు, పిమ్మట జలచరములగు మత్స్యజాతులును, తరువాత కూర్మజాతులు నటుపైన వరాహాదులును క్రమముగా జన్మించినట్లు చెప్పుచున్నారు. ఎంతయో పరిశ్రమఁజేసి యిటీవల పాశ్చాత్యభూగర్భశాస్త్రవిదులు(Geologists)కనిపెట్టిన సృష్టిసిద్ధాంతములన్నియు శతసహస్రశతాబ్దముల క్రిందటనే వేదములయందు విస్పష్టముగా ప్రకటింపబడియున్నవి. అట్టి వేదవాక్యముల నీక్రిందఁ బొందుపరచుచున్నాము.

"ఆపోవా ఇదమగ్రే సలిల మాసీత్ "

తై. సం. ౭. ౧. ౫. ౧.

(ఇది యంతయు మున్ముందు జలరూపముగా నుండెను.)

"ఆపో ఽహ్యగ్రే సమభవ న్నష్టేఽగ్నౌ పృథివీతలే"

వాయుపురాణము ౬. ౧.

"తస్మాత్తపనా ద్ధూమోఽజాయత......... అగ్నిరజాయత... జ్యోతిరజాయత...తదభ్రమివ సమహన్యత । తద్వస్తిమభినత్, ససముద్రోఽభవత్.........యదప్స్వవాపద్యత । సాపృథివ్యభవత్.

తై. బ్రా. ౨. ౨. ౯. ౧. ౪.

"యా ఓషధీః పూర్వాజాతా దేవేభ్య స్త్రియుగంపురా"

ఋగ్వేదసంహిత ౧౦. ౯౭. ౧.

(ఓషధులు దేవతలకు మూడుయుగముల మున్ముందే జన్మించినవి.)

యో రసః। సో ఽపాం।అంతరతః కూర్మం భూతగ్ం సర్పంతం,

తైత్తిరీయారణ్యకము. ౧. ౨౩. ౩. ౪.

సవరాహో రూపం కృత్వోపన్యమజ్జత్

తైత్తిరీయబ్రాహ్మణము. ౧. ౧. ౩. ౫.

భూగోళమట్లు జలార్ణవమైయున్నతఱి మున్నందు మునిఁగి యుండినపర్వతములు తమకునుళ్లు గట్టిపడనందున కదలుచుండి తరువాత నీరింకుకొలఁది పైకి తలలెత్తి క్రమక్రమముగ భూమియందు బిగింపబడి కదలుట మానెను. ఈవిషయమే.

౧. ప్రాచీనాన్ పర్వతానదృంహత్,

ఋ. వే. ౨. ౧౭. ౫.

౨. యః పృథివీం వ్యథమానామదృంహత్,

౩. యః పర్వతాన్ ప్రకుపితానరణ్ణాత్

ఋ. వే. ౨. ౧౨. ౨.

(౧. కదలుచున్నకొండల బిగించెను.) (౨. పొరలుచున్న భూమిని గట్టిపరచెను.) (౩. వడకుచున్న కొండల శాంతపరచెను.)

అని ఋగ్వేదమందు చక్కగా చెప్పబడియున్నది. ఇట్టి సృష్టి సందర్భములలో భూమి గట్టిపడుతఱి తేలిన తద్గర్భసారములను ధాతుసారములను పరీక్షచేసి పాశ్చాత్యవిద్వాంసులు కాలనిర్ణయము చేసియున్నారు. భూశకలమందు మొదటి 22,000 అడుగులు సిలూరియన్ (Silurian epoch) అను ప్రథమయుగమున్నూ, పిమ్మట 1800 అడుగులు కంబ్రియన్ (Cambrian epoch) యను ద్వితీయయుగమున్నూ, చివర 30,000 అడుగులు లారెంషియన్ (Laurentian epoch) అను తృతీయయుగమున్నూ, గావించి విభజించియున్నారు. ఇందలి ప్రతియుగమునకు 20 కోట్లసంవత్సరముల పరిమితి గల కాలమును నిర్ణయించియున్నారు. ఇదేవిధముగా పరీక్షించిచూచినచో భూమి చల్లారుటకు

మొదలిడి 60 కోట్ల సంవత్సరము లయినట్లు కనుపించుచున్నది. అయితే కొందరు భూగర్భశాస్త్రవిదు లింకొకవిధముగా నిర్ణయించియున్నారు. కంబ్రియన్ యుగము మొదలిడి యిప్పటికి 7 కోట్ల సంవత్సరము లయినట్లు వాల్కాటు(Professor Walcott) దొరగారు తలంచియున్నారు. ఇట్లుండ దానినే 600 కోట్లవర్షము లయినట్లు మెగ్గీ(Professor Mc. Gee)దొరవా రభిప్రాయపడియున్నారు. అయితే మనగణితప్రకారము సృష్ట్యాది గతాబ్దములు195 58,85,025గా పరంపరానుక్రమముగా వచ్చుచున్నది. ఇట్లు నిర్ణయింప వీలులేక యనిర్వచనీయమగు సృష్టిక్రమము దురూహ్యముగాఁ దోఁచుచున్నది.

ఇది యిట్లుండనిచ్చి ప్రస్తుతము ననుసరించెదము. భరతఖండమందలి భూగర్భశాస్త్రపరీక్షకు నియోగింపబడిన ప్రొఫెసరు మెడ్లికాటు, బ్లాన్ ఫర్డు అను నిద్దఱు పాశ్చాత్యు లీవిధముగా వ్రాసియున్నారు:

"The elevation of the Aravali Range probably dates from Pre-Vindhyan times. The Vindhyans are the latest azoic rocks of the Peninsula."

(ఆరావళిపర్వతముల మెత్తు పూర్వవింధ్యయుగమును సూచించుచున్నది. వింధ్యపర్వతము లిటీవలి యజాతదశాపర్వతములు.)

ఇదే యభిప్రాయమును ప్రొఫెసరు ఓల్డుహాముగా రీక్రింద బొందుపరిచిన ప్రకారము వెల్లడించియున్నారు.

"The formations found in the Aravali Range belong to the transition rocks and are of great antiquity."

"The Nobulous beds of the Salt Range of Punjab are equivalent to the Lower Cambrian of the European Scale."

(ఆరావళీపర్వతములో లభించిన ధాతుద్రవ్యములు మొదటి శిలాసంబంధము లయి అతిపురాతనములు.)

(పంజాబులోని లవణగిరులమీఁది ధాతుద్రవ్యములు యూరోపులోని కడపటి కంబ్రియన్ యుగమునకు సమానములు.)

ఈ పై విషయముల ననుసరించి చూచినచో వింధ్యపర్వతముయొక్కయు ఆరావళీపర్వతములయొక్కయు పంజాబులోని సాల్టు

రేంజి (Salt Range) యొక్కయు ధాతుద్రవ్యములు పూర్వవింధ్య యుగము అనగా పూర్వకంబ్రియన్ యుగీనము లని తెలినది. గనుక సృష్ట్యాదియందే అనగా అజాతదశానంతరమే భరతఖండము భూప్రదేశ మనుట నిర్వివాదము.

ఇంతవర కీయార్యావర్త మాదిలో భూప్రదేశ మేయని స్థాపించి యుంటిమి. ఇకముందు జీవరాశి యెచట మొదలిడినదో విచారించెదము. పై జెప్పిన ప్రకారము జలార్ణవము మున్ముందతితప్తమెయుంటచే నేవిధ మైన జీవమునకు జన్మస్థితి యోగ్యముకాకుండెను. అట్టి జలార్ణవము వేడి చల్లారినవెంటనే "యా ఓషధీః పూర్వజాతా" అనుశ్రుతి ప్రకా రము ముందోషధులు పుట్టినవి. దీనినే పాశ్చాత్యులు (Sea weed) నీటిరెల్లు పూర్వమందు పుట్టినట్లు నిర్ణయించిరి. ఓషధులు పుట్టినతరు వాత మూడుయుగములకు మనుష్యులు దేవతలు జన్మించినట్లు "దేవే భ్య స్త్రియుగంపురా"అని శ్రుతిచెప్పుచున్నది. ఈ ప్రకారమే పాశ్చాత్య సిద్ధాంతములలో లారెండియన్ యుగమందు జీవము వ్యగ్యము. ఆ భూశకమందు వేడిచే సర్వమును పరీక్షకసర్హ్యము. ఇక కంబ్రియన్ యు గాంతమందు జీవోత్పత్తి మొదలిడినట్లు తలంచిచూచెదము.

ప్రొఫెసరు ఓల్డుహాము దొరగారు (Professor Oldham) మనదేశములో మూడుచోట్ల కంబ్రియన్ సిలూరియన్ యుగీన మగు జంతుకపాలాస్థిసమూహము కనుపించుచున్న ట్లీక్రిందివిధముగా వ్రాసియున్నారు.

"The presence of older Palanasoic rocks has been proved in three distinct areas by the discovery of Cambrian & Silurian fossils."

ఇదేవిధముగా (Docter Noetling) డాక్టరు నోటులింగు దొర గారు పంజాబు సాల్టురేంజలో నిజీవశకలములు కంబ్రియన్ యుగీన ములగుటయేగాక పూర్వ కంబ్రియన్ యుగీనములేమో అని సందేహ పడుచున్నారు.

Some fossils in the Salt Range of the Punjab are not only of the Cambrian period but seem to be of Pre-Cambrian Epoch."

ఇట్టి ప్రొఫెసరు జస్టుదొరగారు

"They are really of older age than the Lowest Cambrian" అని వ్రాసిరి.

ఈపైన చెప్పబడిన నిదర్శనము లనుసరించినచో జీవోత్పత్తి మన యార్యావర్తమందు పూర్వ కంబ్రియన్ యుగీన మేమో అని తోచు చున్నది. అనగా భూమి చల్లారిన వెంటనే జీవరాశ్యుత్పత్తి ప్రారంభించి యిప్పటికి 40 కోట్ల యేండ్లపైగా జరిగినట్లు కనుపడుచున్నది. ఇచ్చట మేముజీవరాశియని చెప్పునది ఓషధులు వృక్షములు జలచరములు స్థల చరములు మొదలగునవి.

ఓషధులయొక్క యుత్పత్తికి మూడుయుగముల తదనంతరము మనుష్యోత్పత్తి గలిగినట్లు వేదములు చెప్పుచున్నవి. దీనినే పాశ్చాత్య పండితులుకూడ పరిగణించి మనుష్యుడు 30 లక్షలయేండ్లక్రిందట పుట్టినట్లు నిర్ణయించిరి.

"Remains of human implements have also been dictected in the river gravels of Narbuda & Godavari which prove the Pliocene man" (The students's Lyell) (by John W. Judd)

"Quek lately there have been discovered in an upper miocene deposit in further India some clipped fliut flakes of undoubted human workmanship." (The story of prinictive man by Edward Clodd.)

ఈ పై సంగతిసందర్భముల నాలోచించి చూచినచో పృథివ్యుద్గ మనమందుగాని జీవరాశిజన్మయందుగాని మనుష్యోత్పత్తియందుగాని మనయార్యావర్త మెంతమాత్రము వెనుకబడనట్లు స్థాపించియుంటిమి. ఇకమనుష్యవ్యాప్తి యెచటనుండి మొదట మొదలికినదో ఆవిషయ మునుగూర్చి విచారించెదము.

# వేదభూమి

## (రెండవ ప్రకరణము)

### ౧. మనుష్యవ్యాప్తి

#### సిద్ధాంతములు

మా ప్రథమవ్యాసములో మనుష్యోత్పత్తియందు మనయార్యావర్తమితరఖండములకంటె వెనుకబడలేదని నిర్ధారణగావించియుంటిమి. మనుష్య వ్యాప్తియందుకూడ నట్లే ముందంజవేసిన ట్లిప్పుడు నిరూపించెదము.

#### వేద ప్రాచీనత

ప్రపంచమునం దింతవఱకు లభించిన గ్రంథజాలములన్నింటిలో వేదములతిప్రాచీనతయం దగ్రగణ్యములని పాశ్చాత్యపండితు లేక గ్రీవముగా నంగీకరించి యున్నట్లు తెలుపగల పండితాభిప్రాయముల నీక్రింద బొందుపరుచుచున్నాము.

" The Rig Veda etc. are the oldest literary documents.............. The Sacred Hymns of the Brahmans stand unparalleled in the literature of the whole world and their preservation might well be called miraculous."

(Rigveda Samhita Vol. IV Llxxx)

(ఋగ్వేదాదు లతిపురాతనము లగు వాఙ్మయ నిదర్శనములు ......బ్రాహ్మణులయొక్క పవిత్రములగుమంత్రములు ప్రపంచవాఙ్మయమునం దద్వితీయములై విలసిల్లుచున్నవి. నేటివరకు వానిని సంరక్షించి యుంచుట మహాశ్చర్యకరమని చెప్పవలసియున్నది).

ఋ. వే. సంహిత.

" The Vedas, I feel convinced, will occupy scholars for centuries to come and will take and maintain for ever their position as the most ancient books in the library of mankind."

(Prof. Maxmuller)

(వేదములు విద్వాంసులందఱకు కొన్ని శతాబ్దములవఱకు పని కలిపించగలవు. మానవజాతియొక్క పుస్తక భాండాగారములో పురాతనతమములై సర్వకాలములయందున్నూ విరాజిల్లగలవు).

(ప్రొఫెసరు మాక్సు ముల్లరు.)

ఇట్టి పండితాభిప్రాయము లనేకములున్నను గ్రంథవిస్తరభీతిచే నిచటనుదహరింప మానవలసివచ్చినది. వేదములతరువాత పరిగణింప దగిన పురాతన గ్రంథము "జెండవెస్టా" (Zend Avesta) అను పారశీక వేదగ్రంథమొకటియే. దీనినే రెండవ పురాతనగ్రంథజాలముగా నంగీకరించియున్నారు. కాని వేదము లతిపవిత్రవంతములైన ప్రవాహముల వలె మనల నింతవర కనుసరించివచ్చియుండ జెండవెస్టా గ్రంథజాలము లతికశ్మలతనొంది మార్పుజెంది మసకబడి మనలఁ జేరినవి. ఈ యభిప్రాయమును జార్మణ్య విద్వాంసుడగు "రాథ" (Professor Roth) దొర వారీక్రిందివిధముగా వ్రాసియున్నారు.

"The Veda and the Avesta flow from one fountain like two streams, one of which the Vedic has continued fuller, purer & truer to the original character; while the other (Avestic) has become in many ways polluted, has changed its original course and consequently cannot always be followed back with equal certainity to its source."

(Journal of German Oriental Society)

(వేదములును అవెస్టాలును ఒకటే జలగర్భమునుండి బయలు వెడలిన రెండు ప్రవాహములవలెనున్నవి. అందు వేదములన్ననో చెక్కుచెదరకయె అసలుకు మిక్కిలి సరిగా సమగ్రముగా పరిశుభ్రముగా మనలను జేరినవి. అవెస్టాలన్ననో యనేకవిధముల కశ్మలత జెంది యాది మార్గమునువీడి పెడత్రోక్కినందున వాటిననుసరించినచో మూలస్థానము నందుకొనుట సందేహాస్పదము...

(జర్మన్ ఓరియంటల్ జర్నల్)

ఇట్టి సందర్భములలో పురాతనపరిస్థితులెట్లుండెనో యని తెలుసు కొనదలచిన వేదములే మనకు శరణ్యము గాని వేరులేదు. కావున మనుష్యవ్యాప్తివిషయకమగు సందర్భము వేదమునం దెట్లు నిరూపింప బడినదో విచారించి చూతము.

## మనుష్య ప్రథమసృష్టి

వేదములు సప్తసింధుదేశమును మున్ముందు ప్రకటించి దానినే "ఆర్యావర్త" మనియు "దేవనిర్మితభూమి" యనియు దానినే యార్యుల కొసంగి రనియు తెలుపుచున్నవి.

ప్రమాణవాక్యముల నిచట వ్రాయుచున్నాము.

౧. ...అవాస్సృజ స్సర్తవే సప్తసింధూన్. ఋ. వే. ౧,3౨,౧౨

౨. ...యోనిం దేవకృతం... ఋ. వే. 3,33,౪

3. అహం భూమి మదదా మార్యాయ...దాశుషేమర్త్యాయ౪,౨౬,౨

(సప్తసింధువులను ప్రవహింపజేసెను. దేవనిర్మితమగు రాజ్యమిది ఈభూమి యజ్ఞముఁ జేయుయార్యుల కివ్వడమైనది).

సప్తసింధువు లెవ్వియనగా (౧) గంగ (౨) యమున (3) సరస్వతి (౪) శతద్రు (సట్లెజి) (౫) పరుష్ణి (రావి) (౬) చంద్రభాగ (చీనాబు) (౭) సింధు (ఇండసు). ఈనదులు ప్రవహించు ప్రదేశమునే సప్తసింధు దేశముగా పేర్కొనిరి. ఈ సప్తసింధు దేశములో సరస్వతీ సరిత్ప్రాంతమందు మనుష్యుడు సృష్టిప్రథమదశావిచిత్రములనుఁ జూచినట్లు కనుపడుచున్నది. ఏలయన జీవము సరస్వతీనదిలో ప్రప్రథమమున కనుపించిన ట్లీశ్రుతివలన స్ఫురించుచున్నది:—

త్వే విశ్వా సరస్వతి శ్రితాయూంషి దేవ్యాం. ఋ. వే. ౨,౪౧,౧౭

(ఓ సరస్వతి సర్వజీవము నీయందున్నది).

ఆదియునుంగాక ప్రథమజలసృష్టి విచిత్రముల వర్ణించుటలో.

...మహాం సింధు మాశయానం... ఋ. వే. ౨,౧౧,౯

...అహ న్నహి మరిణాత్ సప్తసింధూ నపావృణోదపి హితేవఖాని. ఋ. వే. ౪,౨౮,౧

...ఇంద్రో ఆపోమన వే సస్సృతస్కః. ఋ. వే. ౪,౨౬,౧

(సింధునదిమీదపరుండిన పామును చంపి మేఘములును తెరచి వర్షము కురిపించి సప్తసింధువుల ప్రవహింపజేసెను). ఈప్రకారముగా చెప్పియున్నారు. అదేవిధముగా ప్రథమసూర్యోదయ దర్శనవిచిత్రముల నీక్రిందవిధముగా వర్ణించియున్నారు:—

...ఆత్సూర్యం జనయన్ద్యాముషాసం... ఋ. వే. ౧,౩౨,౪
ఉషాసామింద్ర సంపిణక్. ఋ. వే. ౪,౩౦,౮
అపోషా అనసః సరత్సంపిష్టా దహ బిభ్యుషీ...ఋ. వే. ౪,౩౦,౧౦
...వజ్రేణాన ఉషసః సంపిపేష! ఋ. వే. ౨,౧౫,౬

(ఇంద్రుడుదయమును సూర్యుని సృజించెను. ఇంద్రుడు వజ్రముచే నుదయమును భేదించెను (సూర్యోదయానంతరము) ఉదయము భయపడి పారిపోయినది.

కావున యీపై విషయము లనుసరించినచో మనుష్యుడు ప్రప్రథమమం దుద్భవించినప్పుడు సృష్టినాటక ప్రథమరంగము సరస్వతీ సరిత్ప్రాంతమందు గానుపించినట్లు తేలుచున్నది. అట్లగుటంజేసి మనుష్యు డిచ్చటనుండియే ప్రప్రథమమందు బయలువెడలి ప్రపంచమునందంతటను తనవిజ్ఞానసస్యముల వెదజల్లుచు వ్యాపించియుండవచ్చుననుట నిస్సందేహము. ఇట్టి యభిప్రాయమును మనవారలేగాక కొందఱు గొప్ప పాశ్చాత్యవిద్వాంసులుకూడను తెలిపియున్నారు. ప్రొఫెసరు డానాదొరగారు:—

"The Orient has always been the continent of progress. It is therefore in accordance with all past anologies that man should have originated in some part of the great Orient and no spot would seem to have been better fitted for man's self-distribution and self development than South West Asia, the centre from which the three great continental divisions of Europe Asia & Africa radiate."

(Manual of Geology by Prof. Dana)

(ప్రాచీఖండ మన్నికాలములలో ముందంజవేసియున్నది గాన గతచరిత్రానుగుణ్యముగా మనుష్యుడుకూడ నిచటనే సృష్ట్యాదియందు మొదటపుట్టియుండును. ఏలయన మూడుగొప్పభూఖండములగు యేషియా యూరోపు ఆఫ్రికా దేశములు శాఖలవలె బయలువెడలునట్టి దక్షిణఏషియాయొక్క పడమటిభాగమందు (అనగా మనదేశము) తప్ప మనుష్యుని స్వయంవ్యాప్తి, స్వయం వృద్ధి, కనుకూలమగు భూభాగము వేఱొండు కానంబడుటలేదు")

(మాన్యుల్ ఆఫ్ జియాలజి. (ప్రఫసర్ డానా).

ఇట్టిఅభిప్రాయమునే ప్రొఫెసరు పోకాకు ధొరగారు (Professor Pococke) రచించిన ఇండియాలో గ్రీసు (India in Greece) అను గ్రంథములో నిట్లు తేటపఱిచియున్నారు.

"The Mighty human tide that passed the barriers of the Punjab rolled on towards its destined channels in Europe & Asia to fulfil its benificient office for the moral fertelization of the world."

(Prof Pococke's India in Greece P. 26)

(పంజాబుసరిహద్దులను దాటి బయలు వెడలిన మహాత్తరములగు మానవతరంగములు ప్రపంచనైతికసఫలీకరణమనెడి పరోపకారోద్యమమును చక్కగ నిర్వర్తించి ఏషియా యూరోపులోని గమ్యస్థానమును జేరినవి.)

ఇట్టి యభిప్రాయమునే ఫ్రెంచిభాషలో వ్రాయబడిన గ్రంథములో నొక ఫ్రెంచి కవీశ్వరు డీవిధముగా వ్రాసియున్నాడు. దాని నాంగ్లీకరించి క్రింద బొందుపఱచుచున్నాము.

"In returning to the fountainhead do we find in India all the poetic and religious traditions of ancient and modern peoples. India is the world's cradle. Thence it is that the Common Mother in sending forth her children even to the remotest West has in an unfading testimony of our original bequeathed us the legacy of her language, her laws, her morals, her literature, her religion."

(Mr. Louis jacolliot's L'Bible Dans L Inde)

(మూలాధారముల పరిగణించినచో సమస్తదేశములలోని పురాతనాధునాతనపురుషాంతరములయొక్క మతసంబంధ భాషాసంబంధ సాంప్రదాయములు చక్కగాహిందూదేశములోజనించినట్లు కనుపడును. ప్రపంచమునకంతకును హిందూదేశము శైశవడోలిక వంటిది. కనుక యిచ్చటనుండి యీసర్వజనని తనసంతానమును ప్రతీచీ దిగంతముల కనిపి మనయొక్క యాదిజన్మదేశమును నిస్సందేహముగా నిదర్శనపరుచునట్లుగా తనధర్మములను తనభాషను తననీతులను తనవాఙ్మయమును తనమతమును మనకు స్వాధీనపఱచినది.

(లూయి జకొలియటు దొరగారు వ్రాసిన లాబైబిల్డాంసు లీఇండి అను ఫ్రెంచిగ్రంథము)

ఇట్లనేకు లనేకవిధముల వ్రాసియుండ, కొందఱీర్ష్యాళువులగు పాశ్చాత్యపండితులు విపరీతాభిప్రాయులై హిందూదేశమును సర్వజనని గా నంగీకరించినచో తమకేమో చిన్నతన మగునని తలంచిగాబోలు పలువిధములగు హాస్యకరములైన సిద్ధాంతముల వెల్లడించి యున్నారు. మాచదువరుల వినోదార్థము వానినికూడ నీక్రింద వ్రాయుచున్నాము.

విపరీతసిద్ధాంతములు

౧. సంస్కృతభాష ఎవరిది?

మేము వ్రాయబోవు విపరీతసిద్ధాంతము లన్నింటిలో నతివిచిత్రకరమగు రాద్ధాంతమేదియన సంస్కృతభాష మనదికాదనుటయే. ఈ సిద్ధాంతము నెరింగించినది ఇసక్ టైలరు అను పాశ్చాత్య విద్వాంసుడు. సంస్కృతభాష యూరోపుదేశమునుండి మనలను జేరినదట. లిథూనియన్ (Lithunian language) భాషలో నెక్కుడార్షత్వము కల దట. తత్కారణముచే లిథూనియన్ భాషనుండి సంస్కృతభాష పుట్టి నదట. వారువ్రాసినవాక్యము లీక్రింద నుదహరించుచున్నాము.

"Sanskrit must have reached India from Europe"

(Isac Taylor's "Origin of Aryans P. 20)

(సంస్కృతభాష యూరోపునుంచి ఇండియాదేశము చేరియుండవలెను).

(ఇసక్ టైలరుగారి "ఆర్యులపుట్టుక" అను గ్రంథము).

పోష్కీ మొదలుగాగల యితర విద్వాంసులుకూడ నిదే యభిప్రాయమును వెల్లడించినట్లు తోచుచున్నది.

"The Lithunian language of Europe presents an archaic character which no other tongue niether the Avestan nor even the Vedic Sanskrit does and therefore the Lithunians appears to be the oldest and the only surviving relic of the most ancient Aryan race."

(Aryan cradle)

(అవెస్టాకంటెను వైదికసంస్కృతముకంటెను యూరోపులోని లిథూనియన్‌భాషయం దెక్కుడు యార్షత్వముకలదుగాన లిథూనియన్ జాతివారు పురాతనార్యులలో యిప్పటికి నిల్చియున్న శాఖఅని తోచుచున్నది.) "ఆర్యడోలిక"

ఈపై చెప్పిన రాద్ధాంతముల నిచ్చటనే ఖండించి మిగిలినసిద్ధాంతము లందుకొనెదము.

## ఖండనము

### సంస్కృతభాషమనదే

కొందఱుపండితు లసూయచే నిట్లు విపరీతసిద్ధాంతముల ప్రతిపాదించినను మరికొందఱు చక్కగవిమర్శించి వ్రాసినయభిప్రాయములు గలవు. ఫ్రెంచిదేశములోని భాషావేత్తయొకఁ డిట్లు వ్రాయుచున్నాడు:—

"The Sanskrit is in itself the most irrefutable and most simple proof of Indian origin of the races and of India's Maternity."

(సర్వమానవజాతికిని హిందూదేశమే మూలకందమని చూపుటకు సంస్కృతభాషయే నిర్వివాదనిదర్శనము. హిందూదేశమే సర్వజననియనుటకుకూడ నిదియె సాక్షి).

ఇంకొకచో (Professor Hofer) హొఫర్ దొరగారిట్లువ్రాసిరి.

"The most Archaic forms of Aryan speech are preserved in the Rigveda & Avesta and the cradle of the Aryans must have been in the region where Sanskrit and Zend were spoken."

(ఋగ్వేదమునందును అవెస్టాయందును మిక్కిలి యార్షత్వము కలదుగాన ఆర్యులు జెండు, సంస్కృతభాషలు మాట్లాడుచోట పుట్టియుండవలెను).

కర్జన ('Curzon) అను విద్వాంసుడుకూడను తనవ్యాసములో నీక్రిందివిధముగా వ్రాసియున్నాడు.

"I venture to affirm that they, zend, Greek, Latin, Gothic etc. have all sprung at different periods from the Sanskrit"

(జెండు, గ్రీకు, ల్యాటిన్, గోథిక్ భాష లన్నియు సంస్కృతమునుండియే వేర్వేరుకాలములం దుద్భవించినవి).

(Journal of R. A. S. of G. B. & I. Vol XVI)

ఇంతియగాక యింకొక పాశ్చాత్య విద్వాంసుడు Mr. W. C. Taylor (డబ్లు. సి. టైలరు) సంస్కృతభాష విషయమై రాయలుయేషియాటిక్ సొసైటీ జర్నలులో నీవిధముగా వ్రాసియున్నాడు.

"It was an astounding discovery that Hindustan possessed, in spite of the changes of realms and chances of time a language of unrivalled richness and variety: a language, the parent of those (dialects that Europe has fondly called classical—the source alike of Greek flexibility and Roman Sttrength."

Mr. Taylor's paper on Sanskrit Literature in the Journal of the Royal Asiatic Society Vol II)

(హిందూదేశములో రాజ్యములు మారినవి. కాలము విషమించినది. ఎన్నివిపత్తులు సంభవించినను యసమానవైభవములతోడను, యనిర్వర్ణనీయవైచిత్ర్యములతోడను విలసిల్లిన యీభాష, యూరోపుఖండములోని సమస్తభాషా ప్రకృతులకు తండ్రియై తేజరిల్లిన యీభాష, గ్రీకుభాషలోని మెత్తందనమునకును రోమకభాషలోని బలసంపత్తికిని మూలాధారమైన యీ (సంస్కృత) భాష యిప్పటికిని హిందూస్థానమందిట్లు లభించుటఁజూడ నింతంతనరాని విచిత్రము. లూయిజకాలియటు (M. Louis Jacollitor) అను ఫ్రెంచి కవీశ్వరు డొకడు తన యభిప్రాయము నొకఫ్రెంచి గ్రంథమునం దిట్లు వ్రాయుచున్నాడు:—

"The primitive language from which ancient & modern idioms are descended."

(La Bible Dance L'Inde P. 178)

(పురాతనాధునాతనభాషా ప్రయోగములన్నియు యీఆదిభాష (సంస్కృతము) నుండియె యవతరించినవి.)

పాశ్చాత్య విద్వాంసులలో నగ్రగణ్యులని పరిగణింపబడిన ప్రోఫెసరు మోక్షమూలరు (Prof Max Muller) దొరగారు ఇండియాలో సంస్కృతభాషను ప్రవాహప్రాయముగా పండితుల వివాదములలో వ్యవహరించుచుండగా తమరు చూచినట్లు చెప్పుచు సంస్కృతభాష విషయమై యీక్రింది విధముగా వ్రాయుచున్నాడు.

"Yet such is the marvellous continuity between past & present in India that in spite of social convulsions, religious reforms, foerign invasions, Sanskrit may be said to be still the only language that is spoken over the whole extent of the nast country. Even at the present moment after a century of English rule & English teaching I believe Sanskrit is more widely understood in India that Latin was in Europe at the time of Dante." *

(India, What can it teach us P. 80)

"To fathom anceint India, all knowledge acquired in Europe avails nought; the study must recommence as a child learns to read and the harvest is too distant for lukewarm encergies"

(సంఘములలోని విప్లవములచేతను, మతములలోని సంస్కారములచేతను, పరదేశస్థుల దండయాత్రలచేతను, విపత్పరంపరల కఠినమైనను హిందూదేశమునం దిప్పటికిని సంస్కృతభాషయే సర్వత్ర మాట్లాడఁబడుచున్నది. ఇట్టి పురాతనాధునాతన పరిస్థితుల సామరస్యము మిక్కిలి యాశ్చర్యకరము. నూరేండ్లనుండి ఇంగ్లీషు ప్రభుత్వము ఇంగ్లీషుచదువు నడుమ తలపడినను సంస్కృతభాషయే నేటికిని ఇండియాలో సర్వత్ర అర్థమయినంత చక్కగా డాంటికాలమందు ల్యాటిన్ భాష యూరోపులో అర్థమయి యుండలేదు. (ఇండియా వాట్ కనిట్ టీచ్ అస్. పుట-౧౦.)

(పురాతన హైందవ విజ్ఞానసముద్రము యొక్కలోతు గనుఁగొన దలంచినచో మనము యూరోపుదేశములో సంపాదించిన చదువు గవ్వకయినను కొరగాదు. తిరిగి పిల్లకాయవలె నక్షరాభ్యాసముచేసి చదువుకొనవలెను. సోమరిపోతుల యొక్క మందమంద ప్రయత్నములకు ఫలమతిదూరము.)

ఇంక నిట్టి యభిప్రాయము లనేకములున్నను గ్రంథము పెచ్చుపెరుగునేమోయనుభీతిచే విరమింపదలంచితిమి. కాని పాశ్చాత్యవిద్వాంసులు కొంద అసూయాగ్రస్తులై సంస్కృతభాషను సర్వభాషా జననిగా నంగీకరించిన తమకేమో చిన్నతనమగునట్లు తలంచుచున్నారని యెఱింగియే కాబోలు (Professor Beams) 'బీం' అను దొరగారు "మనకిష్టమున్నను లేకున్నను సంస్కృతభాషను సర్వమాతృకగా నంగీకరించక తప్పదు." అని గంభీరముగా చెప్పుచున్నాడు.

"WE ARE DRIVEN, WHETHER WE LIKE IT OR NOT, to look to Sanskrit the oldest extant forms and we undoubtedly find them there."

Prof Beams artich (J. R. A. S. Vol. V.

(సర్వభాషలలోని పురాతనాపరూపప్రయోగము లన్నింటికి మూలములను సంస్కృతభాషలోనే మన కిష్టమున్నను లేకున్నను వెదకవలసివచ్చినది. అక్కడనే సందేహనివృత్తి యగుననుట నిర్వివాదము.)

ఇంతవరకు సంస్కృతభాషా విషయకమగు సిద్ధాంతమును స్థాపించగలిగినారము. ఇకముందు మనపూర్వు లెచ్చటివారో విచారించి నిరూపించెదము.

---

# వేదభూమి

## 3-వ ప్రకరణము

### (3) ఉత్తరధ్రువఖండ సిద్ధాంతము

ఆర్యులయొక్క జన్మభూమి విషయమై మూడుసిద్ధాంతములు ప్రకటింపబడినవి. అందు మొదటిది యుత్తరధ్రువఖండ సిద్ధాంతము; రెండవది యూరోపు సిద్ధాంతము; మూడవది మధ్యయేషియా సిద్ధాంతము; నాల్గవది ఆర్యావర్త సిద్ధాంతము. ఈ నాల్గు సిద్ధాంతములీక్రింద క్రమముగ నిరూపించబడుచున్నవి.

### ఉత్తర ధ్రువఖండ సిద్ధాంతము

ఈసిద్ధాంతప్రకారము మన యార్యావర్తము ప్రప్రథమమందు శీతోష్ణస్థితియందసహ్యమై, మనుష్యసంచారమున కయోగ్యమై, యుండినట్లును, అట్టికాలమందు ధ్రువఖండము తగినంత చలియు, వేడిమియు, గలిగి మనుష్యనివాసమున కర్హమై యుండినట్లును, ప్రతిపాదించుచు మనుష్యు డాయుత్తరధ్రువఖండమునుండి బయలువెడలి దక్షిణయేషియా భాగములకు వలసవచ్చినట్లు స్థాపించుచున్నది. ఈసిద్ధాంత ప్రతిపాదకులు ఫ్రెంచిదేశస్థులగు (M. D Saporta) యం. డి. సపోర్టా మున్నగు పండితవర్యులు. వీరీ క్రింద బొందుపరిచిన విధముగా వ్రాసియున్నారు.

"The entire human race originated on the shores of the Polar Sea at a time when the rest of the Northern hemisphere was too hot to be inhabited by man."

(శేషించిన ఉత్తరభూగోళ మత్యుష్ణమైయుండి మానవనివాస యోగ్యముకాని కాలమందు సమస్తమనుష్య జాతులును ధ్రువసముద్ర తీరమునందుండి బయలువెడలినవి).

ఈఫ్రెంచిపండితుని యభిప్రాయము ననుసరించియో కాబోలు (Dr. Warren) డాక్టరు వారెన్ దొరగారుకూడ.

"The cradle of human race was at the North Pole"

"The Paradise Found" by Dr. Warren

(మనుష్యజాతియొక్క శైశవడోలిక ఉత్తరధ్రువఖండమం దుండినది.)

ఇట్టిసిద్ధాంతమునే మరికొందరు పాశ్చాత్యు లూహించి యుండిరి కానికొంతమార్పుతో నిట్టి యభిప్రాయమునే లోకమాన్యబాలగంగాధర తిలకుమహాశయు లిట్లుస్థాపించిరి:—

"The home of the ancestors of Vedic people was somewhere near the North Pole before the last glacial Epech"

"Arctic Home" by Lok B. G. Tilak"

అంత్యహిమప్రళయయుగమునకు పూర్వమందు వైదికమానవ నివాస ముత్తరధ్రువఖండనుం దెచ్చటనో యుండెను.

కావున పర్యవసానమందు స్థాపింపబడిన యుత్తరధ్రువ సిద్ధాంతము నిట్లనేకులు బలపరచినను ఇతరప్రమాణముల నవలోకించినచో నిట్టి సిద్ధాంతము నిలువజాలదు.

ధ్రువసిద్ధాంత ఖండనము

'సపోర్టా' ధొరగారు వ్రాసినవ్రాతలు విద్వాంసులను మెప్పించనట్లు కొంత యసంతుష్టిని కనుపరచుచు (Professor Rhys) ప్రొఫెసరు రైసుదొరగారిట్లువ్రాసియున్నారు.

"He explains himself in clear and forcible terms but how far his hypothesis my satisfy the other students of this fascinating subject, I cannot say"

Rhy's Hibbort Lectures pp 631-3

(సిద్ధాంతమును స్ఫుటములగు తీవ్రయుక్తులతో స్థాపించియున్నను యిట్టిమనోహరవిషయమందు విద్యార్థులెట్లు తృప్తిజెందగలరో నేనే చెప్పజాలను")

ఇట్లు 'సపోర్టా'సిద్ధాంతము విషయమై రైసుదొరగారు ప్రకటించిన భీతి నటుండనిచ్చి ప్రస్తుత మీసిద్ధాంత మెట్లునిలువనో చూతము.

1. మేము ప్రథమాధ్యాయమందు సృష్టిక్రమము నిరూపించుచు మనుష్యోత్పత్తి యార్యావర్తమందే ప్రప్రథమమున చూడఁబడినట్లు నిరూపించితిమి. మానవుఁడీ యార్యావర్తమనసహ్యమగు వేడిమిగలదిగానుంటచే నిచట పుట్టియుండడని సపోర్టా ధొరగారి సిద్ధాంతమును ప్రతి

ఘటించుచు నీయార్యావర్తము 'పూర్వకంబ్రియన్ యుగము'లోనిదనియు, ధ్రువఖండము దానితరువాత వెడలిన 'సిలూరియన్ యుగము'లోనిదనియు, ప్రొఫెసరు మెడ్లికాటు, బ్లాన్‌ఫర్డు (Professor medlicott & blanford) దొరలు ప్రకటించుచున్నారు.

2. శీతోష్ణస్థితులవిషయమం దార్యావర్తమునందు కూడను ధ్రువఖండముతో సమానమగు శీతోష్ణయోగ్యతలు కలిగియుండినట్లీ క్రిందివిధముగా వ్రాసియుండిరి.

"There are some very curious indications of a low temperature having prevailed in the Indian area at very ancient epochs"

(Manual of Geology) PXXII

(అతిపురాతనమగు యుగకాలమందుకూడను ఇండియాలో తగినంత వేడిమాత్రమే యుండినట్లు మిక్కిలి సొగసైననిదర్శనములు గలవు.)

(3) వలసక్రమ మెప్పుడును ఉత్తరమునుంచి దక్షిణమునకు రాలేదనియు, తూర్పునుంచి పడమటికి వెళ్లినదనియు, చాలామంది తలంచుచున్నట్లీ క్రిందివాక్యమువల్ల తేలగలదు.

"We have glimpses into some of the early human migrations from that Eastern Centre, whence so many successive waves of population have invaded Europe"

Encyclopeadia Britt Vol. X. P. 366

ప్రాగ్దేశనుండి మానవతరంగములు వెనువెంట బయలుదేరి యూరోపుఖండమును వెల్లివిరిసినట్లు కొన్ని నిదర్శనములున్నవి).

(4) అమెరికాదేశవిద్వాంసుడగు దానాదొరగారు ప్రాచీఖండమే సర్వజనులకు జన్మభూమియనియు, అచ్చటనుండియే మనుష్యుడు పుట్టి తనవిజ్ఞానసస్యములను ప్రపంచమందంతటను వెదజల్లెననియు, వ్రాసినట్టి విషయమును 12వ పేజీలో తెలిపియుంటిమి.తత్సందర్భములందు మానవుడు ధ్రువఖండమందుండి బయలుదేరె ననుటదుస్సాధ్యముగదా.

(5) ఉత్తరమునుండి దక్షిణమునకు వలసవచ్చినట్లు నిరూపించగల నిదర్శనములేవియు లేవనియు, ఉత్తరజాతులు దక్షిణభూములలో వర్ధిల్లజాలవనియు పండితులు తలంచియున్నారు.

"The cases are not sufficiently numerous to indicate any law of migration from North to South nor is the tendency to survival of Northern races in India) univ rsal.

(Manual of Geology P LXX

(ఉత్తరమునుండి దక్షిణమునకు వలసవచ్చినట్లు చూపగలనిదర్శనములు చాలతక్కువగావున్నవి. ఇంతియేగాక (ఉత్తరజాతులీయిండియాలో జీవించగలుగుట మిక్కిలి అసామాన్యముగా తోచుచున్నది.)

ఇట్టి అభిప్రాయమును (Isacc Taylor) ఇసక్ టైలరుదొరగారు బలపరచుచు యీక్రిందివిధముగా నుడివిరి.

"As a rule it is found that Northern races die out if transplanted to the south and Southern races become extinct in the North"

"(ఉత్తరజాతులను దక్షిణమందు నాటినచో నశించును. దక్షిణజాతులను ఉత్తరమునందు నాటినను మాసిపోవును).

(6) సమస్త విషయములందు ప్రాముఖ్యతవహించిన మనపురాతను లార్యావర్తమందు చిరకాలము నివసించి కాలక్రమముగ నూతన భూముల గనిపెట్టి క్రొత్తక్రొత్త రాజ్యముల స్థాపించవలెనను తీవ్రప్రయత్నములతో సర్వదిశలకు నడిచి యక్కడక్కడ నిలిచిరి. ఇదే ప్రకార మొకశాఖవారిచటినుండి బయలువెడలి ధ్రువఖండమునకేగి కొంతకాల మచ్చట నివసించినట్లు పూర్వ హిమయుగ కాలీనము లగు కొన్ని నిదర్శనములు కనుపడుచున్నవి. ఇట్టినిదర్శనములను ఋగ్వేదములోనుంచి మున్ముందువ్రాసి జూపెదము. హిమప్రలయమునకు పూర్వమచటనే నివసించి ప్రలయమువచ్చిన వెంటనే తిరిగి బయలువెడలి స్వకీయ జన్మభూమియగు యార్యావర్తమును వెదకికొనుచు దక్షిణముగా బయలుదేరి వచ్చునపుడు హిమవత్పర్వతమును ఉత్తరగిరి అని పిలిచినట్లు శతపథ బ్రాహ్మణమునందు వ్రాయబడియున్నది. ఇట్టి సందర్భములో ధ్రువఖండమందుండి యిచ్చటికి వచ్చినవారియొక్క స్వదేశము ధ్రువఖండమగుచో హిమవత్పర్వతము వారికెట్లు యుత్తరగిరి కాగలదు? దక్షిణగిరి యని పిలువవలసియున్నదిగదా. అట్లుగాక వారంద అంతకు ముందీయార్యావర్తమందుండి తాత్కాలికముగా ధ్రువఖండమేగిన జాతిగాన యార్యావర్తమం దున్నప్పుడు హిమవత్పర్వతము వారికి యుత్తరగిరియేగాన ఆపేరునే మరువకుండుటచే తిరిగి స్వదేశములకు వచ్చుతరి తమకభ్యస్తమగు యుత్తరగిరినామమునే వాడియుండవలెను. కనుక లోకమాన్యులు వ్రాసినరీతిగా హిమయుగమునకు పూర్వము

మనఆర్యులు ధ్రువఖండమందు కొందరుండినట్లే తేలినది.వీరు హిమప్రలయమురాగానే చలికితాళజాలక సర్దిక్కులకు పారినట్లును అందులో కొన్నితెగలవారు తిరిగి వారిజన్మభూమియగు యార్యావర్తమునకువచ్చినట్లును పారసీకవేదమగుజెండవెస్టాలో కూడవ్రాయబడియున్నది.

అట్లగుటచేసి ధ్రువఖండ మార్యావర్తముకంటె పురాతనము కానిదగుటచేతను,మనుష్యవసతికితగిన వేడిమికలిగియుండుటచేతను,వలసబోయెడి క్రమము ఉత్తరమునుండి దక్షిణమునకు రాజాలనిదగుటచేతను, మనుష్యుం డాదియందు ప్రాచీఖండమందే అవతరించి యుండుటచేతను, ఉత్తరజాతులు దక్షిణములో వసింపలేకుంటచేతను, హిమవత్పర్వతమును ఉత్తరగిరియనుటచేతను, ధ్రువఖండసిద్ధాంతము ఖండితమయినది. ఆర్యులిచ్చటివారేగాక ఉత్తరధ్రువగోళమునుండి వచ్చిన జాతియే యగుచో యిప్పటికి దేశకాలవైపరీత్యముచే నామావశిష్టమయి యుండవలసినట్లు పాశ్చాత్యవిద్వాంసులు చెప్పుచున్నారు. అట్లుగాక పూర్వజ్ఞానబలసంపదలయందు చెక్కుచెదరకయు, తేజస్వితయందు మసకబడకయు, బ్రాహ్మణు లనిర్వచనీయమగు ప్రఖ్యాతి నిప్పటికి వడయుచున్నట్లు కొందరితీరుగ వ్రాసియుండిరి.

"The Brahmins therefore were a body of men, who in the early stage of this world's history bound themselves by a rule of life the essential precepts of which were self culture & self restraint. The Brahmins of the present day are the result of nearly 3000 years of heridiiary education and self restraint and they have evolved a type of mankind quite distinct from the surrounding population. Even the passing traveller in India marks them out ... . He is an example of a class becoming the ruling power in a country not by force of areas but by the vigour of heriditary culture & temperance. one race has swept across India after another, dynasties have risen and fallen, religions have swept themselves over the land and disappeared. But since the dawn of history the Brahmins have calmly ruled, swaying the minds and recieving the homage of the people and accepted by foreign nations has the highest type of mankind in India"

Dr. Sir W. W. Hunter's History of India

(మానవచరిత్రయొక్క ప్రథమావస్థయం దాత్మజ్ఞానాదియమనియమాదులతో నిండియుండినట్టి యాచారములవల్ల జీవితనిబంధనల నేర్పఱుచుకొని యొక్కసంఘమై బ్రాహ్మణులు కట్టుబాటునందిరి.ఇప్పటి బ్రాహ్మణులును 3000 ఏండ్లనుంచి పారంపర్యానుగతములగు విద్యా

నియమాదులయొక్క సాఫల్యవిగ్రహములే యగుటంజేసి వారు తమ చుట్టు నావరించుకొనియున్న జాతులన్నింటిలోపల విలక్షణమైనజాతిగా వెలుగొందుచున్నారు, మార్గమునబోవు యేబాటసారియైనను బ్రాహ్మణుల ప్రత్యేకించి గుర్తించగలడు. ఖడ్గశతఘ్నికాదిమారణసాధనములచేగాక వంశపరంపరగా ననతరించిన స్వాత్మవిజ్ఞానవివేకాదిబలముతో దేశదేశములను పరిపాలింపఁజాలిన జాతికి బ్రాహ్మణులు ప్రథమోదాహరణములు. పరజాతులు వెనువెంటతరిమి చించిచెండాడి ఇండియానూడ్చినవి. రాజ్యములెన్నెన్నియోపెచ్చుపెరిగి చివరకు చచ్చుబడినవి. మత సంస్కారములు దేశమందంతటను గొల్లునగోలబెట్టి తుదకు చల్లగా మాయమైనవి. కాని మానవచరిత్ర ముదయించిననాట నుండియీబ్రాహ్మణజాతి సర్వజనమానసముల నాకర్షించుచు వారిచే నొసంగబడు సపర్యల నందుకొనుచు పరదేశవాసులచేత సైతము సార్థకముగ నగ్రజన్మయను ప్రఖ్యాతినివడయుచు నిప్పటికి పరిపాలించుచునే యున్నది.

(హంటరుగారి హిందూదేశచరిత్రము)

The paramount position which the Brahmins won resulted in no smal measure from the benefits which they bestowed to mankind

("Indian Empire" P. 96 & 97)

(బ్రాహ్మణులు నేటికివరకు సంపాదించికొన్న మహోన్నత గౌరవము వారు మానవజాతి కొసంగిన పరోపకార సంపదవల్లనే చాలవరకు లభించినది.)

"ఇండియన్ ఎంపైరు" P 96 & 97

Light of complexion, his forehead ample his countenance of striking significance his lips thin, mouth expressive, his fingers long, his eyes quick and sharp his carriage noble and almost sublime, the true Brahmin, uncontaminated by any European influence and manners, with his intense self-conciousness with the proud conviction of superiority depicted in every muscle movement of his body is a wonderful specimen of humanity walking on God's earth.

(Sherrang's Hindu Tribes & Casts)

(తేజోమయమగు మోముసొంపుతోడను, విశాలమైన నెన్నొసలుతోడను, ప్రత్యేకప్రాముఖ్యత గనుపరుచు ముఖవిలాసములతోడను, పలుకుఁగొలుకు నోటితోడను, పొడవులగు వ్రేళ్లతోడను, వడిగలిగి

వాడియగు కన్నుంగవతోడను, గౌరవమై శాంతమగు నడకతోడను, గురుతింపబడు సద్బ్రాహ్మణు డిప్పటికిని ఐరోపాదేశీయాచార సంచారములచే మురికిజెందక తీక్ష్ణమైన స్వాత్మ విజ్ఞానమును, స్వాత్మ గౌరవమును, స్వాత్మ నిశ్చయమును, తన ముఖారవిందముయొక్క ప్రతినాళమునందు ప్రకటించుచు ప్రత్యంగ సంచలనమందు నిరూపించుచు నీపరమేశ్వరనిర్మితముభూమిని మెట్టినసర్వమానవజాతులలోనుత్కృష్టమై యాశ్చర్యజనకమైన జాతిగా విలసిల్లుచున్నాడు)

ఇట్టి సమగ్ర సద్గుణముల కాటపట్టయి యుండుటచేతనే కాబోలు మనువు ధర్మశాస్త్రము వ్రాయుచు అందు బ్రాహ్మణులను సర్వదేశములం దున్నవారికిని గురువులనుగా నిరూపించెను.

శ్లో. ఏతద్దేశ ప్రసూతస్య సకాశాదగ్రజన్మనః
స్వంస్వంచరిత్రం శిక్షేరన్ పృథివ్యాంసర్వమానవాః.

(మనుస్మృతి ౨. ౨౦.)

(ఈ యార్యావర్తమందు జన్మించిన బ్రాహ్మణుని వద్దనుండి పృథివియందలి మానవులందఱు వారివారి సదాచారములను నేర్చుకొనవలెను.)

కాన మనయార్య లుత్తర ధ్రువఖండస్థులగుచో పూర్వ విజ్ఞానబలసంపదలసమూలముగ గోలుపోయి దేశవైపరీత్యములచేతచిక్కి క్షీణించి యుందురేగాని యిట్లపూర్వములగు విద్యాబలగుణములతో విలసిల్లి యుందురా? నిశ్చయముగా నట్లుండజాలరు. మెట్టతామర మాగాణిలో నాటినట్లు,జలచరముల భూమిపై నిడినట్లు వాడివత్తలయి నశించియుందురనుట నిర్వివాదము. ఇంతవరకు ధ్రువసిద్ధాంతమును ఖండించునిదానముల నిరూపించితిమి. ఇకముం దైరోపాసిద్ధాంతము వెలువరించెదము.

—o—

# వేదభూమి.

## ౪-వ ప్రకరణము.

### ఐరోపా సిద్ధాంతములు.

ఈసిద్ధాంతమును పలువురు పలువిధములుగా ప్రతిపాదించి యున్నారు. ఏది యెట్లున్నను పర్యవసానమునం దార్యులయొక్క ప్రథమ నివాస మార్యావర్తమే కాదనియు, పోనీ యేయితర ప్రాగ్దేశమైనను కాదనియును, ఆర్యులాదిలో యూరోపు దేశమునుండి బయలువెడలి యీ దేశములకు వలసవచ్చిరనియు స్థాపించుటయే వారందఱియొక్క ముఖ్యోద్దేశము. ఈచర్చ అనేకముఖములుగా ప్రసరించినది.

"Tomascheck and others are for Eastern Europe. A few such as Von Loher etc. are for Germany, Fredrich Muller, Cuno etc, are for Central Europe, Linden Schmidt and others are for Northern Europe. Penka argues that Scandinavia was the cradle of the whole Aryan race. While Posche maintain that the Aryan race originated in the great Rokitno swamp."

"*Aryan Cradle*" *P 35.*

(టోమశ్చెక్కు మున్నగుదొరలు తూర్పు యూరోపుఖండమను చున్నారు. వాన్‌లోహరు మొదలగు కొందఱు పండితులు జర్మనీదేశముగా చెప్పుచున్నారు. ఫ్రెడ్రిక్కు ముల్లరు, కూనోదొరలు మున్నగు మరికొందఱున్నూ మధ్యయూరోపుగా నిర్ణయించియున్నారు. లిండెన్, స్మిట్టు ప్రముఖులు ఉత్తరయూరోపని స్థాపించిరి. ఆర్యుల కాదిమనివాసము స్కాండినేవియా దేశమని పెంకాదొరగారు చర్చించుచున్నారు. ఇది యిట్లుండ పోషీదొరగారు రాకిటినో లోయలో యార్యు లుద్భవించినట్లు వ్రాసిరి.'')

''ఆర్యడోలిక'' పుట ౩౫.

ఇట్లెన్నెన్నియో దారులంబడి బరుగులిడిన యీసిద్ధాంతమునకు ప్రోద్బలకరము లగు నిదానముల నిరూపించెదము:—

## ౧. కపాలాస్థితర్క సిద్ధాంతము.

(1) కపాలాస్థితర్కము:—ఈతర్కము మనుష్యుల పుఱ్ఱెలరకమును పరీక్షించి కాలనిర్ణయమునకు తోడ్పడుచున్నది. సాగపుఱ్ఱెజాతులు, గుండ్రపుఱ్ఱెజాతులు కోలపుఱ్ఱెజాతులని వేరువేరుగా మానవులను విభజించుచు అట్టి పుఱ్ఱెలముక్కలు భూగర్భమునం దేమట్టి దొంతరలలో దొరికినవో చూచి యిట్టివారీయుగకాలమం దుండిరని నిర్ణయించుచున్నారు. మనదేశములోని జనులపుఱ్ఱెలవంటివి యూరోపుదేశమందలి పురాతనమగు భూగర్భభాగమందు దొరికినట్లున్నా, తత్కారణముచే మనహిందూదేశార్యులు యూరోపుదేశమునుండి యిచ్చటికి వలసవచ్చియుండవలయుననియు నిర్ణయించి యున్నారు. ఈతలపుఱ్ఱెలతర్కము యథార్థసంస్థాపనమున కతిదూరమని మేమిక్కడనే వ్రాసి జూపెదము.

### ఖండనము

మనదేశమందలి పురాతనార్యులు హిమయుగమునకుముందు సమస్తదిశలకు వలసబోయి అక్కడక్కడ నిలిచి యచ్చటచ్చట రాజ్యముల స్థాపించుకుని నివసించినట్లును, హిమప్రళయమువచ్చినపుడు కొందఱుతిరిగి యార్యావర్తమునకేగుదెంచినట్లును, యిదివరకే మేము ౨౧ వ పుటయందు వ్రాసియుంటిమిగదా. ఈవిషయమును బలపరుచు నిదర్శనములు ఋగ్వేదములోను పారశీకవేదములోను విశదముగా వ్రాయబడియున్నవి. దీనిప్రకారము హిమయుగమునకు పూర్వము మన దేశమందలి యార్యులలోని కొన్నిశాఖలు యూరోపు, మధ్యాసియా భాగములలో నివసించి యుండిరనుట నిర్వివాదాంశము. అట్టి సందర్భములలో మనతలకాయపుఱ్ఱెలవంటివి యూరోపులో నెక్కడనో దొరికినంతమాత్రము చేత నక్కడివారే యిక్కడికి వచ్చిరనుట దురూహాకల్పితమున్నూ, హైందవ పారశీక వేదప్రదర్శితనిదర్శనములకు కేవలవిరుద్ధమున్నూ అగుచున్నది. పురాతనతమములగు ఋగ్వేదాదులలో విస్పష్టముగా నిరూపించబడిన సందర్భములను వీరు కుతర్కములచే నిర్మూలింప గడంగుట పరమసాహసము గాని వేరుగాదు.

## ౨. సంస్కృతభాషాతర్క సిద్ధాంతము.

(2) సంస్కృతభాషాతర్కము:- ఈభాషాతర్కము సంస్కృత భాషకు ప్రాథమికత్వము దొలగించి లిథూనియన్ భాషయందు దార్ఢ్యత్వ మెక్కుడుగా నున్నదని చెప్పుచు లిథూనియన్ భాషనుండిసంస్కృత భాష పుట్టిన దనియు, లిథూనియన్ జాతివారే యిచటి యార్యులకంటె చాలా పురాతనులనియు చెప్పును, ఇది పోపీసు దొరచేత స్థాపించబడినది. సంస్కృతభాష మనదికాదనియు యూరోపుదేశమునుండి యిచ్చటికి దిగివచ్చినదనియు కొందఱు దొరలు వ్రాసియున్నారు. ఈవిషయ మిదివరకే రెండవ ప్రకరణమందు నిరూపించియుంటిమి. వాఙ్మయమును మున్నిడుకొని జాతియందైక్యము స్థాపించ వీలుకాదనిమరికొందఱు తలంచుచున్నారు.

ఖండనము

సంస్కృతభాష మనదే యనియు, లిథూనియన్ భాష యందెక్కు దార్ఢ్యత్వ మున్నదనుట పొరపాటనియును కూడ రెండవప్రకరణమందు వ్రాసియుంటిమి. ఐరోపాసిద్ధాంతమునకు నాయకుడగు ఇసకు టైలరు (Isac Taylor) దొరకూడ, యెట్లు మనసావ్రాసెనోగాని.

"The cradle of Aryans must have been in the region where Sanskrit and Zend were spoken"

"*Origin of Aryans*" *P. 39.*

ఆర్యుల శైశవడోలిక సంస్కృతభాష జెందుభాషలు వ్యవహరింపబడెడు దేశమునందయి యుండవలెనని చెప్ప నొడంబడిరి. ఇంతటితో విరమించక

"The Sanskrit leterature is older by nearly 3,000 years than the Lethunic" (P. 258).

లిథూనియన్ భాషకంటె సంస్కృతభాష 3000 ఏండ్లు పురాతనమైనదని వ్రాసిరి. స్వకీయసిద్ధాంతమున కీనిర్ణయమువిరుద్ధమని యెఱింగియు సంస్కృతభాషకే ప్రాథమికత్వమిచ్చి చివరకు గత్యంతరము గానక వాఙ్మయనిదర్శనములు జాతియందైక్యతను స్థాపించజాలవని

వ్రాసిచ్చిరి. కాని యిట్లు వాఙ్మయనిదర్శనము లంగీకరించకుండుట కేవల మనుకూల తర్కముగాని వేరొండుగాదు. ఫ్రెంచిదేశములోని విద్వాంసుడగు లూయిజకోలియట్ (M Louis Jacolliot) దొరగారున్నూ, మరియు ననేకులగు పండితవర్యులున్నూ వాఙ్మయనిదర్శనముల నంగీకరించుచు నీవిధముగా వ్రాసియున్నారు.

" The Sanskrit is in itself the most irrefutable and most simple proof of the Indian origin of the races of Europe and of India's Maternity. " P. 21.

*Louis Jacolliot.*

(యూరోపులోని జాతు లిండియానుండి సముద్భవించినవనియు, ఇండియా సర్వజాతుల కాదిమాత యనియు స్థాపించుటకు సంస్కృత భాషయే నిరాక్షేపణీయమైనట్టియు, అపరిమితస్ఫుటమైనట్టియు ప్రబల స్వతంత్ర నిదర్శనము.)

లూయి జకోల్లియట్

I venture to affirm they (all languages) have sprung from Vaidik sanskrit, the peculiarly primitive tongue of the Aryan race.

*Mr. " Curzon's Essay " J. R. A. S.*

(ఆర్యజాతియొక్క మిక్కిలిపురాతనమగు వైదికసంస్కృతభాష నుండియే సర్వభాషలు బయలువెడలినట్లు నేను నొక్కివక్కాణించ గలను'')

రాయలు ఏషియాటిక్ సొసైటీ పత్రికయందు ''కర్జన్‌దొరగారి వ్యాసము''

ఇట్టి అభిప్రాయములనే యనేకులు ప్రతిపాదించియున్నారు. సూక్ష్మపరీక్ష గావించి చూచినచో వాఙ్మయ నిదర్శనముల తిరస్కరించుట కేవలవితండరాద్ధాంతము. అట్లుగాక వాఙ్మయసాదృశ్యము జాత్యైక్యతను స్థాపించ జాలనిచో పురాతనభాషలయం దొకటినొకటి పోలియుంట కేమికారణముచెప్పగలము? కావున వాఙ్మయ సాదృశ్యము నంగీకరించకతప్పదు. సంస్కృతభాషనే సర్వజననిగా చెప్పక తప్పదు. ఈకారణముచేతనే సంస్కృతభాష వ్యవహరించుజాతి నాదిమజాతిగా నొప్పుకొనక తప్పదు.

## 3. వలసక్రమ విషయకసిద్ధాంతము.

వలసక్రమ విషయక తర్కము:—ఇదియే ఇసక్ టైలరు దొరగారి సిద్ధాంతమునకు జీవము. యూరోపుఖండము బొంగరపుపై భాగమునవలెనున్నది. ఇండియా దేశము బొంగరపు సూదివలె నడుగున యెక్కడనో యున్నది. మరొక దృష్టాంతముకూడ చెప్పెదము. యూరోపు గోదుమగూడువలె నున్నది. ఇండియా గోదుమ చేతిపిడివలె నొక మూల నున్నది. యూరోపులో జర్మనులు, కెల్టులు, స్లేవులు, గ్రీకులు, ల్యాటినులు, కెల్టులు, అను ఆరుజాతులున్నవి. ఈ యారుజాతులును ఇండియా యార్యులనుండి పుట్టినవని చెప్పుటకు జంకుచు యిసక్ టైలరు దొరగారు విపరీతతర్కమునకు దిగుచున్నారు. ఇండియానుంచి ఆరు శాఖలుబయలుదేరిఆరుతడవలువలసవచ్చియీఆరుజాతులనుయూరోపులో నిలబెట్టిన వనిచెప్పుట కేవల మసంభవమట. ఆరుశాఖలవా రిండియానుంచి యారువలసగుంపులుగా వచ్చినట్లుచెప్పుట కంటె యీఆరుకుటుంబములవారివంటివారిలో నొకరుచీలిపోయిఇండియాలో ఆర్యులుగా నిల్చిరనుట వారికి సంభవముగా తోచుచున్నదట.

Which is more probable hypothesis that of a single migration......... or six distinct migrations of six separate peoples.

ఒక్కజాతి చీలి వలసబోయిన దనుటయా? లేదా ఆరువలసలు క్రమముగ బయలువెడలి ఆరుజాతులు బుట్టించినవనుటయా? ఏది యెక్కువ సంభవమగు సిద్ధాంతము? అనిఇసక్ టైలరుదొరగారు అడుగుచున్నారు. మనఆర్యులు దేశద్రిమ్మరులట. ఒకచోట స్థావరముగా కాపురముండు జాతిగాదట. అందువల్ల యూరోపులో స్థావరముగా కాపురమున్నజాతులు దేశద్రిమ్మరులగు హిందూదేశపు ఆర్యులనుండి బుట్టియుండరట. మనఆర్యులెప్పటికిని ద్రిమ్మరిజాతులుకారనియు, వ్యవసాయవృత్తి నవలంబించుకొని స్థిరనివాసము స్థాపించుకొని జీవించు జాతియనియు మున్ముందు వేదములోనుండి నిదర్శనముల కనుపరచెదము. యూరోపులోని జాతులు పరదేశవాసస్థులయినట్లు తనకెట్టి నిదర్శనములు కనుపడుట లేదట. ఐరోపాదేశభాషలకును సంస్కృతభా

షకును గల సాదృశ్యసామరస్యసంబంధముల నేమూల ద్రొక్కదలచిరో ఎట్లుసమర్థించగలంచిరో తెలియదు. సమూలముగా వాఙ్మయ నిదర్శనముల తిరస్కరింప సాహసించుటకు ఇనకుశైలరుదొరగారు నేవిధమయిన సంతృప్తికరములగు కారణములను ప్రకటించియుండలేదు.

ఖండనము.

ఇండియాదేశ మేమూలనో బడియుండినంతమాత్రముచేత ఆఇండియానుండి శాఖాప్రాయముగా వలసక్రమములు సంభవించుట దురూహ్యమా? శైలరుదొరగారిసిద్ధాంతము లోక సామాన్యమేమో చూతము బౌద్ధమతము టిబెట్టు, మంగోలియా, మంచూరియా, కొరియా, జపాను, చైనా, కొచ్చించైనా, సైయ్యము, బర్మా, మున్నగు పది పన్నెండు రాజ్యములలో ముఖ్యమతముగా విలసిల్లుచు భూగోళమందలి జనసంఖ్యలో మూడవభాగమునకు మతమైయున్నది. ఇండియా దేశము నే మూలనో యొంటరిగా చీలిపడియుండి బౌద్ధమతప్రచారమే కొద్దిగా గలిగియున్నదిగదా. గనుక శైలరుదొర గారి సిద్ధాంతప్రకారము ఇండియానుండి పది పన్నెండువలస గుంపులు బయలుదేరి యీపై చెప్పబడిన పదిపన్నెండు రాజ్యములలో బౌద్ధ మతమును స్థాపించినవనుటకంటె ఆపన్నెండురాజ్యములనుండి యొక శాఖచీలి ఇండియాకు చేరినట్లు చెప్పవలసియున్నది; వారిసిద్ధాంతప్రక్రియ యిట్టిదే గదా. బౌద్ధమతమునకు జన్మభూమి ఏదో మనమెఱుంగమా? ఏమూలనో పెడగా బడియుండినంతమాత్రముచేత ఇండియా దేశము తనకుపైన గొడుగుబుట్టవలెనావరించియున్న పన్నెండు దేశములకు మతప్రదాత కాజాలకపోయెనా? ఇంకొకవిధముగా పరిశీలించి చూచెదము. యూరోపులోని పందొమ్మిది (౧౯) రాజ్యములు క్రీస్తుమతము నవలంబించి యున్నవి... ఏసియామైనరులోని పెలెస్టైను (Palestine) క్రీస్తుమతమునకు జన్మభూమియనిఅందరెఱుంగుదురు గదా. ఏదో పెడగాయున్న పెలెస్టైనులోనుంచి బయలుదేరి పందొమ్మిదిరాజ్యములను క్రీస్తుమత మావరించినట్లు చెప్పుటకంటె శైలరు గారు పందొమ్మిదిరాజ్యములలోనుండి యొకశాఖచీలి పెలెస్టైనుకు వలస

వచ్చినదని చెప్ప సాహసింపగలరా? వారిసిద్ధాంత మిట్టివిపరీతములనే గదా స్థాపించుచున్నది. కనుక టైలరుదొరగారి సిద్ధాంతము దురూహాపోహలచే బుట్టినదనియు, కేవలమసంభవమనియు, హాస్యాస్పదమనియు,నిరూపించితిమి. పాపము! వృక్షస్కంధ మొక్కదానినుండి సహస్ర శాఖలు మొలచినవనుటకంటె సహస్రశాఖలనుండి యొక్క వృక్షస్కంధము జారినదని చెప్పినచో టైలరుదొరగారు సంతోషింతురు గాబోలు? ఇంతటితో విరమించక కసిబోక మసిబూసుకొన్నట్లు

"To suppose that a small Aryan tribe first migrated to Europe and that the various Aryan languages were subsequently developed is practically equivalent to a European origin."

ఒక చిన్నఆర్యశాఖ యెచ్చటినుండియో యూరోపునకు వలస వచ్చి యార్యభాషాసముదాయమును నిర్మించెనని తలంచు టార్య జాతికి యూరోపుదేశజన్మత్వము నాపాదించుటయే.

అని వ్రాసుకొని మారెద్దే గెల్చెన దనుచున్నారు. ఇదియెట్లు సంభవించునో దురూహ్యముగా నున్నది. ఇంతటితో తనవిచిత్ర తర్క మాపక

"We find the main body of the Aryans in Europe and a small detached body in Asia."

ఆర్యులలోని ముఖ్యశాఖ యూరోపులోనే యున్నది, ఒక్క చిన్న యుపశాఖమాత్రము చీలిపోయి యేషియాకు చేరినది—అని తనలో తాను చెప్పకొని మనస్సును స్థిమిత పఱుచుకొనుచున్నారు. వీరి విపరీతాభిప్రాయముల నింతటితో వదలి యార్యులయొక్క జన్మభూమివిషయమై "ప్రొఫసర్ కీన్, డానా,దొరల (Prof Keane & Dana) యభిప్రాయము నీక్రింద బొందుపఱచెదము.

"Man originated in the East and Migrated thence to Europe."

"*Man past and present.*"

"It is therefore in accordance with all past anologies that man should have originated on some part of the great Orient"

"*Dana's Manual of Geology.*"

(మానవుడు ప్రాచీఖండమునం దుదయించి యూరోపు ఖండ మునకు వలసవచ్చియున్నాడు.)

(ప్రొఫసర్ కీన్)

మనుష్యుడు ఈగొప్ప ప్రాచీఖండమును దెచ్చటనో పుట్టెననుట గతచరిత్ర కనుగుణ్యముగా నున్నది.

(ప్రొఫసర్ డానా)

ఇట్టి పండితాభిప్రాయము లైరోపాసిద్ధాంతమును సమగ్రముగా ఖండించుచున్నవి. ఇంతియెకాక వలసక్రమము సూర్యసంచారము ననుసరించెననియు, ప్రాచీఖండము నుండి బయలువెడలి ప్రతీచీఖండము నకుఁ జేరెననియు పాట్' (Pott) మున్నగు దొరలిట్లు వ్రాయుచున్నారు.

"Migration has always followed the sun's course, westward from the east—The early migration of man appears to be from the east and the successive waves of enormous population seem to have invaded Europe even from the East"

" *Encyclopaldia Britannica* "

(వలసపద్ధతి సూర్యసంచారము ననుసరించి, తూర్పునుంచి పడమరకు నడచినది, ఆదియందు మానవుఁడు ప్రాచీఖండమునందుండి వలసవెడలినప్పుడు మహోత్తరమైన మానవతరంగములు వెనువెంట బొరలివచ్చి యూరోపుఖండమునంతను నింపి వైచినవి.)

"ఎన్సైక్లోపీడియా బ్రిటానికా"

ఈపైన వ్రాసిన ప్రకారము కపాలాస్థితర్కము వేదనిదర్శనముల ముందఱ నిలువజాలక పోవుటచేతను, లిథూనియన్ భాష సంస్కృతభాషకంటె ప్రాచీనమని చెప్ప వీలులేకపోవుటచేతను, వలసక్రమనిరూపణ లోకసామాన్యవిరుద్ధమని స్థాపించబడుటచేతను, పండితాభిప్రాయములు ప్రాచీఖండమునుండియే మనుష్యజాతిప్రస్థానమును నిర్ణయించుటచేతను, వలసపద్ధతి తూర్పునుండి పడమరకు సూర్యుని నడక ననుకరించినట్లు చెప్పుటచేతను, యూరోపు సిద్ధాంతము ఖండనము గావించి పిమ్మట మధ్యయేషియా సిద్ధాంతమునకుఁగడంగెదము.

# వేద భూమి

## 5-వ ప్రకరణము

---

### మధ్యయేషియా సిద్ధాంతము

ఈసిద్ధాంతము పలువురు మహాశయులు ప్రతిపాదించుటచేత నాదరింపబడినదిగా బరగుచున్నది. ఈదేశములోని ఆర్యులు హిమాలయపర్వతములోని కైబరు బోలను కనుమలనుండి పంజాబులోనికి దిగిరనియు, నంతకుముం దందఱు కలసి మధ్యయేషియాలో హిందూకుష్ పర్వతపరిసరప్రదేశములందు నివసించి యుండి రనియు, ఉత్తరదేశములన్నియు చలిదేశము లగుటచే నిండియాకు రాగానే చలిబాధ తీర్చుకొనగలందులకు అగ్నిసూర్యాదుల బూజించిరనియును, ఇట్టివిషయములను ప్రతిపాదించి పాఠశాలలో సైతము పసిపిల్లల కీ తప్పులతడకల బోధించిరి. మనలను పిచ్చివారిక్రింద గట్టుట కీ సిద్ధాంతముతే మూలకారణము. ఇండియాలోనికి ఆర్యులు రాగానే యంతకుముందు నివసించుచున్న దస్యురాక్షసాదిపూర్వనివాసజాతుల నోడించి దేశము నాక్రమించుకొని రనెడి యొకయపసిద్ధాంత మిందులోనే చేరి యున్నది. ఇవి కేవల మసంబద్ధములు. ప్రకృతము ననుసరించి మధ్యయేషియా సిద్ధాంతనిదానముల నీక్రింద వ్రాయుదుము.

చక్రసంచారతర్కము:—ఈసిద్ధాంత ప్రతిపాదకులు Prof.Schlegal,Spiegel ప్రొఫెసరు షెగలుష్మ్నా, ప్రొఫెసరు స్పీగెలు దొర లయి యున్నారు. వా రిట్లు ప్రతిపాదించుచున్నారు:—

" It is no wise probable that the migrations which have peopled so large a part of the globe should have commenced at its southern extremity, and have been constantly directed from that point towards the North and West. On the country, everything concurs to persuade us that the colonies set out from a central region in divergent direction. According

to this supposition, the distances which the colonists would have to travel 'up to the time of their definitive establishment become less immense; The vicissitudes of climate to which they were exposed become less abrupt; and many of the emegrant tribes would thus make an advantageous exchange, as regards fertility of soil and the temperature of the air. And where is this central country to be sought for, if not in the interior of the great continent in the neighbourhood and to the east of the Caspian sea?"

Origin of Hindus by Schlegel.

(ఏష్యాఖండముయొక్క యీదక్షిణభాగమునందో మినుకుమినుకుమనెడి యొక చిన్న ఇండియాదేశమునుండి మానవతరంగములు బయలువెడలి ఉత్తరముపడమరదిక్కులకు ప్రవహించి భూగోళములోని సమస్తఖండములను మనుష్యులతో నింపెనని చెప్పుట కేవల మసంబద్ధమేగాని వేరొండు కాజాలదు. అట్లుగాక బండిచక్రముయొక్క కుండనుండి చక్రపు ఆకులు బయలువెడలినట్లుగా నొక మధ్యస్థానమునుండి వలసగుంపులు నల్దిక్కులకు నడచి ప్రపంచము నంతను జనముతో నింపెనని చెప్పినచో జనులందఱకు సులభముగా నచ్చునట్టివిషయముగదా. ఇట్టి చక్రదళక్రమము నంగీకరించినచో స్వకీయజన్మస్థానమునుండి వలసపోవు దేశములకు నడవవలసిన దూరము తగ్గిపోవును. శీతోష్ణస్థితి వైపరీత్యము కడుకొంచెమగుటచే సహించుటకు వీలుగానుండును. భూమిఫలసాయతయందుశీతోష్ణములసహించుటయందును విస్తారమువ్యత్యాసముండదు గనుక ఎట్టిపరదేశమున కైనను సంతోషముతో మార్చుకొనగలరు. ఇట్టి మధ్యస్థాన మీభూగోళమం దెక్కడ నుండజాలునని వెదకెదము? క్యాస్పియనుసముద్రము (Caspian Sea) యొక్క తూర్పుభాగపరిసరమునందుగాక యింకెక్కడ నుండగలదు?)

ష్లెగెల్ దొరగారి హిందువులజన్మ.

"We may, therefore, at once set aside the supposition that India was the cradle of the Indo-Germanic race. We prefer to assume with Lassen that their original abode is to be sought

in the extreme east of the Iranian Country in the tract, where the Oxus and Jaxartes take their rise."

Spiegel's Avesta.

(ఇండియా దేశము ఇండో జర్మనీజాతుల కాదిమజన్మస్థాన మను సిద్ధాంతమును మనము తత్క్షణమే త్రోసిపుచ్చవచ్చును. వారి ప్రథమ నివాసము యిరేనియన్ దేశములో తూర్పుభాగమందు "ఆగ్సస్, జక్సార్టిస్"నదులు పుట్టుచోటనేయని లాసెన్ దొరగారు చెప్పిన ప్రకారమే మన ముకూడ నిర్ణయించవలెను.)

స్పీగెల్ "అవస్టా"

ఈవిషయమునే స్పష్టముగా బలపరచుచు బన్సెన్ (Bunsen) దొరగా రీవిధముగా వ్రాసిరి.

At the first dawn of traditional history, we see these Aryan tribes migrating across the snow of Himalayas, southwards towards the "Seven rivers"............That before this time they had been living in more Northern regions, within the same precincts with the ancestors of Greeks, the Italians, Slavonians Germans and Celts..........After crossing the narrow passes of the Hindu-Kush or Himalayas, they conquered or drove before th m as it seems without much effort, the original inhabitants of the Trans-Himalayan countries.

Bunsens outlines Vol I. Page-129, 131.

(మానవ చరిత్రోదయకాలమందాదిమార్య కుటుంబములు హిమాలయపర్వతపుమంచు(దిబ్బ)లదాటి దక్షిణముననున్న సప్తసింధు దేశమునకు వచ్చినట్లు మనకు కానంబడుచున్నది. అంతకుముందీకుటుం బము లన్నియున్నూ కలసి హిమాలయోత్తర దేశమందెచటనో గ్రీకు లు, ఇటాలియన్, స్లావియన్, జర్మన్, కెలుటుల కుటుంబములతో కలసి జీవించియుండిరి. హిందూకుష్ పర్వతముయొక్కగాని హిమాలయ పర్వతముయొక్కగాని కనుమలను దాటివచ్చి తమకు ముందిండియాలో నున్న అనార్యులగు మొరకుజాతుల నవలీలగా నోడించి తరిమివై చినట్లుకనుపడుచున్నది.

"బన్సెన్ వ్యాసము Vol: I"

ఇక్లే (Prof. Macdonele) మెక్డానెల్ దొరగారుకూడ వ్రాసిరి. ఈసిద్ధాంతము చాలమంది చరిత్రకారులచే నాదరింపబడుచున్నదని యును, పాఠశాలలోని పసిపిల్లలందఱకిక్లే నూరిపోయబడుచున్నదని యు మేమిదివరకే వ్రాసియుంటిమిగదా.

ఖండనము

వలసక్రమము చక్రదళములవలెనే ప్రసరించవలెనను నిర్ణయ మేమైన గలదా? మనమూహించుట కధికారమున్నట్లు తలంచితిమేని మానవుడు ప్రప్రథమమందు మధ్యయేషియాలో నవతరించినట్లు నిద ర్శనము లేవైనను చూపవలదా? అట్లుగాక మానవోత్పత్తి మన యార్యావర్తమునందే ప్రప్రథమమునందు జూడబడెనని మేమిదివరకె వ్రాసియుంటిమి. మాయొక్క అభిప్రాయమునకు సర్వపురాతనతమము లగు ఋగ్వేదాదులే సాక్ష్యములైనవి. వాని నిదివరకె వేము 12 పేజీ లో చక్కగా నిరూపించియున్నాము. ప్రొఫెసరుదానా, పొకాకు, జకొ లియటు మున్నగుదొరలుకూడా మానవుని ప్రథమసృష్టి మనయార్యా వర్తనమునందే సంభవించినట్లు వ్రాసినవ్రాతలుకూడా 12, 13 పుట లలో కనుపఱిచియేయుంటిమి. ఇప్పు డీసిద్ధాంతమును కడుసూక్ష్మముగా ఖండించు కొందఱుచరిత్రకారుల యభిప్రాయముల వ్రాసి చూపెదము. హిందూదేశ చరిత్రను వ్రాసిన (Lord Elphinstone)లార్డు యల్ఫిన్ స్టన్ దొరగారు

To say that it (emigration) spread from a central point is a gratutears presumption and even contrary to anology for emigration and civilisation have not spread in a circle but from east to west.

(Lord Elephinston's History of India) P. 95

(వలసపద్ధతి మధ్యస్థానమునుండియే బయలువెడలి చక్రదళముల వలె నల్దిక్కులకు వ్యాపించినదే యుండవలె నని చెప్పుట కేవలము సాహసమగు దురూహయేగాని వేఱుగాదు. ఇంతియెగాక లోకసామాన్య

మునకు సర్వవిరుద్ధము. వలసపోయిన పథానము, విజ్ఞాన విజృంభణము చక్రపద్ధతిలో నడిచియుండనేలేదు.తూర్పు నుంచిపడమటికి ప్రసరించినవి.)

లార్డు యల్ఫిన్‌స్టన్ దొరగారి హిస్టరీ ఆఫ్ఇండియా.

వలసవిధానము తూర్పునుంచి పడమరకు సూర్యుని నడకను పోలి నడచినట్లు పైననే వ్రాసియుంటిమిగదా. కనుక షెల్లెల్ దొరగారి చక్రదశసిద్ధాంతమును లార్డు యెల్ఫిన్‌స్టన్ చరిత్రకారుడు ఖండించియున్నాడు. ఇంతటితో విరమించక మన ఆర్యులందఱు మధ్యయేషియాలో నెచ్చటనో అన్నిజాతుల కుటుంబములతో కలసి నివసించి పిమ్మటచీలి పోయి యిచ్చటికి వలసవచ్చిరనియెడి బర్ సెక్ దొరగారి సిద్ధాంతమును న్నూ,స్ప్రిగెల్ దొరగారి ఆక్సన్ జక్యార్డుసు సదీచర్చనున్నూ ఖండించుచు

It is opposed to their foreign origin, that neither in the code of Manu nor I beleive in the Vedas, nor in any book that is certainly older than the code, is there any allusion to a prior residence or to a knowledge of more than the name of any country out of India. Even mythology goes no further than the Himalayan chain in which is fihed the habitation of Gods.

Elephinstion's History of India.

(మనుధర్మశాస్త్రములోగాని లేదా నేనెఱిగినంతవరకు వేదములలో గాని మరి యేయితర గ్రంథములోగాని హిందూదేశమందలి యార్యులిక్కడికిరాకముందు పరదేశములలో నివసించియుండినట్లుగాని లేదా హిందూదేశముదక్క యేపరదేశములనైనను యెఱిగియుండినట్లుగాని యేవిధములయిన నిదర్శనములు కానరావు. వారిపురాణములు సైతము హిమాలయపర్వతమును దాటిపోలేదు. దేవతల నివాసములనుకూడ హిమవద్గిరియందే స్థాపించి యున్నారు.)

ఇట్టియభిప్రాయమునే మూయిర్ (Muir) దొరగారుకూడ ప్రకటించియున్నారు. దాని నిచట వ్రాసి చూపెదము.

I must, however begin with a candid admission that, so far as I know, none of the Sanskrit books, not even the most

anscient, contain any distinct reference or allusion lo the foreign origin of the Indians.

Muir's Original Sanskrit Texts Vol II) P. 322

(నే నెరిగినంతవరకు ఏసంస్కృత గ్రంథములోగాని లేదాయింకనే పురాతన గ్రంథజాలములలో గాని హిందూదేశార్యులకు పరదేశజన్మత్వ, వాసత్వము లాపాదించగల నిదర్శనము లేవియు కనుబడలేదని నేను స్పష్టముగా మున్ముందె యొప్పుకొనకతప్పదు.)

మూయిరు ఒరిజనల్ సంస్కృతు టెక్స్టులు.

ఇట్లు నిదర్శనరహితము లగు విషయములలో చరిత్రకారు లేమేమో స్వకపోలకల్పితము లగు నూహాపోహాలతో గ్రంథముల నల్లి దేశమునందంతటను వెదజల్లియున్నారుగదా. అట్టి తప్పులతడకలే మనకు నేటికి నిర్ణయాధికారము లైన వనుట కడుశోచనీయము.

చక్రదళసిద్ధాంతమును, హిందూదేశార్యుల పరదేశకుటుంబసహవాస సిద్ధాంతమునున్నూ, యింతటితో ఖండించి వదలివైచి యికముందనార్యులును మొరకులును అగురాక్షసాదుల నవలీలగనోడించి తరిమివేసి హిందూదేశములో నార్యులు నివాస మేర్పరుచుకొనిరను విషయము విచారింతము—— ఆర్యావర్తమందు ప్రథమమానవ సృష్టిరంగమును స్థాపించియుంటిమి. దీనికి తగిన వేదనిదర్శనము జూపియుంటిమి. మానవుడిచ్చటనే బుట్టి సర్దిక్కులకు వ్యాపించినట్లు చెప్పు చరిత్రకారుల వాక్యముల నుదహరించియుంటిమి. ఇట్టిస్థితిలో మనయార్యు లిచ్చటికి రాకముం దెవ్వరో యడవిమనుష్యులు అనార్యజాతులు అసుర, దస్యు, రాక్షసు లనుపేర్లతో నిచట నివసించియుండిరనుట కేవల మసంభవము. అట్టి దస్యు, రాక్షసజాతు లనార్యులనియు, వా రార్యులు రాకముం దీదేశారణ్యములలో ద్రిమ్మరుచుండి రనియు చెప్పుట కేవలము పొరపాటు. ఏలయనగా అసుర రాక్షస దస్యు దాస జాతు లార్యజాతులేయనియు, వైదికార్యులలోనుండి కర్మభ్రష్టు లయినందున వారి కాబహిష్కారదశ సంభవించినదనియు మున్ముందు వేదములోనుంచి నిదర్శనముల జూపెదము. ఇంతియేకాక అట్టి అనార్యక్రూరజాతుల ధ్వంసము గావించి దేశమం

తయు నిష్కంటకముజేసి పురాతనార్యు లీదేశమందు తమ స్వారాజ్యమునే స్థాపించియుండిరనుట ఏమాత్రమేని నిజమైనచో ఇట్టి క్రూరమానవవిధ్వంసమువల్ల గలిగెడి విజయానందమును సక్రమగర్వముతో వేదములలో నెచ్చటనైనగాని ప్రకటించక మానుదురా? ఈ యభిప్రాయమునే కర్జ్ఞదొరగారు సైత మిట్లు వ్రాసియున్నారు

This region is not acquired by invasion or subjugation, when,had such an event really happened,or had any tradition of such an event existed, it is more prohable that the circumstance would have been mentione d with some digree of national pride, or been alluded to in some manner or other. No such tradition is to be found through out the whole extent of Sanskrit literature ancient or modern.

(J. R. A S. Vol XVI P 191)

(J R A. S. Vol XVI)

(ఆర్యులు మున్ముందీ యార్యావర్తముమీద దండెత్తి పూర్వజాతుల నోడించి లోబరుచుకొని యుండలేదు. అట్లు నిజముగా జరిగియుండినగాని, లేదా జరిగినట్లు ఏమాత్రమేని చారిత్రక నిదర్శన చిహ్నము లుండినగాని తద్విజయము నొకకొంత జాతీయ సక్రమ గర్వముతో నెచ్చటనైనగాని యుదహరించక మానుటయో అసంభవము. అట్టి జైత్రయాత్రావర్ణనము పురాతనాధునాతన సంస్కృత వాఙ్మయములో నెచ్చటను గానరాదు.)

ఇంతియేగాక తమయజ్ఞయాగాదిక్రతువులకు భంగము కలిగించు క్రూరకర్మ లగు రాక్షసాదులనుకూడ నాశముచేయుమని ఇంద్రుని స్తోత్రముచేయుసందర్భములో.

మం. య ఋక్షాదంహసో ముచద్యోవార్యాత్సప్తసింధుషు.

ఋ. వే. 8—24—27

("పరిపరివిధముల మమ్ములను హింసజేయు ఈ ఆర్యజాతి నుండి యేయింద్రుడు మమ్ము కాపాడగలడో")

అని పాడియున్నందున రాక్షస, దస్యు, దాసా, సురజాతులు కూడా యార్యజాతులే యని స్పష్టముగా తేలుచున్నది. ఈజాతులవిషయమై ముందు విపులముగా చర్చించెదము. కనుక ఆర్యపూర్వజాతు లని యును, ఆర్యులచేత పరాజితులయి తరిమివేయబడిన మొరకులుగా నున్న, దస్యు, దాస, అసుర, రాక్షసనామధేయములతో వ్యవహరించ బడినవారుగానున్న, చెప్పబడిన ఆదిజాతులుకూడా ఆర్యులతో బుట్టిన వారేగాని వేరు గాదు. ఇదే అభిప్రాయమును మూయురు దొరగారు కూడ యీక్రిందివిధముగా వ్రాసియున్నారు.

I have gone over the names of Dasyus & Asuras etc., mentioned in the Rig-veda, with a view of discovering whether any of them could be regarded as of Non-aryan or indegenous origin but I have not observed any that appear to be of this character "

Muir Sanskrit Texts Vol. II-P. 387

(ఋగ్వేదములో నుదహరింపబడిన దస్యులు అసురులు మొద లగు వారు అనార్యజాతులా? ఆర్యపూర్వజాతులా? ఆర్యావర్తమందు సహజముగా పుట్టినవారా? యని తెలుసుకొనగోరినవాడ నై సకల దస్యు అసురాదుల నామధేయములను చరిత్రలను పరీక్షించి చూచితిని గాని వా రట్టి అనార్యులయినట్లు నా కేమినిదర్శనములు కనుపించలేదు.)

మూయిరు టెక్స్టులు Vol II. 387

ఇంతటితో నీతర్క మాపివేసి యార్యు లెచ్చటనుండియో బయటి దేశములనుండి మన యార్యావర్తమునకు వలసవచ్చినట్లె తాత్కాలికముగా మే మొప్పికొనెద మనుకొనుము. అప్పుడు యేమూల నుండి యీయార్యావర్తమునకు వచ్చియుందురో విచారించవలయును. తద్విషయమును మున్నే కర్జ దొరగారు స్ఫుటముగా చర్చించియు న్నారు. వారి వ్యాసములో నుండినచర్చ నిచ్చట వ్రాసిచూపెదము. ఆర్యావర్తముయొక్క బయటిదేశములనుండి యార్యులు వలసవచ్చుట కేవల మసంబద్ధమని వీరు గట్టిగా వక్కాణించిరి.

Assuming the Aryans to have been immigrants in India, let us inquire from what quarter they are likely to have entered India.

1. Firstly: Could they have penetrated from the West?

From an examination of the structure of the Persic & Zendic, the oldest forms of the dialects of ancient Persia, it is evident that both have been derived from Sanskrit,.......... thus proving that ancient Persians derived both the names of personages mentioned in their scriptures and their language itself from the Aryans.

(ఆర్యు లార్యావర్తదేశములోనికి బయటిదేశములనుండియే వలస వచ్చియుండిరనియే మనమంగీకరించి చూతము. అట్లయినచో నే బయటిదేశములనుండి ఇండియాకు వచ్చియుందురో మనము విచారించవలయును.)

(౧. మొదటిది—పడమటి దిక్కునందుండెడి దేశములనుండి యీ యార్యావర్తమందు జొరబడియుందురా?

పరిషియా దేశమందలి పురాతనములగు పర్శిక్‌భాషనున్ను జెండు భాషనున్ను పరీక్షచేసి చూచినచో రెండు భాషలున్ను సంస్కృత భాషనుండియే సముద్భవించినట్లు స్పష్టముగా తెలగలదు. కావున పారశీక వేదములోని దేవతల నామధేయములను, పారశీ జెండు భాషలున్ను ఆర్యులనుండియే వారికి వచ్చినట్లు నిర్ణయింపవలసి యున్నది.)

పారశీక జెండు జాతులు వారి పురాణముల నన్నింటిని వేదములనుండియే గ్రహించియున్నారు. వారిగాథలకు మనగాథలకు సాదృశ్యము చాల గలదు. వారి భాషలు ధర్మములు శాస్త్రములు చరిత్రలు మున్నగునవి యీ దేశమునుండి కొనిపోబడినవేగాని వేరొండు గాదు. ఆజాతులవారుకూడ హిందూదేశములో ఆర్యులతోపాటు చిరకాలము సహవాసము చేసి పిదప యజ్ఞయాగాది క్రతువులకు సర్వభంగముల కలిగించుచుండుటచే యజ్ఞప్రియులగు ఆర్యులచేత బహిష్కరింపబడి కర్మభ్రష్టులయి యుద్ధములుచేసి పరాజితులయి దేశదేశ

ములకుపోయి నిలిచినవారిలో వీరొకరు. ఈ విషయమునంతయు "ఆర్యస్పర్థ"అనుశీర్షిక క్రింద విపులముగా వ్రాసిచూపెదము. తరువాత.

2. Secondly : Did the Aryans enter India from the North or North-west ?

History does not record the existence of any civilised people.......with a language and religious system similar to those of the Aryans from whom they might have descended and who could have entered India."

(౨. రెండవది:—ఉత్తరదేశముల నుండిగాని వాయవ్యదేశములనుండిగాని వచ్చియుందురా?

ఆర్యులతో సరిపోలగల భాషాసాదృశ్యములు మతసాంప్రదాయములు గలిగినట్టి నాగరికతావిజ్ఞానసంపన్నమగు యేజాతిగాని యీ మూలనేకాలమందుగాని నివసించి యుండినట్లు చరిత్రలు సాక్ష్యమిచ్చుటయేలేదు. కావున యార్యులీప్రక్కనుండి అవతరించి ఇండియాకు వచ్చిరనుట కేవల మసంబద్ధము)

ఈమూలనుండెడిజాతులు సిథియనులని గ్రీకుచరిత్రకారులచేతను, టురేనియను లని పరిషియను చరిత్రకారులచేతను, పిలువబడిరి కాని వీరు మధ్యయేషియాదేశమునకు క్రమముగ చేరినజాతు లగుటచేత యార్యులకు తరువాతవారుగాని పూర్వులు గారు. తరువాత—

3. Thirdly : Did the Aryans migrate from the East ?

The only people who could have penetrated into India from this quarter are the Chinese who belong, I need scarcely remark, to a race entirely distinct in language, relegion, laws, manners from the Aryans who have clearly no geneological relations with them.

(3. మూడవది:—ఆర్యులు తూర్పుదిక్కునుండి ఇండియాకు వలసవచ్చి యుందురా?

ఈదిశనుండివలసవచ్చుటకు వీలయినజాతి చైనీసుజాతిమాత్రమే. ఈచైనీసుజాతివారిభాషలు, మతములు, ధర్మములు,ఆచారములు, ఆర్య

జాతి మతభాషాచారములనుండి సర్వవిధముల భిన్నములనియు వారికిని వీరికిని ఏవిధమయిన వంశసంబంధసాదృశ్యము లేశమందును లేవనియు నేను వేరే చెప్పనక్కరలేదు.)

Fourthly: Did the Aryans originally issue from the table-land of Tibet in the North-East?

Independently of the physical barrier of great chain of Himalayas, which appears to have been one of the causes which determined the westerly and north westerly direction of the Aryan migrations, the same ethnical objection applies to this hypothesis as to that of their Chinese origin.

(౪. నాల్గవది—ఆర్యులీశాన్యదిశనున్న టిబెట్టుదేశమునుండి బయలుదేరి వచ్చియుందురా?

స్వేచ్ఛగా నడచుటకన్నివిధముల ప్రతిబంధకమగు హిమవత్పర్వతము దారిలో నిరోధించుచున్నది. అందువల్లనేగదా హిందూదేశపు ఆర్యులీదిక్కునకు బోవీలుగానందున పడమటిదిశకే వలసపోవుచు దేశములన్నిటిలో వ్యాపించి యున్నారు. ఈహిమాలయ పర్వతప్రతిబంధకమటుండనిచ్చినను టిబెటియనులకును హైందవార్యులకును భాషా మతాచార ధర్మములయందేవిధమయిన సామరస్యమున్ను కానరానందున చైనీసుజాతికి వచ్చిన ఆక్షేపణయే యిక్కడకూడ సమన్వయించుచున్నది.)

Fifthly: Could they have emigrated from any quarter originally inhabited by the Phenicio-Arabian or Semitic race?

Under this supposition, words of an undoubted Semitic origin would long since have been found in Sanskrit. But the structure of the latter and its total dissimilarity to any Semetic dialect, are fatal to such a conjecture.

౫. (ఐదవది—పూర్వకాలమందు ఫినీషియన్ అరేబియనులు సెమిటిక్కుజాతులు నివసించిన దేశములనుండి వలసవచ్చియుందురా?

ఇట్లు తలంచినచో సెమిటిక్కు భాషాచిహ్నములు కొన్ని సంస్కృతభాషలో యేనాఁడో కలసియుండకమానవు. సంస్కృత భాషాసృష్టి పరీక్షించిచూచినచో సెమిటిక్ భాషతో పోలికలు కొంచె మేనియు గానరానందున యిట్టియూహ కన్నివిధముల విధ్వంసకముగా నున్నది.)

Sixthly and finally: Are the Indians to be traced to an Egyptian origin?

It would appear that the language of that people belongs rather to the Semetic family which would seem to separate them at once from the Aryans, thus rendering the descent of the latter from the former highly improbable.

౬. ఆరవది—చివరది. ఇండియనుల కీజిప్టుదేశజన్మత్వ మాపాదించుదమా ?

ఈజిప్టుదేశభాష సెమిటిక్ భాషను పోలియుండుటచే ఈజిప్షియనులున్ను ఆర్యులున్ను వేరువేరు జాతివారుగా చెప్పవలసియున్నది. కావున ఈజిప్షియనులనుండి ఆర్యులు పుట్టియుండరు. సెమిటికుభాషకున్ను సంస్కృతభాషకును సంబంధ మేమాత్రము లేదని పైనచెప్పియే యుంటిమి. ఇది యిట్లుండ జోన్సు, విల్ఫర్డు, కోలెబ్రూక్ మొదలగు పండితు లీజిప్షియనులకు ఇండియనులకు బాంధవ్యము స్థాపించిరికాని తరువాత పరిశ్రమచేసిన "షాంపోలియన్, లెప్సిస్, బన్సెను దొర" లిట్టిసిద్ధాంతముల ఖండించి బాంధవ్యము లేదని నిరూపించి భిన్నజాతిత్వమును స్థాపించియున్నారు.

ఇట్లు కూలంకషముగా చర్చించి చర్చించి చివరకు కర్జన్‌దొర గారు వారిసిద్ధాంతము నీక్రిందివిధముగా వెల్లడించుచున్నారు.

From these considerations, it follows that there is not sufficient foundation for the hypothesis that the ancient Aryans, Indians or Hindus entered India proper from some external region; On the contrary, the facts above delineated point out to the conclusion that the rise and progress advanced in arts and civilization of these remarkable people

are the growth of their own land devoloped during the course of long ages and communicated to the other nations.

(J. R. A. S Vol XVI P 199.)

(ఈపై విషయములబట్టి విచారించి చూచినచో పురాతనార్యులు (ఇండియనులు హిందువులు) బయటిదేశములనుండి ఇండియాలోనికి వలసవచ్చినట్లు ఋజువుచేయగల ప్రమాణము లెవ్వియును గాన రావు. ఇంతియెగాక యీసుప్రసిద్ధమైన యార్యజాతియొక్క కళా కౌశల్యాదివిజ్ఞానవైశద్యములందలి మహోన్నతాభివృద్ధి యంతయును వారిస్వదేశమగు యార్యావర్తమునందె పుట్టి పెరిగినదై యెన్నియో యుగములనుంచి దినదినము పోషించబడుచు వచ్చినదై సమస్త ప్రపంచజాతులచే నలవరించుకొనబడినదై నేటికిని విరాజిల్లుచున్న ట్లుగా ననేకనిదర్శనములు గనుపించుచున్నవి.)

ఇట్టి అభిప్రాయములను వెల్లడించిన యొకరిద్దఱు విద్వాంసుల వ్రాతల నీక్రింద బొందుపరచెదము.

If there is a country on earth ; which can justly claim the honov of having been the cradle of human race or at least the scene of primitive civilization,................that country it assuredly India:—

French Savant Cruiser.

(అనాది విజ్ఞానవైభవమున కాదిమరంగమై, ప్రథమమానవ సృష్టికి శైశవడోలికయై, విలసిల్లినట్టి దేశ మేదేని యీభూగోళమం దుండెనేని అట్టిదేశము నిస్సందేహముగా హిందూదేశమేసుమీ.)

(ఫ్రెంచి విద్వాంసుడు క్రూయిసరువ్యాసము.

మాన్‌షూర్ డెల్బోస్ (Mon. Delbos) దొరగారిట్లువ్రాసిరి.

The influence of that civilisation worked out thousands of years ago in India is around us and about us every day of our lives. It pervades every corner of the civilised world. Go to America and you find here as in Europe, the influence of that civilisation which came originally from the banks of the Ganges.

(హిందూదేశమం దెన్నియో వేల యేండ్ల క్రిందటనుండి పెంచబడిన విజ్ఞానవికాసబలమే మన జీవితములలోని ప్రతికళయందును ప్రతిదినచర్యయందును సంపూర్ణముగా నావరించుకొని యున్నది. ఇంతియే గాక సమస్తనాగరిక ప్రపంచముయొక్క మూలమూలలకు వ్యాపించి యున్నది. అమెరికాదేశమునకు పోయిచూడుము. ఈ యూరోపులోవలెనే యచ్చటనుకూడ గంగాతీరదేశజాతమైనవిజ్ఞానబలమే నేటికిని సర్వత్ర వెలుగొందుచునేయున్నదని నీవే తెలుసుకొనియెదవు.

ఇట్టి ప్రమాణము లనేక మున్నను గ్రంథవిస్తరభీతిచేతనింతటితో విరమించితిమి. మధ్యయేషియా సిద్ధాంత మెటుచూచినను కేవల మసంబద్ధ మని యింతవరకు నిరూపించి యుంటిమి. మధ్యయేషియా సిద్ధాంతమునకు ప్రోద్బలకరమని తలంచబడిన నదీక్రమచర్చయొకటి కలదు గాని యట్టిచర్చ ప్రొఫెసరు వీబరు (Professor Weber) దొర గారు వేదములనుతప్పుగా చదువుకొనుటచేత అతనికికలిగినమతిభ్రమవలన జనించినదే యగుటచేతను, ప్రాయశఃయితరచరిత్రకారులాదరింపమిచే దాని నుదహరింప మానివేసితిమి. ఏది యెట్లున్నను సర్వవిధముల నిరాధారమై నిదర్శనరహితమై లోకసామాన్యవిరుద్ధమై వేదోక్త ప్రమాణములకు ప్రతిఘాతుకమై దురూహాపోహలచే పరికల్పితమై యున్నట్టి యీమధ్యయేషియా సిద్ధాంతమును చరిత్రలలో వ్రాసి ఉగ్గుబాలతో మనకునూరిపోసి మనలనుపిచ్చివారిని చేయుచున్నారుగదా! విపరీతఘటనాశక్తిసమన్వితమగు ఓ యవిద్యాదేవతా! నీ ప్రభావబల మనుల్లంఘనీయము సుమీ. ఏతావత్పర్యంతము ఆర్యావర్తసిద్ధాంతమునకు పూర్వపక్షములవలె స్థాపించబడిన సిద్ధాంతము లన్నింటిని క్రమముగ ఖండించియుంటిమి. ఇకముందు మన యార్యావర్తసిద్ధాంతమును స్థాపించెదము.

---

# వేద భూమి

## 6-వ ప్రకరణము

---

### ఆర్యావర్తసిద్ధాంతము : వేదప్రమాణము

శ్రీ పరమేశ్వరనిర్మిత మగు యీ భూగోళమందంతటను గల పుస్తకభాండాగారములలోని గ్రంథజాలములం దపరిమితపురాతన మగు గ్రంథరాజము ఋగ్వేదమని చెప్పియుంటిమి. దీనినె జినైడి ఏ. రగోజిన్ (Zenaidi A. Ragozin)యనుపాశ్చాత్యవిద్వాంసుడు(Book of Books); పుస్తకములకెల్ల పుస్తకంబుగా ప్రకటించియున్నాడు. ప్రొఫెసరు మోక్షుమూలరు (Professor Maxmuller)దొరగారు కూడను యీ ఋగ్వేదమును(the most ancient book in the library of mankind) మానవజాతియొక్క భాండాగారపు గ్రంథములలో యాదిమోత్తమ గ్రంథమని వక్కాణించిరి. కావున పురాతనకాలీనసంగతిసందర్భము లెట్టుండెనో కనుగొనదలంచినయెడల నీ ఋగ్వేదమే గతిగాని వేరుగతిలేదు. దీనికిచెల్లెలగు పారసీక వేదము రెండవ పురాతన గ్రంథము. వీని రెంటి తారతమ్యమును ౧౦వ పుటలో తెలియబరచియుంటిమి:

### (1) సప్త సింధువులు.

ఇట్టి ఋగ్వేదములో నుపగీయమాన మగు దేశము సప్తసింధు దేశముదక్క వేరొండు గానరాదు. ఎచ్చటచూచినను ప్రాయశః సప్త సింధుశబ్దమే ఘోషించుచున్నది. ఎట్లనిన:—

మం. ఇమంమే గంగే యమునే సరస్వతి
శుతుద్రిస్తోమంసచతా పరుష్ణ్యా ।
అసిక్న్యామరుద్వృధే వితస్తయార్జీకీయె
శృణుహ్యాసుషోమయా ॥

మం. తృష్టామయా ప్రథమం యాతవే సజూః
సుసర్త్వా రసయా శ్వేత్యా త్యా।
త్వంసింధో కుభయా గోమతీం క్రుముం
మేహత్న్వా సరథంయాభిరీయసే॥ ఋ. 10-75-5,6

(ఓసింధునదీనీవు ప్రవహించునట్టి గోమతీనదిని కూడుటకయి పర్వతో పరిభాగమునుండి క్రిందికిదిగుచు ప్రథమమున తృష్టామ, యనునదితోడ గలసితివి. తరువాత, సుసర్తు, రస, శ్వేతి, త్యా, కుభా, మేహత్న్వ, యనునదుల తోడగలసి ఒకేరథము నధిష్ఠించిన దాని వలె ప్రవహించుచున్నావు.)

మం. ...అవాస్సృజ స్సర్తవే సప్తసింధూః। ఋ. 1-32;12
మం. అరిణా త్సప్తసింధూః॥ ఋ. 4-28-1

(ఏడునదులను ప్రవహింపజేసెను)

ఈ యేడునదులును ౧ గంగా ౨ యమునా ౩ సరస్వతి ౪ శతద్రు ౫ పరుష్ణి, ౬ అసిక్ని ౭ సింధునదులయి యున్నవి. వీటినడుమనుండు దేశమే యార్యభూమిగా చెప్పవలెను. ఈ సప్తసింధు దేశము ఆర్యుల కు జన్మభూమిగా నంగీకరించినచో తమ ధ్రువఖండ సిద్ధాంతమునకు భంగము కలిగించునేమో అను భీతితో లోకమాన్య తిలకుపండితుడు,

" Nay it is more likely that celestial rivers are referred to everywhere by the expression of Sapta Sindhavah "
(Arctic Home of Vedas P 290)

(సప్తసింధు దేశమునందు సింధుశబ్దముచేత సంసూచితములగు నదులేడును దేవలోకనదులై యుండవలెనని తిలకుపండితు డనుచు న్నాడు. కాని వేదములకెల్ల భాష్యమురచించిన మహాశయులగు సాయనాచార్యులుగారు మాత్రము తన వేదభాష్యమునందు:—

"సప్తసింధూః ఇమంమేగంగ ఇత్యస్యామృచ్యామ్నాతా గంగా ద్యా సప్తసంఖ్యాకానదీః" వే. భా. 1,32,12, సప్తసింధువులు "ఇమం మేగంగే"యను ఋక్కులో చెప్పబడిన గంగ, యమున మొదలగు యే

డునదులని స్థాపించిరి. ఏది యెట్లున్నను స్వకీయసిద్ధాంతవ్యాఘాతభయము చేత దక్క లోకమాన్యులగు తిలకుగారీనదులు భూలోకనదులు కానేకావని చెప్పుట కేమాత్ర మాధారము గానరాలేదు. ఇది యిట్లుండ పారశీక వేదమగు జెండవెస్టాయందు సైతము ఇండియా దేశమే "హప్తహెందు" దేశమని చెప్పంబడియుండుటచే లోకమాన్యులకు మరింత సిద్ధాంతసంకట మాసన్నమైనందున నిట్లు వ్రాయగడంగిరి.

" As regards the origin of the phrase Hapta Hindu which is believed to denote India in Avesta, I think we can explain it by supposing that the expression Sapta Sindhu was an old one carried by the Aryans with them to their new home just as British colonists now carry the old names of their mother-country to their new places of settlement. It is therefore more natural to hold that all these were anceint mythological names brought with them by the Aryan settlers to their new home and their applied to new places & objects."

(Arctic Home of Vedas P. 293)

(అవెస్టాలో హప్తహిందూ (సప్తసింధు) [పారసీకభాషలో మనకు 'స'కారమున్నచోట్ల 'హ' కారముచ్చరించబడును] దేశము అనుశబ్దముతో ఇండియా దేశమును సూచించుచున్నారు. ఈశబ్దమునకు మనముత్పత్తివిచారించిచూచినిచో సప్తసింధు దేశపద మతిపురాతనమని యు, ఆర్యులిచ్చటికి రాకముందు వసించిన ప్రదేశము లవియై యుండనో పుననియు, అట్టిపాత పేరును కొనివచ్చి ఇండియాలో వారుండెడి నివాస భూమికి వాడియుండిరనియు తోచుచున్నది. ఎట్లనగా: నూతనముగా కనిపెట్టబడిన అమెరికా దేశమునకు వలసపోయిన ఇంగ్లీషువారు తమ యొక్క పూర్వ నివాసభూమిలోని కొన్ని ఇంగ్లీషు పట్టణముల పేర్లను కొనిపోయి అమెరికాలో వారు క్రొత్తగా నివాస మేర్పరుచుకొనిన పట్ట ణములకు పెట్టియున్నారు. ఈ సప్తసింధు శబ్దముకూడ నిట్టిదేయగును. ఆర్యులీదేశమునకు వచ్చునప్పుడు తమ పాతపురాణములోనుంచి తెచ్చు

కొనినట్టి యీ సప్తసింధుశబ్దము నార్యావర్తమున కిడిరనుట కేవలము సహజముగా తోచుచున్నది.)

ఆర్కిటిక్ హోము ఆఫ్ వేదాస్ పేజి 293

సప్తసింధువులు దేవనదులను విషయమునుమాత్ర మిచట విడిచి పాతపేరును కొనివచ్చి యార్యావర్తమునకు పెట్టిరనుచు క్రొత్తదారి ద్రొక్కిరి. పోనీ అట్లే యనుకొందము. అట్టి సందర్భములో హైందవార్యులు ధ్రువఖండమునుండి యిచ్చటికి వచ్చుటకు పూర్వము ధ్రువఖండమునందుగాని ఇంకేఖండమునందుగాని యేకాలమందుగాని యేగ్రంథములందుగాని యీపేర్లుగల సప్తనదులుగాని లేక యేయితర యేడు నదులుగాని యుండినట్లు యేమైన నిదర్శనముల చూపవలదా? అట్లు చూపించకయే కండ్లయెదుట గనుపించు గంగా యమునా నదులను త్రోసిపుచ్చి పాతపేర్లనియు, దేవలోకనదులనియు, తర్కించుట కేవలమసమంజసమని చెప్పుటకు మేము సాహసింపక తప్పినదికాదు. లోకమాన్యులచే సైతమిట్టి పొరపాటుచేయుట మనస్ఫూర్తిగా సంభవించి యుండదు. తమచేత నభ్యర్థితంబగు ధ్రువఖండసిద్ధాంతమునకు భంగము కలుగునను తలంపుతో తమకును ప్రియకరమేయగు యార్యావర్త సిద్ధాంతమునందు కొంచెము మాధ్యస్థము జూపిరనుట సహజమే గదా.

అభ్యర్థనాభంగభయేన సాధు ర్మాధ్యస్థ మిష్టేఽ ప్యవలంబతే ఽర్థే॥
(తాము కోరినదానికి భంగము కలుగునేమో అనుభీతితో సత్పురుషులు తమకిష్టమగు వస్తువునందు సైతము కొంతవఱకు నిర్లక్ష్యమును జూపుదురని కాళిదాసు చెప్పిన వాక్యమెంతనిజమో చదువరులే యూహింతురుగాక.)

## (2) సరస్వతీనది.

ఈసప్తసింధువులలో సరస్వతీనది యపరిమితమగు గౌరవముతోడనున్ను పవిత్రతతోడనున్ను పూజింపబడుచున్నది. ఇట్టి పూజ్యత్వమున కనేక కారణములున్నవి. అందు మొదటికారణము సృష్టికి ప్రథమరంగమగుట.

మం. త్వే విశ్వా సరస్వతి శ్రితాయూంషి దేవ్యాం॥ ఋ. 24-1-17

(ఓసరస్వతీ నదీ! ప్రకాశించుచున్న నీయందే సకలవిధాన్నములును లీనమయి యున్నవి.)

అను శ్రుతివలన జీవోత్పత్తి సరస్వతీనదిలో ప్రపథమమందు చూడబడినట్లు సూచించబడుచున్నది. ఇంతియేగాక యీసరస్వతీనదియేసర్వమానవులకు భూమిని సంపాదించిపెట్టినట్లు.

మం ......ఉతక్షితిభ్యోఽవనీ రవిందః॥                    ఋ. 6-61-3

(ఓసరస్వతీ! నీవుప్రజలకు భూమినిచ్చితివి)అని స్తోత్రముగావించి యున్నారు. ఇంతియేగాక యీనదీమతల్లి నే"వృత్రఘ్నీ" ఋ. 6-61-7 అనగా వృత్రుడనంబడు మేఘరూపసర్పమును వధించి వానగురిపించిన దానిగానున్ను, "ఆయూంషి" ఋ. 2-41-7, "అవనీః" ఋ .6-61-3 "విషం" ఋ. 6-61-3, జీవమును, భూమిని, నీటిని ప్రజలకు సమకూర్చినదిగానున్ను, స్తుతివాచకములగు "అంబితమే, నదీతమే, దేవితమే" తల్లులలో శ్రేష్ఠమగుదానా, నదులలో శ్రేష్ఠమగుదానా, దేవతలలో శ్రేష్ఠమగు దానా"అను పదములతో సంబోధించియున్నారు. మరియు:

మం. సరస్వ త్యభినో నేషి వస్యో
మాపస్ఫరీః పయసా మానఆధక్ ।
జుషస్వ నస్సఖ్యా వేశ్యాచ
మాత్వత్ క్షేత్రాణ్యరణ్యానిగన్మ॥          ఋ. 6-61-14

అర్థము (ఓసరస్వతీ మాకు శ్రేష్ఠమగు ధనము నొసంగుము మమ్ములను వృద్ధిగలవారలనుగా నొనర్చుము. వెల్లువలుబారిమమ్ములను బాధింపకుము. మాకు సకలవిషయములందు మిత్రునివలె సహాయము చేయుము. నిన్నువదలి మేము ఇతరములగు నికృష్టప్రదేశములకు పోక యుండెదముగాక.) మరియు:

మం. యస్తే స్తన శ్శశయో యోమయోభూ
ర్యేనవిశ్వా పుష్యసి వార్యాణి ।
యోరత్నధావసువిద్య స్సుదత్ర
స్సరస్వతి తమిహ ధాతవేకః॥          ఋ. 1-164-49

(ఓసరస్వతీ శిశుతుల్యులగు జనులకు పాలనొసంగు స్తనమువలె ఎయ్యది ఆప్యాయన మొసంగుచున్నదో, ఏయది సుఖమును కలుగఁజే యుచున్నదో,ఏయది కోరినవారల కభిమతార్థము లొసంగుచున్నదో, అనేకవిధములగు రత్నములవంటి పదార్థముల నొసంగునో,యెయ్యది మంచిదానము నొసంగునో అట్టినీ స్తన్యమును మాకునొసంగుము.)

ఇంతియగాక "పావకాన స్సరస్వతీ" ఋ. 1-3-10) యనుట లో పవిత్రకరమగు ఓమానసరస్వతీనదీ! అని పిలువంబడియున్నది. ఈ సరస్వతీ తీరము నుండియే అగ్నిని తూర్పుదిక్కుగా సదానీరానదివరకు కొనిపోయినట్లే "సరస్వత్యాం రేవ దగ్నే దీదిహి" ఋ. 3.23.4, "అగ్నే త్వా పూర్వమనయన్" ఋ. 1-31-4, వాక్యములవలనను, "తర్హి విదేహోమాధవ ఆసీత్సరస్వత్యాం" శతపథ. బ్రా. 1-4-2, అనుమంత్రముల వలనను కనంబడుచున్నది. వెండియు నీసరస్వతీనదీతీరమునందే యజ్ఞ భూమిస్థాపించబడినట్లు.

మం. ఋషయోవైసరస్వత్యాం సత్ర మాసత॥ ఐ.బ్రా. 11-1-19

మం. మాధ్యమా సరస్వత్యాం సత్రమాసత॥ కౌషీతకి॥ బ్రా॥ 123

అను ఐతరేయ కౌషితకీ మంత్రములవల్ల సూచించబడుచున్నది. కనుక యీభూమియే సర్వవిధముల పవిత్రముగా గనంబడుటచే "దేవనిర్మితం దేశం"అని మనువు మొదలగువారిచేత సైతము కొనియాడబడియున్నది. మఱియు సరస్వతీనదీస్తుతి రూపములగుకొన్ని ఋక్కుల నీక్రింద వ్రాసి జూపెదము.

మం. ఉతనః ప్రియా ప్రియాసు సప్తస్వసాసు జుష్టా।
సరస్వతి స్తోమ్యాఽభూత్॥ ఋ. 6-61-10,

(మఱియు మేము ప్రేమించఁదగినవారిలోపల మిక్కిలి ప్రేమిం చఁదగినదియు, గంగాది సప్తనదులు తోఁబుట్టినవారలుగా గలిగినది యునగు సరస్వతీనది మాకు కొనియాడఁదగియున్నది.)

మం. సరస్వతీ సప్తథీ సింధుమాతా। ఋ. 7-36-6

(నదులకు తల్లివంటిదియగు సరస్వతినది ఏడవది యగుచున్నది.)

మం. సానోవిశ్వాఅతద్విష
స్స్వస్రరన్యా ఋతావరీ। అతన్॥ ఋ. 6-61-9

(సుప్రసిద్ధమగు ఆసరస్వతీనది మమ్ము ద్వేషించు ప్రజలనంద అను మేము అతిక్రమించియుండునటులఁ జేయుఁగాక.)

మం. చోదయిత్రీ సూనృతానాంచేతంతీ సుమతీనాం॥ ఋ. 1-3-11

(ప్రియవాక్యములను ప్రేరేపించుచున్నదియు, మంచిబుద్ధిగల అనుష్ఠానపరులు ఆచరింపవలసిన విషయములను తెలుపుచున్నదియునై యజ్ఞమును ధరించుచున్నది.)

మం. మహోఅర్ణ స్సరస్వతీ ప్రచేతయతి కేతునా।
ధియో విశ్వా విరాజతి॥ ఋ. 1-3-12

(ఈ సరస్వతీనది ప్రవాహముచేత గొప్ప ఉదకమును వహించుచున్నదై అనుష్ఠానపరులకు సకలవిధబుద్ధివికాసమును కలుగఁ జేయుచున్నది.)

ఈసరస్వతీనది యందు మన ఆర్యులింత గౌరవమేల జూపవలెను. అది వారి జన్మభూమి కాబట్టియేగదా. అట్లు కానిచో "ఓమాసరస్వతీ నిన్నువదలి మేము దూరదేశములకు పోకుందుముగాక" అనుచు మాతృభూమి వివాసభయము నట్లు ప్రకటింతురా "జననీజన్మభూమిశ్చ స్వర్గా దపి గరీయసీ" తల్లియున్ను, జన్మభూమియున్ను, స్వర్గముకంటె గొప్పవి. అనువాక్యమును మాచదువరు లెఱింగియుందురుగదా!

(3) ఇంద్రపరాక్రమములు.

వేదములో ఇంద్రుని ప్రథమపరాక్రమములని కొన్నింటి వర్ణించిరి:—

మం. ఇంద్రస్యను వీర్యాణిప్రవోచం
యాని చకార ప్రథమాని వజ్రీ।
అహ న్నహిమన్వప స్తతర్ద
ప్రవక్షణా అభినత్పర్వతానామ్॥ ఋ. 1-32-1

(వజ్రహస్తుఁడగు ఇంద్రుఁడు పరాక్రమ సమన్వితములగు ఏముఖ్య కృత్యములను చేసెనో వానిని చెప్పుచున్నాఁడను. మేఘరూపమగు సర్పమును హింసించెను. ఇది మొదటి పరాక్రమము. పిదప వెంటనే భూమియందు జలమును ప్రవహింపజేసెను. ఇది రెండవ పరాక్రమము. పర్వతమునుండి ప్రవహించు నదులిరువైపుల ఒడ్డొరుసుకొని ప్రవహించునటుల జేసెను.)

అనుమంత్రము ప్రారంభించబడినది. అందు మొదటి పరాక్రమము మేఘరూపమగు ఆదిసర్పమును మెరుపను వజ్రాయుధముతో చించి వైచి మేఘములలో బంధింపబడియున్న వర్షజలముల కురిపించి సప్తసింధువుల ప్రవహింపచేయుట. దీని నే:

౧. మం. యదింద్రాహన్ ప్రథమజామహీనాం॥ ఋ. 1-32-3

౨. మం. అహన్నహిమరిణాత్సప్తసింధూన్ ।
అపావృణో దపిహితేవఖాని॥ ఋ. 4-28-1

3. మం. అవాసృజస్సర్తవేసప్తసింధూన్। అనివ్రాసిరి. ఋ.1-32-12

ఇచ్చట వర్ణింపబడిన రంగము ప్రథమవృష్టిరంగము. ఆర్యులాదిలో వర్షముకురియునప్పుడు మేఘము నల్లగా నాకసమందు జాగిలంబడియుండుటచూచి మహాశ్చర్యము చెంది తరువాత మెరుపుమెరసి మేఘముపగిలినట్లుండి అందుండి వర్షము భూమిపై గురిసిన నదులలోని జలములు కదలి ప్రవహించినట్లు వ్రాసిరి. అట్టిమేఘము నే యొక పాముగానున్ను, మెరుపును ఇంద్రుని వజ్రాయుధముగానున్ను, వానకురిపించు దైవమును ఇంద్రునిగానున్ను, గాథాప్రాయముగా వర్ణించిరి. వీనిని పట్టిచూచినయెడల ఆర్యులు ప్రథమవృష్టివిచిత్రములను తాము స్వయముగా నిచ్చటనే చూచినట్లు వ్రాయబడియున్నది. ఈ ప్రథమవృష్టిరంగ మార్యావర్తమం దేభాగమందు సంభవమైయున్నదని విచారించినచో కాలసర్పమువంటి ప్రథమమేఘము

"మహాంసింధుమాశయానం" ఋ. 2-11-9

సింధుమహానదిమీద పరుండియున్నట్లు వ్రాయబడి యున్నందున సింధునదీతీరమందే ప్రథమవృష్టి ఆర్యులచేత జూడబడినట్లు తేలు

చున్నది. మన హైందవార్యు లెచ్చటనుండియో యిక్కడికి వలస వచ్చినవారె యగుచో ప్రథమవృష్టి విచిత్రముల నక్కడెక్కడనో చూచినట్లు వర్ణించక సింధునదిలోజూచినట్లు వ్రాయుదురా? కేవల మసంభవము కావున హైందవార్యులు సింధునదీప్రాంత దేశమునందే ఆది నుండి ఉన్నవారలుగాని పరదేశస్థులుమాత్రము కాజాలరు సుమీ.

ఇంక నింద్రుని రెండవపరాక్రమము. ఉదయదేవత జన్మించిన ప్పుడు తదుదయమును సూర్యుడు భంజించి స్వతేజోదీధితులచే రోద సీకుహరమును ప్రకాశింపచేయుచు:—

మం. ఆత్సూర్యం జనయన్ ద్యాముషాసం॥  ఋ. 1-32-4

(తరువాత సూర్యుని ఆకాశమును ఉషఃకాలమును పుట్టించు చున్నవాడవై)

మం. మహీయమానా ముషాసమింద్ర సంపణక్ ”  ఋ. 4-30-9

(ఓ ఇంద్రుడా నీవు పూజనీయయగు ఉషాదేవిని పిసికివేయు చున్నావుగదా.)

దీనినే ప్రథమతేజోఽవతరణముగా నెంచవలసియున్నది. దీని ననుసరించి విచారించగా పురాతనార్యులు ప్రథమ సూర్యోదయమును మనదేశమునందే చూచినట్లు వర్ణించియున్నారు. ఇంకనీ ప్రథమ సూర్యదర్శన మార్యావర్తమం దేభాగమున చూడబడినదో విచా రించి చూతము.

మం. ఏతదస్యా అనశ్శయే సు సంపిష్టం విపాశ్యా।
ససార సీం పరావతః॥  ఋ. 4-30-11

(ఉదయదేవతయొక్కరథము విపాశానదిలోభగ్నమైయుండెను. ఉదయదేవత (సూర్యతేజోభగ్నమై) దూరముగా పారిపోయినది.)

వేదములయందు ప్రాయశః సర్వసందర్భములు వర్ణించబడిన రీతిగా యిక్కడనుకూడా గాథాసరణియే యనుసరించబడినది. ఉదయ మనునది యొకానొక దేవతగానున్ను, ఆమె నిజతేజోరాగముతో నభోమండలమునందు రథారూఢయై యారోహించునట్లున్ను, సూర్య

భగవాను డవతరించినవెంటనే యుదయురాగము సమసిపోవుటను యుద యుదేవతయొక్క రథము భగ్నమైన పిమ్మట యామె సూర్యకాంతిలో లీనయై పరాజితయై పరుగెత్తుటగానున్న, జైత్ర గాథాప్రాయముగా వర్ణింపబడినది. ఉదయదేవతా సూర్యభగవానులయొక్క తేజోయుద్ధ రంగము విపాశానదీతీరమని పైమంత్రములో స్పష్టముగా వ్రాయబడినది. ఇంక విపాశానది యెచ్చటిదో విచారించి చూతము. ఈకాలమందు బియాస్ (Beeas) యనిపిలువబడుచున్న నదినే వైదికకాలమందు విపాశా అని పిలుచుచుండినట్లు తోచుచున్నది. ఏలయన నిరుక్తకారు డగు యాస్కాచార్యుడు

వాక్యము. మహాకూలాహూర్జికీయాం విపాశీత్యాహుః॥

నిరుక్త, ఉత్తర షట్క. అ. ౩ - 26

"It was probably on the Vipash a northwestern tributory of Sutledge that Alexander's army was turned back. The river was then called Hyphasis. Pliny calls it Hypasis, a very fair approximation to Vedic Vipas which means "unfettered. Its modern name is Bias or Bajah"

("What can India teach us" P. 172)

(సట్లెజి నదీశాఖయగు విపాశానదీతీరమునందు అలెగ్జాండరు సైన్యము పరాజితమై వెనుకకు తరిమివేయబడినట్లు తోచుచున్నది. ఆకాలమం దీనదిని "హిపాసిస్" అని పిలిచియున్నారు. గ్రీకు విద్వాం సుడగు ప్లినీదొరవారు సైతమీనదిని "హిపాసిస్" అని పిలిచిరి. ఈ "హిపాసిస"ను పదము వేదములో ప్రయుక్తమైన "విపాశా" అను శబ్దమునకు కడుచక్కని సమీపమునందున్నట్లు తోచుచున్నది. విపాశ యనగా "యడ్డులేని"దని యర్థము. ఇదియె యిప్పుడు "బియాసు" లేక "బజా" అని పిలువంబడుచున్నది.)

ఇండియా యేమినేర్పగలదు? పేజీ 172.

మం. అదదామార్యాయాహాంవృష్టిందాశుషేమర్త్యాయ॥ ఋ.4-28-1

(నేను మనువునకు భూమినొసంగితిని. హవిస్సునొసంగుచున్న యజమానునకు వృష్టినొసంగితిని.)

మం. బ్రహ్మణే ప్రథమోగాఅవిందత్। ఇంద్రో॥... ఋ. 1-101-5
(ఇంద్రుడు ముందుగా బ్రాహ్మణజాతికొఱకు గోవులను తానొసంగెను.)

మం. ఇంద్రఆపోమనవే సస్రుతస్కః॥ ఋ. 4-28-1
(ఇంద్రుడు మనుష్యులకొఱకు ఉదకముల నొసంగెను.)

మం. అపావృణోర్జ్యోతి రార్యాయ॥ ఋ. 2-11-18
(సత్కర్మానుష్ఠాన పరాయణులకు జ్యోతిస్సును ప్రకాశింపజేసితివి.)

ఏతత్సందర్భములలో సూర్యోదయవిచిత్రములను ప్రప్రథమమందార్యులువిపాశానదీతీరమందుచూచినట్లు తెలుచున్నందువలన హైందవార్యులీదేశములోనేపుట్టి యిచ్చటనే సృష్ట్యాదివిచిత్రములను చూచినట్లు వ్రాయబడినందువల్లనున్న సప్తసింధుదేశమే హైందవార్యుల కాదిమనివాసమనియు, ఆర్యులు పరదేశస్థులుకారనియు చెప్పితీరవలయును.

ఇంద్రుని పరాక్రమములలో నింకొకటి మిగిలియున్నది.

యజ్ఞప్రియుడగు ఆర్యునకు సప్తసింధుదేశమును దానమిచ్చుట.

మం. "అహంభూమి మదదా మార్యాయ దాశుషే.మర్త్యాయ"
ఋ. 4-26-2

యను మంత్రములో నిరూపించబడిన ఇంద్రుడార్యులకిచ్చినట్లు చెప్పబడిన భూమి సప్తసింధుదేశముగాని వేరొక్కటిగాదు. ఈభూమియందే యింద్రుడు వృష్టిని తేజస్సునుగూడ పుట్టించి యిప్పించినట్లు "అహం భూమిం" యను పైమంత్రమువలన తేలుచున్నది. ఆర్యులీభూమికి పరదేశస్థులై యుండి యెచ్చటనుంచియో యిచ్చటికి వలసవచ్చినవారె యగుచో ఇంద్రుడు మొదట తమకీభూమినిచ్చినట్లు వ్రాయుట కేవలమసంభవము. పరదేశస్థులే యగుదో నట్టి పరదేశమునందెచ్చటనో యీవిచిత్రములను చూచినట్లు చెప్పకుందురా? వారి కాదిమనివాసమగు భూమియందేగదా యిట్టి యాదిమవిచిత్రముల జూడవలసి యున్నది. దానంజేసి సప్తసింధుదేశమే హైందవార్యజాతి కాదిమజన్మభూమి యని చెప్పకతప్పదు. ఇంతవరకు శ్రుతిసాక్ష్యమును ముగించి స్మృతులేమినిదర్శనము లిచ్చుచున్నవో విచారింతము.

## స్మృతిప్రమాణములు

స్మృతులు శ్రుతులకు ప్రతిబింబములు శ్రుతులయందు దిమడ్పబడిన యర్థమునేస్మృతులనుకరించినవని స్మృతిశబ్దమువలననే తెలియుచున్నది. శ్రుత్యర్థమునేస్మృతులనుగమించినవని 'శ్రుతేరివార్థంస్మృతిరన్వగచ్ఛత్' అను కాళిదాసుని యుపమానముకూడఁగలదు. ఏదియెట్లున్నను స్మృతి ప్రమాణములుకూడ సర్వజనాంగీకృతము లగుటంజేసి వానినికూడ నిట నిరూపించెదము. వేదములో సప్తసింధుదేశము "యోనిం దేవకృతం" (దేవతలచే సృజింపబడినది) అని చెప్పబడినది. ఈయర్థము ననుసరించి యేమనువు "దేవనిర్మితందేశం" యనుచు నార్యావర్తమును చెప్పుచున్నాడు. మహాభారతాది గ్రంథజాలములోకూడానీయార్యావర్తమును వేదోక్తరీతిగా దేవనిర్మితదేశమునుగా వేదవ్యాసాదులుద్ఘోషించుచున్నారు:—

శ్లో. సరస్వతీదృషద్వత్యో ర్దేవనద్యోర్యదంతరమ్।
తం దేవనిర్మితం దేశం బ్రహ్మావర్తం ప్రచక్షతే॥ మను. 2-17
తస్మిన్ దేశే య ఆచారఃపారంపర్యక్రమాగతః।
వర్ణానాం సాంతరాళానాం స సదాచార ఉచ్యతే॥ 2_18
ఆసముద్రాత్తు వై పూర్వా దాసముద్రాత్తు పశ్చిమాత్।
తయో రేవాంతరంగిర్యోరార్యావర్తం విదుర్బుధాః॥ 2_22

(సరస్వతీ దృషద్వతీ నదుల మధ్యదేశము దేవనిర్మితదేశము. దీనినే బ్రహ్మావర్తమనెదరు. ఈదేశములోని యాచారములే సదాచారములగుటంజేసి సమస్తవర్ణములవారిచేత ననుసరింపబడవలయును. తూర్పు సముద్రమునుండి పడమటి సముద్రమువరకున్న హిమవద్వింధ్యగిరులమధ్యనున్న వ్యాపించియున్నభూమి యార్యావర్త మనబడుచున్నది.) ఇవేశ్లోకములు మహాభారతమునందు సైతము కనంబడుచున్నవి. XIV. 110 అధ్యాయములో 44, 45, 47 శ్లోకములిట్లే మనుస్మృతిశ్లోకముల ననుకరించుచున్నవి. వ్యాసాది మహర్షులచేత సైతమీనిర్వచన మంగీకరించబడి యున్నది.

ఇట్లగుటంజేసి వింధ్యోత్తరదేశమును ఆర్యావర్త మనవలెను. ఈభూమినే "యజ్ఞియదేశ"మని మనువు చెప్పుచున్నాడు. ఆర్యావర్త

మనగా ఆర్యులిక్కడబుట్టి తిరిగి తిరిగి యిక్కడనే బుట్టుచుండుటచేత నిది యార్యావర్త మనంబడుననిమనుస్మృతికి వ్యాఖ్యాతయగు కుల్లూకభట్టు "ఆర్యా అత్ర ఆవర్తంతే పునః పున రుద్భవంతీత్యార్యావర్తః" అని చెప్పెను. ఇంతియగాక ఇంకొక చమత్కారవిషయముగలదు. మనువు పూర్వోక్తరీతిగ ఆర్యావర్తమునువర్ణించి తుదకు "మ్లేచ్ఛదేశ స్త్వతః పరః"యనిదానిపై దేశములను మ్లేచ్ఛజాతుల దేశములనియొక్కపెట్టుపెట్టి నాడు. ఇట్టిసందర్భములలో మనయార్యు లిండియాదేశ వాస్తవ్యులుగాక పై దేశములనుండి వలసవచ్చిన జాతివారేయగుచో పైనున్న దేశము లన్నియుమ్లేచ్ఛదేశములనుటచే మనముమ్లేచ్ఛులమే కావలసివచ్చుటయే గాకస్వదేశమును జెడదిట్టినవారలముకావలయునుగదా.ఆర్యావర్తమున కతఃపరమగు మధ్యయేషియా, యూరోపు దేశములనుండి మనమిచ్చ టికి పెంపుడువచ్చి యార్యావర్తమునకు దత్తపుత్రులమే యగుచో జనకదేశము నిట్లు తిట్టించుటకేమైనను యవకాశలేశము జూపవలదా? మానవుని స్వభావమీ ఘోరకలిచేత నెంతవిపరీతముగా మార్చబడినను "ఇది నాజన్మభూమి" యని సక్రమగర్వభావముతో నుద్ఘోషించలేని మనుష్యమాత్రు డింతవరకు పుట్టలేదని మేము వక్కాణించగలము. కనుక మనము మధ్యయేషియానుంచి వలసవచ్చి యార్యావర్తమును దోచి మారణసాధనములచేత మొరకులగు యాటవికుల నోడించి యీ పాథభూతులవలె యీదేశమునాక్రమించుకొన్నట్లుచెప్పు సిద్ధాంతు లు "మ్లేచ్ఛదేశ స్త్వతః పరః" అను మనుధర్మశాస్త్రోక్తిని సమర్థించక జారవిడిచినారు. కాని యార్యావర్త సిద్ధాంతమందెంతో గౌరవమును జూపి యార్యులు పైదేశములనుండి ఇండియాకువలసవచ్చుటయే సర్వథా అసంభవమని వేనోళ్ల ప్రకటించిన కర్జన్ (Mr. Curzon) దొరవారు మేము 5-వ అధ్యాయములో వ్రాసినప్రకారము కూలంకషతర్కము గావించి తుదకు మనుధర్మశాస్త్రోక్తమగు"మ్లేచ్ఛదేశ స్త్వతః పరః"అను శ్లోకమును తనకాధారము జేసుకొని చాలాదూరము వ్రాయుచు నింకొక చమత్కారమును కనుపరచియున్నాడు.

ఇండియాదేశము పూర్వకాలమందనాగరికమ్లేచ్ఛజాతులచే నధి

వసింపఁబడి తరువాత యార్యులు వలసవచ్చియుండి యట్టి యనాగరిక మ్లేచ్ఛులగు ఆరణ్యకజాతుల నోడించి దేశము నాక్రమించుకొన్నవారే యగుచో మ్లేచ్ఛదేశపదమును యార్యావర్తమునకేచెప్పి యట్టి మ్లేచ్ఛ దేశమును మేముజయించి మ్లేచ్ఛజాతులనోడించి యుద్ధరించి దేశమును పవిత్రము సేసితిమని క్రైస్తవమిషనరీలు పాడుపాటలవలె వేదములో నెక్కడనుగాని గానము సేయకుందురా? యని ప్రశ్నించుచున్నాడు. ఈదేశము మ్లేచ్ఛ, ఆరణ్యకజాతులచే నిండియున్నప్పుడు దీనినే మ్లేచ్ఛ దేశ మనవలయునుగాని పైదేశములే మ్లేచ్ఛదేశము లనదగునా? ఇంతియెగాక తాము పైదేశములనుండి వలసవచ్చినవారే యగుచో పైదేశములు మ్లేచ్ఛదేశములని చెప్పదగునా? ఉభయత్ర కేవల మసంభవము. యెటుచూచినను దారియొకటియే గానంబడుచున్నది కావున చివరకు ఆర్యావర్తమే యార్యుల కాదిమనివాసమని చెప్పి యార్యులు పరదేశస్థులుకారనియు, వలసరాలేదనియు, యెవరినిగాని యోడించి యాక్రమించుకొన్న దేశముకాదనియు, స్మృతులవలన సైతము విస్పష్టముగా తేలినది. మనుస్మృతియం దెంతోగౌరవమునుజూపుచు లూయీ జకోలియటు (M. Louis Jocolliot) దొరగారిట్లు వ్రాయుచున్నారు.

"Manu inspired Egyptian Hebrew Greek Roman legislation and his spirit still pervades the whole of our European laws." "La Bible Danc Inde"

(ఈజిప్టియనులయొక్కయు హిబ్రూలయొక్కయు గ్రీకుల యొక్కయు రోమనులయొక్కయు ధర్మశాస్త్రములు న్యాయస్మృతులు మనుసూక్తి ప్రబోధితములుగాని వేరుగావు).

అట్టిమనువుయొక్క ధర్మనిర్ణయబీజములే నేటికిని మనయూరోపుఖండములోని సర్వధర్మశాస్త్రములందును వెల్లివిరిసి వికసించియున్నవి.

ఇట్టి మనుస్మృతియందలి విషయముల నెవ్వ రంగీకరింపకమానెదరు? కావున నిట్టి ప్రమాణగ్రంథమునుండి సైతము మాయార్యావర్త సిద్ధాంతమును బలపఱచితిమి. ఇకముందు సోమపానము ధ్రువకాలమూ అను విషయములనుగూర్చి చర్చించెదము.

# వేద భూమి

## ౭-వ ప్రకరణము

ఆర్యావర్త సిద్ధాంతము; సోమపానము.

ప్రస్తుత మీ ప్రకరణమందు సోమపానవిషయమై కొన్ని యంశముల నిరూపించి అట్టిసందర్భము లార్యావర్త సిద్ధాంతమునకు సహాయకారు లెట్లగునో నిర్ణయించెదము. సోమపానమనగా యజ్ఞము సేయునప్పుడు "సోమ" మను మొక్కలనుంచి తీసిన రసమును త్రాగు నట్టి యొకానొక పూర్వాచారము. ఇట్టి పురాతనాచారము పారసీక వేదములో సైతము బహువిపులముగా వర్ణింపబడియున్నది. కొన్ని వనస్పతులను దేవతలకు నివేదనగావించి తద్రసమును ప్రసాదముగా స్వీకరించి యాస్వాదించి బ్రహ్మానందము ననుభవించునట్టి సదాచారము పూర్వజాతులందు సర్వత్ర గనుపించుచున్నది. ఏలయన డాక్టరు విండి ష్మన్ పండితు డీసోమయాగవిధానము చక్కగా పరిశీలించి తాను వ్రాసిన వ్యాసములో

"The fact that Magians offered up a plant was known to Plutarch, but what this plant was is not certain.."

Prof Windischemann "Soma Worship"

(మేజియనుజాతివారు కొన్ని మొక్కలను దేవతలకు నివేదనపెట్టు చున్నట్లు ప్లూటార్కు పండితుడు చెప్పియున్నాడు. కాని వారుపయోగించిన మొక్క లెవ్వియో నిర్దేశించి యుండలేదు. అని వ్రాసియున్నాడు).

ఇట్టి సోమయాగము బహుపురాతనాచారమై అనాదినుంచి వంశపరంపరగా కాలక్రమమున దిగివచ్చినది. ఋగ్వేదమునం దీసోమ యాగమునకు విశేషప్రశస్తి నిచ్చియున్నారు. (౧౧౪ పన్నములు గల యొక ఋజ్మండలమంతయు నీసోమయజ్ఞవిధానాదికమును స్తుతిసేయు చున్నది. పారసీకులున్నూ హైందవార్యులున్నూ యేకకుటుంబికులై సప్తసింధు దేశమునం దన్యోన్యసోదరభావముతో కొన్నినాళ్లుండిన

తరువాత పారసీకులు యాగాదుల ధ్వంసముసేయ మొదలిడినందున స్పర్థ జనియించి పరస్పరయుద్ధములు సంభవించి తుదకు పారసీకు లార్యావర్తమునుండి తరిమివేయబడినట్లు చరిత్రనిదర్శనము లున్నవని మేమిదివరకే తెలిపియుంటిమిగదా! అట్టి హైందవార్యపారసీకార్య వియోగమునకు ముందే యీ సోమయజ్ఞము ప్రచారములోనుండి నట్లు పారసీకవేదమగు జెండవెస్టాలో చక్కగా నిరూపించబడినది. దీని విషయమై మున్ముందు వ్రాసెదము. ఈసోమయాగమునుగురించి లోక మాన్య తిలకులిట్లువ్రాసియున్నారు:—

"That the soma sacrifice is an ancient institution is amply proved by parallel rites in the Parsi scriptures and whatever doubt we may have regarding the knowledge of Soma in the Indo—European period, as the word is not found in the European language, the system of sacrifice can be traced back to the primeaval age. Of the sacrificial system, the soma sacrifice may, at any rate, be safely taken as the oldest representative since it forms the main feature of the ritual of the Rigveda and a whole Mandala of 114 hymns in Rigveda is dedicated to the praise of soma"

L. Tilak's" Arctic Home of Vedas p 205,206

(సోమయజ్ఞమను సదాచార మతిపురాతనమను విషయమును ఋజువుసేయుటకు పారసీకవేదములోని మంత్రసాదృశ్యమే బలవన్ని దర్శనము. కాని ఇండోయూరోపియన్ కాలమందు సోమజ్ఞానమే సందే హాస్పదముగానున్నది. ఏలయనగా"సోమ"శబ్దము యూరోపియన్ భాష లలో నెచ్చటను కానంబడదు. ఏదియెట్లున్నను సోమయజ్ఞప్రారంభము కడు అనాదియని నిశ్చయముగా నొక్కి చెప్పగలము. యాగవిధానము లన్నింటిలో సోమయాగ మతిపురాతనసాక్ష్యముగా నంగీకరింపవచ్చును. ఋగ్వేదములోని ౧౧౪ పన్నములుగల యొక్క మహామండలమంత యు సోమయజ్ఞ ప్రశంస(స్తుతి)కొఱకు గానముచేయబడియున్నది. ఇది ఋగ్వేదీయ యజ్ఞకల్పమునకు జీవతుల్యమై యున్నది)

లోకమాన్యతిలకుగారి "ఆర్కిటిక్ హోము ఆఫ్ వేదాస్" పే. 205,206.

ఇట్టిదేయగు నిర్ణీతాభిప్రాయమునే డాక్టరు విండిష్మన్ దొర గారు (Dr. Windischinan) సైతమువారి "సోమయజ్ఞవ్యాసము"లో నీవిధముగా వ్రాసియున్నారు:—

"We may reasonably assume that they (soma worships & c.) were possessed in common long before the separation of aryan race into Indian & Iranian branches............. and they had been inherited from the most primitive traditions. But by Far the most remarkable analogy is that which exists between the Homa of Zandwesta and Soma of the most ancient Brahmanical books an analogy which is not confined to some few features of the legend but extends to the entire soma worship of the early Aryan race. Hoama & soma are names etymologically identical. It was unquestionably the greatest and the holiest offering of the ancient Indian worship"

Dr. Windischmann's "Soma worship"

(ఆదిమార్యశాఖవారు హైందవ, పారశీకులను రెండుశాఖలుగా చీలిపోకముందే సోమయాగ ముభయులచే ననుష్ఠింపబడుచు వచ్చినట్లు మనము చక్కగా నూహింపవచ్చును. సోమయాగ మపరిమిత పురాతనాచారములనుండి పరంపరాప్రాప్తముగాని వేరుగాదు. ఏదియెట్లున్నను పారసీకజెండవెస్టాలోని "హోమ"మునకును ఋగ్వేదములోని "సోమ"మునకును గల సాదృశ్యము కడువిచిత్రములుగా నున్నది. ఇట్టి సాదృశ్య మొకటి రెండుసందర్భములో మాత్రమేగాక సోమయాగ మామూలాగ్రముగా పారసీకవేదములోనికి నకలెత్తబడినది. గీర్వాణ భాషలోని "స"కారమునకు పారసీలో "హ"కారమువచ్చుటచే "సోమ" హోమ"శబ్దములు రెండును సమానములే. ఆర్యజాతియొక్క యాగము లన్నింటిలో మహత్తరమై పవిత్రతమమైన పూజాకల్ప మిదియేసుమీ!)

ఈసోమపానమే వైదికయుగమునందలి యార్యు లనుభవించిన సామ్రాజ్యవైభవములకు హేతుభూతమైనట్లు

మం. తవ ప్రణీతీ పితరోన ఇందో
దేవేషు రత్న మభజంతధీరాః. ఋ. వే. 1, 91, 1

(ఓసోమరసమా! నీవు మాపితరులకు దారిచూపుటచేత దేవతలలోని సామ్రాజ్యము నాధీరులు చూరగొనగలిగిరి) అని ఋగ్వేదములోని సోమస్తుతివలన తెలియుచున్నది. దీనిచేత నేకాఖోలుసోమమును "రాజా" అని (ఋ. వే. 1, 91, 5, 8) మంత్రములలో నాహ్వానించుచున్నారు. ఇంతియగాక దీనినిబహుపురాతనముగను(పూర్వ్యః; ఋ. వే.IX.96.10) చాలా అనాదియగు ఆచారముగను(ప్రత్నమిత్ ;ఋ. వే. IX, 42, 4). యజ్ఞములన్నిటికంటె శ్రేష్ఠమైనదిగను(యజ్ఞస్యపూర్వ్యః,ఋవే.IX,2,10) వేరేచెప్పనేటికి? యజ్ఞమునకు సోమముఆత్మవంటిదిగను(ఆత్మాయజ్ఞస్య ఋ. వే. IX, 2, 10,IX 6. 8) స్తుతిగావించియున్నారు. ఇంతియుగాక (దివం పీయూషంపూర్వ్యం, ఋ. వే. 9. 110. 8) యీసోమరసమునే స్వర్గమండలియమృతరసము' లో నతిపురాతనమనియు(జనితా ఇంద్రస్య. ఋ. వే. 9-96-5) ఇంద్రునికి తండ్రివంటిదనియు (జనితా ఇంద్రస్యహార్ధి. ఋ. వే. 9-84-4) ఇంద్రుని కపరిమితముగా యిష్టమైనపదార్థ మనియు వేయేల (పితా దేవానాం. ఋ. వే. 9-86-10) దేవతల కందఱకు తండ్రి యనియుగూడ స్తోత్రముచేసిరి.

ఈసోమరసము త్రాగుటచే మానసమునం దమందానందము పుట్టించి హృదయమున కపూర్వబలసంపదలనిచ్చి శరీరమున కమితవీర్య మొసంగి బుద్ధికి విచిత్రవికాసము నాపాదించి మానవునకు బ్రహ్మానంద సుఖమును సంపాదించుచుండెనట్లు కూడ ఋగ్వేదములోని యీక్రింది మంత్రములవల్ల తెలియగలదు:—

ఏష...సోమః పవతే మదింతమః ఋ. వే. 9. 108. 5

బలం దధానం ఆత్మని కరిష్యన్ వీర్యం. ,, 9. 113. 1

సోమః పవతే జనితా మతీనాం. ,, 9. 96. 5

ఇంతియగాక ఇంద్రుడు తాను జనించిన వెంటనే తల్లిపాల నడుగుటకు బదులుగా సోమరసము నోట యుగ్గుబెట్టుమని వేడ్చెనట ఇంద్రుని తల్లియుకూడ నట్లే తనకుమారునకు సోమరసమే యుగ్గిడిన దని యీక్రింది ఋగ్వేదమంత్రములవల్ల తెలియుచున్నది:—

మం. యజ్ఞాయథా స్తద హారస్యకామో౽ంశోః
పీయూషమపిబో గరిష్ఠాం.

తం.....మాతాఽరి.....అసించదగ్రే. ఋ. వే. 3-౪౮-౨.

ఇట్లు సోమరసమందు మనపూర్వులకుండిన గౌరవమును దాని సద్గుణములను నిరూపించితిమి. ఇంక సోమమెట్లుండెనో విచారించెదము.

సోమమనునది యొకానొకవృక్షకముగా వేదములో (ప్రియస్తోత్రోవనస్పతిః. ఋ. వే. ౧-౯౧-౬) వర్ణింపబడినది. ఇది తేలికబూడిద వర్ణముతో కలసినపసుపుపచ్చరంగు అనగా కొంచమించుమించుగా బంగారుఛాయగలిగిన మొక్కయని (ఇందుః.....హరిః. ఋ. వే. ౧-౮-౯ ) ఋగ్వేదమంత్రమువల్ల తెలియుచున్నది. ఇక దీనిరుచివిచారించినచో కొంచెముకారముగా నుండినట్లు (తీవ్రాసోమాసః. ఋ. వే. ౧-౨౩-౧) కూడ వేదముచెప్పుచున్నది. ఇట్టిసోమరస మిప్పుడులభించుటదుర్లభము. ఏలయన భూగోళముఒకయుగమునుండి యింకొకయుగములోనికి మారునప్పుడు తద్యుగప్రళయములందు పూర్వయుగీనములగు కొన్ని జీవములు వనస్పతులును పరయుగమున కనుగమించక నశించి నామావశిష్టమైనట్లు శాస్త్రవేత్తలు నిర్ణయించియున్నారు. అందువల్ల వేదకాలమందుపయోగింపబడిన సోమమిప్పుడు భూలోకమునందులభించుట దుష్కరము. ఇట్టి వనస్పతులేగాక సింహములనవలీలగ జీల్చివేయు శరభాది మృగజాతులు కూడ నిశ్శేషముగ లుప్తమయి యుండనోపును. సోమము లుప్తమై చాలాకాలమైనట్లు తోచుచున్నది. ఏలయనగా ఆశ్వలాయనశ్రౌతసూత్రములోనైతము సోమము దొరకనిపక్షములో పూతీకపుమొక్కలను (నెమలియడుగుచెట్టు) ఫాల్గుణమొక్కలను (ఏరుమద్దిచెట్టు) వాడవచ్చునని

సూత్రము:—అనధిగమే పూతీకాౕ పాల్గుణాధి. (ఆశ్వ. శ్రౌ. సూ. ౬.౮.౫.) యని నిర్ణయము గావించియున్నారు. ఇట్టి మొక్కలు కూడను ఎక్కడనో యేకదేశప్రరూఢములగుటంజేసి కాబోలు శతపథబ్రాహ్మణములో ప్రాయశ్చిత్తముల విధించినపుడు యొకటిమార్చి యింకొకటి చెప్పుచు పఠించిరి.

౯

మం. యద్యనువిందంతి సోమం తత్ర ప్రాయశ్చిత్తిః క్రియతే, ద్వయానివై ఫాల్గుణాని, లోహితపుష్పాణి చారుణపుష్పాణిచ. యాన్యరుణపుష్పాణిఫాల్గుణానితాన్యభిషుణుయాత్......యద్యరుణ పుష్పాణిన విందేయుః శ్యేనహృత మభిషుణుయాత్........యది శ్యేనహృతం న విందేయుః ఆదారా నభిషుణుయాత్........యద్యాదారాన్ నవిందేయుః అరుణదూర్వాఅభిషుణుయాత్........యద్యరుణదూర్వా నవిందేయుః యానేవ కాంశ్చ హరితాన్ కుశాన్ అభిషుణుయాత్.

శతపథ బ్రాహ్మణము కాం. ౪ అ ౫. బ్రా. ౧౦.

("సోమములభించని పక్షములో ప్రాయశ్చిత్తముచేయబడుచున్నది—ఫాల్గుణములు రెండువిధములు—ఎర్రపూలుగలవి—తెల్లపూలుగలవి—అందులో ఎర్రపూలుగలవాటిని గ్రహించవలెను. అట్టియరుణపుష్ప ఫాల్గుణములు దొరకనియెడల శ్యేనహృతము నుపయోగించవలెను. శ్యేనహృతమును దొరకనిపక్షములో ఆదారముల గ్రహించవలయును. ఆదారములు దొరకనిచో యెర్రదూర్వాంకురములు వాడదగును. యెర్రదూర్వమైననుదొరకనియెడలపచ్చిదర్భలవాడవచ్చును.")

ఈ ప్రకారముగా నొకటిమార్చుచు నింకొకదానిని నిర్దేశించుచు వచ్చి తుదకు కుశలనైనను వాడవలయునని శతపథ బ్రాహ్మణమునందు చెప్పఁబడియున్నది.

ఇంక నీసోమ మెక్కడ పెరుగునో విచారించెదము. కాళిదాసు హిమవత్పర్వతమును భూమియొక్క కొలతబద్దగా (హిమాలయోనామ నగాధిరాజః, పూర్వాపరౌ వారినిధీ విగాహ్యస్థితః పృథివ్యా ఇవ మానదండః. కుమారసంభవము 1–1) వర్ణించియున్నాడు. ఇట్లే వేదజ్ఞులు దీనిని భూమికి (నాభా పృథివ్యాః ఋ. వే. 9-82-3) నడిబొడ్డుగా వర్ణించిరి—అట్టి గిరిప్రదేశములందుద్భవించి సోమలత లభివృద్ధిగాంచుచుండినట్లు (గిరిషు క్షయం దదే. (ఋ. వే. 9-82-3) వేదములో చెప్పంబడియున్నది—గనుక సోమలతకు జన్మస్థానము హిమవత్పర్వతము కావలెను. ఈగిరులయం దేభాగములో సోమలతలు విరివిగా పెరిగినవో మన మెరుంగవలయును. ఋగ్వేద

ములో 10_34_1 మంత్రములో (సోమస్యేవ మౌజవతస్య భక్షః. సోమము ముంజవంతములోని రసమని చెప్పబడియున్నది. ఈ మంత్రమునకు భాష్యమువ్రాయుచు శ్రీవిద్యారణ్యస్వాములవారు:—

మూజవతి పర్వతే జాతో మౌజవతః తస్య తత్ర హి ఉత్తమో సోమో జాయతే. ఋ.వే భా.౧౦.౩౪.౧.

(సోమము ముంజవాన్ పర్వతమందు పుట్టినందువల్ల మౌజవత మనబడును. అక్కడనే శ్రేష్ఠమయిన సోమము పుట్టును) అని వ్రాసి యుండిరి. గనుక సోమముహిమవత్పర్వతపంక్తిలోని ముంజవాన్‌గిరిమీద పెరుగునట్లు వేదము చెప్పుచున్నది ముంజవత్పర్వతము హిమవద్గిరిపంక్తి లోనిదయినట్లుమహాభారతములోనియీక్రిందిశ్లోకమువల్ల తెలియగలదు.

శ్లో. గిరేర్హిమవతః పృష్ఠే ముంజవాన్ నామపర్వతః ।
తప్యతే యత్ర భగవాన్ తపో నిత్య ముమాపతిః.

మ. భా. ౧౪-౮-౧.

(హిమవత్పర్వతముయొక్క లోపలిభాగమందు ముంజువన్‌పర్వతముకలదు. అచ్చట గౌరీనాయకుడగు శివభగవానుడు నిత్యమును తపముచేయుచుండును.) ఇది మొదటిచోటు. ఇట్టిహిమవద్గిరియందుదక్క నింకనుకొన్నిచోట్ల సోమముపుట్టి పెరుగును. ఏతద్విషయమైవేదములో "శర్యణావతి సోమ మింద్రః పిబతు వృత్రహా" ఋ. వే ౮-౧౧౩-౧.

శర్యణావతియందలి సోమము యొక్కరస మింద్రుడుత్రాగుగాక యనిమంత్రము చదువబడుచున్నది. ఈశర్యణావతియెక్కడిదో తెలుసుకొనుటకు సాయనాచార్య భాష్యమును పరిశీలించినచో "కురుక్షేత్రస్య జఘనార్థేశర్యణావత్సంజ్ఞకం మధురసయుక్తం సోమవత్సరః అస్తి" (కురుక్షేత్రమునకు వెనుకభాగమందు శర్యణావతి అనుపేరుగలిగి మంచినీళ్లతోనిండి సోమవల్లీమతల్లులకాలవాలమైన యొకసరస్సుగలదు) అని చెప్పబడినదిగనుక సోమముదొరకు రెండవచోటు శర్యణావత్సరస్సు. ఇంకనెక్కడనైనదొరుకునేమోవిచారించిచూతము.

సోమమును "సింధుమాతరం" అని వేదములలో పిలిచియున్నారు. సింధుమాతరం అనగా సింధునది తల్లిగాగలది అని చెప్పవలెను.

ఏలయనగా సోమవల్లులు సింధునదీతరంగములంబడి హిమవత్పర్వత దేశములనుండి కొట్టుకొనివచ్చి సింధునదీప్రాంతమందు మొలకలెత్తుటచే దీనిని "సింధుమాతరం" అనిపిలిచినట్లు తోచుచున్నది. నిదర్శనముగా తరువాతగ్రంథములో

సింధోరూర్మా వధిశ్రితః॥ ఋ. వే. ౯-౧౪-౧
సింధోరూర్మా వ్యక్షరత్॥ ౯-౩౯-౪

సింధునదీతరంగములమీద సోమముండినట్లును, సింధునదీ తరంగములతో సోమము జారి వచ్చినట్లును చెప్పబడియున్నందున సింధునది సోమమునకు తల్లిగా వర్ణింపబడుట సహజమే గదా! కనుక సింధునదీ ప్రాంతము సోమము పెరిగెడి మూలస్థానము. సప్తసింధువులు హిమవద్గిరినుండి జన్మించి క్రిందికి ప్రవహించి వచ్చుటచేతనున్నూ, సోమము హిమవద్గిరియందే పుట్టిపెరుగుటచేతనున్నూ వేదములో

తవేమే సప్తసింధవః ప్రశిషం సోమ సిస్రతే। ఋ. వే. ౯-౬౬-౬
ఓసోముడా! ఈసప్తసింధువులు (యేడునదులు) నీయధీనములగుటచే నీయాజ్ఞాప్రకారమే ప్రవహించును" అనిసోమమును స్తోత్రము గావించి యున్నారు.

ఇంతియేగాక సోమము వానలు చక్కగాకురిసిన పక్షమునందు మాత్రమే విరివిగా పండునట్లు "పర్జన్యవృద్ధం మహిషం" ఋ. వే. ౯-౧౧౩-౩ అనువేదమంత్రమువల్ల తెలియుచున్నది. గనుక పర్వత సానమందు సోమము ముంజవత్ పర్వతములోనున్నూ, శర్యణావత్ సరస్సులోనున్నూ, సింధునదీపరిసరమందున్నూ మూడుచోట్ల వర్షప్రవర్ధితమై పెరుగుచున్నట్లు నిశ్చయింపబడినది.

## పారసీకసోమము

ఆర్యులలో నొకశాఖవారగు పారసీకులు మొదట హైందవులతో గలసి కొన్నాళ్లు నివసించి కాలక్రమముగ విపరీతబుద్ధులై యజ్ఞవిద్వేషకులై సర్వక్రతువిధ్వంసకులైనందున పరస్పరయుద్ధములు సంభవించి వారు మనయార్యావర్తమును వీడి పరిషియాముసన్నగు దేశములకు పారిపోయినట్లు మాచదువరుల కిదివఱకే తెలియపరిచి

యుంటిమి. వారివంటి యజ్ఞవిద్వేషులసంఖ్య స్వల్పమై యజ్ఞప్రియులగు హైందవులసంఖ్య మినుమిక్కిలి యగుటచే పారసీకార్యులు పరాజితులయినప్పుడు పలాయనమేగాని వేరుగత్యంతరము లేక పోయినది. అట్లు పారిపోయి "ఇరానియా" (ఇది "ఆర్యేనియా" అనగా ఆర్యశబ్దవికృతము). దేశములో స్థావర మేర్పఱచుకొని యాగప్రియులగు ఆర్యహైందవుల నీక్రిందివిధముగా దూషింపగడంగిరి. సోమయాగ సంబంధమయిన దూషణము మాత్రమే యీ ప్రకరణమందు ప్రసక్తమగుటంజేసి దానినే యిచ్చట వ్రాసితిమి. ఇందు "దేవతలు"అని సంభోధింపబడిన వారు యాగప్రియులగు హైందవార్యులుగా గ్రహించదగును.

"ఓ దేవతలారా! మీరు దుష్టపిశాచములకు పుట్టియున్నారు. ఈసోమరసముత్రాగి మదించియున్న మిమ్ములను భూతము లావరించియున్నవి. సోమము మీకనేకమాయగారడీవిద్యలను నేర్పి మానవజాతినంతను విధ్వంసము సేయించుచున్నది. ఈమాయలయందు మీరారితేరి యున్నారు."

ఈప్రకారముగా "గాథాఅహూన్వతీ" అను ప్రకరణమందు తిట్టబడియున్నది. ఇంతియెగాక "స్పెంటామైన్యుసు" అను గ్రంథములో

"ఓమహానుభావులారా! ధైర్యసంపన్నులగు పారసీకవిద్వద్వీరులారా! మీరెప్పు డవతరించెదరు? ఎప్పుడు యీ మత్తుపుట్టించు సోమమును ధ్వంసము సేయుదురు? సోమపానమను యీపిశాచకర్మ శిలావిగ్రహారాధకులగుయీదేవతలకు దుర్భరముగాతిక్కపుట్టించుచున్నది. ఈపిశాచజాతియొక్క మదగర్వమా దేశములలో పెచ్చు పెరుగుచున్నది."

ఈవిధముగా సోమయాగమును చెడదిట్టి లేచిపోయిరే గాని ఇరానియాకు పోయినపిమ్మట కొందఱు పూర్వాచారపరాయణులు సోమయాగజనితమైన బ్రహ్మానందమును తామునుపూర్వమ ందనుభవించినవారగుటంజేసి తద్యాగమును విడజాలక పూర్వప్రకారమే యాచరించుచు వచ్చిరి. కాని మేముపైని కనుపఱచినవిధముగా సోమమార్యావర్తములోనిమూడుచోట్లయందే దొరకుటచే సోమమునకు ప్రత్యామ్నా

యముగా వేరేయేదో సోమతుల్యములగువనస్పతులవాడుచువచ్చిరి. వారిలోని పూర్వాచారపరాయణులిట్లుచేసినను సంస్కర్తలందఱు హైందవార్యులయందు తమకున్న ద్వేషమునువిడజాలక సోముని తిరస్కరించుచువచ్చిరి. ఇట్లుండ కొన్నాళ్లకు పారసీకార్యమతవీరుడగు జొరాస్టరు (Zoraster) స్వప్నములో సోమపురుషుడు తన తేజోదేహముతో కనుపడెను. జొరాస్టరు "నీవెవరవు? ఏలయీప్రభాశరీరముతో నిటకువచ్చితివి"అని ప్రశ్నించెను. పిదప సోముడు "నేను సోమపురుషుడను, నన్ను పూర్వము మీవంశీయులు యేవిధముగాపూజించిరో అట్లే యీసంస్కర్తలు కూడా పూజించవలయును"అని చెప్పెను. తరువాత జొరాస్టరు సోమునకునమస్కరించి సోమపు మొక్కలను తెప్పించి తనతోటలోనాటించిప్రాణప్రతిష్ఠచేయించి సోమయాగమును యధాపూర్వముగా నను ష్ఠించుచువచ్చినట్లు జెండికు పురాణములయందు చెప్పబడినది. అప్పటినుండి మతసంస్కర్తలమనుపేరుపెట్టుకొని యాగక్రియులగు హైందవార్యుల సోమయాగమును జెడదిట్టిన ధీరులుకూడ పూర్వాచారపరాయణులతో పాటుగా సోమపాన మారంభించిరి. అందువల్ల నేకాబోలు "ఆర్కసోమబ్లాస్ఫిమరు" (Arch Soma Bleshphemer)అను ప్రకరణమందు సోమస్తోత్రము మహత్తరధోరణితో గావించబడినది. జొరాస్టరిట్లుపాటపాడుచున్నాడు.

"ఓమహోన్నతపర్వతములారా! మీరుసోమునికి జన్మభూములగుటంజేసి ఎంతో పవిత్రములైతిరి. మిమ్ముల నిదే స్తోత్రముచేయుచున్నాము. సోమమున కాలవాలమగు ఓవిశాలఖండమా! నీవెంతో పుణ్యభూమివి" అని పాడియున్నాడు.

ఇం దుదహరింపబడిన యున్నత పర్వతములు హిమాలయములు. విశాలఖండ మార్యావర్తము. పారసీకవేదములో "సోమయష్టి" అను ప్రకరణములోని సందర్భముల జూచినచో సోమయాగము జరదూష్ట్రా (Zoraster అనగా జొరాస్టరు) నిర్మించిన నూతనాచారము కాదనియు, పురాతనాచారమే తిరిగి యథాపూర్వ మవలంబించబడినట్లును స్పష్టముగా తెలగలదు.

ఇట్లు సోమయజ్ఞమునకు పునఃప్రతిష్ఠగావించిరే గాని యార్యావర్తములో లభించు సోమమువంటిది పారసీకదేశములో దొరకనందున వారుకూడ నింకొకమొక్కనే వాడుచువచ్చినట్లు పారసీకవేదములందు గావింపబడిన సోమవర్ణనమువల్ల తెలియుచున్నది. తమ రుపయోగించు సోమ మార్యావర్తములో దొరకనేదొరకదని వారేయొప్పుకొను చున్నారు. అదియునుంగాక పారసీకసోమము తెల్లగను తియ్యగ నుండెనట. హైందవసోమము బంగారుచాయగలిగి కారముగా నుండునట్లు మేమిదివరకే వ్రాసియున్నాముగదా. కనుక వారుకూడను వేరే యేదో యింకొకమొక్క నుపయోగించుచుండిరి కాబోలు.

సోమవల్లులచరిత్రమును చక్కగా పరిశీలించవలెనని పాశ్చాత్యదేశమునుండి పలువురు దొరలు బయలువెడలి కొందఱు పరిషియాలో దిగిరి. మఱికొందఱు ఇండియాలో దిగిరి. పరిషియాలో దిగినవారిలో హాత్తంసిండ్లర్ (Mr. A. Houttum Schindler) అను పాశ్చాత్యవిద్వాంసుడు 20_12_1884 తేదిన వ్రాసిన వ్యాసములో సోమవల్లరుల నిట్లు వర్ణనచేయుచున్నాడు:—

"The Shrub grows to the height of 4 feet and consists of circular fleshy stalks of about a finger, of whitish color......... The juice was milky, of a greenish white color and had a sweetish taste. After being kept for a few days it turned sour. The stalks break easily at the joints and form small cylindrical peices."

(సోమపుమొక్క షుమారు ౪ అడుగులయెత్తుయున్నది. వ్రేలియంతలావుగలిగి కండగలగుండ్రనికాడలు గలిగియున్నది. యీకాడలు తెల్లగానుండును. రసము ఆకుపచ్చరంగుగల తెల్లని పాలవలెనుండి తియ్యగానుండును. కొన్నిరోజులు నిల్వయుంచిన యడల వగరుబారును. కాడలు కణుపులవద్ద సులభముగా విరిగి సన్నని గొట్టములుగా యేర్పడును, ఇయ్యది నిస్సందేహముగా వైదికసోమమేకాదు. ఇకనిండియా దేశమునకువచ్చి సోమపరీక్షగావించిన "హాగు" (Dr. Haug) దొర

గారు డక్కను దేశములో (అనగా ఈప్రాంతములోనే) సోమయజ్ఞము జరుగుచున్నచోటికిపోయి పరీక్షచేసి యిట్లు వ్రాసియున్నారు:—

" The plant which is at present used by the sacrificial priests of the Deccan at the Soma Feast is not the Soma of the Vedas but appears to belong to the same order. It grows on Hills in the neighbourhood of Poona to the height of 4 or 5 feet and forms a kind of bush consisting of a number of shoots, all coming from the same root. Their stem is solid like wood, the bark greyish. They are without leaves the sap appears whitish, has a stringent taste, is bitter but not sour. It is a very nasty drink and has some intoxicating effect. I tasted it several times but it was impossible for me to drink more than some tea spoonfuls. "

Dr. Haug's " Aitareya Brahmanam. "

(డక్కను దేశములో ఋత్విజు లుపయోగించు సోమము వేదోక్తసోమముగాదుకాని సోమమునకు సజాతీయమైన దేసుమీ. ఈమొక్క ౪, ౫ అడుగులయెత్తు పెరుగుచు పు న హా న గ ర స మీ ప మందలి కొండలమీద విచ్చలవిడిగా మొలచినది. ఇది యొకమూలము నుండి మొలచిన నానాశాఖలు గల యొక గుబురు పొదగానున్నది. స్కంధము గట్టిగానుండును. చెట్టు పట్టుబూడిదచాయగలది. దీనికి ఆకులు లేవు. రసము తెల్లగానుండి కారముగా నుండును. కొంచెము చేదులో చేరికగాని వగరు మాత్రముకాదు. చాలా అరుచికరముగా నున్నది. కొంచెము మత్తుపుట్టించుగుణముకూడగలదు. నేనుపలుమారు రుచిచూచితినిగాని కొన్నిచంచాలకంటె యెక్కువ త్రాగజాలకపోతిని.

హాఁగదొరగారి " ఐతరేయబ్రాహ్మణము "

కావున యీయుగమునం దుపయోగింపబడుచువచ్చిన సోమ వల్లులు సజాతీయములే కాని వేదోక్తసోమములుగానేగావు. యుగ ప్రళయములలో సోమము లుప్తమైనట్లు మేమిదివరకే వ్రాసినదాని కిది ప్రబలసాక్ష్యము.

ఏతావత్పర్యంతము సోమరసవిషయికములగు కొన్నికొన్ని యంశముల నిరూపించియుంటిమి. అందు ముఖ్యముగా సోమపానమునందు మన పూర్వులకున్న నిరతిశయగౌరవమును సోమయజ్ఞముయొక్క అగణ్యపురాతనత్వమును సోమలతలయొక్క జన్మస్థానములను మున్నె తెలియబరచితిమి. ఇంక మేము ప్రతిపాదింప దలచిన సిద్ధాంతభాగమునకు దిగెదము. సోమలత లార్యావర్తములో మూడుచోట్ల బెరుగుచుండినట్లు వ్రాసియుంటిమిగదా. ఇట్లుండ నితరసిద్ధాంతకారుల తర్కమునను సరించి హైందవార్యులు యూరోపుదేశమునుంచియో లేకమధ్యయేషియాదేశమునుంచియో ధ్రువఖండమునుంచియో యీ యార్యావర్తమునకు వలసవచ్చినవారే యగుచో యిట్టి పురాతనమైనట్టియు సార్వజనీనమైనట్టియు యాగవిధానమునకు కావలసిన సోమవల్లులు యితరఖండములలో దొరకునట్లు వ్రాయక యార్యావర్తములోనే దొరకునట్లు వేదములో నిరూపించియుందురా? ఇది కేవల మసంభవము. హైందవార్య లిక్కడివారే యగుటవల్లనున్నూ యితరదేశములనుండి యిక్కడికి వలసవచ్చినవారు కానందువల్లనున్నూ, సోమవల్లులకు వేరుజన్మస్థానముల నిరూపింపజాలరైరి. కావున మనయార్యులు బయటిదేశమునుండి యిచటికి రాలేదు. హిందూదేశమునకు పరదేశస్థులును కాజాలరు. ఇది యిట్లుండనిచ్చి సోమపాన మితరదేశములకు వ్యాపించకుండెనేమో యందుమా, అదియు నసంభవము. ఏలయన వేదములో:—

మం. త్వాం సోమపితృభి స్సంవిదానోऽనుద్యావా పృథివీ ఆతతంథ॥
ఋ. వే. 8–48–13.

(ఓ సోముడా! నీవు మాపితరులకు ప్రాణస్నేహితుడవై భూగోళమం దంతటనేగాక స్వర్గమందుసైతము సర్వత్ర వ్యాపించియున్నావు.)

అని వేదములో పాడియున్నారు. కావున సోమము యితర ఖండములందును ధ్రువఖండమునందును ఆనాటికే వ్యాపించి యుండ లేదేమో యని మనము సందేహించకూడదు. సర్వత్ర వ్యాపించియున్నట్లు పై వేదమంత్రమువల్ల స్పష్టమగుచున్నది. ఇతరదేశములకువలసబోయి యచ్చటి నివాసమును స్థాపించుకొన్నట్టి మన సోదరార్యులు కూడ సోమము త్రాగుచుండినట్లు వేదములో నిరూపించబడినది. హైంద

వార్యు లుత్తరధ్రువఖండమునకు వలసపోయి రాజ్యముల స్థాపించగలిగిరా యనియు, అంతదూర మెట్లు పోజాలిరనియు సందేహింపకూడదు. ఏలయనగా మనపూర్వు లాదిక్కులకు వలసబోయినట్లును అచ్చటచ్చట వలసరాజ్యముల స్థాపించుకొని స్థావర మేర్పరుచుకొనినట్లును

మం. అపప్రాచ ఇంద్రవిశ్వా అమిత్రానపాపాచో అభిభూతే నుదస్వ,
అపోదీచో అపశూరాధరాచ ఉరౌ యథాతవశర్మన్మదేమ.
ఋ. వే. 10–231–1.

(ఓ ఇంద్రుడా! ప్రతీచీదిక్కును జయించిన మహావీరుడా ! మా దారిలో శత్రువులు రాకుండ మమ్ము కాపాడుము. ఓశూరుడా! ఉత్తర దక్షిణదిశలయం దుండు మా శత్రువులను బారదోలి మమ్ము నీకు శరణ్యము జేసుకొనుము. అని) వేదములో గానముచేయంబడుట వల్ల స్పష్టమగుచున్నది. సృష్ట్యాదినుండి యార్యావర్తములోనివసించి కొంత కాలమైన తరువాత నూతనరాజ్యముల కనిపెట్టవలెనను మహోన్నతోత్సాహముతో నన్నిదిశలకు బ్రాకి యెక్కడెక్కడిదేశములలోనో రాజ్యముల స్థాపించి ప్రపంచమం దంతటను వైదికార్యయశఃకాంతులు వెదజల్లినట్లు మున్ముందు "ఆర్యసామ్రాజ్యవైభవము" అను శీర్షిక క్రింద వ్రాసిచూపెదము. గనుక ఆర్యు లన్నిదిక్కుల కెప్పుడు వ్యాపించిరో యప్పుడే సోమముకూడను భూగోళమం దంతటను వారితోపాటు వ్యాపించియే యుండెననుటకు సందేహమేమియు లేదు.

ఇప్పు డింకొక చిన్నసంశయము మా చదువరులకు స్ఫురించవచ్చును. సోమము హిందూదేశములో మూడుచోట్లనే జన్మమందు చుండినట్లు వ్రాయబడియున్నదిగదా. అన్నిదిశలకు వ్యాపించిన మన హైందవార్యులకు సోమ మెట్లు లభించుచువచ్చినది?యని తోపవచ్చును.

ఆర్యావర్తదేశమునుంచి యితరదేశములకు వలసపోయిన హైందవార్యులు తదేకదీక్షతో సోమ ముపయోగించుచునే యుండిరి. ఎట్లనిన ఉత్తర ధ్రువఖండవాసు లగు (యార్యులకు సంవత్సరమునకు మూడునెలలు వరుసగా చీకటిరాత్రి వచ్చుచుండుటచేత నట్టి తమిస్రరూపియగు బలుడనురాక్షసుని జయింపగలిగిన శౌర్యసంపత్తిని సంపాదించుటకై ఇంద్రుడు సోమరసమును త్రాగెడువాడని వేదములో వ్రాయబడియున్నది. అట్లగుటంజేసి యిచ్చటనుండి

వలసబోయిన మనపూర్వులు సైతము సోమపానమును విడువలేదు. అప్పుడు సోమమెచ్చటనుండి తెచ్చెడివారో విచారించిచూతము.

ఏదైన నొకవస్తువు సర్వజనులచే నపేక్షింపబడి విపులముగా కావలసివచ్చినప్పుడు పలువురు దాని నమ్ముచు కొనుచు వ్యాపారము సేయుట కుత్సహించెదరు గదా. అట్లు సోమరసవల్లులు సైతమిట్టివ్యాపారమునకు దారి జూపినవని పండితులు తలంచియున్నారు. ఎట్లనిన.

The heavy and constant demand for Soma during the Vedic Period always acted as an incentive to the cultivation of the plant on an extensive scale and even stimulated the growers in securing the largest profits by its production. This then having been the case, we see that in those times, there were innumerable dealers in Soma. Because, the trade was considerable and it was effectively carried over a large portion of the giobe, at any rate, in our numr ous colonies and Aryan settlements. Moreover there wer· even professional buyers and sellers. For Soma was then actually bought and sold according to requirements—a fact attested and proved even by Vedic evidence."

Aryavartic Home" p 144 & 145.

(వైదికయుగమునందు సోమము సర్వజనులచే నపేక్షింపబడుట చేతనున్నూ, అందఱకు కావలసియుండుటచేతనున్నూ, సోమపుమొక్కలనురైతులు చేలలోవేసి పైరుబెంచుచువచ్చిరి. కొంతమంది పంటసంసారులు సోమము పైరుపెట్టి చాలాలాభముల సంపాదించుచుండిరి. ఇట్లగుటంజేసి యాపురాతనయుగమునందు సోమవ్యాపారము సేయువారు చాలమందియుండిరి. ఏలయన యాకాలమందు ప్రపంచకమందలి చాలాభాగమువరకు యీసోమవ్యాపారము విచ్చలవిడిగా జరుగుచుండెడిది. మనయార్యులు వలసపోయి స్థావరమేర్పరుచుకొన్నట్టి వలసరాజ్యమునకున్నూ, ధ్రువరాజ్యమునకున్నూ, సోమము బండ్లమీాద యెగుమతి యగుచుండినది. ఇంతియగాక సోమమునందు మామూలుగా క్రయవిక్రయవ్యాపారములనెడి బేరసారములే స్వవృత్తిగా గలవారు చాలమందియుండిరి. సోమము నాడావశ్యకత ననుసరించి కొనుచు అమ్ముచువచ్చినట్లు వేదమంత్రముల సాక్ష్యముకూడ గలదు)

ఆర్యావర్తిక్ హోము 144-145.

మం.౧. ప్రాచ్యాం వై దిశి దేవా స్సోమం రాజాన మక్రీణన్,
తస్మా త్ప్రాచ్యాం దిశి క్రీయతే,

(తూర్పుదిశలో సోముని కొనిరి. గనుక తూర్పున సోమవల్లులు విక్రయింపబడును.)

మం.౨.సోమాయ క్రీతాయప్రోద్యమాణాయాను,బ్రూహీత్యాహాధ్వర్యుః

(కొనితెచ్చి యజ్ఞశాలలో నెలకొల్పబడిన సోమునిగూర్చి యొక మంత్రము పాడవలసినదని యధ్వర్యుడు హోతకు చెప్పుచున్నాడు.)

మం.౩.పాపోహి సోమవిక్రయీ.

(సోమమునమ్మువారు పాపులు.)

మం.౪.సోమంరాజానంక్రీణాతి. ఐ. బ్రా. 1-12.

(సోమరాజును కొనుచున్నారు.)

ఈ పైవిషయములను గమనించి చూచినయెడల సోమము నమ్ముట కొనుటకూడ వైదికకాలములో విపులముగాజరిగినట్లు తెలియుచున్నది. అయితే సోమవిక్రయము నీచముగా నెంచబడుట బ్రాహ్మణజాతికి మాత్రమే యని తలంచెదము. అట్టి వ్యాపారము చాలాదూరము వరకు రెండెడ్లబండ్లమీద జరిగినట్లుకూడ వేదము చెప్పుచున్నది.

మం. అన్యతరోఽనడ్వాన్ యుక్తస్స్యా దన్యతరో, విముక్తోఽథ రాజాన ముపావహరేయుః. ఐ. బ్రా. 1-14.

(సోమరాజెక్కినట్టి రెండెడ్లబండికి కట్టిన యొకయెద్దును విడిచి వేరొకయెద్దు మెడమీద కాడియుండగనే సోమమును బండిమీదనుంచి దించి యజ్ఞశాలలోనికి తీసుకొనిపోవుచున్నారు.)

వేదములోని ఇట్టి మంత్రములవల్ల సోమవల్లుల వ్యాపారము మహత్తరవైభవముతో జరిగినట్లున్నూ వైదికకాలములో బండ్లమీద సోమలతలను ప్రతిదేశమునకు కొంపోవుచుండినట్లును తెలియుచున్నది.

కనుక సోమలత లన్ని దేశములందు వ్యాపించియుండుట సంభవమని చదువరులు గ్రహించెదరుగాక. సోమయాగ మపరిమితపురాతనకాలీనమగుటచేతనున్నూ, మనయార్యులకందఱకు నిరతిశయ ప్రియకరమైనదగుటచేతనున్నూ, పైరు విపులముగా పెంచబడి మహత్తరమైన వ్యాపారము జరుగుచుండుటచేతనున్నూ, రెండెద్దులబండ్లమీద సోమవల్లులు దేశదేశములకు నెగుమతి కాబడుచుండుటచేతనున్నూ, ఇంతయేల సోమమున కాదిమజన్మస్థానములుమనయార్యావర్తములోనే యని నిశ్చయింపబడుటచేతనున్నూ, వేఱొకచోట సోమము లభించునట్లు చెప్ప

బడక పోవుటచేతనున్నూ, యార్యావర్తమే యార్యులకు జన్మభూమి యని నిస్సందేహముగా చాటిచెప్పెదము.

అమ్మా! భారతదేశమతల్లీ! భూదేవిదేహముపై గగ్గురుపాటు పొడమెనోయనునట్లు యూపస్తంభములు లెక్కకు మిక్కిలియైచుక్కల నిక్కిచూచునాడును, గగనకాంతామణి యొయ్యారముగా వాయించు వీణాగానస్వనమో యనునట్లు సామవేదస్వర సంగీతమాధురి రోదసీకు హరమునందుమంద్ర ప్రతిధ్వనులనీనుచుండునప్పుడును, ఆర్యవిజ్ఞానవిషయ కఘంటాధ్వానమో యనునట్లు బండియెద్దుల మెడగంటలు మ్రోయుచుండ సోమవల్లుల బండ్లపై మోపులుగతీర్చి ప్రతియజ్ఞశాల కంపబడునాడును నీయొక్క పురాతనవైభవమును దలంచుకొన్నచో మామేను పరవశత్వము జెందుచున్నదిగాని యట్టికాలము మఱల నెన్నడువచ్చునో తెలియరాకున్నది. "గతకాలమె మేలు వచ్చుకాలముకంటెన్" అనిశలం చెదమేని మంచిదినములింక రానేరావుగాబోలను భీతిపొడమి నిరుత్సాహత హెచ్చుచున్నది. కావున ఓజననీ! భూమిలో పాతిపెట్టబడిన విత్తనము పాడుయెరువులోబడి మురిగి తుదకు కుళ్లి కుళ్లి దానినుండియొక మహావృక్షము బయలువెడలునట్లు యీనాటికి నీకు సంభవించిన యీ ఘోరమయిన కలియొక్కకుళ్లునుండి యపూర్వసౌరభముల వెదజల్లెడి యొక కల్పవృక్షరాజ ముద్భవించుగాక.

---

# వేద భూమి

## ౮-వ ప్రకరణము

---

### ధ్రువకాలము : హిమప్రళయము

శ్రీమహేశ్వరుడీ జగన్నిర్మాణముసేసి మానవజాతి నేర్పఱిచి నప్పుడు మనుష్యునకు వ్యాప్తిగుణమును సహజముగా నిచ్చియున్నాడు. ఏయుగమునందును తానన్నివిషయములో వ్యాప్తిజెంది యభివృద్ధి గాంచి నిజతేజోవికాసముల దిగంతములవఱకు ప్రాకించి శాశ్వతానంద ముగడించవలెననెడి యొకసంపూర్ణమనోరథము సర్వజనీనమై గన్పట్టు చున్నది. ఎట్టివ్యాప్తినిగూడ గోరని కేవలనిస్పృహులుసైతము మోక్ష

ప్రాప్తిరూపకమగు వ్యాప్తిని కోరుచునే యున్నారు. కావున మానవుడు సమస్తదేశములందు తనవిజ్ఞానకాంతుల వెదజల్లగోరుట మానవుల సహాజగుణదౌర్బల్యమైనచో కావచ్చును. ఇట్లగుటంజేసి మనపూర్వులు సృష్ట్యాదినుండియుచిరకాలమార్యావర్తములో నివసించి తుదకు మానవ సహాజగుణమగు వ్యాప్తినభిలషించి పలుదిక్కులకునడిచి దేశదేశములకు బోయి ఆయాస్థలములందు తమవిజ్ఞానవికాసబీజముల వెదజల్లియున్నారు. అందు వేదములో బహువిస్పష్టముగా ధ్రువఖండకాలవర్ణనము చమత్కారముగ విపులముగ గలదు. ధ్రువకాలము నతివిచిత్రముగా లోకమాన్యులిట్లు సంక్షిప్తవర్ణన సేసియున్నారు:—

The year is approximately divided into seven months of sun shine, one month of dawn, one month of evening twilight and three months long continuous night." (Tilak Arctic Home. page 216, or 217-)

(ఇచ్చట సంవత్సరము దాదాపుగా యేడుమాసములు పగటివేళగానున్నూ, యొకమాస ముదయముగానున్నూ, యొకమాసము ప్రదోషకాలముగానున్నూ, మూడుమాసములవరకు రాత్రికాలముగా నున్నూ విభజింపబడినట్లు తోచుచున్నది.)

తూర్పుదిక్కున కాకసమున యుదయరాగ మొకమాసపర్యంత మట్లే యుండెడిదట. ఇట్టి దీర్ఘోదయముల మున్నెన్నడు మనసప్తసింధు దేశమునందు కనివినియుండనందున దిగ్భ్రమజెంది మనపూర్వులిట్లు వర్ణించిరి:—

మం. ౧. నవ్యానవ్యా యువతయో భవంతీ
మహద్దేవానా మసురత్వమేకమ్॥ ఋ. వే. 3-55-16.

(ఈ ఉదయరాగ మెప్పటి కప్పటికి క్రొత్తక్రొత్తగా నిరంతరము పుట్టుచునే యున్నది. ఆహా! ఈశ్వరనిర్మాణ మతివిచిత్రముగా నున్నది.)

మం. ౨. శశ్వత్పురోషా వ్యువాస దేవీ॥ ఋ. వే. 1-113-13.

(ఉదయదేవత శాశ్వతముగా నిలిచియుండినది.)

మం. 3. తానీదహానిబహులాన్యాసన్ యాప్రాచీన ముదితా సూర్యస్య॥ ఋ. వే. 7-76-3

(సూర్యు డుదయించుటకుముందు యెన్నెన్నో ఉషఃకాలములు దినముల పర్యంతము వచ్చుచునేయుండినవి).

మం. ర. కియత్యాయత్సమయాభవాతి యావ్యూషుర్యాశ్చ నూనంచవ్యుచ్ఛన్॥ 383 ఋ.వే.1-113-13.

(ఉదయము లెన్ని వచ్చినవి, యెన్ని పోయినవి, ఇంకెన్ని రాబోవుచున్నవో ఇంకను సూర్యుడు రాలేదు).

ఇట్లు యుదయరాగము చిరకాల ముండినపిమ్మట సూర్యు డుదయించిన పగలు యేర్పడును. అట్టి పగటికాలము సుమారు యేడు మాసము లట్లు సూర్యాస్తమయరహితమైయుండును. యేడుమాసముల పర్యంతము రాత్రియననేమో యెరుగక యెండలోనుండుట తటస్థించుచుండును. దీనినే వేదములో యీవిధముగా పాడియున్నారు.

మం. ౫. దీర్ఘం తతాన సూర్యో న యోజనమ్॥ ఋ. వే. 5-45-5

(సూర్యుడు తన ప్రయాణమున కంతములేకుండా చేసుకొన్నాడు.)

మం. ౬. విసూర్యోమధ్యే అముచద్రథమ్॥ ఋ. వే. 10-138.

(సూర్యు డాకసమధ్యమందు రథము నిల్పినాడు.)

ఇదేవిధముగా సూర్యాస్తమయకాల మించుమించు మాస పర్యంత ముండును. పిమ్మట రాత్రివచ్చును. ఈరాత్రి కడుభయంకరమై చిమ్మచీకట్లతో దాదాపు మూడునెలలపర్యంత ముండును. చీకటి వరుసగా వందరోజులు తమ్మావరించి విడువకుండుటచే మన పూర్వులు తాము మున్నెన్నడు నిట్టివిపరీతపు దీర్ఘరాత్రుల కనివిని యెరుంగనందున కాబోలు కడుభీతిజెంది యాగాదులజేసి ప్రాయశ్చిత్తములగావించి యెప్పుడెప్పుడు తెల్లవారునా దైవమాయని కాచుకొనియుండెడివారట. దీనినే వేదములో నిట్లు వర్ణించియున్నారు:—

మం. ౧. రాత్రిర్వై చిత్రావసు ర్వ్యుష్టైవా ఏతస్యై పురా బ్రాహ్మణా అభైషుః. తై. సం. 1-5-7-5.

(చిత్రావసుపేరుగలదిరాత్రికాలము. అదితుదముట్టదేమోఅనియు సూర్యు డింక నుదయించడేమో యనియు బ్రాహ్మణులు పూర్వము కడుభయము జెందిరి).

మం. ౨. చిత్రావసో స్వస్తి తే పార మశీయ. తై.సం. 1-5-5-4.

(ఓచిత్రావసో! నీయొక్క యావలియొడ్డునకు మమ్ముకొనిపొమ్ము)

మం. 3. ఉర్వశ్యామభయంజ్యోతిరింద్ర మానో దీర్ఘా అభినశంతమిస్రాః. ఋ. వే. 2-27-4.

(ఓ ఇంద్రుడా! నిర్భయముగా రాత్రికాలమును మాచేత దాటిం పించుము. దీర్ఘతమస్సు మమ్మావరించకుండ మీరు రక్షించెదరుగాక).

మం. ౪. యానః పీపరదశ్వినాజ్యోతిష్మతీతమస్తిరః.ఋ. వే.2-46-6.

(ఓ అశ్వినీదేవతలారా! మమ్ముల నీరాత్రి దాటించగల బలము నిచ్చి రక్షింపుము).

మం. ౫. అథానస్సుతరాభవ॥ ఋ. వే. 10-127-6.

(ఓరాత్రీ! మేము సుఖముగా నిన్ను దాటుటకు వీలొసంగుము).

మం. ౬. మానోదీర్ఘా అభినశత్ తమిస్రాః. ఋ. వే. 2-27-14.

(ఈ చిరకాలతమోబాధ మాపై బడకుండు గాక).

మం. ౭. దుహితర్దివోమా చిరం తనుథా. ఋ. వే. 5-79-9.

(ఓగగనకుమారీ! ఉదయలక్ష్మీ! నీవాలసింపకుము.త్వరగారమ్ము)

మం. ౮. నయస్యాః పారందదృశే. అ. వే. 5-19-47-2.

(ఈ రాత్రి కవతలియొడ్డు కానబడలేదు).

మం. ౯. మహద్దేవానా మసురత్వ మేకం. ఋ. వే. 3-55-16.

(ఈశ్వరసృష్టివైచిత్ర్య మింతయని చెప్ప నలవికాకున్నది).

శ్లో. ౧౦. మేరౌమేషాదిచక్రార్థే దేవాఃపశ్యంతి భాస్కరం।
సకృదేవోదితం. సూర్యసిద్ధాంతము 12-68.

(మేరువువద్ద సూర్యుడు సంవత్సరమున కొక్కసారియే యుద యించును).

ఈప్రకారము సంవత్సరము (1) ప్రొద్దుపొడపు మాసము (2) పగలు యేడుమాసములు (3) ప్రదోషకాలము మాసము (4) రాత్రి మూడుమాసములుగా విభజింపబడియున్నను కొన్ని ధ్రువఖండ భాగ ములం దీలెక్క మారుచుండినట్లు తోచుచున్నది. ఏది యెట్లున్నను దీర్ఘములగురాత్రింబగళ్లు కడువిచిత్రముగా నుండినట్లు వారె అబ్బురపడి

"మహద్దేవానామసురత్వ మేకం"

(ఈశ్వరునిశక్తి యపారమని) స్తోత్రము గావించియున్నారు. మన మాధ్రువఖండములోనే పుట్టియుండి యీ సప్తసింధూదేశమునకు వలస వచ్చినవారమే యగుచో ధ్రువకాలపై పరీత్యమునకు విచిత్రపడనక్కర లేదు. అదియునుంగాక పగలంతయు కష్టపడినట్టి మానవుడు సర్వజంతు విశ్రాంతిదాయకమగు రాత్రి యెప్పుడెప్పుడు వచ్చునా యని యెదురు

జూచునుగదా! అట్లె మనపూర్వు లీయార్యావర్తములో నున్న కాలములో రాత్రిని మిక్కిలి ప్రేమించెడువారు. కావుననే వేదములో

మం. హ్వాయామిరాత్రిం జగతోనివేశినీమ్ ఋ.వే. 11-35-1.

(ప్రపంచమునంతయు నిద్దురపుచ్చు రాత్రిని నేనిదే పిలుచు చున్నాడనని గానముచేసియున్నారు.. ఇట్లు రాత్రిని ప్రేమించువా రచ్చటికిపోయి నిరంతర దీర్ఘరాత్రులకగ్గమై కడు వెతలంబడినట్లు మనకు స్పష్టముగా తెలియుచున్నది. ఈపైవిషయముల ననుసరించి చూచినచో ధ్రువఖండములోనికి వలసబోయిన మన ఆర్యులు సగమురాత్రి సగము పగలుగల యార్యావర్తదినము లెఱింగినవా రగుటంజేసి యిక్కడనుండి పోయిన యొక ఆర్యశాఖగా నుండనోపును. దీనికే ఋతువర్ణనము పునరాగమనమను రెండంశములతో సిద్ధాంతపుష్టి నొనర్చెదము.

## ఋతువర్ణనము

ఆర్యావర్తమునందు వ్యవహరింపబడు ఋతువుల మనమెఱిగియున్నాముగదా. తద్విషయక వేదవాక్యము లిట నుదహరించెదము.

మం. గ్రీష్మస్తే భూమే వర్షాణి శరద్ధేమంత శ్శిశిరో వసంతః।
ఋతవస్తే విహితాహాయనీ రహోరాత్రే పృథివీనోదుహాతాం॥
అథర్వ. ౧౨-౧-౩౬.

(ఓ భూదేవతా! నీయొక్క గ్రీష్మము, వర్షము, శరత్తు, హేమంతము, శిశిరము, వసంతము, అను ఋతువులున్నూ నీ సంవత్సరములున్నూ, నీ అహోరాత్రులున్నూ మాకు సమృద్ధినొసంగి రక్షించుగాక!)

ఈమంత్రమునం దారుఋతువులు వర్ణింపబడినవి. ఇంతియెగాక ఐతరేయబ్రాహ్మణమునందు 4-16 మంత్రములో "భవంతి షడ్వా ఋతవః" ఋతువు లారని స్పష్టముగా వ్రాయబడి యున్నది. ఇవి యిట్లుండ శతపథబ్రాహ్మణములోసైతము (2-2-2-3) "షడ్వా ఋతవస్సంవత్సరస్య సంవత్సరోవై యజ్ఞః ప్రజాపతిః." సంవత్సరమున కారు ఋతువులని నిస్సంశయముగా చాటబడియున్నది. ఇకసంవత్సరమునకు పన్నెండునెలలు అని కూడను మన మెరుగుదుము.

మం. ద్వాదశవై మాసా స్సంవత్సరః. ఐ. బ్రా. 1-13-1

దీనికే పూటలు లెక్కపెట్టుచు:—

మం. అత్ర సప్తశతాని వింశతిశ్చ తస్థుః. ఋ. 1-164-11.

(సంవత్సరమునకు 720 పూటలని పల్కుచున్నారు.)

సాయనాచార్యులవారు భాష్యములోకూడ "షడేవ ఋతవో మాసద్వయరూపాః" రెండేసిమాసముల ప్రమాణముగల ఋతువులు ఆరుమాత్రమే అని వ్రాసిరి. ఇంతియగాక చంద్రుడే మాసములను సంవత్సరములను నిర్మించుచున్నట్లు (సమానాం మాస ఆకృతిః) అను ఋగ్వేదమంత్రమువల్ల తెలియుచున్నది. ఇట్టి చాంద్రాయణ మాసములకు సూర్యాయనమాసములకు సమన్వయము గావించుటకు నడుమ నధికమాస మొకటి వచ్చుటనుకూడ వేదములో

మం. వేదమాసోధృతవ్రతో ద్వాదశ ప్రజావతః । వేదాయ ఉప జాయతే. ఋ. వే. 1-25-8.

(అనుమంత్రమువల్ల తెలియుచున్నది.— ఇది సర్వము యిప్పటికిని మనయార్యావర్తములో నేటివరకు ప్రచారములో నున్నట్టి ఋతునిర్ణయము. ఇదియిట్లుండ వేదములో నింకొక కాలవర్ణనము కానంబడుచున్నది. మన హైందవార్యులు ధ్రువఖండము మున్నగు దేశముల కేగినప్పుడు మన ఆర్యావర్తములో కాలవిభజన తత్తండపరిస్థితుల కనుకూలించనందున సంవత్సరమునకు ౧౦ నెలలు ౫ ఋతువు లేర్పరచుకొనిరి.

మం. పంచపంచానహాంతి, మహద్దేవానా మసురత్వమేకమ్.
ఋ. వే. 3-55-18.

(ఋతువులు౫గాబరగుచున్నవి. ఈశ్వరసృష్టియెంతో చిత్రముగానున్నది)

మం. పంచర్తవో...సమానేన తావాన్ సంవత్సరః. ఐ. బ్రా. 1-1.

(కలిసిచూచినచో ఋతువు లైదుమాత్రమే సం॥ర మగుచున్నది.)

మం. పంచర్తవ స్సంవత్సరః. శతపథ. బ్రా. 13-6-1-7.

(సంవత్సరమునకు ఐదు ఋతువులు మాత్రమే.)

ఇట్లు వేరొక ప్రకరణము కానంబడుచున్నను, యీపంచర్తు సాంప్రదాయమున్నూ షడృతుసాంప్రదాయమున్నూ యేకకాలమందే భిన్నాభిప్రాయులై పలువు రవలంబించినట్లుకూడ తెలియుచున్నది :—

మం. పంచపాదం పితరం ద్వాదశాకృతిం దివ ఆహుఃపరే అర్థే పురీషిణమ్ । అథేమే అన్యఉపరే విచక్షణం సప్తచక్రే షళర ఆహురర్పితమ్॥ ఋ. వే. 1-164-12.

(కొంతమంది సూర్యునికి పన్నెండురూపములున్న వనుచున్నారు. కొంతమంది సూర్యున కైదుబుతువు ల (పాదముల) నుచున్నారు. ఆకసమునందవతలి కొనయందు సూర్యుడున్నతఱి అయిదు (బుతువులు) పాదములనియు తుషారధూసరితమై సూర్యబింబముండుననియు చెప్పుచున్నారు. మరికొంతిమంది సూర్యుడింక చాలాదూరము చూడగలడనియు, ఆకసమందివతలి భాగమందున్నతఱి ఆరుబుతువులున్నట్లును, యేడురంగుల రశ్మిగలుగునట్లును సూర్యభగవానుని వర్ణించుచున్నారు. కొంతమంది అయిదుబుతువుల గమనించుచు వచ్చిరి. కొంతమంది ఆరు బుతువుల నవలంబించిరి.)

ఇందు "సప్తచక్రే" అనుపదమువల్ల సూర్యునియొక్క కిరణమునందు యేడురంగులున్నవని అర్థము. ఇప్పుడు ప్రస్తుతకాలమందు సూర్యకిరణమును కోలఅద్దములగుండ ప్రసరింపజేసి అందుయేడురంగులున్నట్లీనాటికి పాశ్చాత్యవిద్వాంసులు పాటుపడి కనుగొనబడి Prismatic colors (Vibgyor) అని పిలువబడినట్టిదే మన బుగ్వేదశ్రోతల కెన్నడో తెలియును. జూచితిరా అధర్వవేదములోకూడ "సప్తసూర్యస్య రశ్మయః" (సూర్యకిరణము లేడువిధములు) అనుచున్నారు. ఇట్లెన్నివిషయములో యెఱింగి యధ్యాత్మచక్షుస్సుతో వస్తుజాలము నంతయు నెఱింగిన మన పూర్వులు పిచ్చివారని మనకుబోధించెడు యీనాటి మనవిద్యావిధానము జాతీయతను నిర్మూలించుచున్నది. కానిండు ప్రస్తుత మనుసరించెదము.

ఇప్పుడు రెండువిధముల కాలవిభజనలను నిరూపించితిమిగదా. ఒకటి ఆర్యావర్తవిభజనము. ఈవిభాగము మనసిద్ధాంతమున కెట్లు తోడ్పడును ? ఆర్యులు ధ్రువఖండమునుండి యిచ్చటకువచ్చి యిచ్చటనుంచి ధ్రువఖండమునకుపోయిరా? ఈదేశమునుండియే ధ్రువఖండమునకు వలసపోయిరేకాని ధ్రువఖండమునుంచి యిచ్చటకువలసరాలేదని నిరూపించవలెనన్నచో యీరెండుకాల విభాగములలో యెయ్యది మొదటిది ? యెయ్యది పిమ్మటిది ? అని తెలుసుకొనవలెను. ఈరెండు బుతుసాంప్రదాయములు యేకకాలమునందే ప్రచారములో నుండినట్లు కొందఱుదానిని కొందఱు దీనినవలంబించుచుండినట్లు మంత్రముల సాక్ష్య మిచ్చితిమిగదా. ఇందుకుగాను వేదములో వర్ణింపబడిన గవామయనమును యీక్రింద వ్రాయుచున్నారము:—

మం. గోవోవా ఏతత్ సత్రమాసతా శృంగాస్సతీ శృంగాణినో జాయంతాఇతికామేన, తాసాంశదశమాసానిషణ్ణా ఆసన్నథ శృంగాణ్యజాయంతతా ఉదతిష్ఠ న్నరాత్స్మేత్యథయాసాం నాజాయంత తా స్సంవత్సర మాప్త్వోదతిష్ఠ న్నరాత్స్మేతి. తైత్తరీయసంహిత. 7-5-1-2

(ఆవులు యజ్ఞము సేయ ప్రారంభించినవి. వాటికి కొమ్ములురాగ లందులకు యజ్ఞమారంభించెను. యజ్ఞము పదిమాసములు నడచెను. పిమ్మటవాటికి కొమ్ములుమొలచినందున అవిలేచి "మేముగెలిచితిమి మాకుకొమ్ములు వచ్చినవి" అనెను. వాటిలోకొన్నిటికింకను కొమ్ములు రానందున సంవత్సరము పూర్తిచేసుకుని లేచినవి. సంవత్సరపూర్తి కాగానే వీటికికూడా కొమ్ములువచ్చినవి. రెండుతెగల ఆవులుకూడ గంతులు వేసెను.)

ఇట్టి గవామయనగాథయే ఐతరేయబ్రాహ్మణములోనున్నూ, తాండ్యబ్రాహ్మణములోనున్నూ కానంబడుచున్నది. అచ్చటకూడ కొన్నియావులు "సంవత్సరము ముగించిలేచెదము"(సమాపయిష్యామ సంవత్సరం) అని పన్నెండునెలలు దీక్ష వహించినవి. కొన్ని పదినెలల సంవత్సరమునే యవలంబించి పదినెలలదీక్షనే జరిపినవి.

ఈ పైమంత్రములలో సంవత్సరము పన్నెండుమాసములు గలదియేగాని వేరొండుగాదనియు, పదిమాసములకాలము సంపూర్తివత్సరముగానెన్నబడుచుండినట్లును స్పష్టమగుచున్నది. గనుకపన్నెండునెలలు గలసంవత్సరమే తప్పక ప్రథమనిర్మితము కావలెను. ఇంతియెగాక పైన నుదహారించిన పదినెలలున్నూ ఐదుఋతువులుగల సంవత్సరము.

మం. పంచర్తవో హేమంతశిశిరయో స్సమాసేనతావాణ్ సంవత్సరః.

ఐ.బ్రా.౧.౧.

హేమంతశిశిరఋతువులుకలుపుటచేత ఐదుఋతువులు గలసంవత్సరమైనదని ఐతరేయబ్రాహ్మణము చెప్పుచున్నదిగాని యీ ఋతుసమ్మేళనముజనసమ్మతముకానట్లు "నర్తుఋతో గ్రహేవసతీత్యాహుః" ఐ.బ్రా. 5-8.ఒకఋతువుయింకొకఋతువుయొక్క యింట్లోనుండజాలదని ఐతరేయబ్రాహ్మణమునందు ఖండింపబడియుండుటచే పంచర్తుసాంప్రదాయమున కాక్షేపణము సంభవించినది. దీని ననుసరించి చూచినను పంచర్తుసాంప్రదాయము కొంతకాలమునకు సంస్కర్తలు తెచ్చిపెట్టిన

విభజనగా తోచుచుండుటచే షడృతుకాలవిభజనయే కడుపురాతనమై యాదిమకాలీన విభజనమై యుండి తీరవలెను. అందువల్ల యార్యావర్తమే ఆర్యులకు జన్మభూమికావలయును.

ఇంతియ గాక ఋగ్వేదములో షడృతుసాంప్రదాయము విషయమై పాడుచు (షడుద్యమాహుఋషయో దేవజాః ఋ. వే. 1-164-5.) ఆరుఋతువులవిభాగమే యాదిమవిభాగము. ఇట్టివిభజన శ్రీపరమేశ్వర నిర్మితము అని స్పష్టముగా సంశయరహితముగా గానము సేయంబడుట వల్ల షడృతు సాంప్రదాయము మొదటిదనియు, ఈశ్వరనిర్మితమనియు తేలినది గనుక షడృతుసాంప్రదాయము వ్యవహరింపబడిన యార్యావర్తమే ఆర్యులజన్మభూమికావలయును. పంచఋతుసాంప్రదాయము ధ్రువఖండనూతన కాలపరిస్థితుల ననుసరించుటకు క్రొత్తగా పరికల్పింపబడిన విభజనయేగాని వేఱొండుకానేరదు గనుక ఆర్యులార్యావర్తమునుండి ధ్రువఖండమున కేగిరేగాని లోకమాన్యులు తలంచినట్లు ధ్రువఖండము నుంచి యిక్కడికి వలసవచ్చియుండిరనుట కేవలమసంభవము.

## హిమ ప్రళయము

ఆర్యావర్తదేశపు టార్యులు ధ్రువఖండమునకు వలసపోయి అచ్చట దీర్ఘములగు రాత్రులను పగళ్లను తామనుభవించి చిరకాలము నివసించిరిగాని తుదకు మేరువుసాగుటచేతగాబోలు భూమియొడలువిఱుచుకొనెనో అనునట్లు కోలబారినదట. అట్టికాలము రాగానే యంతకు ముందు చక్కని యెండలు రాత్రులుగల ధ్రువఖండమునకు హిమప్రళయమువచ్చి భూభాగ మంతయు మంచు పర్వతములు మంచుకరడులచే గప్పబడి మనుష్యనివాసయోగ్యమే కాకుండపోయినది. ఈ ప్రళయగాథ శతపథ బ్రాహ్మణములో నిట్లు వర్ణింపబడియున్నది :—

మం. మనవే హ వై ప్రాతః అవనేగ్య ముదక మాజహ్రుః... ఏవం తస్యా అవనేనిజానస్య మత్స్యః పాణీ ఆపేదే సహాస్మై వాచ ముపాద॥౧॥ బిభృహి మా పారయిష్యామి త్వేతి।కస్మాన్మా పారయిష్యసీతి। ఔఘ ఇమాస్సర్వా ప్రజా నిర్వోఢా తత స్త్వా పారయితా ఒస్మీతి। కథం తే భృతి రితి॥౨॥ సహోవాచ యావద్వై క్షుల్లకా భవామో బహ్వీ వై న స్తావన్నాష్ట్రా భవత్యుత మత్స్య ఏవ మత్స్యం గిలతి।

కుంభ్యాం మా అగ్రే బిభరాసి। సయదా తామతివర్ధా అథమా సముద్ర మభ్యవహారాసి తర్హి వా అతి నాష్ట్రో భవితాఽస్మీతి। శశ్వ ద్ఝష ఆస॥ ౩॥ స హి జ్యేష్ఠం వర్ధతేఽ థేతి స మాం తదౌఘ ఆగంతా తన్మా నావ ముపకల్ప్య ఉపాసాసై స ఔఘె ఉత్థితే నావ మాపాద్యాసై ఢింతత స్త్వా పారయితాఽస్మీతి ॥౪॥ తమేవం భృత్వా సముద్ర మభ్యవజహార॥ సయ తిథిం తత్సమాం పరిదిదేశ తతిథిం సమాం నావ ముపకల్ప్యోపాసాం చక్రే॥ సఔఘె ఉత్థితే నావ మాపేదే। తంసమత్స్య ఉపన్యాపుప్లువే। తస్య శృంగే నావః పాశం ముమోచ। తేనైత ముత్తరంగిరి మధిదు ద్రావ ౫॥.........ఔఘే హ తాః సర్వా ప్రజాః నిరువాహ॥ అథే హ మను రేకః పరిశిశేష॥ ౬॥ సఅర్చ్య౯ శ్రామ్యం శ్చచార ప్రజా కామః । తత్రాపి పాకయజ్ఞేన ఈజే॥ శతపథ బ్రాహ్మణము. 1-7-1-1-10

(ప్రాతఃకాలమందుమనువునకు చేతులుకడుగుకొనుటకునీళ్ళ నిచ్చిరి. అట్లు చేతులుకడుగుకొనుచుండగా చేతిలోనికొక చేపవచ్చినిలిచిఇట్ల నెను.

చేప—నన్ను సంరక్షింపుము. నిన్ను కాపాడెదను.

మనువు—దేనినుండి నన్ను కాపాడెదవు?

చేప—కొలదికాలములో నొక ప్రళయమురాబోవుచున్నది. ఆప్రళి యమునందశేషజంతుసముదాయము నశించును. ఆప్రళయ భీతినుండి నిన్ను రక్షించెదను.

మనువు—నిన్ను నే నెట్లు పెంచగలను?

చేప—మేము చిన్న చిన్న జంతువులుగా నున్నంతకాలము మా ప్రాణ ములకు కడు అపాయము సంభవించుచుండును. ఏలయనగా చేపలే చేపలను మ్రింగుచుండును.

కావున నీవు నన్ను కుండలో నీళ్లుపోసి యందుంచుము. నేను కుం డపట్టనంతవఱకు పెరిగినతరువాత నన్ను యొకదొరువులోవదిలిపెట్టుము. దొరువు పట్టనంతవఱకు పెరిగినతరువాత సముద్రము. అంతటనా కపా యము తొలగిపోవును. ఇట్లు చేపవృద్ధిపొంది పెద్దచేపగా పెరిగెను.

చేప—ముందు ప్రళయము రాబోవుచున్నది. అప్పుడు నీవొక చిన్న పడవ కట్టుకొని నావద్దకురమ్ము. ప్రళయమురాగానే నీవు పడవ నెక్కి యున్నచో నేను నిన్ను దాటించెదను.

ఈప్రకారము మనువుచేపను బెంచుచునచ్చెను. మనువు తుదకు దానినికొంపోయి సముద్రములోవిడిచెను. ఆసంవత్సరమందే ప్రళయము వచ్చెను. ప్రళయమురాగానే మనువు పడవనెక్కి చేపవద్దకు బోయెను. చేప మనువున్న వైపున కీదుకొనివచ్చెను. మనువు పడవత్రాటిని చేపకు కట్టెను. ఈప్రకారముగా చేప సముద్రము నీది ఉత్తరగిరియగు హిమవంతము దాసెను ........ఈప్రళయమునందు అందఱునశించిరి, మనువు మాత్రము మిగిలెను. సంతానకాంక్షతో మనువు చిరకాలదీక్షవహించి తుదకు పాకయజ్ఞము గావించెను.)

ఇది పునరాగమనవిధానము—ఇయ్యది యితర దేశములపురాణములందు పైనిమించుమించు కొంతభేదముతో నిట్లు వ్రాయబడియున్నది. పారశీకపురాణమగు జెండవెస్టాలోని వెండిడాడులో అహుర్మజదు (అసురమేధావి) యిమునితో (యమునితో) నిట్లనెను.— "ఓసుఖజీవియగు ఇమునుడా (యమునుడా) వివహ్వానుడా (వివస్వానుడా) సర్వజగజ్జంతుజాలమును నాశనముసేయు నొక ప్రళయము రాబోవుచున్నది." అని మున్ముందు తెలియపరచినట్లు వ్రాయబడియున్నది—చూచితిరా! మనము యముడనియు వివస్వానుడనియు పిలుచుయమధర్మరాజునే వారుకూడనారాధించుచున్నారు—పారసీకు లార్యశాఖయనుటకిది ప్రబలనిదర్శనము. ఇట్లుండ గ్రీకుపురాణములలో నీవిధముగా వ్రాసిరి:—

The enormous iniquity with which the earth was contaminated—provoked Zeus to send a general deluge. An unremitting and terrible rain laid the whole of Greece under water except the highest moun'ain tops............ Deukalion was saved in a chest or arc which he had been forewarded by his Prometheus to construct. After floating in water for nine days on the water, he at length landed on the summit of mount Parnassus"

Grotes' History of Greece Vol. 1., Chap 5.P 216 & 217

(లోకములోపాపముముదరబండిన దగుటచే జూసుదేవుడుకోపించి ప్రళయముపంపించెను. నిరంతరవర్ష ధారాపాతమువల్ల సర్వభయానకమై గ్రీసుదేశమంతయు జలార్ణవమై మునిగిపోయెను. పర్వతశిఖరములు మాత్రము కానబడుచువచ్చెను. డలాకలిన్ దేవత తానొక చిన్నపడవను ప్రమదియనుయొక్క యాజ్ఞానుసారముగా నిర్మించిదానినెక్కి తొమ్మిదిరోజులవరకు నీటిపై తేలియాడి తుదకు పరనాశిగిరిశిఖరము జేరెను.)

ఇదేవిధముగా ప్రళయగాథ సమస్తదేశ పురాణములలో కొంచెము భేదముతో కానంబడుచునేయున్నది. ఇట్టి ప్రళయమునకు పాలుపడి ధ్రువఖండమునుంచి తిర్గి మనువుస్వజన్మస్థానమగు యార్యావర్తమునకు వచ్చుచు హిమవద్గిరిని ఉత్తరగిరి యనిపిలిచినందువల్ల ధ్రువశాఖలోని వారికి హిమవద్గిరి దక్షిణగిరి కావలసియుండుటవల్లనున్నా, ధ్రువశాఖయార్యావర్తమునుండి ధ్రువఖండమునకు వలసబోయిన శాఖయే కావలెను. లేనిచో హిమవద్గిరిని ఉత్తరగిరియని పిలుచుట కేవలమసంభవముగాని వేరుగాదు. ఈవిషయమై [illegible]౧ పుటలో యిదివరకే వ్రాసియున్నాము. చదువరులు దానినితిరిగి పరిశీలించెదరుగాక.

మం. తదప్యేవ దుత్తరస్య గిరేర్మనో రవసర్పణమితి.

శ. బ్రా. ౧-౮ ౧-౬.

శ్లో. సా బద్ధ్వా తత్ర నౌస్తూర్ణం శృంగే హిమవత స్తదా।
తచ్చ నౌబంధనంనామ శృంగంహిమవతఃపరం॥ మహాభారతము.

(ఇప్పటికిని మనువుతనపడవకట్టిన హిమాలయగిరిశిఖరభాగమును "అవసర్పణం; నౌబంధనం" అని పిలుచుచున్నారని వేదమున్ను మహాభారతమున్ను చాటుచున్నవి.)

ఇట్టిసందర్భముల ననుసరించి చూచినచో ఆర్యులు ధ్రువకాల దీర్ఘరాత్రులకు భీతిజెందుటచేతనున్ను, అహోరాత్రములుగల దినములను ప్రేమించుటచేతనున్ను, ధ్రువఖండమునందు వ్యవహరింపబడిన పంచర్తుసాంప్రదాయము నవీనమగుటచేతనున్ను, షడృతుసాంప్రదాయము దేవవినిర్మితమై యనాదికాలవిభజన యగుటచేతనున్ను, హిమవద్గిరి "ఉత్తరగిరి" యగుటచేతనున్ను, ధ్రువఖండవాసులు యార్యావర్తశాఖవారే కావలెను. ఆర్యావర్తమే ధ్రువఖండార్యుల కాదిమనివాసము కావలెను. ఆర్యులు ధ్రువఖండమునుంచి యీదేశమునకు వలస వచ్చుట సర్వథా అసంభవమని నిర్ధారణ గావించుచున్నారము. ఇక ముందు ఆర్యస్పర్థను గురించి వ్రాసెదము.

# వేదభూమి

## 9-వ ప్రకరణము.

---

### ఆర్యస్పర్థ

శ్రీమన్నారాయణునిచే సృష్టింపబడిన బ్రహ్మాండమునందలి మానవజాతులందును జంతుకోటియందునుకూడ పరస్పరభ్రాతృభావగర్భితమగు మైత్రియే నిర్ణయింపబడియున్నది. అట్టి భ్రాతృభావము కొన్నాళ్లకు క్రమక్రమముగా దేశకాలబాధితమై బుద్ధికాలుష్యదూషితమై తుదకన్యోన్యవైరమునకు జన్మస్థానముగా పరిణమించుచున్నదే కాని సహజశత్రుత్వమెచ్చటను పరమేష్ఠిచేత నుద్దేశింపబడినట్లు తోచదు అందువలన మనుష్యులలోవలెనే జంతువులలోసైతము వైరము వైకల్పికముగా వచ్చును. జన్మశత్రుత్వమున్నట్లు కనుపించెడి సింగము లేనుంగులు పులులు మేకలు సైత మొకప్పుడు కలసి మెలసి యొకేతొట్టిలో నీటిని ద్రావుట మనము కన్నులార జూచుచున్నారము గదా. కావున మానవులలోనేమి జంతువులలోనేమి వైరము దేశకాలచోదితమై బఱగుచున్నది. ఇదియిట్లుండ జంతువర్గములలో భోక్తృభోజ్యవిభాగము జన్మవైరమునకు మూలకారణమగుటచే నట్టిచో వైరమే ప్రకృతియనియు, మైత్రియే వికృతియనియు కొందఱు నిర్వచించుచున్నారు. ఏదియెట్లున్నను భోక్తృభోజ్యవిభాగమే లేని మానవజాతిలో వైరమున కెడమొసంగని స్నేహగుణమే ప్రకృతిస్వభావముగా విలసిల్లవలయుననుట కేవిధమయిన సందేహము లేదు.

కాని మనుష్యజాతిలో భోక్తృభోజ్యవిభాగమన్నచో హృదయము వడకుచున్నది, ఒడలు జలదరించుచున్నది. నేటికీకలికాలమహిమచేత కాబోలు నిట్టి దుష్కర్మములకు వీలుకలిగినది. బాలురు వీథులలోనాడుకొనుచుండగా వారిని బలాత్కారముగా దొంగిలి కొంపోయిమసలుచుండెడి బాణలిలో ముక్కుపచ్చలారనియట్టిముద్దుబిడ్డలను

వై చియుడికించుకుని తినెడి క్రూరరాక్షసు లీనాటికి బయలుదేరినట్లు కొలదిదినములక్రిందట పత్రికాముఖమున మనము చదివియేయున్నార ముగదా. ఔరా! కలిరాజాధమా! నీరథమును నల్లేరుపై బండివలె బరుగెత్తించుచున్నావుగదా! లేకున్న యిట్టి దారుణవార్త లేనాడైనను గానివినికని యెఱుంగుదుమే. కానిందు ప్రస్తుత మనుసరించెదము.

సహజభ్రాతృత్వ ముద్దేశింపబడిన మానవజాతిలో సైతము దేశకాలవైపరీత్యములవలన పరిస్థితులు విషమించి వైరమేర్పడుచుం డును. కావుననే యేకకుటుంబికులవలె చిరకాలము సహవసించిన హైందవార్య, పారసీకార్యులకు కొంతకాలమునకు ప్రబలవిరోధము లుద్భవించినవి. ఇట్టివిరోధమునకు కారణముల నిరూపించుటకుపూర్వమే యీరెండు తెగలలోగల సంబంధబాంధవ్యముల చర్చించెదము.

## సాదృశ్యములు.

హైందవార్యులకును పారసీకార్యులకును గల సంబంధసాదృ శ్యముల నీక్రిందివిధముగా విభజింపవచ్చును.

(౧) భాషాసాదృశ్యము
(౨) దేవతాసాదృశ్యము.
(౩) వీరపురుషసాదృశ్యము
(౪) మతసాంప్రదాయసాదృశ్యము.
(౫) యాగవిధానసాదృశ్యము
(౬) గృహాచారసాదృశ్యము
(౭) అభిప్రాయసాదృశ్యము
(౮) చారిత్రసాదృశ్యము

ఇం దొక్కొక్కటి వరుసగా విచారించిచూతము.

## (౧) భాషాసాదృశ్యము.

హైందవార్యుల యొక్క సంస్కృత భాషకును పారసీకార్యుల యొక్క జెందుభాషకును గలమైత్రిని గమనించిచూచినచో కడువిచిత్ర ముగాఁ గనుపించును. కొన్నికొన్నిస్థలములందు సంస్కృతపదము లేవిధమయిన మార్పును జెందకయే జెందుభాషలోని కవతరించినవి.

| సంస్కృతపదము | జెందుపదము. |
|---|---|
| ఇష్టి | ఇష్టి |
| పద | పద |
| చక్ర | చక్ర |
| దేవ | దేవ |
| ఇంద్ర | ఇంద్ర. |

కొన్నిచోట్ల కొంచెము వికృతిజెందినవి. ఇట్టివికృతియే మిగిలిన యూరోపియన్ భాషలలో హెచ్చుగానున్నది—ఎట్లనిన:—

| సంస్కృతము | జెందు | గ్రీకు | లాటిన్ | ఇంగ్లీషు |
|---|---|---|---|---|
| పితర్ | పతర్ | పీటర్న్ | పీటర్ | ఫాదర్ |
| మాతర్ | మాతర్ | మేటర్ | మా తెర్ | మదర్ |
| భ్రాతర్ | బ్రాతర్ | ఫాట్రియా | ఫ్రెటర్ | బ్రదర్ |
| గౌస్ | గౌస్ | బస్ | పస్ | కౌ |
| అంతర్ | అంతర | ఏంటస్ | ఇంటర్ | ఇన్ |

ఇట్టివేచాలగలవు. కానిగ్రంథము పెరుగునేమోయని యుదహరింప మానవలసివచ్చినది. ఈపై నుదహరింపబడిన పదజాలమును పరీక్షించిచూచినచో సంస్కృతభాషకును జెందుభాషకును మిక్కిలి సామీప్యము కానంబడుచున్నది.

ఇంకను పోనుపోను యూరోపియన్ భాషలలో సంస్కృతశబ్ధ్వను లమితవికారము జెందినవి. ఏలయనగా పారసీకులతోపాటు యూరోపియన్ జాతులున్నైత మీయార్యావర్తమునుండియే యచ్చటికి వలసపోయినవారయినను పారసీకులు మనకు కడుసమీపములోనుంటుటంజేసి మన దేశముపై తమకుగల యాసలువీడక నప్పుడప్పుడు రాకపోకలు, యుత్తరప్రత్యుత్తరములు జరుపుచువచ్చిరిగాని పరిషిమీదాటి యూరోపుఖండగర్భములోపలికి పోయినిల్చిన యార్యశాఖలు మన దేశమునకు కడుదూరస్థములగుటంజేసి వారలకు మనకు సహవాసబాంధవ్యములు నానాటికి తగ్గుటయేగాక భాష వికృతిజెందినను నడుమనడుమ పరిష్కరింపవలనుపడక పదజాల మట్లే నిల్చియున్నం

దున యూరోపుఖండముయొక్క లోపలికి పోవుకొలది సంస్కృతశబ్దము లందలి వికృతిస్వరూపము హెచ్చుసాగినది. ఇదియే ప్రబలకారణము.

సంస్కృతభాషలోని "స" కారమునకు జెండుభాషలో "హ" కారమాదేశమగుచుండు ... ఎట్లనిన్న:

| సంస్కృతము | జెండు | సంస్కృతము | జెండు |
|---|---|---|---|
| అసుర | అహుర | సర్వ | హార్వ |
| సోమ | హోమ | సరయూ | హరయు |
| సప్త | హప్త | సరస్వతి | హరహ్వతి |
| సంతి | హంతి | వివస్వాన్ | వివహ్వాన్ |

ఇంకను భాషాసాదృశ్యము చక్కగా నిరూపించగలసాక్ష్యము లున్నను గ్రంథవిస్తరభీతిచే ముగించితిమి. ఈపైసందర్భానుసార ముగా, సంస్కృతభాషయు జెండు భాషయు, చిరకాలమొకచో సహ వసించినట్లు తెలుచున్నది. ఇట్టి యభిప్రాయమునే పలువురు పండి తులు ప్రకటించియున్నారు.

"Zend, in its grammar and dictionary is nearer to Sanskrit than any other Indo-European language. Many Zend words can be retranslated into Sanskrit. The numerals are the same in all these languages... The facts are full of historical meaning and with regard to Zend and Sanskrit, they prove that these two languages continued together long after they were separated from the common Indo-European stock."

Prof Maxmullers "Persian Researches" P. 111 & 112.

(జెండుభాషయొక్క కోశ వ్యాకరణాదులు ఇండో యూరో పియన్ భాషలలో నన్నిటికంటె సంస్కృతభాషకే మిగుల దగ్గరగా నుండును. చాలా జెండుపదములను సంస్కృతపదములుగా మార్చ వచ్చును. ఈ రెండుభాషలలో సంఖ్యలపేర్లు సమానము. ఈవిష యములలో చారిత్రప్రాముఖ్యమగు అర్థమున్నది. జెండు సంస్కృత భాషలు రెండును ఇండోయూరోపియన్ సముదాయమునుంచి చీలి

పోయినపిమ్మట చిరకాల మొకేచోట కలసికాపురమున్నట్లు చెప్పు నట్టి ప్రబలప్రమాణ మిదియె.

## 2. దేవతాసాదృశ్యము.

**ఇంద్రుడార్యులకు సను స్త్ర[illegible]**భివృద్ధికారకుడగు పరమదైవతము. అట్టి యింద్రుడు మేఘములలో సర్పరూపియగు (మెరుపు) వృత్రాసురుని తనవజ్రాయుధముచే వధించి మేఘములలో బంధింపబడిన ప్రథమజలబిందువులను కురిపించి సప్తసింధువులఁ బ్రవహింపజేసెనని మాగ్రంథపాఠకు లెఱింగియే యున్నారుగదా. అట్టి యింద్రుని వృత్రఘ్న నామధేయముతో పారసీకు లారాధించుచున్నారను విషయము వారలయొక్క "జెందా యష్టి" యను గ్రంథమునుండి స్పష్టముగా తెలియుచున్నది. అందు "విరత్రాజా" లేక "వృత్రఘ్న" నామధేయములు కానంబడును. వా రింద్రుని "వృత్రఘ్న" పదముతో నారాధించినను హైందవార్యులయందలి ద్వేషముహెచ్చు పెరుగుకొలది నట్టి యింద్రునే కొనిపోయి యెన్నియో మాఱులు రౌరవాది నరకములలో పాతిపెట్టించిపెళ్లగించుచు వచ్చిరి. చివరకు మనలయందున్న పరిపూర్ణవైరమునందు తనివిదీరక పారసీకు లీయింద్రునే మహాపిశాచనామధేయములలో చేర్చి లెక్కవ్రాసిరి. ఇట్టి విపరీతము పలువురు పాశ్చాత్యపండితుల కాశ్చర్యము కలిగించుటయే కాక పూర్వాపరసందర్భమునకు పరస్పరవైషమ్యమును వెల్లడించెను.

(Dr Haug)డాక్టరు హాగు గారిట్లు వ్రాయుచున్నారు:—

" It looks rather strange at the first glance, that we find one and the same Vedik God,—Indra—in his proper name " Indra " entered in to the list of Devils, but by his epithet " Vrithraha " worshipped as a very high angel."

Dr. Haug's " Religion of the Parsees "

(వేదములతో వర్ణింపబడినట్టి ఆర్యదైవమును ఇంద్రుని పారసీకులుకొంపోయి పిశాచముల పట్టీలో చేర్చిరి. కాని యట్టి ఇంద్రుని కేవిశేషణ మగు "వృత్రఘ్న" యనుపర్యాయ పదముతోనాతని

యొక గొప్ప దేవదూతగా నారాధించుచున్నారు. ఈ విపరీతము చూచి నచో కడువిచిత్రముగా తోచుచున్నది.)

"డాక్టరు హాంగుదొరగారి పారసీమతము" 232 వ పుట

ఇట్లే "సోమ" దేవునికూడ నింద్రునితో సమానముగ చెడ దిట్టిరేగాని పర్యాయతీన మేము. ౭౦ వ పుటలో నిరూపించిన కారణ ములవల్ల సోముని చివరకు పూజించిరి. ఇట్లే కొన్ని దేవతలనామ ధేయములు వారికిని మనకునుగల సంబంధమును స్ఫుటపఱచగలవు.

| జెండుదేవుడు | ఆర్యదేవుడు |
|---|---|
| శౌర్వ | శర్వ (శివుడు) |
| నాహత్య | నాసత్య |
| మిత్రి | మిత్ర |
| ఆర్యమన్ | అర్యమన్ |
| బగ | భగ |
| నైర్యోసంహ | నరసింహ |
| వాయు | వాయు |

ఇట్లే వారలకును మనలకును దైవతములు చాలమట్టుకుసమా నములే యగుచున్నవి. తరువాత.

## 3. వీరపురుషసాదృశ్యము.

వీరారాధనమే (Hero Worship) ప్రధాన విధిగాగలిగిన యూదులకు చాలమందివీరపురుషులే దైవతములుగా పరిగణింప బడుచున్నారు. మనము "యముడు" అనుపేరుతో పిలువగా వారు "ఇముడను" పే రుప యోగించుచున్నారు. "కావ్య ఉశనసులు వారిచే కూడ" కావ్య ఉశానులని పిలువబడుచున్నారు. "వివస్వానుడు" వార లలో వివహ్వానుడు "సరస్వతీ" వారలలో "హరహ్వతి"గా పేర్లు గలవు. ఇట్లే చాలచోట్ల వీరపురుష నామధేయములుకూడ సమన్వ యించుచున్నవి.

## (4) మతసాంప్రదాయములు (5) యాగవిధానములు (6) గృహాచారములు

మనలకు విధింపబడిన యుపనయనకర్మగనే వారలకుగూడ గలదు. యజ్ఞోపవీత ధారణకర్మను "కోష్టి" యనిపిలుచుచున్నారు. సోమయాగప్రక్రియవారలకు మనకు చాలవర కొక్కటిగనే యనియు, తద్యాగవిధానములలో వారికిని మనకునుగల సాదృశ్యముల నిదివరకే ౭ వ ప్రకరణమునందు (౬౧-౭౭. పుటలయందు) విపులముగా చర్చించియున్నాము. ఇంతియగాక యాగములలో

ఇష్టి—ఆహుతి—హోత—అధ్వర్య పదములకు
ఇష్టి— ఆజతి —జోత —రథ్వి

అనుపదములు వారలచేవ్యవహరింపబడుచున్నవి.

మనము "అధర్వణు" డనిపిలుచుచుండగా వారు "అథ్రవణు" డనుచున్నారు. ఇంక గృహాచారములలో మనము "పంచగవ్యము" నుపయోగించినట్లుగా వారుకూడ పంచగవ్యమునే యుపయోగించుచున్నారు. మేమిదివరకే పైనవ్రాసినప్రకారము సమస్త యూరోపియన్ జాతులుకూడను పారిసీకులవలెనే యార్యావర్తమునుండి వారి వారిదేశములకు వలసబోయినవారే గావునకాబోలు యీపంచగవ్య సాంప్రదాయము యూరోపుఖండములోకూడ కలదని కొందఱు పండితులు వ్రాయుచున్నారు:—

"Such means as cow-dung. cow-urine etc are applied also on the Continent in Europe by peasant physicians up to our times,

Dr. Haug's "Relegion of Parsees"

(ఆవుపేడయు, ఆవుపంచితమును మొదలుగాగలవన్నియు యూరోపుఖండములో గ్రామవైద్యులచేత నూరోజులలోకూడ విచ్చలవిడిగా నుపయోగించబడుచు వచ్చినవి.)

డాక్టరు. హోగుదొరగారి "పారసీమతము"

కావున మతసాంప్రదాయములందును యాగవిధానములందును గృహాచారములందును వారికిని మనకును పోలికలు చాలగలవు.

## 7. అభిప్రాయములు.

మనవారలు ("సప్తద్వీపా వసుంధరా") భూమియేడుదీవులుగా విభజింపబడినట్లు తలంచుచున్నారు. ఇట్టి యభిప్రాయమునే పారసీకులు కూడ వారిగ్రంథములలో ప్రకటించియున్నారు. మేరుపర్వత విషయమై మనలవర్ణన వారల వర్ణననుపోలియున్నది. ఇంతియగాక మనలలో

త్రిభి రేకాదశై రిహా దేవేభిః "(ఋగ్వే॥ 1, 34, 11)

అనుఋగ్వేదమంత్రమువల్లనున్నూ

త్రయ స్త్రింశద్వై దేవాః (ఐ. బ్రా-13-22)

అను ఐతరేయ బ్రాహ్మణమంత్రమువల్లనున్నూ

"యస్యత్రయ స్త్రింశద్దేవాః అంగేసర్వేసమాహితాః।

అథర్వవేద. 10-7-13

యస్యత్రయ స్త్రింశద్దేవాః నిధిం రక్షంతి సర్వదా.

అథర్వవేద. 10-7-23.

అనెడి అథర్వణవేదమంత్రములవల్లనున్నూ 33గ్గురుదేవతలని స్పష్టమగుచున్నది. ఇట్టి ముప్పదిముగ్గురుదేవతలే పారసీకులకు గూడ కలరు. వారి ముప్పదిముగ్గురు పారసీకదేవతలు "రతు" లనబడుచున్నారు. వారు జరదూస్త్రుచేత నిర్మింపబడిన మతాచారములను సంరక్షించు కర్తలట. ఇట్టి యభిప్రాయసాదృశ్యము లింక చాల గలవుగాని యవకాశములేమించేసి ముగించినారము.

## (8) చారిత్రసాదృశ్యము

హైందవార్యు లుత్తరధ్రువఖండసీమలకేగి హిమప్రళయము వచ్చినవెంటనే తిర్గి జన్మభూమికి మరలివచ్చినట్లు (౮౫-౮౯ పుటలలో) వ్రాసియుంటిమి గదా. ఇట్టిప్రస్థాన పునరాగమన గాథయే వారికిని కలదు. ఇంతియెగాక ధ్రువఖండదీర్ఘరాత్రివర్ణనము మనవేదములలో వలెనే వారిజెండవెస్టాలో వెండిడాదులలో రెండవప్రకరణములో "ధ్రువ ఖండమునందు సూర్య చంద్ర గ్రహములు సంవత్సరమున కొక్కమారుదయించెదరు. అట్లెయొక్కమార స్తమించెదరు. మన

కొక్క సంవత్సరకాలము వారికొక్క దినము" అని వర్ణనముగావింపబడి యున్నది. ఇంతియగాక వారలకు మనలకు యుద్ధములు జరిగినట్లున్నూ, అందులో హైందవులు విజయమందినట్లున్నూ, పారసీకులు పలాయితు లైనట్లున్నూ, కూడ గాథలు వారిగ్రంథములలోపాటుగా మనగ్రంథ ములలో సైతమున్నవి. వానిని మున్ముందు వ్రాసిజూపెదము.

ఇట్లనేకవిధసాదృశ్యములు కనుపట్టుచున్నవి. వీటిని సమన్వయిం చవలసియున్నది. ఇట్టి సమన్వయక్రమమునందే పాశ్చాత్యవిద్వాంసులు పొరపడి హైందవార్య, పారసీకార్యజాతులలో నెవరుముందో యెవరు వెనుకయో నిష్కల్మషబుద్ధితో వివేకింపజాలకపోయిరి. ప్రస్తుత వాఙ్మయవేత్తలు "పారసీకజాతులే ముందటివారనియు, హైందవా ర్యులే పిమ్మటివారనియు"నను తర్కమహాసముద్రములోపడి యీదు లాడుచున్నారు. గిన్నెకు నెయ్యి ఆధారమా? నేతికి గిన్నె ఆధారమా? అనుసామెత క్రిందికి దిగినది. ప్రస్తుత వాఙ్మయవేత్తల విపరీతతర్కముల ను రాబోవు ప్రకరణములయందు విపులముగా చర్చించి ఖండింప దలచితిమి. ఇప్పుడిచ్చట ఆర్యస్పర్థకు కారణముల నిరూపించెదము.

## దేవతలు—హైందవులు.

మేముపపాదించు సిద్ధాంతముప్రకారముగా హైందవార్యులతో పాటు పారసీకార్యులు కొన్నాళ్లు భ్రాతృభావముతో నివసించినట్లును, చిరకాలమిట్లు గడచినపిమ్మట కాలక్రమముగా నొకతెగవారిబుద్ధులు విపరీతముగా మారుటంజేసి వారు యజ్ఞములను తత్కర్తలను ద్వే షించి యాగముల కన్నివిధములగు విఘ్నముల గావింప మొదలిడిరి. యాగప్రియులగు హైందవార్యులను పారసీకగ్రంథములో "దేవతలని పిలిచియున్నారు. పారసీకార్యులుకూడను మనపూర్వులతోపాటు కొ న్నాళ్లు "దేవతలు" గానే యిచట మెలంగిరి కాని విరోధమువచ్చిన పిమ్మట చీలిపోయి వేరే "ఆర్యబీజ" (ఐర్యన్ వీజో) దేశములో నివా సమేర్పఱుచుకొన్న తరువాత "దేవతా" పదము మనల కొసంగినవెం టనే వారికోశగ్రంథములలో "దేవతా" శబ్దమునకు దయ్యములు. పిశాచములు, మోసగాండ్లు, క్రూరులు, సకలదుర్గుణోపేతులు, అని అర్థము చెప్పికొనియున్నారు. చూచితిరా! విరోధమున కంకురార్పణము

జరుగుచున్నది. వారివేదగ్రంథమునకు నామకరణము చేయుటలో కూడ "వెండిడాడు" అనిపేరిడిరి. "వెండిడాడు" పదము సంస్కృతములో "వి-దేవ-దత్త. అనుధ్వనికి వికృతిస్వరూపము. "వెండిడాడు" అనగా దేవతావిధ్వంసార్థము నిర్ణయింపబడిన గ్రంథమని యర్థము. దీనికి విచిత్రముజెంది డాక్టరుహాగు దొరగారిట్లు వ్రాయుచున్నారు:—

In the confessions of faith, as recited even up to this day, the Zorastrian religion is distinctly said to be "Vi-daevo" in against the Devas, opposed to the (su yasna 12) and one of their most sacred books is called Vi-daevo-dated now corrupted to Vendidad (*a*) what is given against, or for the removal of Devas. The Devas are the originators of all that is bad, of every impurity of death.

P. 226.

'నేటికాలమువరకు ఘోషింపబడెడు పారసీకమతవిధానప్రకారముగా, "జొరాష్ట్రసమతము స్పష్టముగా "దైవవిరుద్ధమని ప్రకటింపబడుచున్నది. (12యశ్న) వారిగ్రంథములలో నతిపురాతనమగు వేదముస్సైతము "వి-దేవ-దత్తం" అనగా దేవతలకు విరోధముగా స్థాపించబడినది. దేవతావిధ్వంసార్థ ముద్దేశింపబడినది అని నామకరణము గావింపబడెను. ఈ "వి-దేవ-దత్త"పదమే కాలక్రమముగా నుచ్చారదూషితమై "వెండిడాడు"గామారినది. దేవతలు సమస్త దుర్గుణావళికి జన్మస్థానములట. సమస్తమాలిన్యముల కాకరములట. సమస్తమారకకర్మలకధిష్టానములట)

కావున పారసీకులమతము హైందవార్యనిర్మూలనార్థ ముద్దేశింపబడినది-అట్లగుటంజేసి వెండిడాడు 12వ యశ్నములో జరథూస్త్రస్పీతముడిట్లు కేకలువేయుచున్నాడు:—

(8) నేను మజదుయశ్నవీరుడను. జొరాష్ట్రమతవీరుడను. నేనీయహురు (అసుర) మతమును వరించితిని. తక్కినమతములను (అనగా దేవమతములను) తిరస్కరించుచున్నాను.

(4) దుర్మార్గులు, దురాత్ములు, విశ్వాసఘాతకులు. మోసగాండ్లు, క్రూరకర్ములు దూష్యులు, సర్వవినాశకులు, నీచాచారులగు దేవతల నిదే నేటినుండిత్యజించితిని.

(1) నేనింతటినుండి దేవతలయందు పూజ్యభావమునువీడితిని. నేటినుంచి అహురమజదు (అసురమేధావి) మతమునవలంబించుచున్నాను. నేను దేవతలకందఱకుప్రాణశత్రువునై బరగుచున్నాను. ఈయసురమతమును స్వీకరించితిని. కానిదే దేవతలను విసర్జించితిని. దేవతలవలె నుండువారినికూడ విసర్జించితిని. మనోవాక్కాయకర్మముల విసర్జించితిని. ఇట్లు బహిరంగముగా చాటిచెప్పుచున్నాను.

డాక్టరు హాగుదొరగారి పారసీమతము. పుట. ౧౬౪.

ఈ స్ఫీతమవాగ్విజృంభణమువలన వారికి మనయందుగలద్వేషము చక్కగా నిరూపించబడినది.

## అసురులు, పారసీకులు

పారసీకార్యులు మనలకు "దేవత" లను పేరుపెట్టినప్పుడు దేవతాశబ్దమున కెట్లు సర్వదూష్యమగు యర్థమునుచెప్పిరో, అట్లె హైందవార్యులుకూడ పారసీకులు తమ మతమున కసురమతమనియు' తామసురులమనియు నెప్పుడు పిలుచుకొనసాగిరో యప్పుడే "అసుర" శబ్దమున కర్థమును సర్వదూష్యముగామార్చియుండిరి. అసురులన్నచో మనుజులనుచంపుకుని తినువారలనియు, క్రూరాచారులనియు, ప్రాణఘాతుకులనియు, అతినీచులనియు నిర్వచింపబడినది. పూర్వమందు వేదములలోకొన్ని స్థలములందు "అసుర" శబ్దమునకు ప్రప్రథమదశలో చక్కని యర్థముండినట్లు కనుపంచుచున్నది. ఋగ్వేదమునందు 1-54-3 మంత్రములో మనయార్యులకు ముఖ్యదైవతమగు" ఇంద్రుడు "అసురో బృహచ్ఛ్రవా" అనివర్ణింపబడి యున్నాడు. ఇంతియెగాక మన యార్యులచే నారాధింపబడిన వరుణుడుసైతము ఋగ్వేదములోని 1-24-14 మంత్రములో "వరుణ... అసుర ప్రచేతారాజః" అని వర్ణింపబడెను. ఇట్లెఋగ్వేదము 1. 35. 71. 35. 10 మంత్రములలో మనకుప్రత్యక్షదైవమగు సూర్యభగవానుని కూడ, "అసురః సునీథః" అనిపిలిచియున్నారు. ఇంతకంటె విచిత్రమేమున్నది? తుదకు యింటింటనారాధింప బడెడిగృహదైవతము, ఆర్యజనుల యజ్ఞములందు పురోహితుడు, హోత (పురోహితం యజ్ఞస్య దేవమృత్విజం। హోతారం

1-1-1) యని పూజింపబడిన అగ్ని దేవుని సైతము ఋగ్వేదము. 4-2-5, 7-6- మంత్రములలో అసురుడని సంబోధించి యున్నారు.

మహ ద్దేవానా మసురత్వమేకం

The divinity of God is great and unique

ఈశ్వరునియొక్క దివ్యమహిమ అపారము అసదృశము. అసురత్వ శబ్దము ఈశ్వరమహిమ, దివ్యత్వము, భగవద్విలాసము, అనుభావములలో వ్యవహరింపబడినది. కనుక "అసుర" శబ్దమున కాదిమ కాలమునం దేవిధమ యిన దూష్యార్థము లేనే లేదు. మనచే సమస్తవిధముల పూజింపబడెడు మహాపురుషులకును దేవతలకును " అసుర " బిరుదము విచ్చలవిడిగా వ్యవహరింపబడినది. ఇట్లుకొంత కాలము జరిగిన వెనుక యజ్ఞద్వేషులు, యాగధ్వంసకులగు పారసీకార్యులు తమమతమునకు తమకు నెప్పుడసుర నామకరణము గావించుకొనిరో యప్పుడే యసురశబ్దమునకు దూష్యార్థ ముత్పాదింపబడినట్లు మాకు తోచుచున్నది. లేనిచో పూర్వాపర సందర్భవైషమ్యము తటస్థించునుగదా. ఈపై చెప్పబడిన ప్రకారముగా దేవతాశబ్దమునకు పారసీకభాషయందును అసురశబ్దమునకు సంస్కృత భాషయందును తరువాత తరువాత యర్థము లనర్థములుగా మారినవి.

యాగహింస — కలహ బీజము.

మనపూర్వులు యాగప్రియు లగుటయు, పారసీకాసురులు యాగధ్వంసకు లగుటయు పరస్పర కలహములకుమూల కారణము. ఎప్పుడెప్పుడు మనయార్యులు యాగమారంభించదలచిరో అప్పటికప్పుడే యసురులు వెన్నంటివచ్చి రక్తవర్షమును, మనుష్యమాంసముల నగ్నిగుండములందు రాల్చుచు, ఉద్గాతృ, హోత్రాది ఋత్విగ్వర్గమును చీకాకుపెట్టిహింసపరుచుచు యల్లరులసాగించిరి. ఇట్టియల్లరులకు యజ్ఞద్వేషమే కారణముగాని వేఱొండుగాదు. మనయార్యులయొక్క సర్వయాగవిధానముల నెట్లుచెరచిరో ఐతరేయము నుండియిచట వ్రాసి జూపెదము.

దేవావై యజ్ఞ మతన్వత। తాం స్తన్వానానసురా అభ్యాయన్ యజ్ఞ వేశసమేషా కరిష్యామ ఇతి ...... దేవాప్రతిబుధ్యాగ్ని మయీః

పురస్త్రిపురం పర్యాస్యంత యజ్ఞస్యచ ఆత్మనశ్చగుప్త్యై। తా ఏషామి మా అగ్నిమయ్యః పురోదీప్యమానాః భ్రాజమానా అతిష్ఠంస్తా అసురా అనపధృష్యైవాపాద్రవన్॥ ఐతరేయ బ్రా॥ ౨. ౧౧

(దేవతలు యజ్ఞమునకు సర్వసన్నద్ధులై యుండిరి. అట్లు యజ్ఞముసేయ మొదలిడినవెంటనే అసురులందఱు వారిని ముట్టడించిరి. యాగమేవిధముగానైన గాకుండచేయవలయునని సమస్త విఘ్నములనాపాదించుచు వేధింప దొడంగిరి...... దేవతలు మేలు కాంచి యాగపరిత్రాణార్థమును, యాగాగ్ని సంరక్షణార్థమును, త్రేతాగ్ని తేజోమయమగు నొకయావరణమును యజ్ఞహోమగుండమునకు చుట్టు నిర్మించిరి. అసురులు జ్వాలాజాజ్వల్యమానమగు యావరణము జూచిపైబడుటకు జంకి పలాయితులైరి.)

ఇట్లు యాగవిధ్వంసము సేయుటయేగాక సమస్తవిధములగు కర్మలను తామాచరించక త్యజింపసాగిరి. అందువల్లనే అసురులకు దస్యులని, దాసులని, మ్లేచ్ఛులని కూడపర్యాయపదములుగలవు. ఈ శబ్దములకర్థము కర్మహీనులనియు, కర్మభ్రష్టులనియు, అవ్రతులనియు, అకర్మలనియు, అన్యవ్రతులనియు, అమానుషులనియు, అమిత్రుల నియు, వేదములో పర్యాయపదములు కానంబడుచున్నవి. ఈ విషయమును "ఆర్యజాతులు" అనుశీర్షిక క్రింద విపులముగా చర్చింప దలచితిమి. ఇట్లవ్రతులని దూషింపబడిన పారసీకార్యులు రోషము జెందిరి కాబోలు కావుననె "గాథాఉ స్తేన్వతీ" లో నీవిధముగా జరదూస్త్రి పాటపాడుచున్నాడు:—

(12) ఓ నిజమైన పరమేశ్వరా నేనిదే నిన్ను ప్రశ్నించుచున్నాను. నాకు వాస్తవము తేటతెల్లము గావింపుము. యెవ్వరకర్ములు? యెవ్వరుశ్రద్ధాన్వితకర్మిష్ఠులు? నాకు తెలియజెప్పుము. ఎవ్వారి నీతమః పిశాచ మావరించియున్నది? ఎవరిని తేజోద్దేవత మావరించియున్నది? మిమ్మును మమ్మును బట్టివేధంచెడి యాతమోదూషితులు కర్మ ఠులా? నిజమునువిచారించిన సంపూర్ణముగ కర్మభ్రష్టులువీరు కారా? మేమెట్లగుదుము?

ఇంతియగాక సోమయాగ విధానమును పారసీకార్యు లెట్లు తిట్టిరో మేమిదివరకే 69 పుటలో వ్రాసియుంటిమి. మాచదువరుల సౌకర్యార్థము మఱల నీక్రింద వ్రాయుచున్నారము.

2. దేవతలారా! మీరు దుష్టపిశాచములకు పుట్టియున్నారు. ఈసోమరసము త్రాగి మదించియున్న మిమ్ములను భూతము లావరించి యున్నవి. సోమము మీకనేక మాయ గారడీవిద్యలను నేర్పి మానవజాతి నంతను విధ్వంసము సేయించు చున్నది. ఈమాయ యందు మీ రారి తేరి యున్నారు.

ఓ మహానుభావులారా? ధైర్యసంపన్నులగు పారసీక విద్వద్వీరులారా? మీరెప్పు డవతరించెదరు? ఎప్పుడుయీమత్తుపుట్టించు సోమమునువిధ్వంసముసేయుదురు. సోమపానమను యీ పిశాచకర్మ శిలా విగ్రహారాధకులగు యీదేవతలకు దుర్భరముగా తిక్కపుట్టించుచున్నది. ఈపిశాచజాతియొక్క మద గర్వ మా దేశములలో పెచ్చు పెరుగుచున్నది.

ఇట్లువైదికకర్మలపరిత్యజించుటచేతనే మానవునకు దైవభీతితో పాటుగా పాపభీతియునుసంపూర్ణముగా మాయమైనందువల్లనే మన తోబుట్టినవారయ్యునిట్టి క్రూరకార్యముల గావించగలిగిరి. మన యార్యు లిట్టి మిడిమేలపుపోత్తు నెట్లు సహింపగలరు. ఇట్టిరాక్షస కృత్యము లెన్నాళ్ళుచూచిచూచి యూరకొనగలరు. అసురులందఱు బలవంతులు. ధనవంతులు, ఎట్టిఘాతుకకృత్యములకైనను వెనుదీయరు కావుననే హైందవార్యులు తమదైవతమగు ఇంద్రుని నీవిధము గాప్రార్థించుచున్నారు.

విజానీహ్యార్యా న్యేచ దస్యవో బర్హిష్మంతే రంధయా శాసదవ్రతాన్। శాకీ భవ యజమానస్య॥ ఋగ్వేద. 1-51-8-0

ఓ ఇంద్రుడా! ఆర్యులెవరో దస్యులెవరో వివేకించుము, వేద కర్మల ద్వేషించు దస్యులను శిక్షించుము అదస్యులను యాగప్రియుల గుయార్యులకు లోబఱుచుము. యజ్ఞకర్తలగు యార్యులకునీవు చేదోడుగా సంచరించుము.)

ఇంద్ర... రిపవో హంత్వాసః॥ ఋగ్వేద. 3-30-15

(ఓ ఇంద్రుడా! మాశత్రువులగునీమురాత్ముకలు నీచేత నేవిధము గానైనను సంహరింపబడవలెను.)

రక్షో మఘవన్ రంధయస్వ' ॥ఋ. వే. 3-30 16

(ఓ! మఘవానుడా! ఈదుర్మాగ్గులసంహరించి మాంకు లోబరుచుము.)

బ్రహ్మద్విషే తపుషిం హేతిమస్య. 'ఋ. వే' 3-30-17

(భగ్గు భగ్గునమండు నీబాణజాలముల నీబ్రాహ్మణ ద్వేషులపై ప్రయోగించిసంహరింపుము.)

ఇంక నిట్టి స్తోత్రమాత్రములు చాలగలవు. ఆంగ్లభాషలో (History repeats itself) చరిత్ర తిర్గితిర్గి నెమరు వేయుచుండునందురు. అట్లగుటంజేసి గతించిన పరిస్థితులే చక్రనేమిక్రమముగా చుట్టి చుట్టి వచ్చుచుండునట. నాడు యాగధ్వంసదీక్షితులైన పారసీకార్యులు బ్రహ్మ ద్వేష మవలంబించిన విధముగానే నేటికాలమునకు విప్రక్షయ దీక్షితులైన కొందఱు పుణ్యాజనులు బ్రహ్మద్వేషము తలగట్టుకొనుచున్నారు కాని వారు నాడెంత బావుకొనిరో వీరుకూడ నేటికంతియ బావుకొందురేమో యని మాకు జాలిపుట్టుచున్నది. కర్మఫల మవశ్య భోక్తవ్యము గదా.

ఇటుగు పోరుగువా రిట్లు వేధించుచుండ నెంతకాలము హైంద వార్యు లోర్పుజెంది యూరకుండగలరు. ద్వేషము నానాటికి హెచ్చి అన్నదమ్ములవంటి రెండార్యశాఖలరాపిడిచేత చిచ్చువలె హెచ్చు పెరిగి రగులుకొని తుదకు భగ్గునమండెనో యనునట్లు విచ్చలవిడిగా యుద్ధములారంభమైనవి.

## యుద్ధము: పలాయనము.

కాలపరిస్థితులు దుర్భరముగా మారినవి. ఆర్యావర్తము హైందవార్యుల పాలు కావయునా? పారసీకాసురులపాలు కావలయునా?యనునిర్ణయమునకు కాల మాసన్నమైనది. యుద్ధమున కిరుశాఖల

వారు సన్నద్ధులై యన్యోన్యసైన్యముల ముఖాముఖిగా నిలిపిరి. తూణీరములు విల్లంబులు ధరించిరి. గుఱ్ఱములపైకొందఱు రౌతులధిరోహించిరి. అయ్యో' భ్రాతృవర్గమున నిట్లు యుద్ధములు తటస్థించెనే యని ఋగ్వేదములో విచారపడుచున్నారు:—

"ఇమ ఇంద్ర భరతస్య పుత్రా: అపపిత్వం చికితుర్న ప్రపిత్వం।
హిన్వన్త్యశ్వ మరణం ననిత్యం జ్యావాజం పరిణయంత్యాజౌ॥

ఋగ్వేద. 4 3-53-24.

ఓ' ఇంద్రుడ' ఈ భరతపుత్రులందఱు స్నేహమెన్న డెరుంగరు కదా! సర్వదాశత్రుత్వమేవహించి యున్నారు. సహజశత్రువుపై కేగు రీతిగా గుర్రములను తరుముచున్నారు. యుద్ధమునం దుపయోగించుటకు శర శరాసన చాపాదుల ధరించిపోవుచున్నారు" అనివగపు పుట్టించెను. కానివిధికృతమిట్లున్నది. పారసీకార్యుల యొక్క "గాథా ఉస్తైన్వతీ" లో 12. 44. 15పాఠములో కూడనిట్లే

రెండుసైన్యము లొకదానియెదుట నొకటి యుద్ధమునకు సన్నద్ధమై మెల్లగా నిలుపబడినవి అనివ్రాసియున్నారు. ఇట్లెన్నెన్నియో రణరంగములందు సంగరములుజరిగినవి. సర్వదిశలందుపాపము పారసీకులు పరాజితులైరి.

దేవావై అసురైర్యుద్ధ మప్రాయన్ విజయాయ......తతోవై దేవాఅభవన్ పరాసురాః— ఐ. బ్రా. 3. 38
అగ్నినైవపురస్తా దసురరక్షాంస్యపాఘ్నతాగ్నినా పశ్చాత్తథైవ.

ఐతరేయబ్రాహ్మణము. 2-11

(దేవతలంద రసురులజయించుట కొఱకు యుద్ధమునకు తలపడిరి. తుదకు దేవతలు అసురులతోపోరి విజయమునందిరి.)

అగ్నితో (జ్వాలారూపమగు యావరణముతో) రాక్షసులను పూర్వదిశయందును పడమటిదిశయందును కూడ నోడించిరి.

ఇట్లసురు లందఱు పరాజితులై గత్యంతరములేక యార్యావర్తమునువీడి పలాయితులైరి. పారిపోయి తుదకొకచోట జేరి జరదూష్ట్రి సైన్యనాయకు డిట్లు వాపోవు చున్నాడు :—

నేనే దేశమునకు పోదును! నేనెక్కడ తలదాచుకొందును?. కట్టా! ఏదేశము మానాయకునకు తదనుచరులకు శరణ్యమగునో గదా! నాసేవకులు నన్ను గౌరవింప మానిరి. ఈదేశప్రభువులు (హైందవార్యులు) మమ్మాదరింపక విడనాడిరి.

(4-46-1) గాథా ఉస్తన్వతీ.

నేటికి నాకు దిక్కులేకపోయెను గదా! కొలది పరిజనులతో తట్టు ముట్టాడు నన్నొకమారు చూడుము. నా యనుచరులు నన్ను విడనాడి పోయిరి. ఓ పరమేశ్వరా! అహూర్మజరూ! కన్నీటితో నేనిదే నిన్ను సంస్మరించు చున్నాను.

(4-46-2) గాథా ఉస్తైన్వతి.

నేటికీపురోహితులు, శిలావిగ్రహారాధకులు, ప్రభుత్వాధికారములను తమచేతధరించి తమరుచేయునట్టి క్రూరకార్యములచే మానవజాతినంతయు విధ్వంసము గావించుచున్నారు. (4-46-11)

చూచితిరా! కాలికిబుద్ధిచెప్పి పలాయితుండైన పారసీకార్య సేనానియొక్క విలాపధోరణి. ఈవిధముగా మనయార్యావర్తమునుండి మొదట పరాజితులై పిదప పలాయితులై వెళ్లిన పారసీకార్యులు పోయిపోయి యిరానియా లేక ఇరాన్ లేక ఆర్యన్‌వీజో (ఆర్యబీజ) అను దేశములో నూతనస్థావరమేర్పరుచుకుని తమ దేశమునకు తిరిగిద య్యాములగు హైందవార్యులు తరుముకుని వచ్చెదరేమోయను భీతిచే దేశమునకావరణమును గట్టించుకొనిరి. వారిచ్చటినుండి యేదారినబడి పారిపోయిరో మనకు తెలుపగలిగిన నిదర్శనములు లేవు, కాని వారి వేండిడాడులో పదునారు (౧౬) దేశములపేర్లు సంస్మరింపబడినవి ఈపదియారు దేశములయొక్క పారక్రమమే వారుపారిపోయిన దారిని చెప్పుచున్నదని కొందఱు పండితులు తలంచుచున్నారు కాని యట్లుతలంచుట కేవలము పొరపాటుగాని వేరుగాదు. ఆపదునారు దేశములెవ్వి యన (1) ఆర్యవీజో (2) సోగ్దియానా (3) మేర్వ్ (4) భాఖు (5) నిశా (6) హీరటు (7) సజెస్టాన్ (8) కాబూల్ (9) గుర్గాన్ (10) అరకోషియా (11) హిల్మెండు (12) రాయి 13,14 (స్పష్టముగా తెలియవు) (15) సప్తసింధూ (16) రంగ. ఈ దేశనామధేయములు

వారి పలాయనమార్గమునుగాని ఆగమనమార్గమునుగాని సూచింపజా లవు. పలువురుపాశ్చాత్యవిద్వాంసు లీవిషయమైపరిశ్రమగావించి యిట్లు నిర్ణయించిరి :—

1. It follows hence that no historical conclusion can be drawn from this discription. Prof Darmosteter.

2. We can scarcely derive from it any fixed historical data and the geographical knowledge of its author was very limited.
Dr. Meier.

3. I cannot coincide in the attempt to discover in the first chapter of Vendidad an account of the gradual migration of the Iranians'. It has been said that the list of countries is a continuous history of their attempts at colonisation beginning with their northern home and ending with Hapta Hendu or India. But the list no where speaks of any such migration. Hence I see in this chapter nothing but a specification of the Countries known to the Iranians at a particular time. The period cannot be a recent one as the name Hapta Hendu is connected with the Vedic Period. Prof Speigal.

౧. ("వేండిడాడులో నుదహరింపబడిన) ఈదేశక్రమపాఠమువల్ల నేవిధమైన చారిత్రోపయోగకరమగు సారాంశములుబయలుపరుచ వీలుకాదు." ప్రొఫెసరు డార్మెస్టిటరు.

౨. ("ఈనానాదేశ నామధేయములు చరిత్రకుసహకారులు కాక పోవుటయేగాక యీగ్రంథకర్తయొక్క భూగోళజ్ఞానము కడుస్వల్ప ముగా గన్పట్టు చున్నది." డాక్టరు మాయిర్

3. (వేండిడాడు ప్రథమాధ్యాయములో పఠింపబడిన దేశక్రమములో ఇరానియనుల (పారసీకుల) వలసమార్గసంసూచన యున్నట్లు నే నంగీకరింపజాలను. వారి యుత్తర జన్మదేశమునుండి బయలువెడలిన సప్తసింధూదేశమునకు వలసవచ్చిన దారిలోని వీదేశములని కొందఱనుచున్నారు గాని యట్లెచ్చటను కూడ సంసూచితమై యుండలేదు.

గనుక నీయధ్యాయములో పారసీకుల కొకానొక కాలమునందు తెలిసియున్న దేశముల పేర్లన్నియు పఠింపబడి యున్నట్లు తోచుచున్నది. వేదములలో నుదహరింపబడిన సప్తసింధూ దేశము పఠింపబడుటచే నట్టికాల మతిపురాతనమై యుండవలెను.

“ప్రొఫెసర్ స్పీగల్”

## దాశరాజసమిధము

ఇట్లు పలాయితులై వేర్వేరు దేశములలో నివాసమేర్పరుచుకొన్నట్టి పారసీకార్యులు కొంతకాలమైన తరువాత తామీయార్యావర్త సౌఖ్యముల గుర్తెఱింగినవారుగాన రుచిమఱిగినట్టి యీ దేశమునం దాసపీడజాలక పారసీకరాజులు పదిమందికలసి తమ సైన్యములు కలుపుకుని యార్యావర్తమునం దానాటికి రాజ్యము సేయుచున్న సుదాసునిమీాది కొక్కుమ్మడి దాడి వచ్చిరి. దీనినే వేదములో “దాశరాజ్ఞసమిధ” మనుచున్నారు. త్రిత్సుదేశభాగపరిపాలకుడైన సుదాసుని వంశపురోహితుడగు వసిష్ఠు డింద్రునిసహాయము యాచించెను. పదిమందిరాజులలో నొకడగు తుర్వ్యాషారాజుచేత సైన్యములన్నియు నడిపించబడెను. కొందఱుపండితు లీదాశరాజసమిధము చదివి, దాశరాజులందఱనార్యులని వ్రాసియున్నారు కాని యెచ్చటనుకూడ వీరనార్యులని ప్రకటింపబడి యుండలేదు. వేదములోనైతము (దశరాజాన: సమితా అయజ్వః ఋ॥వె॥7-83-7) వీరిని “అయజ్వః” “అనిరేకాని అనార్యః” అనలేదు. “అయజ్వ” యనగా “యజ్ఞముసేయనిజాతి” యని అర్థము. అనగా యజ్ఞద్వేషులగు పారసీకార్యులే కావలెనని కొందఱు తలంచుచున్నారు. కాని “తుర్వ్యాషా” అను పదమువల్ల వీరు “టురేనియన్” జాతివారేమోయని మాకు సందేహము వొడముచున్నది. ఏదియెట్లున్నను. పారసీకార్యులు టురేనియన్‌తో కలసి దాడెత్తిరికాబోలు. తుదకు తుర్వ్యాషా సైన్యములు పరూష్ణినదికావలి యొడ్డున నిల్పబడినవి. సుదాసునిసైన్యము లీవలియొడ్డున నిల్చినవి నడుమ పురూష్ణినది యగాధము. దాట వీలుగాకపోయెను కావున తుర్వ్యాషాసైన్యము నదిని దాటలేక నీటిలో మునిగిపోయెను. దైవవిధి ప్రాతికూల్య మట్లున్నది కాబోలు. కాని

యజ్ఞప్రియులగు హైందవార్య సైన్యములు త్రిత్సుదేశాధీశుడగు సుదాసుని యాధిపత్యముక్రింద పురూష్ణినదిని చక్కగాదాటి తుర్వాషా సైన్యమును పటాపంచలు గావించి విజయకీర్తిగాంచెను. తుర్వాషా సైన్యము సగముచచ్చి యాశాభంగమై పలాయితమయ్యెను. ఇట్లప్పుడప్పుడు పారసీకు లిండియామీద యాసలు వదలజాలక దాడి సాగించుచు వచ్చిరేగాని పాపము వారికేమియు లభించినట్లు కానంబడదు. ఆర్యదేశమున కసురబాధలు కడముట్టెను.

ఎవరి కెవరు?

ఇంతదనుక నడచిన గ్రంథములో హైందవార్య పారసీకార్యులకు గలసంబంధ బాంధవ్యాదులు. కలహాంకురాదములు, యుద్ధములు, జయాపజయములు, పలాయనములు. వివరించియుంటిమి. దీని నంతయు నవనవగా నెఱింగి యెఱుగకయె కొందఱు విద్వాంసులు పారసీకులనుండియే హైందవార్యు లుద్భవించినట్లు నిర్ణయించిరి. ఇట్టి నిర్ణయము చూడ నిరాధారమనియు, చరిత్రగ్రంథములకు విరుద్ధమనియు మాకు తోచుచున్నది. జాతులపరస్పర సంబంధము నిర్ణయించుటలోగాని, వారల యాదిమ నివాసముల నిర్ణయించుటలో గాని తలపుఱ్ఱెల తర్కము, కేశవర్ణసతర్కముల నవలంబించి విచ్చలవిడిగా యిచ్చకువచ్చిన రీతిగా నూహించి విపరీత సిద్ధాంతముల పెల్లగించి నిరాధారముగా నిలవబెట్ట తరమగునా? అట్లు Encyclopedia Brittanica వంటి గ్రంథములో సైతము.

The ethnological argument as to long headed and short headed races seems untrustworthy.

Encly Brit P. 498. (Indo-German.)

(తుదకు పొడుగుతలకాయల పొట్టితలకాయలు తర్కము మిక్కిలి పెళుసుగా నున్నందున నమ్ముటకు వీలులేకున్నది)

అని త్రోసి పుచ్చుచున్నది. ఇట్టిసిద్ధాంతముల బలపరుచుటను నమ్మకముతో కొందఱు వెండిడాదులోని దేశపాఠముల నాధారము చేసుకొనుచున్నారు. కొందఱు వేదములోనున్న నదులలో

కొంత క్రమమునుకల్పించి హైందవార్యులు మధ్యయేషియానుంచియే వచ్చిరను చున్నారు. కాని యివి నిదర్శనా రహితములు గావున విపులముగా చర్చింప మానితిమి. కావున పారసీకార్యులనుండియే హైందవార్యులు పుట్టిరని చెప్పువా రీక్రింది సందర్భము లెట్లు సమన్వ యించెదరో మాచదువరులే పార జూతురుగాక.

(1) సమస్తవిధములగు సాదృశ్యములు (2) ఇంద్ర దూషణము (3) దైవత దూషణము (4) అసురశబ్దార్థము (5) సోమ దూషణము (6) పారసీక పలాయనము (7) సేనాని విలాపధోరణి (8) సప్త సింధూ దేశస్మరణము (9) దాశరాజసమిధము:

ఈ చారిత్రసందర్భముల కేమి బదులివ్వగలరు ? సాదృశ్యము లకేమికారణములు వక్కాణింప దగును? ఇంద్రునివా రేల దూషించ వలయు ? మనకు దైవతము కాబట్టినే గదా. దేవతలతో పోరాడి చీలిపోయినవారు పారసీకులేగానిచో మనలను దేవతలనుగా వర్ణించి సాధారణము పోట్లాడి లేచి పోయినవారు తిట్టునట్లు మనలను దూషించుట కేవలమసంభవము. దేవతా,అసురశబ్దముల కపార్థములు తరువాత తరువాత పుట్టుటకు కారణమేమి గానోపును ? ఇదంతయు నటుండనిండు ? మనలకు దక్క వేరొక జాతియందు కానంబడని సోమ యాగములను పారసీకులేల తిట్టవలయును ? ఈ సోమయాగదూషణ మొకటియే వారు మనలనుండి చీలిపోయినట్లు నిస్సందేహముగా నిర్ధారణ సేయగలదు. పారసీకపలాయనమునకు గతమేమి గానో పును ? సేనానివిలాపధోరణి "యీ పురోహితులు శిలావిగ్రహా రాధకులని" యేడ్వ కారణమేమి ? తనవారిని తఱిమినట్లు యేడ్చి నందుకు కారణమేమియగునో ? వారి జెండవెస్తాలో సప్తసింధూ దేశము సంస్మరింప బడినది. మనదేశములో నార్యావర్త దేశము దక్క వేఱొండు దేశముయొక్క నామధేయమే కానరాదు. మనహైం దవార్య భూగోళవిజ్ఞానము హిమవంతము దాటలేదు. వెండిడాదులో "సప్తసింధూ, సరయూ, సరస్వతు"ల స్మరణముచేతనే పారసీకు లిచ్చ టినుండియే పోయి యుండవలయును. మనయార్యులు వేరొండుదేశము

నైనను నెఱుంగమిచే యార్యావర్తమే యార్యుల జన్మభూమికావలయును. ఇదియునుంగాక "దాశరాజసమిధము" కూడ పారసీకులిచ్చటినుండియే వెళ్లినట్లు సాక్ష్యమిచ్చుచున్నది. ఇట్లు చారిత్రగ్రంథసందర్భముల నాధారముసేసి కొనవలయునుగాని సోగపుర్రె కోల పుర్రెల తర్కములు హాస్యాస్పదములుగాని వేరుగాదు. ఈ విషయమై పండితాభిప్రాయములను వ్రాసి నిరూపించెదము.

The *Z*orastians were a colony from Northern India. They had been together for a time with the people whose sacred songs have been preserved to us in the Veda. A Schism took place and the *Z*orastrians migrated westward to Arachosia & Persia.

Science of Language P, 279.

The Change of some of the most sacred expressions in Sanskrit into names of evil spirits in *Z*end only serves to sterngthen the conviction that we have here the usual traces of a schism which separated a community that had once been invited.

" Chipspom German Workshop "

Dr. Haug. దొరగారిట్లు వ్రాయుచున్నారు.

The ancestors of Brahmins and those of Parsis lived as brother tribes peacefully together—before the comzat—

It is to be remembered that the *Z*end—avesta shows us the Iranian doctrine not in its original but in a reformed shape and we may conclude that the points where in the Brahmanical Indians and the followers of *Z*oraster coincide belong to the old and those in which they differ to the new Systems.

Indian antiquary.

(జొరాస్ట్రియను లుత్తరహిందూస్థానమునుంచి వలసవచ్చిన జాతివారై యున్నారు. ఏజాతియొక్క పవిత్రగానము వేదములందు మనలజేరెనో అట్టిజాతితో కలసి చాలకాలము జొరాస్ట్రియనులు సహవసించిరి. తరువాత కలహము లుద్భవించినందున వారు పడమరకు ఆరకోషియా పరిషియా దేశములకు వలసపోయిరి.)

సైన్సుఆఫ్ లాంగ్వేజి. P. 279.

(సంస్కృత భాషలోని కొన్ని పవిత్ర దేవతా నామధేయములు జెందుభాషలో పిశాచములుగ మార్చబడుట జూడ "నొకప్పుడేకశాఖగానున్నట్టి యొకజాతి తరువాత పోరాడి చీలి పోయె" నను నిర్ధారణను మిక్కిలి బలపరుచు చున్నది.)

చిప్సు ఫ్రం జెర్మన్ వర్క్షాపు.

(ఈ హైందవబ్రాహ్మణుల పూర్వులును, పారసీకజాతుల యొక్క పూర్వులును కలసి (కలహము లారంభించుటకు పూర్వము) సోదరులవలె నొకేచోట కాపురముండిరి.)

డాక్టరుహోగు దొరగారు

(జెండవెస్టాలోని మతసిద్ధాంతము లసలుమొదటిసిద్ధాంతములు కావు. ఏదోయొకమూలమాతృకనుండి కొంతమార్పుతో నకలెత్తబడినట్లు మనము గమనించవలెను. బ్రాహ్మణమతము జోరాస్టరుమతములకు పోలికలుగల తావులు పురాతనములు. భిన్నములగు తావులు సంస్కరింపబడిన నవీనములుగా తలంచవలెను.)

ఇండియన్ ఆంటిక్వేరి.

ఇదేప్రకారముగాపలువురుతలంచుచున్నారుగాని కొందఱితరులు వేరురీతిగా దలంచుట కేవలముపొరపాటు దక్క వేరుగాదు. తగుప్రమాణములు లేక నిర్మింపబడిన దురూహాసిద్ధాంతములు మనకంత ప్రయోజనకారులుగావు. ఇట్టిసందర్భములలో పండితాభిప్రాయములననుసరించినచో హైందవార్యులనుండియే పారసీకార్యులు చీలిపోయినట్లు స్పష్టముకాగలదు.

## సారాంశములు.

మనయార్యులకు పారసీకులకుంగలసాదృశ్యములచేతను, వారలు మనయందు కనంబరచినద్వేషముచేతను, మనదేవతలను వారుచేసిన దూషణముచేతను, దేవతా, అసురశబ్దములకు కాలక్రమముగా దూష్యార్థములు వచ్చుటచేతను, పారసీకార్యులు దూషించిన సోమయాగవిధానమింకొకజాతికి లేకపోవుటచేతను, సోమమిూయార్యావర్తములోదక్క వేరొకచోట లభించునట్లు చెప్పబడకపోవుటచేతను, హైందవార్య

పారసీకార్యసంగరరంగము సప్తసింధూదేశమే యగుటచేతను, వెండి దాడులలో సప్తసింధూదేశము, సరస్వతీసరయూనదు లుదహరింపబడి యుండుటచేతను, దానికి తగినట్లు వేరొండుదేశముయొక్క పేరుకూడ వేదములో కానంబడకపోవుటచేతను, పారసీకసేనాని విలాపధోరణి లోనిసామగ్రిచేతను, దాశరాజసమిధములోని సారాంశముచేతను, పండితు లందఱియొక్క యభిప్రాయముచేతను

౧. హైందవార్యులనుండియే పారసీకార్యులుద్భవించియుండవలెను.

౨. పారసీకు లిండియానుండియే ఇరానియాకు వలసపోయిరిగాని హైందవార్యు లిరానియానుండి యిండియాకు వలసివచ్చియుండి రనుట కేవలమసంభవము కావలయును.

3. ఆర్యులకు మధ్యయేషియాజన్మత్వము నాపాదించుసిద్ధాంతములు నిరాధారములు కావలయును.

౪. ఆర్యజన్మస్థాన మీ యార్యావర్తమే కావలెను. ఇదియే వేద భూమి కావలెను.

ఇకముందు " ఆర్యజాతులు - ఆర్యవృత్తులు - ఆర్యదైవత ములు " వీనినిగూర్చి విచారించెదము.

౯-వ ప్రకరణము సమాప్తము.

# వేద భూమి.

## 10-వ ప్రకరణము.

### ఆర్యజాతులు, ఆర్యోత్పత్తులు, ఆర్యదైవతములు.

హైందవార్యులలో లెక్కలేని జాతులున్నవి-అట్టిజాతులను లెక్కయిడ మనతరము కాదు గాని గ్రీకుదేశపు రాయభారియగు మెగస్థనీసు మనదేశము సుమారు 2250. యేండ్లక్రిందట చూడవచ్చినప్పుడు మనదేశములో 120 జాతులున్నట్లు వ్రాసియున్నాడు. ఈజాతులన్నింటిని వివరించి వాటివాటియందు గల విశేషముల వర్ణించుట యిచట మాకప్రసక్తమగుటంజేసి మానవలసివచ్చినది. కాని యీజాతులలో కొన్ని యనార్యజాతు లనియు, యట్టి యనార్యజాతుల నోడించి హిందూదేశమును మనహైందవార్యు లాక్రమించుకొని రనియు, చాలమంది విద్వాంసులు దురభిప్రాయపడుచున్నారు. దస్యు,దాస,రాక్షస, అసుర, యాతుధాన నామధేయములం బరగు జాతు లనార్యజాతులని యొకయభిసిద్ధాంతముకలదు. గావున యీజాతులనార్యజాతులు కావని నిరూపించెదము.

ఈప్రకరణమునందు హైందవార్యులు బయటిదేశములనుంచి యిండియాకు వలసరాలేదనియు, వారిచ్చటికి రాకముందు వారిగ్రంథములలో నెచ్చటనుగూడ పూర్వనివాసదేశ నామధేయ మగుపడుటలేదనియు, వారిపురాణములు వారిదైవతములు, హిమవంతమునుదాటి పోలేదనియు, దస్యు లనార్యులై యుండి వారిని యార్యు లోడించినచో తద్విజయమును ప్రకటించకమానరనియు, మొదలుగాగల విషయముల నిదివరకే 37,39 పుటలలో చర్చించియున్నాము. ఇప్పుడిచట యార్యులు దస్యులు దాసులు అసురులు రాక్షసులు యెవరో విచారించిచూతము.

### ఆర్యులెవరు?

"ఆర్య" శబ్దమున కర్థము సాధువనియు, సభ్యుడనియు, సర్వజనులు తననుడాయందగినవాడనియు వివరించబడినది. యాస్కాచార్యులు నిరుక్తములో:—

ఆర్య: ఈశ్వరపుత్రః—ని॥ పూ॥ ష॥ 6-26. యార్యు లీశ్వరపు

త్రులని వ్రాయుచున్నాఁడు. దీనికర్థము నాగు సర్వసద్గుణాలంకార శోభితులని స్ఫుటమగుచున్నది. ఇట్లుండ శాయనాచార్యులు "ఆర్యం" అరణీయం సర్వైర్గంతవ్యం "యని యర్థము వ్రాసియున్నాఁడు. అనగా" సమీపించదగినవాడు "సర్వజనులచే డాయబడెడివాడు" అని వివరణము - ఇంతియేగాక

ఆర్యాన్=విదుషో అనుష్ఠాతౄన్ ఋ॥వే॥1-51-8
ఆర్యం=ఉత్తమంవర్ణం త్రైవర్ణికం 3-34-9
ఆర్యాయ=యజ్ఞాది కర్మకృతే యజమానాయ 1-25-2
ఆర్యాణ్యాణి కర్మాణ్యనుష్ఠాతృత్వేన శ్రేష్ఠాని- 6-33-3

యని శాయనాచార్యులు తమభాష్యములో నిర్వచించియున్నారు. ఆర్యులనగా "చదువుకొనిన వారని" వైదికకర్మ మార్గపరులనియు, బ్రహ్మక్షత్రియవైశ్య జాతులలో నుత్తమోత్తములనియు, యజ్ఞాదికర్మల నాచరించువారనియు, కర్మల ననుష్ఠించుటంజేసి యుత్కృష్టులనియు, భాష్యార్థము. దానంజేసి యార్యులిట్టివారని వేదమువల్ల తెలియంబడుచున్నది-కాని వేరొండుదేశమునుంచి దండెత్తివచ్చి దస్యులనోడించి సప్తసింధూదేశము నాహాధభూతులవలె నాక్రమించుకొన్నజాతియని యెచ్చటనుగాని యర్థము కానంబడదు. ఆర్యుల కన్యదేశనివాసత్వము నాపాదించగల చిహ్నము లెచ్చటను గానరావు.

## దస్యులెవరు?

దస్యుశబ్దము "దస్" ధాతువునుండి యుత్పన్నమైనది. దస్ అనగా నాశనముసేయుట యని అర్థము-నిరుక్తకారుడగు యాస్కాచార్యుడు:- దస్యుః ఉపదాసయతికర్మాణి (1) దస్యులనగా వైదికధర్మల నాశనము సేయువారని ని॥ఉ॥ష॥1-23 యర్థము జెప్పియున్నారు శాయనాచార్యలు సైతము దస్యుశబ్దమునకు

దస్యుం=అవ్రతం. ఋ॥వే॥ -41-2
దస్యుం చోరం వృత్రం ,, 1-33-4
దస్యవః=అనుష్ఠాతౄణాముపక్షపయితారః శత్రవః ,, 1-51-8
అకర్మాదస్యుః అన్యవ్రతో మానుషః ,, 10-22-8

వ్రతముల నాచరించనివారనియు, దొంగలనియు, కర్మఠులగు వారంపరిని వేధించుశత్రువులనియు, అన్యవ్రతులనియు, అమానుషు

లనియు, కర్మవిరోధులనియు, వేదభాష్యమునం దర్థము వ్రాసియున్నారు.

దస్యులు యాగాదుల నాచరింపమిచే యార్యజాతినుండి బహిష్కరింపబడినట్లు ప్రాయికముగా శ్రుతిస్మృతులవల్ల స్పష్టమగుచున్నది. మనువు తన ధర్మశాస్త్రములో నిట్లు వ్రాయుచున్నాడు:—

శ్లో. శనకైస్తు క్రియాలోపా దిమాః క్షత్రియజాతయః।
వృషలత్వం గతాలోకే బ్రాహ్మణాదర్శనేనచ॥
ముఖబాహూరుపజ్జానాం యాలోకే జాతయోబహిః।
మ్లేచ్ఛవాచశ్చార్యవాచః సర్వే తేదస్యవః స్మృతాః॥

మనుస్మృతి—అ—10-45

ఈ పై శ్లోకములు కాంభోజులవిషయమై చెప్పుచున్నవి. మ్లేచ్ఛులుగాని ఆర్యులుగాని యెవరైననుసరే బ్రాహ్మణకర్మలు పరిత్యజించి, బ్రాహ్మణ సహవాసమును ఎవ్వరు విడనాడిరో వారందఱు బహిష్కృతులై యధోగతిజెందినందున దస్యులని పిలుపబడినట్లు స్పష్టమగుచున్నది, కావున దస్యులు పూర్వనివాసులుకారు అనార్యులుకారనివిశదమగుచున్నది. ఇంతియగాక విశ్వామిత్రుడు తనయాజ్ఞల నుల్లంఘించిన యేబదికుమారులు కర్మభ్రష్టులగుటంజేసి దస్యులైనట్లు ఐతరేయబ్రాహ్మణములో (7-18) వ్రాయబడియున్నది. మహాభారతములోగూడ స్వధర్మముల ననుష్ఠించక బ్రాహ్మణజాతులు బహిష్కృతములై తక్కువజాతులలో చేర్పబడినట్లు వ్రాయబడియున్నది.

శ్లో. స్వధర్మాన్నానుతిష్ఠంతి తే ద్విజా వైశ్యతాంగతాః।
కృష్ణాః శౌచపరిభ్రష్టాః తే ద్విజాశ్శూద్రతాంగతాః।
ఇత్యేతైః కర్మభిర్వ్యస్తా ద్విజావర్ణాంతరంగతాః॥

మహాభారతం శాంతి.

బ్రాహ్మణులు వారివారిధర్మముల నాచరింపమిచే బహిష్కృతులై వర్ణాంతరమును పొందినట్లు స్పష్టముగా తెలియుచున్నది. దస్యులిట్టి నిష్క్రియులే ఇట్టి కర్మభ్రష్టులేగాని పూర్వజాతులుకారు. అనార్యులునుగారు. కర్మభ్రష్టులై యధోగతికి పోయినవారిచేతినుండి యేవిధమైనధనముగాని గ్రహించుట పరమపాతకముగా నెన్నబడుచు వచ్చెను. ఇట్టిదస్యుధనము త్యాజ్యము కావుననే మహాభారతములో భీష్ములవారు యుధిష్ఠిరమహారాజున కుపదేశముగావించుచు

సధనం.

దస్యూనాం నిష్క్రియాణాంచ క్షత్రియో హర్తుమర్హతి॥ 2॥

(కర్మభ్రష్టులగు దస్యులధనమును క్షత్రియుడు గ్రహించతగదని బోధించియున్నాడు.)

మీదుమిక్కిలి ఇంకొకవిషయముగలదు. దస్యుశబ్దమున కాదికాలమునం దేవిధమగు దూష్యార్థము కానంబడుటలేదు. పారసీకభాషలో దస్యు (దహ్యు) శబ్దమునకు "జాతి తెగ" యనియే యర్థముకలదు. దస్యుశబ్దము తరువాత తరువాత కర్మభ్రష్టులగు యార్యుల కుపయోగించుచువచ్చినను తత్పూర్వమునందీ బిరుదము చాలవరకార్య పవిత్రనామధేయముల కతికించుచువచ్చిరి. ఋగ్వేదములో 4-42-8 మంత్రములో యింద్రసమానుడు, యర్ధదేవుడు. పురుకుత్సభూపాల సూనుడగు "త్రసదస్యు" యనురాజర్షి యార్యుడైనను దస్యుబిరుదము ధరించినట్లు వేదమునుండి తెలియుచున్నది. ఇట్లుండ దస్యులు చాలధనవంతులనియు, స్వయముగా చక్కని కోటలు కట్టుకొనిరనియు, ఇనుముతో కోటలనిర్మించుకొని రను విషయములు ఋగ్వేద మంత్రములవలన తెలియుచున్నది.

ఈ పై విషయములనన్నింటిని గమనించినచో దస్యులనార్యులని నిరూపించగల ప్రమాణము లెక్కడను కానంబడవు. అట్లు కానంబడక పోయినను "దస్యులు" పూర్వనివాసులగు యనార్యులనియు వారిమీద యార్యులుదండెత్తి వారినోడించి తరిమివైచి హిందూదేశము నాక్రమించిరని చెప్పుకల్పితగాధ లేనాడు పుట్టించిరోగాని మాకు కడువిచారము గలిగించుచున్నవి. ఇట్టి తప్పులతడకలగుసిద్ధాంతరములేగదా పాఠశాలలో మనబాలురకు నూరిపోసి పసిబాలురయం దుద్భవించు జాతీయతాగౌరవకాంతుల మసక బరుచుచున్నారు.

దాసులెవరు?

దస్యులెట్టివారో దాసులన్న నట్టివారే. దాసపదమునందు దూష్యార్థమానంతయు కానంబడదు. ఆర్యులందరు కూడ తమ నామధేయములకు "దాస" బిరుదమును విచ్చలవిడిగా వాడుకొనుచున్నారు. రామదాసు దేవదాసు శంభుదాసు యనుపేర్లు నేటికిని వ్యవహరింపబడుచున్నవి. కాళిదాసుచే రచింపబడిన విక్రమోర్వశీయమునందు పు

గూరవచక్రవర్తి తాను «దాసజను" డనని చెప్పుకొన్నట్లు కనుపడుచున్న
ది. దాసశబ్దమునం దేవిధమయిన దూష్యార్థమున్న యెడల కాళిదాసీప
దము పురూరవున కుపయోగించడుగదా ! ఇంకనాధునిక ప్రయోగము
లనుమాని వైదిక ప్రయోగముల విచారించిచూతము. వేదకాలమందు
మహర్షి భార్యయగు «ఇతరా" యను సతీమణికుమారునిపేరు «మహో
దాసు" డని వ్రాయంబడియున్నది. (ఐతరేయబ్రాహ్మణము). ఇంతియ
గాక నైతరేయ ఆరణ్యకమునం దీతనినై «మహీదాస,ఐతరేయు"డనిరి.

ఋగ్వేదమునందు సైతము పైజవనమహారాజును కడుప్రసిద్ధిజెందిన
క్షత్రియార్యశిఖామణినిగా వర్ణించిరి. అట్టి పైజవనరాజునకు«సుదాసు"
డనుపేరుగలదు. అతనితండ్రి పేరు «దివోదాసుడు" వీరలవిషయమై ఋ
గ్వేదమునందీమంత్రము కానంబడుచున్నది.

«ఇమంనరో మరుతః సశ్చతానుదివోదాసం నపితరః సుదాసః।
అవిష్టనా పైజవనస్య కేతుం దూణాశం క్షత్రమజరం దువోయు॥

ఋ॥వే॥7-18-25

«ఓ! వీరులగు మరుద్దేవతలారా! మీరందరు సుదాసునితండ్రి
యగు దివోదాసునిరక్షించి నట్లేతనికూడ కాపాడుచుండుడు. పైజవ
నుని యొక్క మనోరథముల మీరుకటాక్షించి కొనసాగింతురు గాక.
చిరంతనమై, స్థిరమై బరగు నీతనిరాజ్యమును మీరు జాగరూకులై సం
రక్షించవలెను. ఇట్లే వేదమునందు దాసపద మగ్నిదేవునకుకూడ వ్యవ
హరించియున్నారు. కావున దాసు లనార్యులు కాజాలరు. కేవలమసం
బద్ధములగు నిట్టిదురూహా సిద్ధాంతము లేనాటికంతరించి పోవునోగదా.

శార్మణ్యపండితుడగు «రాథ" తానురచించిన కోశగ్రంథమునం
దు స్పష్టముగా నీట్లు సిద్ధాంతరీకరించియున్నాడు. ఎట్లనిన.

"It is but seldom if at all that the explanation of Dasyu (Dasa etc.) as referring to Non Aryans the barbarians is advisible".

(దస్యుదాసశబ్దములతో బరగెడిజాతు లనార్యజాతునియు యీది
మనివాసులగు మొఱకులనియు నిర్ణయించెడి వ్యాఖ్యానము కేవల మ
యోగ్యముకాని వేరుకాదు.)

అదియునుంగాక దస్యుదాసాదు లనార్యు లోడించి లోబరుచు
కొన్నచో వారి భాషలోని కొన్నియంకురములు వైదికసంస్కృతభా

షలో మిళితములై యుండవలెనని కొందఱు చరిత్రకారులు తలంచుచున్నారు. కాని వైదిక సంస్కృతమునం దన్యభాషాసంపర్కము లెవ్వియుంగానరానట్లు వాఙ్మయవేత్తలే నిర్ణయించియున్నారు. ఒకజాతి వచ్చి వేఱొకజాతినోడించి నప్పుడట్టి రెండుజాతుల భాషలు కొంతపరస్పరసాదృశ్యమును వెల్లడించకతప్పదు. ఎట్లనిన 326 సం॥ క్రీస్తుపూర్వము అనగా యిప్పటికి 2251 యేండ్లక్రిందట గ్రీకుదేశాధీశుడగు యలెగ్జాండరు చక్రవర్తి మగధరాజ్య పరిపాలకుడగు చంద్రగుప్తునిపైకి దాడి వచ్చినప్పుడు హైందవ గ్రీకుజాతుల సమ్మేళనమే సంభవించినది. ఆనాడు కొన్ని సంస్కృతపదములు వారుగ్రహించుచు నీక్రింద కనుపరచిన ప్రకారముగా పరివర్తించియున్నారు.

| | | |
|---|---|---|
| సంస్కృతము. | గ్రీకుపండితుడు | గ్రీకుపేరు |
| విపాశ (నది) | ప్లినీ | హైపాసిస్ |
| | | హైపానిస్ |
| | | బీపాశిస్ |
| | | బీభానిస్ |
| పరూష్ణి (ఇరావతి) | స్ట్రాబో | హైరోటిస్ |
| | ఆర్యన్ | హైడ్రోటిస్ |
| పాటలీపుత్ర | మగస్థనీస్ | పాలిభోత్రా |
| చంద్రగుప్త | ,, | సాండ్రకోటస్. |

ఇట్లే దండయాత్రలయం దోడినట్టియు గెలిచినట్టియు జాతులయందు భాషాసంబంధముండి తీరవలెను. అట్టిదిలేమింజేసి దస్యుదాసాదులు పరాజితులగు నాదిమనివాసులునుకారు. అనార్యులునుకారు. వారందఱుకూడ యార్యులేకావలెను.

## రాక్షసులెవరు?

ప్రప్రథమదశయం దార్యులుగానుండి కాలక్రమముగా కర్మభ్రష్టులై క్రూరకార్యముల నాచరించుచు యడవులందు గుహలందుదాగి భయంకరాకారములధరించి లోకములోని సర్వజనులు వెగడొందునట్లు సంచరించినవారే రాక్షసులు—అసురులెవ్వరో మేమిదివరకే వ్రాసియున్నారముగదా. ఇంక రాక్షసులవిషయమై వ్రాసినిరూపించెదము. రాక్షసులకు యాతుధానులు కృష్ణత్వక్కులు, బ్రహ్మద్వేషులు, అకర్ములు,

అదేవులు, మూరదేవులు, పృథగ్వచస్కులు యనుపర్యాయములేగాక నింకను చాలగలవు. వేదమునందు విశ్వామిత్రుడు తనకు వసిష్ఠునియందుగల విరోధమును వెలిగ్రక్కుచు యాతుధానపదము వసిష్ఠునకువాడియున్నాడు. యాతుధానులు.

"యః పౌరుషేయేణ క్రవిషా సమఙ్క్తే
యో అశ్వ్యేన పశునా యాతుధానః. ఋ॥ వే॥ 10-87-16.

మనుష్యజాతులచంపుకుని తినువారనియు, గుఱ్ఱములమాంసము భక్షించువారనియు వర్ణింపబడియున్నారు. రావణుడు రాక్షసుడనియు వేయేల రాక్షసులకందరికి రాజనియు కూడ మనదేశమందందరెఱింగియేయున్నారుగదా? ఈ రావణాసురుడు తన క్రూరకర్మలవల్ల రాక్షసుడయ్యెనే గాని వేరుకాదు. పరమపవిత్ర బ్రహ్మర్షియగు పులస్త్యుడను ద్విజునకు మనుమడై విశ్రవసు బ్రహ్మకుతనయుడై జన్మించిన బ్రాహ్మణకుమారుడగు రావణుడు తనక్రూరకర్మలచేత రాక్షసత్వముపొందెనేకాని పుట్టుకను విచారించిన యార్యబ్రాహ్మణోత్తముడేగదా. కాని రాక్షసులనార్యులని కొందరు వాదించుటకు కొంతకారణ ముండకపోలేదు. వాల్మీకి తనరామాయణములో సుందరకాండలో 5-28-6 శ్లోకమునందు "అనార్యః—రాక్షసేంద్రః" యని వ్రాసియున్నాడు. ఇంతమాత్రమునకే రావణుడనార్యుడగునా? "అనార్యు"డనగా యార్యసాంప్రదాయభిన్నమగు ప్రవర్తనగలవాడనియు, అసాధువనియు, అసభ్యుడనియు, సర్వజనదూరీకృతుడనియు వాల్మీకియభిప్రాయము. కాని యార్యజాతిభిన్నుడనికానేకాదు. ఎట్లనిన క్రూరాచారులగు దుష్టాత్ములందఱుకూడ వాల్మీకిచే ననార్యులని దిట్టింపబడినట్లు కానంబడుచున్నది. రాజ్యలోభదూషితమై పుత్రవాత్సల్యవిహీనమై, ధర్మాధర్మవివేకరహితమై, యార్యలోకసాంప్రదాయవిరుద్ధమైన ప్రవర్తనను ప్రకటించి కైకేయిని (అనార్యా (కైకేయి 2-18-31) వాల్మీకి యనార్యయని దిట్టియున్నాడు. ఇంతమాత్రమునకే మనము కేకయరాజపుత్రియగు కైకేయిని యనార్యయనదగునా? అనార్యశబ్దము వాల్మీకి యెట్టియర్థములో ప్రయోగించినదియు మనకు స్పష్టమగుచున్నది. కావున రావణాదులుసైతము యనార్యులుకానేకారు.

ఇంతియెగాక రాక్షసులకును వైదికార్యులకును వైవాహికసం

బంధముగూడ పూర్వముండినట్లుతోచుచున్నది. మతవిషయిక భిన్నాభిప్రాయులగుటవల్ల వారువేరేశాఖగా నెన్నబడిరేగాని సంబంధబాంధవ్యము మొదలంటనశించలేదు. ప్రప్రథమమందు వీరిపిల్లలవారికి వారిపిల్లలవీరికియిచ్చి పుచ్చుకొనుటయుకలదు. సుమాలియను రాక్షసునికొమార్తె కైకసియను నారీమణిపులస్త్య బ్రహ్మర్షికుమారుడగు విశ్రవసునకిచ్చి పెండ్లిగావింపబడెను. (రామా 117-9-12-20 ఇట్లే గంధర్వరాజకుమార్తెయగు వసుదాదేవిని మాలియను రాక్షసునకిచ్చి వివాహముజరిగించిరి. (రామా 7-5-30) ఇంతియేగాక రాక్షసులు మాట్లాడుకొనుభాష సంస్కృతభాషయనికూడ రామాయణమువల్ల తెలియుచున్నది. ఎట్లనిన

"ఇల్వల స్సంస్కృతంవదన్ ।ఆమంత్ర యతివిప్రాన్ సః ॥రా॥1॥3-11

ఇల్వలుడను రాక్షసుడు బ్రాహ్మణులను సంస్కృతభాషతో నాహ్వానించెను. యనిచెప్పంబడియున్నది. దానంజేసి రాక్షసభాషసైతమ నాంధ్రభాష కాదుగదా?

మహాభారతమునందలి వనపర్వములో రాక్షసుల విషయమై వ్రాయుచు:—సర్వే వేదవిద శ్శూరాస్సర్వేసుచరితవ్రతాః.

సర్వరాక్షసులుగూడ వేదవిదులనియు శూరులనియు సదాచారులనియు వర్ణింపబడియున్నది. ఇట్టి మంచిస్థితి రాక్షదశావలంబనకు పూర్వమైయుండనోపును. ఇంతయేల సమస్తక్రూరకార్యముల నాచరించు రాక్షసశిఖామణియగు రావణుడుసైతము బ్రాహ్మణుడగుటంజేసి వేదపారంగతుడైనట్లుగా 'బ్రహ్మఘోషముదీరయన్'॥ రా॥3-46-14 శ్లోకమువల్ల తెలియుచున్నది—రాక్షసులలో సన్మార్గప్రవర్తకులు చాలమందిగలరు. రావణునికి చిన్నతమ్ముడగు విభీషణుం డెంతధర్మాత్ముడో మాచదువరు లెరుంగుదురుగదా? మహాభారతములో సైతము రాక్షసరాజగు విరూపాక్షుడనువాడు సమస్త సద్గుణోపేతుడనియు, దైవభక్తిసంపన్నుండై యెల్లపుడు బ్రాహ్మణులకు తానన్న ప్రదానము గావించుచుండెడివాడనియు (మహా॥ భా॥12-170) స్పష్టముగా తెలియుచున్నది. రాక్షసులకును బ్రాహ్మణులకును వైవాహిక సంబంధ బాంధవ్యమేగాక పంక్తిభోజనాదులుసైతము పూర్వమందున్నట్లు తోచుచున్నది. ఇక రాక్షసు లనార్యులనుట కేవలమసంబద్ధమేగదా?

రాక్షసశబ్దమున కర్థముచూడగా ("రక్షామ ఇతియైరుక్తం రాక్షసాస్తేభవంతువః" రామా 7-4-13.) తమ్ములను తామే రక్షించుకొందుమని చెప్పుకొనుటవల్ల వారికి రాక్షసులని పేరువచ్చినట్లు రామాయణమునుండి తేలగలదు. కాని యాస్కాచార్యులు నిరుక్తమునందు

"రక్షోరక్షితవ్యమస్మాత్ ని॥ పూ॥ష॥4-18

ఎవ్వని (క్రూరకర్మల) నుండి సర్వజనులు రక్షింపబడవలసి యుండునో వాడే రాక్షసుడని స్పష్టమగుచున్నది. రాక్షసులు భయంకరాకారులు, బ్రహ్మద్వేషులు బలవంతులు (ద్విషోఅమీవాః)॥ఋ॥వే॥3-15-1

| | |
|---|---|
| పాపకర్ములు (పాపస్య రక్షసః) | ఋ-వే 1-129-11 |
| యజ్ఞద్వేషులు (రక్షసో అరావ్ణః) | „ 8-60-10 |
| నిరీశ్వరులు (అశసో రక్షసః) | „ 4-4-15 |
| మిడిగ్రుడ్లవారు (ఘోరచక్షసే) | „ 7-104-2 |
| నల్లనివారనియు (కృష్ణాం-త్వచం) | „ 9-41-1 |
| నిరగ్నులు (అనగ్నిత్రాః) | „ 1-189-3 |
| పిచ్చిదైవములు నారాధించువారు(మూరదేవాన్) | „ 10-87-2 |
| ముద్దమాటవారు మొద్దుమాటవారు(మృధ్రవచసః) | „ 7-6-3 |

యనియు నింకనేమేమో వర్ణనలు వేదమునందు కనబడచున్నవేగాని యనార్యులని యెక్కడను కానంబడదు. బ్రాహ్మణవంశజాతులయ్యు దురాచారదూషితులైనవా రనేకులు పరిశుద్ధముగా సంస్కృతభాష నుచ్చరించజాలక «మృధ్రవచసః" యని పిలువంబడిరి. దీని విషయమై శతపథబ్రాహ్మణమునందు చిన్నగాథగలదు.

తేఅసురా ఆత్తవచసో హేఅళవో హే అళవ ఇతివదంతః పరాబభూవుః। తస్మాన్నబ్రాహ్మణోమ్లేచ్ఛేత్ అసుర్యాహి ఏషావాక్॥

శ॥ప॥బ్రా॥ 3-2-123-24

అసురులు మొద్దుమాట వారగుటంజేసి «హేఅలవః హేఅలవః" అని యరచినందున పరిభవింపబడిరి. «హేఅరయః హేఅరయః"(ఓశత్రువులారా ఓశత్రువులారా) యని కేకవేయవలసియున్నది. కావున బ్రాహ్మణుడు దురుచ్చారణచే మ్లేచ్ఛత్వము నొందకుండుగాక దుష్టోచ్చారణగలమాట రాక్షసవాక్కుసుమా ! యని వేదము బ్రాహ్మణులను

మందలించుచున్నది. ఆర్యులారా? ఱడ్డక్కరములే లేనిభాషకు మఱగిన జిహ్వచే గట్టిమాట నోటపట్టజాలక గజ్జెలగుర్రమువలె పరుగెత్తునట్టిసంస్కృతపదముల నుచ్చరింపజాలని బ్రాహ్మణులగతి యేమికావలెనోగదా. వారలుగూడ మ్లేచ్ఛించినట్లేగాబోలు?

సదాచారసంపన్నులగు పవిత్రబ్రాహ్మణవంశములం దుదయించిన వాడు కొన్నాళ్లకు స్వకీయదుష్ప్రవర్తనలచే రాక్షసు డెట్లగునని మన ముసందేహింప నక్కరలేదు, దుర్మార్గులతో సహవాసముచేసి, దుష్కర్మలమధ్య సర్వదానివసించి హింసాపరులచే నావరింపబడిన బ్రాహ్మణు లెంద రెందఱో దుష్టులై మద్యమాంసములతిని కల్లుసారాయములుత్రావి యింకనేమో చెప్పరాని పనులుగావించుచు ప్రత్యక్షభ్రష్టులగుట మన మేచూచుచున్నాముగదా. ఇట్టిసందేహము కొంతమందికి జనించునని కాబోలు మహాభారతమునందీ గాథను వ్రాసియున్నారు.

మధ్యదేశమునందు గౌతముడను బ్రాహ్మణుడుకలడు. అతడు సంధ్యావందనాది బ్రాహ్మణకర్మలనన్నింటి త్యజించి దస్యులమధ్య చిరకాలము నివసించుచువచ్చెను. వారితోసహవాసమువల్ల వేటలాడుట, చేపలువట్టుట మొదలగువృత్తుల నవలంబించి జీవించుచుండెను. ఎవ్వడైన "నీకీవృత్తితగదు. నీవు బ్రాహ్మణుడవ"ని మందలించిన "నేను బీదవాడనగుటవల్ల నాకీవృత్తిచెల్లునని వారిని తృణీకరించెను. ఇట్లే కాలక్రమముగా సర్వభ్రష్టుడై దస్యులతోపాటు చెడిపోయెను. దయారసమెండిపోయెను. మానసము మొద్దుబారెను. పాపభీతి నశించెను. న్యాయాన్యాయవిచక్షణ మాయమయ్యెను. ఇట్టిగౌతముడు కొన్నాళ్లకు కొక్కచోట చాకిరికి కుదిరెను. తన కన్నవస్త్రములిచ్చి రక్షించు యజమానుడొక్కనా డర్ధరాత్రమునందు నిద్రించుచుండెను. అట్టి నడిరేయిన గౌతమునకు గొప్ప యాకలిపుట్టెను. రాక్షసచర్యలకలవడిన గౌతముడు నిశీధమునందు తనయజమానుని భక్షించెను. ఔరా! బ్రాహ్మణుడెంతలో రాక్షసుడయ్యెనో చూచితిరా! గావున రాక్షసులుగూడ నిట్లేయేర్పడినజాతివారు గాని వేరుగాదు.

ఈ పైవిషయముల విమర్శించిచూచినచో దస్యు, దాస, అసుర, రాక్షసజాతు లేకోశమునందుగూడ యార్యజాతి భిన్నులుకా రేకారు.

కావున వీరినోడించి హైందవార్యులార్యావర్తమునుదోచి యాక్రమించుకొన్నట్లు చెప్పుసిద్ధాంతములు నిరాధారములు—అసంభవములు—అసంబద్ధములు—ఇట్టితప్పుల తడకలునేర్చుకొని బ్రాహ్మణులుమ్లేచ్ఛించకుందురు గాక.

ఇంక "ఆర్యవృత్తులు" విచారింపబడును.

---

## 10-వ ప్రకరణము, ౨-వ భాగము.

### (2) ఆర్యవృత్తులు.

ఆర్యులు పురాతనకాలమందీదేశమునందుగల శాంతిసంపత్తివల్ల తమతమవృత్తులయందవ్యాహతముగా ప్రవర్తించుచు సమస్తవిజ్ఞానములందగ్రేసరులై బరగిరి. వీరివృత్తు లనేకములుగా నున్నవి:—

"నానానం వాఉనోధియోవివ్రతానిజనానాం॥"ఋ॥వె॥9-112-1

మామనోరథము లనేకములుగా నున్నవి. మావృత్తులు, ఉద్యమములుకూడ నట్లే వేర్వేరుగా యేర్పడినవి. అని ఋగ్వేదములో వ్రాయబడియున్నది. కొందఱు పండితులు యేమేమో వ్రాతల సవసవగాజదివి కూపమండూకములవలె పుర్రెకెక్కినంతవరకే పూర్ణపాండిత్యముగా భ్రమపడి హైందవార్యులు స్థిరత్వముగల జాతికాదనియు, దేశద్రిమ్మరులనియు, దేశద్రిమ్మరులనుంచి యితరదేశమునందలి స్థిరజాతులుద్భవింపజాలరనియు నిర్ణయముగావించియున్నారు. ఆర్యులు దేశద్రిమ్మరులుకారనియు, వారందఱు స్థిరవృత్తుల నవలంబించి కాపురముచేసెడి జాతియనియు యీప్రకరణమునందు నిరూపింతుము.

#### —౧ కృ షి. ౧—

సనాతనార్యులు కృషీవలురైనట్లును, భూజీవనమునందే కేవలమాధారపడియుండినట్లును, దేశద్రిమ్మరవృత్తుల కనుకూలములగుపరికరములేవారికి లేనట్టును, వేదమే సాక్ష్యమిచ్చుచున్నది. ఋగ్వేదములో "మావృత్తులుకూడ పరిపరివిధములుగా నున్నవి" యని వ్రాసియున్నను హాలికవృత్తియందెక్కుడు గౌరవమును, ప్రాయికముగా తద్దేశావలంబనతయును ప్రకటించబడియున్నది. ఎట్లనిన ఋగ్వేదములో 10-34-13. మంత్రమునందు కవషఋషీశ్వరుడిట్లు యాజ్ఞాపించుచున్నాడు:—

మం. «అక్షైర్మాదీవ్యః కృషిమిత్కృషస్వ
విత్తేరమస్వ బహుమన్యమానః।
తత్రగావః కితవ తత్రజాయా
తన్మేవిచష్టే సవితాఽయమర్యః—" ఋ॥వె॥ 10-34-13

•(జూదమాడకుము-భూమినిదున్నుకొనుము. భూవ్యవసాయమువల్ల లభించినధనముచే నానందించుము, అట్టిధనమే నీసర్వస్వముగా దలంచుకొనుము.) ఏలయనగా వ్యవసాయవృత్తియం దేపశువులు వృద్ధిజెంది నీకు సంపదలనిచ్చును. సతీసుతబంధు జనజనితమగు సంసారసుఖ మచ్చటనేగలదు. ఇయ్యదిసవితృ దేవత స్వయముగా మనకు బోధించెను.

ఈమంత్రము పరిశీలించినచో సనాతనవైదికకాలమం దార్యులు కృషియం దెంతగౌరవముంచిరో విస్పష్టము కాగలదు. ఇట్లుండ కొంద ఱువిద్వాంసులు ఋగ్వేదములోని 10-వ మండలముతరువాత తరువాత చేర్చబడిన నవీనమంత్ర భాగమని తలంచుచున్నారు. వేదములలో «నిది ప్రాచీనము యిది యర్వాచీనమను విభాగమే" మాకంతగా రుచించుట లేదు.అట్లగుచో ఋగ్వేదముయొక్క పదవమండలములోని 90-వ సూక్తమగు పురుషసూక్తము మిక్కిలి యర్వాచీనమని వాదించవలసివచ్చును. ఇట్లే వాదించెడివిద్వాంసులు చాలమంది గలరు. కాని తద్భిన్నాభిప్రాయులైనట్టి పండితులుకూడ అనేకులుండిరి. ఎట్లనిన (Dr Haug) హాగు దొరబ్రాహ్మణ మతోత్పత్తి (Origin of Brahmanisam) యనువ్యాసమురచించునప్పు డిట్లు వ్రాసెను:—

"The few scholars who have been engaged in the study of Vedas unanimously regard this Purushasookta hyms as a very late production of Vidic Poetry ; But there is no sufficient evidence to prove that. On the contrary reasons might be adduced to show that it is even old. The mystical character of the hymn is no proof at all of lates origin. Such 1...hymn no one to be met with in very book of...Rigveda."

(వేదమును చక్కగాచదువుకున్న విద్వాంసులు పురుషసూక్తకవిత్వమును జూచి యిటీవల నిన్నమొన్న కూర్చిన మంత్రభాగమని యేక

గ్రీనముగా నిర్ణయించియున్నారు. కాని దీనిని రుజువుపరచగల ప్రమాణములు మాకు కానరావు. మీదుమిక్కిలి పురుషసూక్త మతిపురాతనమని చెప్పుటకు చాలనిదర్శనములుగలవు. మంత్రములందు గూఢార్థమున్నంతమాత్రము వలననే యామంత్రము నిన్నమొన్నటిదనుట సాహసవితండముగాని వేరుగాదు. ఇంతకంటె గూఢార్థ నిబిడతరములగు మంత్రభాగములు ఋగ్వేదములోని ప్రతిమండలమునందును మాత్రములేకపోయెనా? హాగుదొర యభిప్రాయమిట్లుండ మోక్షమూలరు (Proof Maxmuller) పండితుడిట్లు వ్రాసియున్నాడు:—

"The whole 10th Mandala has been assigned to a later period, chiefly because it contains many hymns, the language of which approaches the...repains heeds and of still later systums of Philosophy. This is a mistake...I do not think therefore that the mere occurrance of monothestic ideas... is sufficient to stamp any class of hymns as of modern date.

( ‹Page 559. History of Ancient Sanskrit Liturature".)

(ఋగ్వేదము పదియవమండలములోని కవిత్వ మూపనిషత్కవిత్వములను పోలియుండుటయు, కాలక్రమముగ తరువాతవచ్చిన దర్శనసిద్ధాంతబీజము లందుండుటయుజూచి దాని నిటీవలదని నిర్ణయించియున్నారు. ఇదియంతయు గొప్పపొరపాటు. అద్వైతమతప్రతిపాదకములగు సిద్ధాంతబీజములు గ్రంథమునం దగపడినంతమాత్రముచేత ఆభాగము నిన్నమొన్నటిదని త్రోసిపుచ్చుట తగనట్టిపనిగాని వేఱొకండుకాదు.

ఈపై సందర్భములవల్ల వేదములోని యొకభాగము పురాతనమని వేరొకభాగ మధునాతనమని తర్కించుట కేవలము హాస్యాస్పదము కాదా? దానంజేసి ౧యవ మండలమునుంచి మేముదహరించినమంత్రముసమస్తవిధముల ప్రమాణార్హమే. కొందఱు కాదందురేని ఋగ్వేదములోని ప్రథమమండలమునుండి మంత్రమునీక్రిందనుదహరించెదము.

మం. ఉతో స మహ్యామిందుభిః షడ్యుక్తాఁ అనుసేషిధత్ ॥
గోభి ర్యవం న చర్కృషత్ ॥ ఋ॥ వే॥ 1-23-5

(యవధాన్యముకై యెద్దులతో భూమిని ప్రతిసంవత్సరము తిరిగి తిరిగి దున్నినట్లుగా పూషణుడీ సోమబిందువులద్వారా షడృతువులను చేర్చి మాకనుగ్రహించుగాక.)

ఇచట «గోభిర్యవం నచర్కృషత్" అనుదానికి శాయనాచార్యు లు «బలీవర్దైః యథా....యవముద్దిశ్య భూమిం ప్రతిసంవత్సరం పునః పునః కృషతితద్వత్." యవధాన్యముకై ప్రతియేట యెద్దులతో భూమి మరల మరలదున్నినట్లుగా" నని వ్రాసియున్నారు. దీనిని బట్టిచూడగా యార్యులకు కృషియందెంతప్రేమాతిశయముగలదో తెలియుచున్నది. ఇంతియేగాక యొక హాలికునిచే రచింపబడిన నాటకముజదువగా మాకు కడువినోదముపుట్టెను. గ్రంథమునందెచ్చటను జూచినను యుపమానోప మేయములు,అఱక యెద్దులు, నాగళ్లు,పైరుకోతలు, చేనిమంచెలు,వడిసె లలు విచ్చలవిడిగా నాటకరంగమునందు నిండి పొర్లి పోవుచుండెను. దా నినిపఠించిన ప్రతిమానవు డట్టికవిని గొప్ప కృషీవలుడని నిర్ణయించక మానడు నిజమునకంతియేసుమీ! గనుక వేదమునందుకూడ నట్టివర్ణన లు కానంబడినచో వైదికార్యులకు వ్యవసాయమునం దెట్టిగౌరవముం డెనో మన మూహింపగూడదా? ఇదినిజమునకు బహుదూరమా? అట్టి మంత్రములు కొన్నింటి నుదహరించెదము:—

«తస్మిన్నావేశయా గిరోయ ఏకశ్చర్షణీనాం।
అనుస్వధాయ ముహ్యతే యవం న చర్కృష ద్వృషా॥"

ఋ॥ వె॥ 1-176-2

(అఱక యెద్దులచే చక్కగాదున్నబడిన పొలమునందు యవధా న్యము ఎట్లు నాటుకొనునో; అట్లే ఆవిజ్ఞానస్వరూపుడగు ఆయాగభోక్త యందు మాధ్యానమంత్రములు నాటుకొనునట్లు చేయుము.)

ఋ॥ వె॥ 1-176-2

మం. తాసామధ్వర్యురాగతౌ యవోవృష్టీ వమోదతే॥ ఋ॥ వె॥ 2-5-6

(వర్షమురుదెంచుటంగని యవధాన్యపు పైరెట్లానందముచే ను ప్పొంగి గంతులిడునో, యట్లే యధ్వర్యునిరాక జూచి యగ్నిహోత్రుడు సంతోషముచేనెగసి యాడుచున్నాడు.) ఋ॥ వె॥ 2-5-6

ఇంకనిట్టి యుదాహరణము లనేకమున్నను గ్రంథవిస్తరభీతిచే నంతటితో విరమించితిమి.

ఇంతియేగాక ఋగ్వేదములోని ప్రథమమండలమునందు అశ్వి నీదేవతలు తామేస్వయముగా యాగప్రియులగు హైందవార్యులకు వ్యవసాయపద్ధతులు బోధించినట్లు కానంబడుచున్నది.ఋగ్వేదములోని

యొనిమిదవ మండలమునందుకూడ నిట్టివిషయమే తిరిగి చదువబడుచున్నది. ఈవివరము ఋ॥ వే॥ 1-117-21, 8-22-6 మంత్రములందు చక్కగాగలదు.

ఇట్లుండ వ్యవసాయవిషయికమగు సంపదనొసంగుమని క్షేత్రపతి కెన్నెన్నియో ప్రార్థనలు గావించియున్నారు.

"శునంవాహాః శునంనరః శునం కృషతు లాంగలం"

ఋ॥ వె॥ 4-57-4

(వ్యవసాయపశువులకు క్షేమమును హాలికులకు క్షేమము నొసంగుము. నాగళ్లు చక్కగా భూమినిదున్నుగాక)

మం. ఇంద్రః సీతాం ని గృహ్ణాతు తాం పూషాను యచ్ఛతు।
సానః పయస్వతీ దుహాము త్తరా ము త్తరాం సమామ్॥

ఋ॥ వె॥ 4-57-7

(వానచే పదనువడినభూమిలో నాగటి కొఱ్ఱు చక్కగా దిగునట్లు ఇంద్రుడు మన్నునుగ్రహించుగాక. పూషణుడు నాగటిచాలును చక్కగా నడిపించుగాక. పాలుగా రెడి యీభూమి యేటేట మాకు ధాన్యరాసులు పితికియిచ్చుగాక.) ఋ॥వె॥ 4-57-7

ఇంతియగాక యేయేపైరు లేయేకాలమునందు నాటవలయునో యేయేకాలమునందు కోయవలయునో సనాతనార్యులకు మిక్కిలి చక్కగా తెలిసిన విషయము.

మం. కువిదంగ యవమంతో యవం చి ద్యథాదాంత్యను పూర్వం వియూయ.

ఋ॥వె॥ 10-131-2

(యవగోధూమాది ధాన్యములత త్తత్కాలములందునాటి పంట తరుణములు వచ్చినప్పుడు వేర్వేరుగా వాటిని కోతపట్టుచున్నారు.)

ఇట్టి సస్యకాలవిజ్ఞానము హైందవులనుండియే మిగిలినజాతు లలవరించుకొన్నట్లు డాక్టరు రాయలు (Dr. Royal) గారు తలంచుచున్నారు. హైందవులయొక్క వ్యవసాయపద్ధతులను డాక్టరు రాక్సుబర్గు(Roxburgh) ఆమోదించుచున్నాడు. సర్ థామసుమున్రో (Sir. T. Munro) హైందవ కృషి శాస్త్రము చక్కనిదని వ్రాసియున్నాడు.

ఋగ్వేదమువంటే గాక శుక్లయజుర్వేదమునందుకూడ 12-68-71 మంత్రములందు కృషి చక్కగా వర్ణింపబడియున్నది. ఇంతియగాక

అథర్వణవేదములో 12-1-4 లో "యస్యాం కృష్టయః సంబభూవుః" అనుమంత్రమువల్ల కృషి యీదేశమునందే యుద్భవించినట్లు స్పష్టమగుచున్నది. హైందవార్యులకు భూవ్యవసాయమునందు ద్వేషము చాలగలదని పారసీకులు తమవెండిడాదులో వ్రాసియున్నారు. వారు హైందవార్యులదిట్టినదిట్టులలో నిదెంతయో స్వల్పముగాదా ? వారువ్రాసిన వ్రాతలు నిరాధారములనియు పరస్పరద్వేష సంజనితములనియు మా చదువరులు త్రోసి పుచ్చెదరుగాక.

## ఆ వు లు.

ఆర్యులకు గోవులే సర్వస్వములు. ఏకాలమందుగూడ "గోబ్రాహ్మణేభ్యః శుభమస్తునిత్యమ"ని ధ్యానించుచుండెడివారు. నేటికాలమునకు ధనికత్వపరిమితిగణించుటకు రూప్యములెట్లు సాధనములాయెనో నాటికాలమునందు గోవులట్లుపకరించుచువచ్చెను. యాగములందు దక్షిణలగాగూడ గోవులనేయిచ్చుచుండెడివారు. పందెములుగాని బహుమానములుగానియొసంగవలసివచ్చినప్పుడు గోవులే పణధనములుగానున్నా పారితోషికములుగానున్నా వ్యవహరింపబడుచువచ్చెను. ప్రజలలో నెక్కుడుభాగ్యవంతు డెవ్వండని నిర్ణయింపవలెనన్నచో యెవ్వ డెక్కుడావులు గలవాడో వాడేభాగ్యవంతుడు. నూరుగోవులున్న వానికన్న యిన్నూరుగోవులున్న వాడు ధనవంతుడు. ఇదియే సంపత్పరిగణనప్రక్రియ.

జనకమహారాజు వేయిగోవులకు బంగారుపొన్నుల కొమ్ములకమర్చి సభాసదుల నుద్దేశించి బ్రహ్మవిద్వర్యుడగు వాడీధనమును గ్రహించుగాక యని విజ్ఞాపనగావించెనట. ఎట్టివ్యవహారమునందు నైతము గోవే సర్వధనముగా నంగీకరింపబడుచువచ్చెను. వేదమునందచ్చటచ్చట గుప్తము లుదహరింపబడినను గోవులే సనాతనార్యులచే మిక్కుటముగా ప్రేమింపబడుచుండెడివి. దేశద్రిమ్మరు సంచారములకు గోవులు మిక్కిలి యనుపయోగములు. ఆవులు కదుకోమలములగుజంతువులు. దూరము నడువజాలవు. ఆహారముదొరకకున్న చిక్కిచెడిపోవును. వాని శరీరస్థితిగతులు చక్కగా పరిశీలించి యుపచారములు సేయనిచో రోగముచే నశించును. కావున గోవులే ధనముగాగలజాతి స్థిరజాతియైయుండవలెనే గాని దేశద్రిమ్మరులగుట కేవలమసంభవము. దీనివిషయమై జినైడిరగోజిక్ పండితుడు వ్రాసిననిర్ణయము నీక్రింద నుదహరించుచున్నాడను:—

"The cow unlike the sheep is unfit for a nomadic life and incapable of bearing the hard ship of continual change and marching. The least neglect in the case of them, the least pressure of overwork, causes loss of flesh and spirits, agonizing sore hoofs, then illness and death in a very short time". "Vedic India" Page 63.

గొఱ్ఱెలవలెగాక ఆవులు ద్రిమ్మరుల కనుపయోగకరములు. ఏకధాటిగా ప్రయాణముచేయుటకుగాని దేశ దేశశీతోష్ణస్థితులు సహించుటకుగాని గోవులు పనికిరావు. వాటి నొకరోజు పరామర్శించక పోతిమేనియు కొంచము బరువువని నొసంగితిమేనియు తక్షణమేచిక్కి శల్యములై గిట్టలు పుండ్లుపడి రోగములచే మృతినెందుచున్నవి.

(వేడిక్ ఇండియా)

గోవులనే తమసర్వస్వముగా నలవఱుచుకొన్న యేజాతియు గాని స్థావరజాతిగనే యుండవలెను.

ఇంతయేల వ్యవసాయవృత్తియే సార్వజనీనమై బరగియుండుట చేతనె మానవులందరు ప్రాయికముగా కృషీవలురగుటచేతనె కాబోలు «కృష్టిః" యను పదము వేదములో మనుష్యుడను యర్థముపం దుపయోగింపబడినది. లేనిచో «మిత్రకృష్టీ రనిమిషాభిచష్టే" యను సంధ్యావందన మంత్రమునందు «కృష్టిః" అనుశబ్దము కృషీవలుడని యర్థమగుటకు మారుగా మనుజుడని యర్థము రాజాలదుగదా! కృషి లేని వాడు మానవుడేకాడని వైదికార్యుల యభిప్రాయము గానోపును. దీని గమనించిచూచినచో మనయార్యులకు కృషియం దెంతగౌరవముండెనో మాచదువరులకు స్పష్టముకాగలదు. సనాతనార్యులు ద్రిమ్మరులు కాజాలరని తర్కించినట్టి విద్వాంసులయభిప్రాయముల నీక్రింద బొందుపరచెదము.

"It has been a favorite notion with some eminent scholars that the Hindus. were a nomadic and pastoral people. This opinion seems to rest only upon the frequent solicitations for food, horses and cattle which are found in the hymns and is unsuppbrted by any more positive statement. That the Hindus are not nomads is evident from the repeated allusions to fixed dwelling and villages and towns

They were in a still greater degree. an agricultural people as is evidenced by their supplications for abundant rain and for the fertility of the earth and by the mention of agricultural products particularly barely ".

Wilson's translation of Rigveda.

హైందవార్యులు దేశద్రిమ్మరులనుట చాలనుంది విద్వాంసుల కతిప్రియకర సిద్ధాంతమై బరగుచున్నది కాని యిట్టినిర్ణయము గావించుటలో వేదమునందు తరుచుగా అన్నముకొఱకు గుఱ్ఱములకొఱకు ఆవులకొఱకు గావింపబడిన ప్రార్థనల వల్ల విద్వాంసులు పొరపడినట్లు తోచుచున్నదే కాని యింతకంటె వేఱే ప్రత్యక్షములగు కారణములు మాకు కానరావు. వేదములో తరుచుగా కనుపించు స్థావరనివాసములు ఇండ్లు వాకిళ్లు పల్లెలు పట్టణములు పరిశీలించినచో యార్యులు దేశద్రిమ్మరులు కారని స్పష్టముగా తెలియగలదు. వర్షములకోసము భూసస్యసంపన్నత కోసము వారుచేసిన ప్రార్థనలనున్నూ తరుచుగా వారిచే ప్రకటింపబడిన ధాన్యములపేర్లనున్నూ (యవలు) చూడగా వీరు కేవలము వ్యవసాయమే యవలంబించినశాఖవారుగా తోచకమానదు. (ప్రొఫెసర్ విల్సన్.)

హైందవార్యులు దేశద్రిమ్మరులని వ్రాసినవిద్వాంసుల తీర్మానమీపైన మే ముదహరించిన ప్రమాణములవల్ల నిర్మూలింపబడినది. కావున యార్యులు స్థావరజాతియేగాని వేరొండు కానేరదు.

## (3) ఆర్యదైవతములు.

### 1. అగ్నిహోత్రుడు.

ఆర్యులదైవతములం దగ్రగణ్యు డగ్నిహోత్రుడు ఇతడే దేవతలకెల్ల దేవత. దేవదూత. హవ్యవాహనుడు. దేవపురోహితుడు. ఆర్యుల కితనియం దతిగౌరవము. అట్టి అగ్నిదేవు డెచటజన్మించెనో ప్రప్రథమందు విచారింతము. దీనివిషయమై శతపథబ్రాహ్మణమునం దొక్కచిన్నగాథగలదు. "సోఽస్య (అగ్నిర్విదేఘ మాధవస్య) ముఖాన్నిష్పేద। సఇమాంపృథివీం ప్రాపాఽధః॥ తర్హి విదేఘుమాధవో ఆససరస్వత్యాం॥

శ॥ బ్రా॥ 41-4-1-10

విదేఘుమాధవుని నోటినుండి అగ్నిదేవుడు బయలువెడలెను. అగ్నియంతట భూమిపై నవతరించెను. ఆకాలమందు విదేఘుమాధవుడు సరస్వతీ నదివద్దయుండెను. ఈయగ్ని మొదట నాంగిరసులచే నిర్మింప

బడెను.తరువాత దేవవాతుని కుమారుడగు సృంజయునియింట జన్మిం చెను. దేవశ్రవసుడు, దేవవాతయను భరతపుత్రులిద్దరుకలసి యగ్నినిమ థించిరి. ఈయగ్నిమథనమంతయు దృషద్వతీసరస్వతీ అపాయానదుల పరిసరభూములందు జరిగినది. కావున యగ్నిదేవుడు మనయార్యావర్తములోనివాడే.

### 2. ఇతరదైవతములు.

ఇట్లే సోముడుకూడ యార్యావర్తము లోనివాడని మేమిదివరకే ౯౮ పుటలో నిర్ణయించియున్నాము. ఇంద్రునివిషయమై మేమిదివరకే ౫౩ పుటలో నాతనిపరాక్రమములను నిర్దేశించియున్నాము. ఇంద్రుడు కూడ నార్యావర్తము లోనివాడే సరస్వతీ నదివిషయమై ౫౦ పేజీలో వ్రాసినరీతిగా యార్యులకు పరమపూజ్యురాలగు నదీమతల్లిగదా! ఇట్లే యార్యదేవత లింకొక దేశములోనివారైనట్లు మాకేమయిన సాక్ష్యములు కానరాలేదు. కావున యార్యులార్యావర్తమునం దుద్భవించిన దైవతములదక్క వేరొక్కని నెరుంగరు. వారిపురాణము వారిదైవత నివాసములు హిమవంతము దాటిపోనేలేదని మేమిదివరకె ౩౨ పుటలో వ్రాసియుంటిమి.

### 3. అశ్వినీదేవతలు.

వేదమునందు తరుచుగా యశ్వినీదేవతల స్తోత్రములు వారి పరాక్రమోపకారకార్యములు ప్రకటింపంబడియున్నందున వీరెచ్చటివారో కొంచెము విచారించి యీప్రకరణమును ముగించెదము. అశ్వినీదేవతలు గగనవితానమునందు ప్రకాశించు తేజోరాశిస్వరూపులు. ఉదయమునకు పూర్వము వీ రాకసమునం దగపడుదురు. ఆకసమునందీ యశ్వీను లెచట జూపంబడిరో విచారించిచూతము. అశ్వినిదేవతలు సింధూసంతానముగా"సింధుమాతరా"యను ఋగ్వేద(1-46-2)మంత్రమునందు కానంబడుచున్నది. ఇంతియెగాక అశ్వినీదేవతలయొక్క రథము సింధునదీతీరమునం దుండినట్లు ఋగ్వేదము (1-46-8) మంత్రమువల్ల స్పష్టమగుచున్నది. అశ్వినీదేవతలు సోమరసప్రియులని ఋగ్వేదము పరిపరివిధముల ప్రకటించుచున్నది. సోమమార్యావర్తమునందేకదా లభించును. కావున అశ్వినీదేవతలు సైతము మనయార్యావర్త

మందు ప్రథమములో చూడబడియుండవలెను. మఱియు ‘‘పరివాం సప్త స్రవతో రథోగాత్.   ఋ॥ వె॥ 7-67-8

ఓ అశ్వినీదేవతలారా! మీరథమీ(యార్యావర్తము) సప్తసింధూదేశమునందు విహరించుచున్నది. అని స్తోత్రము గావింపబడుటచే అశ్వినీదేవతలుకూడ నార్యావర్తకాపురస్థులేకావలయును. చూచితిరా! దైవతములలో నొక్కడేనియు పరదేశస్థుడు లేనేలేడు. అందరుగూడ నిక్కడపుట్టి యిక్కడనె పెరిగి యిక్కడనే శాశ్వతముగా పూజల నందుచున్నవారు. ఇంక మనయార్యుల కన్యదేశజన్మత్వ మాపాదించుతర్కములు నిరాధారములేగదా! ఇంకముందు ఆర్యసామ్రాజ్యవైభవములను రాబోవుప్రకరణమునందు చర్చించెదము.

---

# వే ద భూ మి.

## 11-వ ప్రకరణము.

## ఆర్యసామ్రాజ్య వైభవము.

### బ్ర హ్మాం డ కా ల ము.

శ్రీమన్నారాయణుడీ సర్వభువనముల నేనాడుసృజించెనో తెలియరాకున్నది. కాలము గణనాతీతమై మానవమేధాశక్తి కగాధమైబరగుచున్నది. ఇట్టి గభీరపుకాలము పరబ్రహ్మస్వరూప మగుటంజేసి యాదిమధ్యాంతరహితమై యప్రమేయమై దనరారుచున్నది. సృష్టి ‘‘నవోనవో భవతిజాయమానః’’ యన్నట్లు యెప్పటికప్పుడు క్రొత్తక్రొత్తగాజన్మించి కాలపరిణామమునందు ప్రళయవేగముచే ద్రవించి కార్యరూపమువీడి కారణమునందు లీనమగుచున్నది. ఇట్లెన్నిపర్యాయముల య్యెనో తెలియదు. కాని నేటిదగుప్రస్తుతదశయీభూగోళమున కేనాడు కలిగినదో కొంతకొంత మాచదువరులవినోదార్థము చర్చింపదలచితిమి.

ప్రపంచమంతయు బ్రహ్మదినమునందు కార్యరూపముగానుండి బ్రహ్మరాత్రియందు కారణరూపమందు విలీనమగుచుండును. అధర్వవేదప్రమాణమునను సరించినచో బ్రహ్మదినమునకు 4,320,000,000 సంవత్సరములుగలవు. ఇట్లుండ మనువు.

శ్లో. దైవికానాం యుగానాంతు సహస్రపరిసంఖ్యయా।
బ్రాహ్మ మేక మహర్జ్ఞేయం తావతీ రాత్రి రేవహి॥

మను॥ 1-72.

కృత త్రేత ద్వాపర కలియుగములు నాల్గునూ చేర్చిన కాలము చతుర్యుగమనియు దివ్యయుగమనియు పిలువంబడుచున్నది. అట్టి దివ్యయుగములనంబరగు చతుర్యుగములు 1000 కలసినచో బ్రహ్మదినమగునని మనువు నిర్ణయించియున్నాడు. చతుర్యుగమునకు 12,000 దివ్యవర్షములు దివ్యవర్షమునకు 360 లౌకికసంవత్సరములు.

| | దివ్యవర్షములు. | లౌకికసంవత్సరములు. |
|---|---|---|
| కృతయుగమునకు | 4800 × 360 | 1,728,000 |
| త్రేతా ,, | 3600 × 360 | 1,296,000 |
| ద్వాపర ,, | 2400 × 360 | 864,000 |
| కలి ,, | 1200 × 360 | 432,000 |
| | 12000 | 4,320,000 |

కావున చతుర్యుగము (దివ్యయుగము) **4,320,000** సంవత్సరములగుటంజేసి 1000 దివ్యయుగములకు **4,320,000,000** సంవత్సరములు చేరి బ్రహ్మదినమగుచున్నది. ఇట్టిమహాకాలార్ణవమధ్యమం దెంతదూరములో మనము తేలియాడుచుంటిమో విచారింతము. ప్రతిమానవుడు ముప్పొద్దులయందు గూడ కాలసంకీర్తనముతో సంకల్పము సేయుచున్నాడు. "శ్రీమహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య ఆద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే అష్టావింశతి తమే కలియుగే ప్రథమపాదే" యనుచున్నాడుగదా వైవస్వతమన్వంతరమునందలి **28** వ కలియుగము ప్రథమపాదములో 5026 వ సంవత్సరములోనున్నాము. మనువు "యత్ప్రాగ్ద్వాదశసాహస్రముదితం దైవికం యుగం। తదేక సప్తతిగుణం మన్వంతర మిహోచ్యతే" మను 1-76 అని వ్రాసెను. ఇంతియగాక సూర్యసిద్ధాంతమునందు సైతము "యుగానాం సప్తతిః సైకా మన్వంతరమిహోచ్యతే" యని వ్రాయబడినది. గనుక 71 చతుర్యుగములొక్క మన్వంతరము అనగా:—

**4,320,000 × 71=306,720,000** సంవత్సరములు. అట్టి మన్వంతరము

లాసుగతించినవి. ఇది వైవస్వతమన్వంతరమేడవది. ఆరుమన్వంతరముల కాలము 306,720,000 × 6=1,840,320,000 సంవత్సరములు ఈకలియుగ మిరుోదియెనిమిదవ కలియుగము—5026 వ సంవత్సరము గడిచినవి—

| | |
|---|---|
| ఆరుమన్వంతరములు | 1,840,320,000 సం॥ |
| 27 చతుర్యుగములు | 116,640,000 సం॥ |
| కలియుగం 5026 వరకుకాలము | 3,893,006 సం॥ |
| గడిచినసంవత్సరములు | 1,960,853,006 |
| ఇంక నేడుమన్వంతరములును ప్రస్తుత మన్వంతరశేషమును గడువవలసియున్నకాలము | వెరశి 4,294,080,000 |
| | 2,333,226,994 |
| యుగసంధికాలము | 25,920,000 |
| బ్రహ్మదినము | 4,320,000,000 |

ఇట్టి గణితము కొంతకొంత భయంకరముగా కనుపించవచ్చును. మనలకీయుగగణితము పరిచితమైయున్నను పాశ్చాత్యులకు గుండెలవి యుటకు సందేహములేదు. ఏలననగా వారి మేధాశక్తి క్రీ॥శ॥ పూర్వము 6000 సంవత్సరములకుమించి యూహింపజాలకున్నది. శతాబ్దముల పరిగణనకె వారువిసికి భ్రమసిపోవుచుండగా యీకోట్లలెక్కచూచినచో వారుకన్నులు మిరుమిట్లుగొనును. వినినచో చెవులు దిమ్మరపోవును. (Mr. Halbed) హాలుబెడు విద్వాంసుడు దీనినిజూచి "To such antiquity the Mosaic creation is but as yesterday and to such ages, the life of Methusulah is no more than a span".

ఈకాలప్రాచీనతముందర మన "మోసెసు" చేసినసృష్టి నిన్న మొన్నటిది కావలెను. ఈయుగకాలములముందట మన "మెథూసిలా" జీవితము జానెడో బెత్తెడో కాని యంతకుమించదు.

ఈవిద్వాంసుని విభ్రమమిట్లుండగా (Sir Monier Williams) సర్ మూనియర్ విల్లియంసు పండితుడిట్లు ప్రకటించియున్నాడు.

The Europeans accustomed as they are to a limited horizon will find this vast antiquity bewildering. Billions surely are incredible to ears accustomed to a scale the highest note of

which rises no higher than 6000 years. But matters are improving and even these souls will in time come out into a world in which centuries will be replaced by Millennuims.

స్వల్పపరిమితిగల కాలవితానమునకె యలవడిన యూరోపియనులీయగణ్య ప్రాచీనతజూచి దిగ్భ్రమనుజెందకమానరు. ఆర్వేలయేండ్లకు మించినవార్తయే విననోచుకొననట్టి వారిచెవులకు యుష్ఛనములు కోట్ల లెక్క సందేహాస్పదముగా దోచకతప్పదు. కాని పరిస్థితులభిముఖమగుచున్నవి. ఈవెఱ్ఱిజీవులకునుగూడ కొన్నాళ్లకు కండ్లుతెరచి ప్రపంచకము లోబడి నాటికైనను శతాబ్దపరిగణనసంహరించి సహస్రాబ్దపరిగణనపద్ధతు లవతరించుట వారే చూడగలరు.

ఇదేవిషయమును బాల్డ్విన్ పండితుడున్నైతము (Mr. Baldwin) "Archiology and linguistic science, not to speak of Geology make it certain that the period between the beginning of Human Race and birth of Christ would be more accurately stated if the centuries counted in the longest estimate of the rabbinical chronologies chould be changed to milleniums."

Baldwins "Ancient America" P. 181.

ప్రాగ్వస్తువిద్యయు, వాఙ్మయవిద్యయు, (భూగర్భశాస్త్ర మటుండనిమ్ము) మానవోత్పత్తికిని క్రీస్తుజన్మకాలములకును మధ్య కొన్నిశతాబ్దములమాత్రమే లెక్కపెట్టుచున్నవి. ఈపిచ్చికాకుల లెక్కలోని శతాబ్దములను సహస్రాబ్దములుగా మార్చినచో నిజమునకు కడుసమీపమగు ననుటకు సంశయము లేదు.

కావుననే మేము కాలము కేవలమగాధమని వ్రాసియుంటిమి ఇట్ల గాధమై మానవుని మేధాశక్తికి పారజూడనశక్యమై బరుగునట్టి యీమహాకాలతరంగములం దీయార్యావర్తమెట్లుండెనో చూచాయగా కనుగొందము.

### ఆర్యావర్తమేనాటిది.

కొందఱు పాశ్చాత్యవిద్వాంసులేమేమో చరిత్రను శోధించి విసికి వేసారి కొండద్రవ్వి యెలుకపట్టినచందముగా యీజిప్షియనులు కొందరు క్రీ॥శ॥ పూర్వము 800 ఏండ్లకు యిండియాకు వలసవచ్చి యార్యా

వర్తమునకు తమ విజ్ఞానవికాసము నలవరిచినట్లు యేమేమో వ్రాతలు వ్రాసియున్నారు. క్రీ॥శ॥౮00 సం॥ పూర్వము మనయార్యావర్తమునందు జీవనమే లేదో వైభవము లేదో, విజ్ఞానము లేదో, ఆకాలమునమాత్ర మీయార్య తేజము వెలుంగ ప్రారంభించెనో నాకు నవ్వు పుట్టించుచున్నది. పాశ్చాత్యులు క్రీ॥ పూర్వమార్వేల యేండ్లకు మానవుడీ భూగోళమం దవతరించినట్లు చెప్ప సాహసించుచున్నపుడు క్రీ॥ శ॥ పూర్వము ౮00 యేండ్ల కార్యావర్తమునందు మనుష్యసంచారము ప్రారంభించెనని నిర్ణయించుటకు విచిత్రమేమున్నది. కలియుగమారంభించుసరికే భరతఖండసుఖండసామ్రాజ్యవైభవమనుభవించుచుండినట్లు సర్వప్రమాణములుగలవు. భారతయుద్ధము నాటికెందరు రాజులుండిరి. ఎన్నిరాజ్యములుండిన విప్రజాబాహుళ్యముచే భూమికి భారముజనించినట్లు మనమెఱుంగుదుము. తద్భూభారమును శ్రీకృష్ణభగవానులు తగ్గించెనుగదా? ఆనాటికే సమస్తకళలుసర్వశాస్త్రములు యప్రమేయ పరిణతినందివిరాజిల్లినవి. కాని, భారతయుద్ధము దేశమునకఖండానర్థదాయకమైనట్టి యొకానొక మహావిప్లవము. ఈయుద్ధమునం దెన్నెన్నిజాతులునశించినవి. ఎందరెందరు దేశాంతరములకు వలసబోయిరి. ఎన్నివిజ్ఞానశాఖలు వెనుకబడినవి. దేశమంతయు తిరిగి మొదటికివచ్చెను. భారతయుద్ధకాలమందు కొన్నిజాతులును, యుద్ధానంతరము దేశమందలి దుర్భిక్షములచే కొన్నిజాతులును మనదేశమునుంచి లేచిపోయినను తత్పూర్వమే మనువుల యాధిపత్యముక్రింద విజ్ఞానప్రచారార్థము కొన్నివలసలు సాగియేయుండెను. కావున వలసలు ద్వివిధములు. సంపత్తివలసలు—విపత్తివలసలు. కాటకములచేతనో, యుద్ధములచేతనో, దేశాంతరగమనము విపత్తివలస. కేవలవ్యాప్తిమాత్రోద్దిష్టమై విజ్ఞానప్రసారార్థము జరిగినవి సంపత్తివలసలు. సంపత్తివలసలన్నియు భారతయుద్ధమునకు పూర్వమే గదా జరిగియుండవలెను. కాన భారతయుద్ధ మేనాడుజరిగెనో కొంచెము చర్చింపవలసివచ్చినది.

## భారతయుద్ధకాలము.

### 5027 సంవత్సరములు.

సృష్టియంతటను మంచి చెడుగు లిమిడియున్నవి. ప్రతివిప్లవమునందుకూడ నాప్రకారముగనె కొంతమేలుకీడులు మిళితములై యుండును.

అట్లే భారతయుద్ధమునందు సైతము కలదు. ఈ భయంకరసంగ్రామ మార్యావర్తమునకు సర్వవైభవోన్నములకమైతుద కెన్నెన్నియో చక్కని సంసారములు,వంశములు దేశత్యాగము గావించి వలసకేగవలసి వచ్చినందున మన దేశమున కెంతో నష్టము కలిగినది కాని తదితరప్రపంచమునకు విజ్ఞానప్రాప్తియును, శాస్త్రసంస్కృతయును, కళావైశద్యమును,నాగరికతా కౌశల్యము నొక్క పెట్టున నలవడుటకపూర్వావకాశము దొరికినది. కావున మహాభారతయుద్ధ మెప్పటిదో చూతము. కొందఱు కలిద్వాపరసంధియందే భారతయుద్ధముజరిగినదనిరి. కొందఱు కలియుగమునందు 653 సంవత్సరములు గడచినపిమ్మట జరిగినదనుచున్నారు. ఆయాసారాంశములవ్రాసి గ్రక్రింద బొందుపఱుచుచున్నాము.

1. సిద్ధాంతశిరోమణి యను గ్రంథమునందు కలికాలప్రారంభమును నిర్ణయించుచు:—

“నందాద్రీందుగుణా స్తథా శకనృపస్యాంతే కలేర్వత్సరాః”

అని వ్రాయుటచేత శాలివాహనునకు పూర్వము 3179 యేండ్లకు కలియుగ మారంభించెను. అనగా నిది 1848 సంవత్సరము. శాలివాహన శకము (1926 A. D.) కాని కలియుగము 3179+1848=5027 సంవత్సరములు గడిచినవి. ఇది సరిపోయినది.

2. వరాహసంహితయందు

శ్లో. ఆసన్ మఘాసు మునయః శాసతిపృథ్వీం యుధిష్ఠిరేనృపతౌ।
షడ్ద్వికపంచద్వియుతః శకకాల స్తస్య రాజ్ఞస్తు॥

ధర్మరాజు రాజ్యము సేయునప్పుడు మఘానక్షత్రమందు సప్తర్షులుండిరట. శాలివాహనశకమునకు 2526 సంవత్సరములు పూర్వము యుధిష్ఠిరుడు పరిపాలించుచుండెను. కావున ధర్మరాజు రాజ్య పరిపాలనము సేయుచుండినకాలము నేటికి 2526+శాలివాహనశకవత్సరములు 1848 = అనగా 4374 యేండ్లయినది. దానంజేసి కలియుగమువచ్చిన (5027—4374)653 సంవత్సరమునకు రాజ్యము సేయుచున్నట్లు నిర్ణయింపబడినది.

3. కల్హణభట్టు తనరాజతరంగిణిలో నిట్లు వ్రాసియున్నాడు:—

శ్లో. శతేషు షట్సు సార్ధేషు త్ర్యధికేషు చ భూతలే। (653)
కలేర్గతేషు వర్షాణా మభవన్ కురుపాండవాః॥
రాజతరంగిణి. త. 1—51.

కలియుగము 653 సంవత్సరములు గతించినపిమ్మట కురుపాండవు లుండినట్లు వ్రాసియున్నాడు.

4. పరాశరుడు కలియుగానంతరము సం॥ 666-న 2-5 రోజులకు మహాభారతయుద్ధము జరిగినట్లు వ్రాయుచున్నాడు.

5. ఆర్యభట్టుడుకూడ నిట్లె సం॥ 666-న 4-రో 24లకు జరిగినట్లు వ్రాసియున్నాడు.

ఈపైవిషయములన్నియు జ్యోతిర్విదు లెట్లు నిర్ణయించిరోగాని మఘానక్షత్రమందు సప్తర్షులుండుటచే తత్కాలమునసరించి గణించినట్లు తోచుచున్నది. ఇట్లు మఘానక్షత్రమునందు సప్తర్షులెన్ని వేలయేం డ్లుండిరో. కావున గణితమునందు వ్యత్యాసము వ్యత్యాసమే కాదు. ఏది యెట్లున్నను కలిద్వాపర సంధియందుగదా భారతయుద్ధము జరిగినద నుట; దీనికి ప్రమాణములజూపెదము:—

బృహద్గర్గమునీంద్రుడు కలిద్వాపరసంధికాలమునాటికే సప్త మహర్షులు మఘానక్షత్ర మందుండినట్లు వ్రాసియున్నాడు.

శ్లో. కలిద్వాపరసంధౌతు స్థితాస్తే పితృదైవతమ్।
మునయో ధర్మనిరతాః॥

దీనినిపట్టిచూడ యుధిష్ఠిరుని రాజ్యపరిపాలనమునందుకూడ నిట్లే సప్తర్షులు మఘలో నుండుటచే ధర్మరాజు కలిద్వాపరసంధియం దుండవలెను. భారతయుద్ధము జరిగి యిప్పటికి 5027 యేండ్లుకావలెను.

ఇదియిట్లుండ దక్కన్ దేశములో కాలడాగిజిల్లాలో అహోలియను నూరిలో నొకజైన దేవాలయముకలదు. చాళుక్యవంశమణియగు ద్వితీయపులకేశి దానిని కట్టించెను. ఆ దేవాలయమునం దీశాసనముకలదు.

శ్లో. త్రింశత్సుత్రి సహస్రేషు భారతా దాహవాదతః।
సప్తాబ్దశతయుక్తేషు గతేష్వబ్దేషు పంచసు। (3735)
పంచాశత్సు కలౌ కాలె షట్సు పంచశతాసు చ। (556)
సమాసు సమతీతాసు శకానామపి భూభుజామ్॥

శాలివాహనశకము 556 గడిచినతరువాత అనగా మహాభారత

యుద్ధముజరిగిన 3735 యేండ్లకాగుడి కట్టబడినదట. ఇట్లుచూచినచో శాలివాహనశకమునకు (3735-556) 3179 యేండ్లకు ముందు భారత యుద్ధము జరిగినది అనగా యీకాలమునకు శాలివాహన గతాబ్దము లు చేర్చినచో (3179 + 1848) 5027 కలికాలారంభము వచ్చినది ఈ లెక్కగూడ చక్కగా సరిపోవుచున్నది.

"అయినీఅక్బరీ" యను తురుష్కగ్రంథకర్త. విక్రమాదిత్యు డు సింహాసన మెక్కినకాలము యుధిష్ఠిరశకములోని 3044 వ సంవ త్సర మని వ్రాసియున్నాడు. అనగా 3044 యుధిష్ఠిరశకము + 1983 విక్రమార్కశకము చేర్చినచో ధర్మరాజు 5027 సంవత్సరముల క్రింద రాజ్యముసేసినట్లు తెలగలదు. ఇదియే 5027 వ కలియుగసంవత్సరము. కావున భారతయుద్ధము 5027ఏండ్లక్రిందట జరిగియుండవలెను. ఇది కలిద్వాపర సంధికాలము. చదువరులారా! భారతయుద్ధమునాటికే యా ర్యావర్తము ప్రజతో సంపదతో పొర్లిపోవుచుండెను. ధర్మరాజపరిపా లనమునందు సర్వసమృద్ధి. సమస్తశిల్పవిద్యలయందనవద్యకౌశల్యము. లేనిచో మయ సభానిర్మాణమే యసంభవముగదా. కావున భారతయు ద్ధమునాటికే దేశమునం దెల్లెడల పాలుగారుచుండెననుటకు సందేహము లేదు. 5027 యేండ్లక్రిందటనే యింతవైభవము గడింపజాలినజాతి కా వైభవాంకురములంతకుమున్నెన్ని సహస్రాబ్దముల క్రిందట నార్యులచే పోషింపబడెనోగదా. లేకున్న నిట్టి విజ్ఞానవికాసమాకసమునుండి జారి యకస్మాత్తుగా పైనబడునదికాదు. మానవుని మేధాశక్తితోపాటు విజ్ఞాన వికాసము క్రమక్రమముగా మెట్టుపైమెట్టు నధిరోహింపవలెనేగాని యొక్కుమ్మడి తృటిలో చూరగొనదగిన పదార్థముకాదు ఇప్పటికైదు వేలయేండ్లవరకు పారజూచితిమి. ఇంకొకయడుగు ముందువేసిన నింక కొంతలోతు కనుపడునే మోచూతము.

(పాటలీపుత్రరాజావళి 8000 సంవత్సరము)

మహాభారతయుద్ధజనితమగు విప్లవఫలము మన దేశమును యుద్ధా నంతరము రెండుమూడువేలయేండ్లవరకు కోలుకొన నివ్వలేదు. తరువా త దేశము కొంచెముకొంచెము తెప్పరిల్లి సంపదలతో తులదూగమొన లువెట్టెనో లేదోగాని యింతలోనే పరరాజులకు కన్నెఱ్ఱపుట్టినది. గ్రీసు దేశాధీశుడును యవనచక్రవర్తియునగు అలెగ్జాండరు హిందూదేశ

ముపైకి దాడియెత్తివచ్చెను. నానాటి కీపరరాజులవలని బాధలు తరంగములవలె దొర్లివచ్చి మారిమసంగినట్లు దేశమును గగ్గోలుకావించి యణగద్రొక్కి యధోగతికి తెచ్చినవి. అలెగ్జాండరు దండెత్తునాటికే హైడాస్పస్, హైపాసిస్ (విపాశి) నదీమధ్యభాగమునందు 1500 వందల పట్టణములున్నట్లు అప్పల్లోదొరసు (Appollodorus) యను గ్రీకుచరిత్రకారుడు వ్రాయుచున్నాడు. మెగస్థనీసు (Magasthenes) అను రాయబారి యార్యావర్తమునందు 120 జాతు లున్నవనుచున్నాడు. ఆర్యన్ (Arrian)యను గ్రీకుచరిత్రకారుడు హిందూదేశములోని పట్టణములు లెక్కపెట్టనలవికాదనుచున్నాడు. ఇంక నాకాలపువాడేయగు స్ట్రాబో (Strabo) యను పండితుడు ఏకరధుడు (Eukratides)అను రాజు పంజాబులోని 1000 పట్టణములకు పాలకుడనుచు వ్రాసియున్నాడు. ప్రజల కన్నవస్త్రాదులకు కొరతలేక దేశమంతయును సమస్తసంపదల కాలవాలమై సర్వవైభవముల కాకరమై, నిరవద్యవిద్యావైశద్యమున కధిష్ఠానమై తేజరిల్లుచుండుటజూచి యవనులు (గ్రీకులు) వింతపడివ్రాసినవ్రాతలుగలవు. పాలిబోత్రా (Pataliputra) పట్టణ మెటుచూచినను 8 మైళ్ళవిస్తీర్ణమట, ప్రాకారమునకు 570 గోపురగృహములట. 64 కోటవాకిళ్ళట, దొంగతనము స్వప్నమందుకూడ లేకపోవుటచే ప్రజలు తలుపులు మూసినిద్రించుట యరుదట. అబద్ధమాడునట్టి మానవుడు మందుకైనను దొరకడట. ఋణముపుచ్చుకొనుట నోటిమాటమీదనేగాని "నోటు" మీదకాదట. నారీమణుల పాతివ్రత్యగుణ మఖం డాశ్చర్యదాయకమట. అట్టిపాలిబోత్రా (Pataliputra) పట్టణమునందు 154 రు రాజుల చరిత్రలుగలవు. బచ్చూ(Bachchus)రాజు మొదలుకొని అలెగ్జాండరువరకు 154 రు రాజులు రాజ్యముచేసిరి. వారు పరిపాలించినకాలము 6451 వర్షములు. ఇట్లుండ రాజతరంగిణీప్రకారము రాజుల పట్టీలోని చక్రవర్తులు 4109 సంవత్సరములు 11 నెలలు 9రోజులు రాజ్యముసేసిరి. జర్మనీవిద్వాంసుడు(Heeren)జర్మనీభాషలో వ్రాసినచరిత్రలో డెన్యూసిస్ (దినేశుడు) మొదలుకొని సాండ్రకోటస్ (చంద్రగుప్తుని) వరకు గల రాజులు 6042 సంవత్సరములకాలము పరిపాలించినట్లు వ్రాసియున్నాడు. కాని మెగస్థనీసు (Magasthanes) స్పేతాంబుడు (Spetambas) మొదలుకొని చంద్రగుప్తునివరకు 6042 సంవత్సరములు గడచినట్లు వ్రాసి

యున్నాడు. ఈరెంటిని సమన్వయించగా స్త్రీతాంబునామధేయము దినేశునికే ముద్దుపేరుగా నోపును వారిద్దరు నొక్కరే గావలెను. మహాభారతయుద్ధము 5027 యేండ్లకు దారిజూపినదిగదా. పాలిబోత్రాలోని చక్రవర్తుల పట్టీమనలకు ౬000 యేండ్లవరకు లోతుజూపుచున్నది. ఈనాటికిజిప్టునకు చరిత్రయే లేదు. ఇంక "డబిస్టాన్ పత్రము" సంగతి విచారింతము.

"డబిస్టాన్" (8000 సంవత్సరములు.)

ఈపత్రము కాశ్మీరదేశములో సర్విలియంజోన్సు(Sir William Jones) పండితునకు దొరికినది. దానిని యూరోపున కాతడు కొనిపోయెను. అది బాక్ట్రియా (Bactirian kings) దేశరాజవంశావళి. అలెగ్జాండరు దండయాత్రకు పూర్వము 5600 సంవత్సరముల వరకు రాజ్యము సేసినరాజుల నామధేయములు చరిత్రములందుగలవు. ఆరాజుల నామధేయములన్నియు హైందవ నామధేయములు. వీరందఱు హిందువులు. దానంజేసి యిప్పటికి ౮000 సంవత్సరములకుపూర్వమే యార్యసామ్రాజ్యము పరిషియా యీజిప్టుదేశముల కెగబ్రాకినది. చదువరులారా! పాశ్చాత్యసిద్ధాంతప్రకారమీనాటికింకను కోతులనుండి మనుష్యులవతరించలేదు. తోకలూడలేదు. మాటలాడలేదు. నడుము లేవలేదు. గుణము చావలేదు. ఈనాటికే మనరాజులు సింహాసనముపై ధర్మపరిపాలనము సేయుచుండిరట. ఏదినిజము? ఇప్పటికి 8000 యేండ్లలోతునకు దిగితిమి. ఇంకొక్కయడుగుకాలూది ముందుకేగుదము. మరింత లోతు కనబడి యేప్రమాణమయినను చేతికి దొరకునేమో తడవి వెదకుదము.

జ్యోతిషము. (13,000 సంవత్సరములు.)

జ్యోతిశ్శాస్త్రము వేదాంగము. ఈవిద్య విచిత్రమైనది. మింట చుక్కల లెక్కపెట్టవలెను. గుంటఓనామాల దిద్దుకొనుటవంటిదికాదు. మింటితారామాల పద్దుగొనవలెను. చేతికోచెందదు, కంటికోఅందదు, దూరదర్శినీయంత్రములు లేవు. దుర్భిణీయంత్రములు లేవు. మానవుని దృష్టి కొన్నియడుగులుదాటి దూరమునందున్న వస్తుజాలమునే గుర్తింపజాలకున్నదిగదా. రోదసీకుహరమంతయు దాటి చుక్కలనంటగలదా? ఇట్టిశాస్త్రము మొదలుపెట్ట సాహసించుట మానవమేధాశక్తికి సాధ్య

మగుపనియేకాదు. అతీంద్రియజ్ఞానసంపన్నులగు యతీంద్రుల కేలభ్యము. ఇట్టిశాస్త్రమునం దగణ్యప్రతిభనుసంపాదించినవారిలో మొదటివారు మనయార్యులే. వీరుకనిపెట్టినజ్యోతిశ్శాస్త్ర సారాంశములింకను కొన్ని కొన్ని మనపాశ్చాత్య విద్వాంసుల కర్థముగాకున్నవి. కలియుగప్రారంభ లగ్నము మనశాస్త్రగణితముల ప్రకారము క్రీ॥ పూర్వము 3102 వ సం॥ ఫిబ్రవరి 20 తేది (20-2-3102 B. C) న 2 గంటల 27 నిమిషముల-30 సెకండ్ల కాలమయినట్లు తేలుచున్నది. అప్పటికి పంచగ్రహకూటము కలిగినది. గ్రహము లేరాసులలోనుండెనో వర్ణించబడియున్నది. అట్టిగ్రహస్థితుల నంగీకరించి ఫ్రెంచి విద్వాంసుఁడగు (Lacaille) లాకైలీ ద్వార తాను లెక్క వేసి పరీక్షించిచూచి యున్నాడు. పర్యవసానము విచిత్రము-ఒకసెకండైనను తేడా రాలేదనుచు హైందవుల శాస్త్రపరిణతి కచ్చెరువందుచున్నాడు.

ఇట్లు సర్వపరిణతి జెందిన జ్యోతిశ్శాస్త్రమునం దొకరహస్యము కలదు. దానిని పట్టుకొని ప్రాకులాడితిమా యింక కొన్ని సహస్రాబ్దముల కాలమువరకు ప్రాచీనమైనట్టి యార్యసామ్రాజ్యవైభవసాగరముయొక్క లోతు మనకుచిక్కును.

### సంవత్సర ప్రమాణము.

ఆర్యజ్యోతిర్గణిత ప్రకారము సంవత్సరమునకు 365 రోజులు, 5 గంటలు,50 నిమిషములు, 36 సెకండ్లుగా తేలుచున్నది. (Lacaille) లాకైలీద్వారగారు గుణించిన గణితముప్రకారము సంవత్సరమునకు 365 రోజులు-5 గంటలు-48 నిమిషములు-45 సెకండ్లువచ్చినది.మనయార్యుల లెక్కకు లాకైలీలెక్కకు 1నిమిషం 46సెకండ్లు వ్యత్యాసము (తక్కువ) న్నది. సంవత్సరముయొక్క కాలపరిమాణము క్రమక్రమముగా తగ్గివచ్చునని జ్యోతిర్విదులంద అంగీకరించుచున్నారు. ఇట్టిసంవత్సర హ్రైణ్యము పరిగణింపగా 4900 యేండ్లకు 40½ సెకండ్లకాలము తగ్గుచుండునట. కావున ఆర్యగణితసంవత్సరమునుండి ప్రస్తుతసంవత్సరములో 1 నిమిషము 46 సెకండ్లు తగ్గుటచే నార్యులు గణితమువేసి యిప్పటికి 13,000 సంవత్సరములపై కాలము గావలెను. దానంజేసి యార్యజ్యోతిశ్శాస్త్రము ద్వాపరయుగములోనిదే కాని వేరుకాదు ఇంద్రియముల కగోచరమైనట్టియు, నేత్రశక్తి కలభ్యమైనట్టియు,మానవుని యూహాపో

హాలచే నలంఘ్యమయినట్టియు నీజ్యోతిశ్శాస్త్రమునందు 13000 ఏండ్ల క్రిందటనే యింత సునిశితములగు సారాంశముల నిర్ణయింపగలిగినజాతి యొక్క విజ్ఞానవికాసవిజృంభణ మంతకు ముందింకొక 13000 యేండ్ల పరిశ్రమకలిగియున్ననే సంభవించును గాని వేరుగాదు. ఏలయనగా: విజ్ఞానము మానవుని యందుదయించిన పిమ్మట దినదినప్రవర్ధమానమై నానాటికి మెట్టుపైమెట్టెక్కి మహోన్నతికి రావలెనేగాని కొలదికాలములో హఠాత్తుగా పైనదుముకునట్టిది కాదని మేమిదివరకె వ్రాసియుంటిమి —దీనినే యొక ఫ్రెంచివిద్వాంసు డిట్లు ప్రకటించుచున్నాడు.

But if it be true that the Hindus more than 3,000 years before Christ, according to Caille's calculations had attained to so high a degree of Astronomical and 'Geometrical learning—how many centuries earlier must the commencement of their culture have been, since the human mind advances step by step in the path of science.

"Theogony of Hindus".

(లాకైలీవేసిన గణితప్రకారము హిందువు లిప్పటికి 5000 యేండ్లకు పైబడినకాలముననే యిట్లు జ్యోతిశ్శాస్త్ర గణితశాస్త్రములందింతయపూర్వపరిణతి గడింపగలిగినచో అంతకుముం దెన్ని శతాబ్దములకు పూర్వము వారివిజ్ఞానవైభవ మారంభమై యుండవలెనో చెప్పనలవికాదు. ఏలయనగా మానవుని మేధాశక్తికాలక్రమముగా విజ్ఞానపథమందు వృద్ధిబొందవలెనేగాని వేరుగాదు.)

జ్యోతిశ్శాస్త్రగణితముల నాధారముసేసికొని యెంతదూరము వచ్చితిమో చూడుడు. 8000 యేండ్లనుంచి 13000 యేండ్లకు దిగితిమి. అటుపైన కాలము చూపునకందలేదు కాని వైభవము లేకపోయెనని తలంపగూడదు. ఆర్యవైభవ మగాధము, అపారము, అసదృశము, అనారంభము. ఇంక విదేశబాంధవ్య మెట్టిదో చూతము.

---

# విదేశబాంధవ్యము.

ఇదివరకు మేము వలసలను రెండువిధములుగా విభజించియున్నాము. అందుసంపత్తి వలసలు భారతయుద్ధమునకు పూర్వమే జరిగియుండవలెనని తెలిపితిమి. అట్లుజరిగిన వలసలనుగూర్చి విస్పష్టముగా వర్ణింపబడిన చరిత్రలు చాలవరకు తక్కువయగుటంజేసి తద్విషయము కొంచెముమాత్రమే తెలిసికొనవీలగుచున్నది. ఇట్టి విషయములనుగూర్చి తెలిపెడి దేశచరిత్రము లేకపోవుటకూడ ఇయ్యది యార్యులయొక్క యనాగరికతను, విజ్ఞానవిహీనతను తెలుపుచున్నదని పలువురు పండితులు దురభిప్రాయపడుచున్నారు. కానియార్యులకు

~ చరిత్రలేదా? ~

లేకపోలేదు: సమస్తవిజ్ఞాన శాఖలయం దనన్యసాధ్యమగు పరిశ్రమజేసి యపూర్వ విజ్ఞానవిజృంభణమును సముకూర్చుకొనిన యీ యార్యజాతికి తమచరిత్ర తాము వ్రాసికొనునంతపాటి తెలివితేటలు కరవయ్యెనా? ఇది నమ్ముటకుశక్యమా? సనాతనార్యులు కేవల నిస్పృహులనియు, దానంజేసి తమచరిత్రలు వ్రాసికొనునట్టి యైహికకార్యముల కొడంబడలేదనియు కొందఱు ప్రకటించుచు చరిత్రరచనమునందు గలకొరతను సమర్థింపజూచుచున్నారు. కాని యిది నిజమునకు చాల దూరము. చరిత్ర చాలతక్కువయే యని మేము గూడ నంగీకరించుచున్నాము. కాని దానికి యార్యులవల్ల నేలోపముగాని లేదు. మనయార్యులు త్తరవాదులుగారు. వారుచరిత్రలు వ్రాసికొనుట కలవడనే లేదని మనము చెప్పజాలము. ఏలయన మిక్కిలిపురాతనగ్రంథమగు ఋగ్వేదములో నచ్చటచ్చట బ్రహ్మవిద్యతోపాటు సనాతనార్య చారిత్రవిషయములు కానంబడుటలేదా? రామాయణగ్రంథము చరిత్ర కాజాలదా? మహాభారతము చరిత్ర కాదా? మనుస్మృతి మొదలుగాగల స్మృతులును, శాస్త్రములును సనాతనార్యజాతియొక్క సాంఘిక, నైతిక, ధార్మిక. వైజ్ఞానిక వైభవములయొక్క చరిత్రను చాటుటలేదా? క్రీస్తుపుట్టుటకుముందె రచింపంబడిన కౌటిల్యుని యర్థశాస్త్రమున్నది; కల్హణపండితునిచేరచింపబడిన రాజతరంగిణి యున్నది. ఇంక నిట్టిచరిత్ర గ్రంథము లనేకములున్నవి. తరువాత తరువాతకూడ రాజులచరిత్రలువ్రాయునట్టి పూర్వా

భ్యాసమునకలవడిన కవులు రచించిన హర్షచరిత్ర, విక్రమార్కచరిత్ర, పృథ్వీరాజవిజయము, రాసుచరిత్ర, బల్లాలచరిత్ర, కుమారపాలచరిత్ర, వస్తుపాలచరిత్ర, హమ్మీరమహాకావ్యము, మండలీకమహాకావ్యము, ప్రబంధకోశము, కీర్తికౌముది, సుకృతసంకీర్తనము, వేమభూపాలచరిత్రము మొదలుగాగల గ్రంథము లనేకములున్నవి. ఇట్టిపరిస్థితులు గమనించి చూడగా చరిత్ర వ్రాసికొనునట్టి యభ్యాస మార్యులలో నున్నట్లు స్పష్టమగుచున్నది. ఇట్టినిర్ణయమునే పలువురు పండితులు ప్రకటించియున్నారు. డౌ దొరగారు (Mr. Dow) తమ హిందూస్థానచరిత్రలో (History of Hindustan) నిట్లు వ్రాయుచున్నారు.

(1) "We must not, with Ferishta consider the Hindus as destitute of genuine domestic annals." (Mr. Dow).

(2) "It is incorrect to say that the Hindus never compiled history. The literature of the south abounds with local histories of Hindu authors" (Professor Wilson)

(3) "Rajatarangini, a history of Kashmere has clearly demonstrated that regular historical composition was an art not unknown in Hindustan" (Professor Heeren).

(4) "If we consider the political changes and convulsions which have happened in Hindustan since Mahamud's invasion and the intolerant bigotry of many of his successors we shall be able to account for the paucity of natural works on history, without being driven to the improper conclusion that the Hindus were ignorant of an art which was cultivated in other countries from almost the earliest ages. Is it to be imagined that a nation so highly civilised as the Hindus amongst whom the exact sciences flourished in perfection by whom the fine arts, architecture, sculpture, poetry and music were not only cultivated but taught and definied by the nicest and most elaborate rules, were totally unacquainted with the simple art of recording the events of their history, the characters of their princes and the acts of their reigns." Col. Tods "Rajastan"

(పారసీకచరిత్రకారుడగు ఫరిష్టా యనుబు పొరపాటున దురభిప్రాయపడినవిధముగా మనముకూడ పొరపడి యార్యులకు సక్రమమగు వంశావళిచరిత్ర లేదని తలంచకూడదు.) (డౌ దొరగారు)

2. హిందువులుచరిత్ర వ్రాసికొనలేదనిచెప్పుట చాలతప్పు. దక్షిణదేశమునందీనాటికిగూడ హైందవకవులచే రచింపబడిన స్థానికచరిత్రలెన్నెన్నియో గలవు. (ప్రొఫెసర్ విల్సన్)

3. కాశ్మీరదేశచరిత్రయగు రాజతరంగిణిని చదివిచూడగా సనాతనార్యులు క్రమమైన హిందూస్థానచరిత్ర వ్రాసికొనుట కలవడియుండినట్లును, చరిత్రలు వ్రాసికొనువిద్య వారికి తెలియనిదికానట్లును చక్కగా స్పష్టమగుచున్నది. (ప్రొఫెసర్ హీరెన్)

4. మహమ్మదు దండయాత్రలచే హిందూదేశమునకు కలిగిన మహా విప్లవములవల్లను, తరువాత వచ్చిన తురుష్కరాజుల యసహ్యా దురభినివేశమువల్లను సంభవించిన విపత్పరంపరల గమనించినచో నార్యులకుగల చారిత్ర వైరల్యమును కొంత సమర్థించవచ్చునేగాని మానవుడు గోచిపెట్టుకొన నేర్చినకాలమునుండి సర్వజాతులచే గడించుకొనబడిన చారిత్రగ్రంథనిర్మాణ మీయార్యులకు మొదలే తెలియదని తొందరపడి సిద్ధాంతీకరించుట గొప్పతప్పిదము. ఏమహోన్నతజాతియందు సమస్తశాస్త్రములు, సమస్తకళలు సమగ్రవైభవముతో పరిఢవిల్లెనో యేజాతియందు కోమలకళలనంబడు శిల్పవిద్యలు, కవిత్వము, సంగీతము మొదలగునవన్నియు సర్వపరిణతిని ప్రశస్తిని బడయుటయేగాక సూక్ష్మమై సునిశితమై యట్లే విపులమై విశదములైనసూత్రాదులచే నిర్వచింపబడి శాఖలు వేర్చుకొనుటకెంతో వీలుగా నిర్మింపబడెనో యట్టి విజ్ఞానసంపన్నమగు నీ యార్యజాతికి వారి రాజ్యమునందు సంభవించిన కృత్యములనేమి, వారి రాజులవైభవములనేమి, వారి పరిపాలనయందు జరిగిన కార్యములనేమి వ్రాసికొనంగల స్వల్పవికాసమే వారికి లేనట్లు తలంచుట న్యాయమా? (కర్నలుటాడు-రాజస్థాన్)

పండితాభిప్రాయము లిట్లు మనయార్యులు చరిత్రల వ్రాసినట్లే నిర్ణయించుచున్నవి. అట్లయినచో యాచరిత్ర లేమయ్యెను? నామమాత్రావశిష్టములెట్లయ్యెను? కారణమేమిగానోపునో చూతము. భారతయుద్ధానంతరము దేశమాతయొక్క దశావిపాకమువల్ల పరరాజులకు కన్నెఱ్ఱ జనించినది. మతవిషయిక దురభినివేశముచే గాథులు, వాండులులు, ఆఫ్ఘనులు, టర్కులు-వీరియొక్క బుద్ధులు, జాతిద్వేషభూయిష్ఠములై కుళ్లిపోయి కంపుపట్టినవి. కావున నానాటి కాపరరాజులు దేశములపై

మిడుతదండులవలె దొర్లిపడి సర్వసంపదలహరించుటయును, దేవాలయములు పాడువెట్టుటయు, నార్యమతావలంబకులను హింసించుటయు మొదలగు మహాకార్యములతో తనివిజెందక మనయార్యులు జీవితకాలమంతయు ధారపోసి తాళపత్రాదులమీద గంటములతో వ్రాసి తమ ప్రాణసమానముగా దాచియుంచుకొన్న గ్రంథభాండాగారములన్నియు తగులబెట్టించియున్నారు. పాపపుణ్యముల బరిగణింపక సర్వభక్షకుడగు అగ్నిహోత్రుడుతనక్రూరకరాళజిహ్వకలుమిన్నంటునట్లుగా విజృంభించి సర్వమును భక్షించెను. ఆనాటి కయ్యో! అచ్చుయంత్రములు లేకపోతెను గదా! మనయార్యు లాతాటియాకు పుస్తకముల నొక్కొక్కదానిని రచించుట కెంతశ్రమపడిరో, యట్టిశ్రమయంతయు భస్మమైపోయెను. కొందఱు చరిత్రకారులు 'తుర్కీరాజు' లిట్టివిధ్వంసము సేసియుండ రని సందేహపడుచుండుటచే తురుష్కులు వ్రాసినచరిత్రములనుండియే ప్రమాణముల నెత్తిజూపెదము. పురాతనకాలమందు భారతమాత సర్వసంపదలతో తులదూగుదినములలో నింకెంతవైభవముతో వెలుంగుచుండెనోగాని క్రీస్తుపుట్టునాటికే తత్పూర్వమే యార్యులకళాశాలలలోని పుస్తకభాండాగారములు మహావైభవోపేతములై వెలయుచుండెను. బుధగయలో తొమ్మి దంతస్థులుగల గొప్ప మేడలో "మహాగంధోలా" (మహాగ్రంథాలయము) యుండెను. "నలాంద" కళాశాలకుజెందిన ధర్మగంజిలో నింకొక తొమ్మిదంతస్థులమేడలో నింకొక భాండాగార ముండెను. ఓదంతపురిలోని గ్రంథాలయ మీరెంటిని మించినది. అపారమైన గ్రంథజాలమున్నది. దేశమునందున్న భాండాగారము లన్నింటిలో నగ్రగణ్యమై బరగుచుండెను. అట్టిభాండాగారమునకు తత్పూర్వ మలెగ్జాండరు భాండాగారమునకు (Alexandrian Library) సంభవించిన దుర్దశయే సంభవించినది—"భక్త్యారుకిల్జీ" రాజుయొక్క సేనానియగు మహమ్మదు బెంషాంసాయిబు దానినగ్నికి సమర్పించెను. సుల్తాన్ అల్లాయుద్దీన్‌కిల్జీ "అనహాల్వారా"లోని గొప్ప పుస్తకభాండాగారముల తగులబెట్టించెను. "కోహానా" లోని సంస్కృతగ్రంథ భాండాగారమును "ఫిరోజుషాటోగ్లాకు" తగులబెట్టించినట్లు "తారీఖుఫిరోజుషాహి" యను గ్రంథములో వ్రాయంబడియున్నది. ఇంతియేగాక "సైదుగులాముహుస్సేన్"యను తురుష్కచరిత్రకారుడు

తానువ్రాసిన "సైరల్ ముటాక్రీన్" యను గ్రంథములో నిట్లు ప్రకటించియున్నాడు:—

"సుల్తానులందఱిలోపల నౌరంగజేబు మతద్వేష భూయిష్ఠవిగ్రహము. హిందువుల భాండాగారములు, గ్రంథములు నెచ్చటెచ్చట నున్నను నెప్పుడెప్పుడు కనంబడినను తగులబెట్టుచుండుటే గాని మానుట లేదు."

టర్కులు "నిశాపురము" ముట్టడించి యందున్న సర్వభాండాగారముల నొక్కమారు నిప్పంటించిరట. చదువరులారా! మన గ్రంథములేమయ్యెనో కొంతకొంత మన మూహింపగలముగదా! ఇట్టిసందర్భములేమైన తటస్థించియే యుండనిచో, అక్బరుకాలమునాటికున్న "అబూల్ ఫాజల్" చరిత్రకారుడు "సనాతన హైందవచరిత్ర" వ్రాయుటకు సామగ్రి యెందుండి సంపాదించగలిగినాడని కర్నల్ టాడు (Colonel Tod) దొరగారు ఆబ్బురపడుచున్నారు. కావున మన కీవిధముగా చరిత్రలడుగంటిపోయినవి. లేకున్న సమస్తవిజ్ఞానసంపన్నమైన జాతి యేమి తమరాజులచరిత్రలు తామువ్రాయుట చేతగాకుండుటేమి? నమ్మ వీలుకాదు. బ్రాహ్మణముఖగుప్తములై, యలేఖ్యములై పరగుటచే వేదము లీకాలమువరకు నిలిచియున్నట్లు తోచుచున్నది లేకున్న వీనికి గూడ నట్టి దుర్దశావిపాకమే సంప్రాప్తించియుండుననుట కేమాత్రము సందియమక్కరలేదు.

## రాకపోకలు.

కావున కాలకర్మవశముచే మనయార్యులు చరిత్రలువ్రాసినను మనకక్కరత తీరినదికాదు. దానంజేసి మనకు సమగ్రమగు సామగ్రి కరవయ్యెను కాని యనాదికాలమునుండియు మన మితరదేశముల కేగుట యితరదేశస్థులు మన దేశమునకువచ్చుట ప్రాయికముగా జరుగుచుండెడిది. ఐతరేయబ్రాహ్మణమునందు సుదాసుడను చక్రవర్తి ప్రపంచకమంతయు జయించినట్లు వ్రాయబడియున్నది. మహాభారతముయొక్క యాదిపర్వమునందు పురూరవచక్రవర్తి పదుమూడుద్వీపము లేలినట్లు వ్రాయబడియున్నది. సభాపర్వమునందు యుధిష్ఠిరుడు రాజసూయయాగము గావించినప్పుడు రోమనులు (Romans) కానుకలగొని తెచ్చి చదివించిరట. ఇంతే యనాదికాలమునుండియు నితరదేశపండితులందరు

గూడ ఇండియాకువచ్చి చదువుకొనిపోవుచుండుటకలదు.(Dr. Enfield) డాక్టరు ఎన్ఫీల్డ్ క్రిందివిధముగా వ్రాయుచున్నాడు:—

"We find that India was visited for the purpose of acquiring knowledge by Pythagoras Anaxarches, Pyrrho and others who afterwards became eminent philosophers in Greece"

Dr. Enfield "History of Philosopy"

(ఆత్మజ్ఞానసంపాదనార్థము గ్రీకుపండితులు, పైతగోరసు, అనజార్కసు, పిర్హో మొదలగువారు ఇండియాకు వచ్చిరి. వీరే తరువాత తరువాత గ్రీసులో నాత్మవేత్తలై విలసిల్లిరి.) (డాక్టరు యన్ఫీల్డు)

కలియుగారంభకాలమందు మన యార్యావర్తము "టూరబాగసు" రాజుచే పరిపాలింపబడెడి "బేబిలోనియా" తో వర్తకవ్యాపారము జరుపుచుండెడిదట. సిథియానను (Scytheanus) యను వర్తకుడు బైబిలులోని దేవదూతలకు సమకాలికుడు. ఇతడెన్నియోమారులు వర్తకసంబంధములో నిండియాకువచ్చి ఆత్మవిద్య చదువుకొని యొక గొప్పవేదాంతగ్రంథమును రచించియున్నాడు. ఇంతియేగాక దశరథమహారాజు పరిపాలించునప్పుడుగూడ నయోధ్యాపట్టణమునందు సమస్తదేశములనుండి రాయబారులువచ్చి నివసించుచున్నట్లు రామాయణము సాక్ష్యమిచ్చుచున్నది. రోమనుదేశయోధులు చాలమంది పాండ్యరాజుకొలువులోనుండిరట. మధురాపట్టణముయొక్క కోటవాకిళ్లను రోమనులు కాపుదలసేయుచుండిరి. ఆర్యమహిషీరత్నములందఱును యవనచేటికలచే(Greek damsels)సేవింపబడుచుండెడివారు. ఆశోకునికాలమునాటికే యాతనిశాసనములందు సిరియాదేశము, ఈజిప్టుదేశము, మెసిడాందేశము, సీరినిదేశము,ఈపిరసుదేశములయొక్క రాజులనామధేయము లుదహరింపంబడియున్నవి. ఆదేశములందంతటనుకూడను తత్తద్రాజాస్థానములందు మనదేశపు రాయబారులు నివసించుచుండెడివారు. గ్రీకురాజధానియగు "అథేన్సు" పట్టణములో క్రీస్తుపుట్టుటకు 500 యేండ్లకు పూర్వమే అనగా 2500 ఏండ్లక్రిందటికాలమునకే కొంతమంది బ్రాహ్మణులు నివసించుచుండిరట. అగస్టసురాజ్యముసేయురోజులలో పాండ్యరాయబారితోకూడ కొందరు విప్రులు అథేన్సుకేగి

యుండిరని తోచుచున్నది. ఈవిధముగా భారతయుద్ధానంతరమందుపై త మార్యావర్తము పరరాజ్యముల గౌరవమునకుపాత్రమై వారిచే కప్పములంగొనుచు సమస్తవైభవములతో తులదూగుచుండెను.

భారతయుద్ధముజరిగిన కొన్నిశతాబ్దములకు ఆర్యావర్త మాయుద్ధపుధాకకు డీలుపడి, నిర్వీరమై బీదవారియుండెననుటకు సందియము లేదు. కాని పరరాజు లిట్టితరుణమునందు బీదవారినరాజ్యముల నాహుతిగొనక గౌరవించుట దుర్లభమని మనకు సందియము పొడమునచ్చును. ఏలయన రాజనీతి శాస్త్రనిర్ణయముప్రకారము చేరువనున్న రాజు చెడియుండినతరి ప్రక్కనున్నరాజులలోని బలవంతుడారాజ్యము గ్రసింపజూచుట సహజముగదా! అట్లే చుట్టుప్రక్కలనున్నరాజులు బీదవారిన యార్యావర్తమును భక్షింపక యెట్లువిడిచిరని కొందఱు ప్రశ్నింపవచ్చును. వారికిదియే ప్రత్యుత్తరము.

విజిగీష.

భారతయుద్ధము జరిగినను, తత్సంగ్రామమునం దనేక యోధానుయోధులు భీష్మ ద్రోణ కర్ణాదు లెందరో మడిసినను, దేశముల్లకల్లోలమై, నిర్వీరమై, బలహీనమైయున్నను తక్కుంగల యానాటికాలపుయోధులయందు శౌర్యాగ్ని నివురుగప్పినట్లు డాగియుండెనేగాని చల్లారిపోలేదు. ఆకలిగొన్నసింగము తాత్కాలికముగా కాలమునకు కట్టుబడి ప్రేలంబడుచున్నను, శత్రుమృగములచే పరిభవింపబడినప్పుడు ద్విగుణితాహంకారశౌర్యములతో విజృంభించుచందమున మనయార్యావర్తము డీలుపడియున్నను, నదనువేచి పైకి దాడివెట్టినచ్చిన ప్రతిరాజునుగూడ ధిఃకరించి పిమ్మట నధఃకరించి చించి చెండాడి పారదోలగలిగినది. ఇంతమాత్రమైనను శౌర్యవిజృంభణ మార్యజాతియందానాడు లేకున్నచో పరరాజుల కోడిపోయిన యార్యావర్తమీనాటికి ఏగ్రీసు సిరియా దేశములలోనో జేర్చంబడి నామమాత్రశిష్టమైయుండెడిది. ఎట్లనిన భారతయుద్ధమైన కొన్నిశతాబ్దములపిమ్మట "అసీరియా" దేశమున కకస్మాత్తుగా మహోన్నతసంపద లభించినది.ఆనాటికీ అసిరియా,మెసిడోని యా రాజ్యములవైభవము చుక్కలజూచుచుండెను. తరువాత తరువాత మెసిడోనియానుపాలించుటకువచ్చిన యలెగ్జాండరునకుగూడ హిందూదేశముపై దాడిపెట్టు సంకల్పబీజములైనను జనింపక పూర్వమే యసీరియా దేశ

మునకు ప్రప్రథమమునందు మనోరథములుద్భవించినవి. కాని యిట్టి మనోనిశ్చయము కొనసాగవలెను.అసీరియారాజ్య మున్నతదశామహోత్సవమునందుండినను సింహాసనముపై రాజులేడు."సమరీమను" (Samarimus) అను వీరయువతీమణి రాజ్యముసేయుచుండెను. ఈమె యఖండవైభవముతో యిప్పటికి 3300 యేండ్లక్రింద రాజ్యముసేసినది. రాజహర్మ్యముల రెంటిని నిర్మించినది. ఆరాజహర్మ్యములలోనె తరువాత 900 యేండ్లకు నలెగ్జాండరు చనిపోయినాడు. యూఫ్రటీసునది మీద వంతెనకట్టించినది. భూమిలో తూములువెట్టించి నదీజలమును రాజభవనములలోనికి తెప్పించుకొన్నది. ఇంక నెన్నియో మహాకార్యములగావించినది. ధర్మపరిపాలనసేసినది. ఈమె 'నీనసు' అను రాజకుమారుని భార్యామణి.తాను కోమలజాతికిజెందిన యబలాశిరోమణియైనను పౌరుషశౌర్యసంపన్నతయందీమెతో మగవారుసాటిరారు.తత్పూర్వ మేరాజులుకూడ నార్యావర్తమును మ్రింగుటకు బయలువెడల జాలకపోయినను తానుసాహసింపదలచినది. మూడుసంవత్సరములు కంటిరెప్పలు వాల్చకుండ ప్రయత్నములుగావించినది. లెక్కలేనిసైన్యములు కూర్చిపెట్టినది. సర్వము సన్నద్ధము గావింపబడినది. సేనానాయకపదవి నింకొకనికొసంగిన యెడల దూరదేశదండయాత్ర చెడిపోవునేమోయని సందియముజెంది తానే సేనానాయకత్వము వహించి చమూసమూహములు భూమియద్రువ నడపించినది. సైన్యములు కొన్ని కోట్లుండవచ్చునని చెప్పి కొందఱు చరిత్రకారులు లెక్కపెట్ట విడిచిరిగాని టీసియస్ (etesias) అను చరిత్రకారుడు 3,00,000 కాల్బలము, 5,00,000 గుఱ్ఱములు, 2000 పడవలు, లెక్కలేని యొంటెలు, బొమ్మయేనుంగులు యామెసైన్యమునందు గలవని వ్రాయుచున్నాడు. ఈసైన్యసాగరము పొర్లివచ్చి యార్యావర్తమును ముంచినది. కాని మేమిదివరకు వ్రాసినప్రకార మార్యయోధులయందు శౌర్యాగ్ని చల్లారిపోలేదు. సమరీమనురాణి 2000 పడవలతో సింధునదిలోని దండువిడిసినప్పు డార్యులు యుద్ధసన్నద్ధమైనట్టి పడవల 4000 ను సమకూర్చి సింధునదిలో బెట్టిరి. మన కారోజులలో పడవలకు కరవులేదు. ఆకాలమునాటికి (3300 యేండ్లకుపైగా) సింధునదిలో నే వేళచూచినను 40,000 పడ

వలాడుచుండెడివి. శౌర్యధైర్యముల కేమి సమరసామగ్రి కేమి వెనుక బడునదికా దీయార్యావర్తము.

కావుననే సమరీమను (Samerimus) రాణియొక్క సైన్యములన్నియు నార్యయోధులచే నోటువడిచెడి వలాయితము లయ్యెను. సైన్యములో నొక మూడవవంతుకూడ తిరిగి యిల్లుచేరలేదని చరిత్రకారులు వ్రాయుచున్నారు. ఇది యిట్లుండ సమరీమనురాణి యీయుద్ధమునం దేమయ్యెనో తెలియదు. కొందఱామె భగ్నమనోరథయై శత్రు సైన్యముల నడుమమడిసినట్లు తలంచుచున్నారు. కట్టా! దురాశ దుఃఖపు చేటుగా పరిణమించెను. ఆర్యశౌర్యసారము నసీరియారాణి తాను రుచి చూచుటయేగాక యితరరాజులకుగూడ రుచి చూపించెను. తరువాత చాలకాలమువరకే శత్రురాజులుగూడ దుడుకుగా దుముకుటమాని యూరకుండిరి. కాని కొంతకాలము గడచినపిమ్మట మెసిడోనియర్ భూపాలునికి తిరిగి పేరాసపుట్టినది. సమరీమనురాణికి సైన్యములు చాలయున్నను తానాడది గావున దండయాత్ర చెడగొట్టుకున్నది. నేను మగవాడనుగదా? చూతమని అలెగ్జాండరు చక్రవర్తి యిండియాపైకి దాడివెడలెను. పరిషియాదాటినతరువాత నలెగ్జాండరు తన సేనానాయకుల రావించి చమూతుపలారా! మనమే దేశమునకు బోవుచున్నామో తెలియునా! ఏపవిత్ర దేశమునందు బంగారవుటచ్చులు వీధులలో చిల్లపెంకులవలెపడియుండి మెరయుచుండునో యట్టి హిరణ్యభూమియగు యార్యావర్తము (బంగరుయిండియా) నకు పోవుచున్నా మని నవ్వుచు చెప్పెనట. కాని యేమయ్యెను ? చిన్నసామంతరాజ్యముపై తనప్రతాపము జూపసాగెను. ఇతను పోరసుచక్రవర్తితో యుద్ధమునకు తలపడెను. గాని పోరసుచక్రవర్తి సైన్యము లలెగ్జాండరు సైన్యములలో సగమైనను లేవు. దీనికి తోడు తక్షశిలా దేశాధీశుడగు మోఫిసు అను హిందూ రాజు 5000 సైన్యములతో నలెగ్జాండరు నకు తోడుపడెను. ఇంకను శశిగుప్తుడనురాజుకూడ సాయపడెను. పోరసుసైన్యము లతిస్వల్పములగుటచే నలెగ్జాండరెట్లో చచ్చిచెడి జయించెనేగాని వేరుగాదు. ఈపాటిజయమునకే యిద్దఱు హిందూరాజులు తోడ్పడవలసివచ్చినదిగదా. ఇంతవర కేదోవిచ్చుకమీాక బ్రహ్మాస్త్రమున్నట్టు అలెగ్జాండరు పోరసురాజు నోడించెను. ఈవర్తమాన మానాటికి మగధదేశ

మునందు పరిపాలనసేయుచున్న మహారాజగు మహానందునిచెవిసోకెను. మహానందు నూరకొనువాడుకాడు. తత్‌క్షణమే సైన్యముల నాయత్తపరుచుకొని తానుస్వయముగా సేనానిత్వమువహించి యలెగ్జాండరుపైకి దుముకబయలుదేరెను. మహానందమహారాజు మహోగ్రుడై రౌద్రావతారుడై దావాగ్నిసన్నిభంబగు సైన్యముతో తనమీదికి వచ్చుచున్నట్లు యలెగ్జాండరు విన్నంతనే గుండెలదిరి మనసుచెదిరి సంత్రస్తచిత్తుండై తనచమూనాయకుండగు "కైనాసు"ను పిలువబంచి కర్తవ్యమూహింపుమని యాజ్ఞాపించెను. "కైనాసు" స్వకీయపరకీయ బలాబలతారతమ్యముల చక్కగ నెఱింగియున్నవాడుగావున "పలాయనమే ప్రథమ కర్తవ్యము"ని తననిర్ణయమును యలెగ్జాండరునకు నివేదించెను. "అలెగ్జాండరు" అంతటిచక్రవర్తిగూడ తనకు గత్యంతరముగానక భగ్నమనోరథుడై చిన్నబోయి కొంపకు జేరెను. అట్లుగాక, కైనాసుసలహా వినక ముందునకొక్కడుగిడియుండెనా "సమరీకసు"మహారాణికి పట్టినదుర్దశయే యలెగ్జాండరునకు సంభవించియుండుననుట కేమాత్రము సందియములేదు.

ఇట్టి యభిప్రాయమును చరిత్రకారులు చాలమంది ప్రకటించియున్నారు. అట్టివారిలో నొకరగునట్టి సర్ విన్సెంటుస్మిత్తు(Sir V. Smith) దొరయిట్లు వ్రాయుచున్నారు:—

"Kainos and his fellow remonstrants may be credited with having prevented the annihilation of the Mecedonian army".

(అలెగ్జాండరునకు సలహాయిచ్చిన కైనాసు మొదలగు చమూపతులు, మెసిడోనియాసైన్యము పూర్ణాహుతిగాకుండ రక్షించిన యశస్సునకు పాత్రులగుచున్నారు.)

ఇట్లు మనయార్యావర్తము భారతయుద్ధముచే డీలుపడియున్నను పరరాజులకు జెనకవీలుగాక, కాలపరిపాకముచే బీదవారియున్నను, శౌర్య, తేజ,స్సంపదలయందు కొదువబడక యుండుటచేతనే సకలదేశములలో గౌరవమునకు పాత్రమయ్యెను. లేనిచో గౌరవింపబడునా? ఇట్లాశ్చర్యకరములగు సనాతనార్య సామ్రాజ్యములోని శౌర్యధైర్య సంపద్వైభవములు కొంతవరకు నిరూపించితిమి. ఇంకనార్యులు వలసరాజ్యములను ఒక్కొకచోటనే కాలమునందెట్లుస్థాపించుకొనిరో వరుసగా వివరించెదము.

# వలసరాజ్యములు.

ఆర్యులు భారతయుద్ధము జరుగుటకుపూర్వమే మనువులయాధిపత్యముక్రింద కొన్నివలసలు సాగించినట్లు వ్రాసియుంటిమి. ఇట్టి సంపత్తివలస లేనాడుజరిగినవో సరిగానిర్ణయించగల యాధారములు చాల తక్కువగా నున్నవి. ఎట్లయినను పరిస్థితులుగమనించి,సంపత్తివలసలలో చేరికయో,విపత్తివలసలలోచేరికయో ప్రతివలసరాజ్యవిషయమై నిరూపించెదము. వలసరాజ్యములందు ముఖ్యముందు పరిగణనీయమగు దేశము.

## ఈజిప్టు.

ఈజిప్టుదేశవిజ్ఞాన మతిపురాతనము. ఈ దేశచక్రవర్తులు త్రవ్విన కొలది భూమినుండి వెళ్లగిలి వచ్చుచున్నారు. ఇప్పటికి 7000 యేండ్ల క్రిందట రాజ్యముచేసిన రాజులకళేబరములు దొరుకుచున్నవి.అప్పటికే 7000 యేండ్లక్రిందటికాలమునకే రాజులు,రాజ్యములు,న్యాయములు, ధర్మములు,పరిపాలనాపద్ధతులు, మొదలుగాగల తేజఃపరిస్థితు లమరియున్నచోనట్టివారివిజ్ఞాన మింకనంతకు మున్నెన్ని సహస్రాబ్దముల క్రిందట మొదలుపెట్టబడి యుండవలెనోగదా! గనుక యీజిప్షియన్ జాతి కడు పురాతనమైనజాతి. కాబట్టి ఈ యీజిప్షియనులనుండి యార్యులు పుట్టినట్లు కొందఱు వ్రాయుటకు సాహసించిరి.కొందఱు విద్వాంసులు యీజిప్షియనులకును మనకును బాంధవ్యము కలదనుచున్నారు. కొందఱులేదనుచున్నారు.ఇంక మాసిద్ధాంతమును బయలుపరచెదము. ఆర్యులీజిప్షదేశమునకు సంపత్తివలస పోయిరి. అదియిప్పటికి 10,000 ఏండ్లక్రిందట జరిగియుండును. ఇట్టి యభిప్రాయమునే యీజిప్టుదేశచరిత్రకారుడగు బ్రూగ్షుబేగ్ (Brugsch beg) ప్రకటించుచున్నాడు. ఈజిప్షియనుల పురాణగ్రంథములలోనుగూడ"తమపూర్వులు హిందూమహాసముద్రము (Indian ocean) నద్దయున్న ‹‹పంతు›› (Punt) దేశమునుండి అమాను, హోరు, హాథరు (Amon, Hor & Hathor) యను వీరుల యాధిపత్యముక్రింద యీజిప్టునకు వచ్చినట్లు వ్రాయంబడియున్నది. ఈపంతుదేశమే యీజిప్షియనులచే" దేవభూమి"(Land of Gods)గా నెన్నంబడుచున్నది. ఈ ‹‹పంతు›› భూమియేది ? మాకు తోచినంతవరకు ‹‹మోరేపంతు, ఖోడేపంతు›› యనంబడు వారలుగల మహారాష్ట

భూమియైనను కావలయును. పంతు(ఏకవచనము)పంతులు (బహువచనము) శబ్దములు నామధేయములకుగల యాంధ్రులైననుగావలెను. చిరకాలమువరకు పంతుదేశము యెచ్చటిదో విస్పష్టముగా దెలియకుండెను గాని కొన్నివర్షములు క్రిందట డెరలుబబ్రీ (Derel Babri) లో రాణీహాస్లీటాపు(Queen Haslitop) దేవాలయములో క్లిష్టప్రతిమశాసనము విప్పిచదువగా «పంతు" దేశ మార్యావర్తమని తేలినది. మన దేశాచారములకును వారి యాచారమునకును చాలసంబంధము కలదు. మన దేశములోని శివాలయములయందుగల శివలింగములు వారికినిగూడగలవు. ఈజిప్టులో అమ్మోన్ కోవెలలో ఫాలాకు (Phallus)లింగములుగలవు. ఈ దేవాలయమునకే యలెగ్జాండరు (Alexander) చక్రవర్తి యాత్రగావించెను. ఇది యేమివిచిత్రమోగాని యీజిప్టులో "అమ్మోన్" కోవెలలో శివలింగములున్నట్లు చెన్నపట్నమునద్ద తిరువత్తూరులోగల యొక సుప్రసిద్ధమగు «అమ్మోన్ కోవెల"యందుగూడ శివలింగము లనేకములుగలవు.

«ఉదయగిరి ముపేతం భాస్కరం పద్మహస్తం" యని మనము చెప్పునట్లు వారుకూడ సూర్యుడు పద్మహస్తుడని ధ్యానించుచున్నారు.

శివునకు ప్రదక్షిణములు గావించినచో శివుడు సంతానము దయసేయునను నమ్మకము యీజిప్టులోగూడగలదు. కావుననే నేటికిగూడ "అమ్మోన్" కోవెలలో నారీమణులు సంతానార్థమై ప్రదక్షిణములు సేయుచుందురు.

అబిడాసు సియాసు (Abydos, Sais) దేవాలయములందు గల శాసనములుగూడ యీజిప్షియను లార్యావర్తజాతియని సాక్ష్యమిచ్చుచున్నవి. ఇంతియగాక (Blumen bach) బ్లూమెన్‌బకు యను పండితుడు యీజిప్షియనుయొక్క తలపుర్రెను బెంగాలిబాబు తలపుర్రెనుపోలిచి చూచియు గూడ యీజిప్షియన్ జాతి యార్యజాతి యని నిర్ణయించియున్నాడు. ఇంతియేగాక సనాతనచరిత్రకారులగు హిరాడటసు, ప్లెటోసాలన్, పైతగోరసు, ఫిలోస్ట్రాటసు, మొదలగువారందఱు గూడ నిదే సిద్ధాంతమును బలపఱిచియున్నారు.

## —ఆఫ్రికా.—

ఆఫ్రికాఖండములోని, నూబియా, అబిసీనియా,సనారు,డరఫరు,

డంగోళా దేశములుచేరి «ఏథియోపియా'' యని పిలువంబడుచున్నవి. ఈ దేశమున కార్యులేనాడుపోయిరో చక్కగా తెలియుటలేదుగాని కూవరు (Cuveir) చరిత్రకారుడును, సింసిలుసు (Syncellus) పండితుడును యార్యులెథియోపియాకు «అమినోఫిసు'' కాలములో యిండియానుంచి వలసవచ్చినట్లు నిర్ణయించియున్నారు. ఇయ్యదిగాక చాల పురాతనపు వలసయే ఏథియోపియనులు సింధూనదీ ప్రాంతమునుండి వచ్చిన జాతియని «యూసిబసు'' (Eusebius) చరిత్రకారుడు వ్రాసియున్నాడు.

ఫిలోసాటసుపండితుడు (Philostratus) వ్రాసినచరిత్ర ప్రకారముగా యెదియోపియనుజాతి వలసకు పూర్వ మిండియాలో నున్న రోజులలో యెవరినో యొకచక్రవర్తిని చంపినందున యార్యావర్తమునుండి తరిమివేయబడి «యెధియోపియాకు'' వలసబోయిరని నిర్ధారణ గావింపబడినది. ఆఫ్రికాలోని చాలపట్టణములకు జిల్లాలకు నదులకు గిరులకు నామధేయము మన దేశములోనివే. ఆర్యనామధేయములు - సంస్కృతభాష:—

We find Hindu names of towns at the esturies of Gambia and Senegal rivers, the Tamba Cunda and other Cundas. (Col Tod)

A curious list of names in the interior of Africa mentioned in Parks' Second Journey are shown to be all sanskrit and most of them actually current in India to the present day. (Asiatic Journal Vol. 4 P 825)

(గంబియా సెనగలు నదీభాగములందును తంబఖండము మొదలగుఖండములందునుగల పట్టణములపేర్లన్నియు హిందూనామధేయములై యున్నవి— (టాడు)

(పార్కుచేసిన ద్వితీయయాత్రలలో నుదహరింపబడిన యాఫ్రికాలో నామములు సంస్కృతభాషలో నున్నవి. కొన్నిపేర్లిప్పటికిని యిండియాలో వ్యవహరింపబడుచున్నవి— (ఆసియటిక జర్నలు)

ఇంతయేల? యబిసీనియనులు తమపూర్వులు "యభూసిన"నదీ తీరమునుంచి వచ్చినారని వ్రాసుకొనియున్నారు గాని అభూసిననదికి (Abuisin) వారిభాషలో సింధునదియని యర్థము. ఇంక నేమిసాక్ష్యముకావలెను?

౭ పరిషియా. కు

పారసీకు లిండియానుండియే పరిషియాకువలసపోయినట్లు యిదివరకే "ఆర్యస్పర్ధ" యను ప్రకరణములో నిరూపించియున్నారము. జోరాస్త్రి యనులంకకుకూడ మాట్లాడు రెండుభాషలోని ప్రతి ౧౦ మాటలలో ౭ మాటలు సంస్కృతభాషలోనివేయని జోన్సు (W. Jones) పండితుడు వ్రాసియున్నాడు. ఆర్యులనుండి పారసీకులు భారతయుద్ధమునకు చాలపూర్వమే చీలిపోయి యుండవలెను. అట్లు చీలి వలసపోవుటకు కారణములిదివరకే ౧౦౫వ పేజిలో వ్రాయబడి యున్నవి. వైదికార్యమతముతో విరోధమే కారణముగాని వేరుగాదు. జోరాష్ట్రరవతరించిన కాలము చక్కగా తెలియుట లేదు. భారతయుద్ధమునకు చాలపూర్వమే ద్వాపరములో పుట్టినట్లుతోచుచున్నది. దీనివిషయమై పండితులు భిన్నాభిప్రాయులై యున్నారు.

జాంథసు (Janthus of Lydia) యను పురాతన గ్రీకుచరిత్రకారుడు క్రీ॥ శ॥ పూర్వము 470 యేండ్లక్రిందట (ఇప్పటికి 2500 యేండ్లక్రిందట) వ్రాయుచు జోరాష్ట్రసు ట్రోజన్ యుద్ధము (అనగా క్రీ॥ శ॥ పూర్వము 1800) నకు 600 యేండ్లు పూర్వముండినట్లు వ్రాయుచున్నాడు. ఇది 4500 యేండ్లు లెక్కపెట్టుచున్నది. కాని తరువాత వ్రాసిన అరిస్టాటిల్ అనడాగ్జస్ (Aristotle & Andoxus) యను చరిత్రకారులిట్లుగాక ట్రోజన్ యుద్ధముగాకముందయిదారు వేలయేండ్లకు పూర్వమే జోరాష్ట్ర రనతరించినట్లు వ్రాయుచున్నారు. వ్యాసులవారి జోరాష్ట్రరుతో టర్కస్టాన్‌లోని బాకు (Balhk) పట్టణమందు మహోత్తరమగు మతవిషయక వివాదము గావించెనట. ఇది యిట్లుండ అహూర్మజదు జోరాష్ట్రరుతో నిట్లనుచున్నాడు:—

"చూచితివా! మీమనుష్యుల కెటువంటి చక్కని ఫలవంతమగు దేశమునొసంగితినో చూడుము. జమషదు (సేనాని) యీమూకలను తనవెనువెంటగొని తూర్పునయున్న కొండ దేశముచుండిదిగి యీమైదానములోనికి జారివచ్చినప్పుడు యిచ్చట మృగములుగాని యడవులు లేవు ఇచ్చట "పరిషియాకు" తూర్పునయున్న 'కొండదేశ' మన్నచో కాశ్మీర, కాబూలు మొదలగు దేశములై యుండవలెను. "మైదానము" పరిషియాకావలెను.

అసీరియను లందరు హిందువులు. వారిచక్రవర్తి పేరు, బలిమహారాజు. ఈతడు కంబోడియానుంచి గ్రీసువరకుగల రాజ్యమున కధిపతిగా నుండెనట. చాలిడియానులు, బబిలోనియనులు,కొలిషియను లందఱుగూడ యార్యులనుండియే పుట్టిన జాతులని కౌంటుజర్నసుబోర్నా (Count Jornas Jerna) యను చరిత్రకారుడు వ్రాసియున్నాడు.

## టర్కుస్టాన్.

మనపురాణములలో "తూర్వ"లని పిలువంబడిన జాతి యార్యావర్తమునందు శపింపబడి తమయాస్తికి వారసత్వపు హక్కులు పోగొట్టుకొని యిచటనుండి వలసబోయి టర్కుస్టాన్‌లో చేరిరి. చంద్రవంశపురాజులును సూర్యవంశపురాజులును తమతమ రాజ్యములలోని జనులను కొందఱినీమధ్య యేషియా దేశములకు పంపుచుండెడివారు. టర్కుస్టాన్ దేశమునకు "టర్కు" యను యాతని పేరునుండి నామధేయము వచ్చినట్లు చెప్పుచున్నారు గాని యిది మనము త్తరకురుదేశమని పిలుచు దేశము కావలెను. ఏలయన గ్రీకుచరిత్రకారు లీదేశమును "ఉత్తరకురు" స్థానమని పిలుచుచున్నారు. కావున యిది "ఉత్తరకురుస్థానమే" కావలెను. ఈశబ్దమే పర్యాయతీన "ఉ" రు॥లోపించి" "తరకుస్థాన"మని పేరువహించియుండును. కురుదేశమును కొనిపోయి తురకదేశములో కలిపినామని మాచదువరు లబ్బురపడ నక్కరలేదు. కురురాజగు ధృతరాషునియత్తవారి గాంధార (Kandahar) దేశముగూడ నిచ్చటిదియే భారతయుద్ధకాలమునాటికే ద్వాపరములోనే యార్యసామ్రాజ్యము సప్తసింధూదేశములనుండి విస్తరించి పరిషియావరకు వ్యాపించియుండినది. ఆర్యరాజ్యము పరిషియా మొదలుకొని కాంభోజ (Combodia) దేశమువరకు వ్యాపించియున్నది. కావుననే గాంధారిని ధృతరాషున కిచ్చి పెండ్లి చేసిరి. ఆర్యసామ్రాజ్యముయొక్క ఈ యఖండవైశాల్యము చాలమట్టు కిటీవలవరకుగలదు. అలెగ్జాండరు చక్రవర్తి ఇండియామీదికి దండెత్తివచ్చినప్పుడు గూడ పరిషియా,టర్కుస్టాన్,జబూలిస్టాన్,శీస్టాన్, ఆఫిగనిస్టాన్ మొదలగు తురకదేశము లన్నియు హిందూరాజులచే పరిపాలింపబడుచుండినట్లు వ్రాసియున్నాడు.కౌరవులు యాదవులు బాలిశులుయీమధ్యయేషియాలో రాజ్యముచేసిరి.యాదవులురాజ్యముసేయు నాటికీరాజ్యము గజినీమొదలుకొని సామరఖండమువరకు వ్యాపించినది.

మహాభారతయుద్ధమైన చాలశతాబ్దములకు “ఇస్లాము” మతము విజృంభించినపిమ్మట యాదవపరిపాలనము ముగిసినది. బాక్ట్రియాలో రాజ్యముచేసిన రాజులందఱు హిందువులని మేమిదివరకే వ్రాసియున్నాము. (జబిస్టాన్ పత్రము):—

## సైబీరియా.

సైబీరియా దేశముగూడ యాదవులచే పరిపాలింపబడుచువచ్చెను. భారతయుద్ధమునకు పూర్వమే యాదవులచ్చటికి వలసపోయిరి. అట్లువలసకేగి యచ్చట రాజ్యమును స్థాపించుకొని వజ్రపురమును దానికి రాజధానిగా నుంచుకొని పరిపాలించుచు వచ్చిరి. మనకు తెలిసినంతవరకు ముగ్గురు యాదవరాజులు మొదట నచటికేగిరి. వారు (1) వర్ధమానుడు (2) గాధుడు (3) శంభుడు వీరు శ్రీకృష్ణునికి కుమారులైనట్లును, యందులో జ్యేష్ఠుడగు వర్ధమానుడు మొదటసింహాసనమెక్కినట్లును వ్రాయబడియున్నది. శ్రీకృష్ణనిర్యాణకాలమునకు వీరందఱు వజ్రపురమునుంచిబయలుదేరి ద్వారకకు వచ్చినట్లు హరివంశము విష్ణుపర్వము (97) నందుగలదు. ఈయాదవ కుమారులే జబూలిస్టాన్ సామరఖండమువరకు వారిరాజ్యమును విస్తరించుకొనిరి. మేము వ్రాయువ్రాతలు కొందఱకు విపరీతముగా దోచిన దోచవచ్చునుగాని నిజమున కెంతమాత్రము దూరముగావు. ఏలయన యీనాటికింగూడ సైబీరియా పిన్లండు దేశములలో “శ్యామయాదవులు” “జాడలు” అనుపిలువంబడు జాతులున్నారు. (Mr. Ramaset and Klaproth) రేముసేటు క్లాప్రాతుయనువారు సైబీరియన్ వాఙ్మయమును పరీక్షగావించి యిట్లే నిర్ణయించియున్నారు. ఈయాదవులు బేబరుకాలమునరకీగతి మహత్తరవైభవముతో రాజ్యము సేయుచుండిరి.

## బర్మా, సైయాం, సుమత్ర, జావా, బోర్నియో.
## Burma, Siam, Sumatra, Java, Borneo.

బర్మాదేశమునకు సువర్ణభూమి యనిపేరు. ఇదియే భర్మ (సువర్ణము) దేశమైనది. నామధేయము సంస్కృతపదము. ఈరాజ్యమునకు వలసపోయిన జాతివారాంధ్రులు. అశోకచక్రవర్తిగూడ భర్మాదేశములో ప్రోమువద్ద తోరక్షేత్రాలో చిన్నరాజ్యము స్థాపించుకొనెను. బర్మాలో “ధర్మసాధ్” యనుధర్మగ్రంథము మనుస్మృతికి నకలు. క్రీస్తు॥ శ॥ త

రువాత 300 యేండ్లకు కొంతమంది యిచటనుండిబర్మాకేగిరి. ఇట్లే కొచ్చిన్ చైనా మొదలగు దేశములుగూడ నార్యులచే సంపాదింపబడినవి.

సైయాము దేశములో క్రీ॥ శ॥ 450 సంవత్సరమునందు కౌండిన్యుడను రాజు పరిపాలించుచుండెను. 502-509 వరకు వృద్ధిరాజు రాజ్యముసేసెను. వృద్ధిరాజా స్థానములం దనేకబ్రాహ్మణులు విద్వాంసులుండిరి. క్రీ॥ శ॥ 600 వరకు వైదికార్యమతమే దేశములో మతముగానుండెనుగాని క్రీ॥ శ॥ 603లో గుజరాతురాజు 7000 మందిజనులతో సైయాంజావాద్వీపములలో దిగి బౌద్ధమతము స్థాపించియున్నాడు. సైయాములో “ఓంకారవాడ” యను గొప్పదేవాలయముగలదు. ఇది మూడుమైళ్లు వైశాల్యముగలది ఎన్నెన్నియో ప్రాంగణములు కొలువుకూటములు మేడలు గలిగి ప్రపంచకమునందున్న కట్టడములన్నింటిలో చాలవరకు మహాద్భుతకరముగా బరుగుచున్నది. ఈదేవాలయము యొక్క గోడలమీద రామాయణములోని ప్రతిమలు చెక్కంబడియున్నవి. వైదికమతసాంప్రదాయప్రతిమలు గలవు. కాని యీగొప్పదేవాలయము పూర్తిగాకమునుపే బౌద్ధమతము సైయాములోని కవతరించుటచేతగాబోలు బౌద్ధమతసంబంధమగు బొమ్మలుగూడ వానిప్రక్కనే చెక్కంబడి యున్నవి.

క్రి॥ శ॥ 15వ శతాబ్దములో సైతము జావాద్వీపము “పరమేశ్వర” మహారాజుచే పరిపాలింపబడుచుండినట్లు అల్బ్యూకర్కుదొర (Albu querqe) చెప్పుచున్నాడు.

జావాద్వీపము భారతయుద్ధమునకు తరువాత నార్యులచే నాక్రమించుకొనబడినది. ఆనాటికే గంగానదినుండి సింహళమునకు సింహళమునుండి జావాకు జావానుండి చైనాకు పడవలవర్తకము హిందువులచే మహావైభవముతో సేయబడుచుండెను. జావాద్వీపమునకు వలసపోయిన వారాంధ్రులు. ఈయాంధ్రులు చిరకాలము జావాలో రాజ్యము సేసిరి. తురకచరిత్రయగు టజియటులు అంసాల్ (Tazi at ul-Amsar) అను గ్రంథములో కూబ్లాయిఖాన్ యను నవాబు 691-వ ఘసలీలో (1294)లో జావాద్వీపముపై దండెత్తినప్పుడు జావాలో రాజ్యము చేయుచున్న శ్రీరామచక్రవర్తి కుబ్లాయి ఖాంతో సంధిచేసుకొన్నట్లు వ్రాయబడియున్నది.

మహాభారతము శాంతిపర్వములలో శుకోత్పత్తియను యధ్యాయమునందు శుకమహర్షి యమెరికాదేశమున కేగి తిరిగివచ్చునప్పుడు నా దేశములో కొన్నాళ్లుండినట్లు వ్రాయబడియున్నది.

బోర్నియోద్వీపముకూడ జావాద్వీపమువంటిదె. ఇదికూడ **హిందూ**రాజులచే పరిపాలితమే. ఇచటిసాంప్రదాయములు, గుళ్లు, గోపురములన్నియు యార్యులననుకరించుచున్నవి. చీనా దేశరాయభారియగు ఇట్సింగు(Itsing)బోర్నియోద్వీపము చూడపోయినప్పుడు మహాసేనుడను **హిం**దూరాజు దానిని పరిపాలించుచుండెను. ఇంతయేల మొన్నమొన్నటివరకునుగూడ అల్బూకర్కు 1510. A.D. లో చూచినప్పుడుగూడ **హిం**దూరాజులే రాజ్యము సేయుచుండిరట.

సుమత్రద్వీపములయందు వైదికమతము, సంస్కృతభాష, ఆర్యసాంప్రదాయములు, సంపూర్ణముగా తేజరిల్లుచున్నవి. బోర్నియోద్వీపమునందు మహాసేనుడు రాజ్యము సేయుకాలములో సుమత్రద్వీపము శ్రీభోజునిచేతనున్నూ, జావాద్వీపము కాళింగునిచేతనున్నూ, పాలింపబడుచుండెను.

## చైనా, జపాన్.

చైనాశబ్దము సంస్కృతపదము. చైనాకును **హిం**దూదేశమునకును సంబంధ మతిపురాతనము. మనపురాతన గ్రంథములలో సైతము చీని చీనాంబరములని వర్ణింపబడియున్నవిగదా! ఆనాటికే చైనా పట్టు గుడ్డ లిప్పటివలెనే యిండియాకు వచ్చుచుండెడివి. రామాయణములో సైతము చీనాంబరము లుదహరింపబడియున్నవి. ఇంతయేల చీనాదేశముయొక్కయు, టార్టరీ దేశముయొక్కయు ప్రజల వంశావళు లన్నింటిలో మొదట తాము పురూరవ చక్రవర్తినుండి యుదయించినట్లు వ్రాసికొనియున్నారు గనుక చైనాజాతివారలే తాము హైందవుల మని వ్రాసుకొనుచుండగా మనకితర సాక్ష్యమేమికావలెను? ఇట్లుండ 'షూకింగు' (Shuking)యను చీనావంశావళి గ్రంథములో తాము క్రీ॥ శ॥ పూర్వము 2900 యేండ్లకు కాశ్మీరము పంజాబు దేశములనుండి "ఫోహి' (Fohi) యను నాయకుని యాధిపత్యముక్రింద యిండియానుంచి చైనాకువచ్చినట్లు వ్రాయబడియున్నది. పూర్వమందొకానొక కాలములో "లోయంగు" (Lo yang) జిల్లాలో 3000 సన్యాసులు, 10,000,

యార్యకుటుంబములుండినట్లు "వోకకూర"(Okakura) యనుచరిత్రకా రుడు వ్రాయుచున్నాడు. ఇంతయేల చైనావారిమతమగు బుద్ధమతము నునదేగదా! చీనారాజాస్థానమునందు హిందూదేశరాయబారు లున్న ట్లు చీనాచరిత్రకారులు వ్రాసియున్నారు. క్రీ॥ శ॥ పూర్వము 700 యేం డ్లకుముందే చీనాకును యిండియాకును సముద్రవ్యాపార మారంభ మాయెను. అప్పటికో లేక అంతకుముందో హైందవనావలు చీనా దేశపురేవులలో నడయాడుచుండెను. ఈక్రింద నుదహరింపబడిన బా టసారులు చీనాదేశములకు పోయియుండిరి.

౧. క్రీ॥శ॥200 కధియవారులోని రుద్రదమనుడను రాజుయొక్క రాయభారులు చీనారాజునకు కానుకల గొనిపోయిరి.

౨. క్రీ॥ శ॥ 398 శాక్యరాజగు అమితోదనుడను రాజుయొక్క చుట్టము బుద్ధభద్రుడు చైనాకేగెను. ఇతడు ఉత్తరహిందూదేశము,కొచ్చి చైనాలలోగుండా చైనాకు పోయినట్లు తోచుచున్నది.

3. క్రీ॥శ॥420 సంఘువర్మ చైనాకు పోయెను.

౪. క్రీ॥శ॥424 గుణవర్మ (కాబూలురాజు మనుమడు) సముద్ర ముమీద ప్రయాణముచేసి సింహళము జావాద్వీపముల దర్శించి చైనా దేశమున కేగెను.

౫. క్రీ॥శ॥ 433 భిక్షు నిదానపును గ్రంధములో సింహళద్వీపము నుండి కొందఱు భిక్షులు 'నాంది' యను పడవలలో చీనాకువచ్చిరి.

౬. క్రీ॥శ॥434 టిస్సరా యను బౌద్ధుని యాధిపత్యముక్రింద నింకకొందఱు బౌద్ధయోగులు చైనాకు వచ్చిరి.

౭. క్రీ॥ శ॥ 438 ఎనుమిదిమంది భిక్షులు తిరిగి చైనాకువచ్చిరి.

౮. క్రీ॥ శ॥ 526 "చైయాటావు" వ్రాసినచరిత్రప్రకారము దక్షి ణహిందూదేశమునుంచి "బోధిధర్ముడు" చైనాకువచ్చెను. ఆతనికి "నాంకింగు" పట్టణములో గొప్పస్వాగతమిచ్చిరి.

౯. క్రీ॥శ॥ 536 "క్వాయుగ్" చరిత్రప్రకారము పరమతియను మాల్వా (ఉజ్జయిని) దేశస్థుడు చక్రవర్తి "యూ"చేత నాహ్వానింపబడి ,,వజ్రబోధి" చనుదెంచినప్పుడే తానుకూడ చైనాకు వచ్చిచేరెను. ఇట్లు చైనాకు మనకు తరుచుగా రాకపోకలుండెడివి.

చీనా దేశమునకు సముద్రముమీద పోవలెనన్నచో తామ్రలిప్తి రేవుగుండా పోవుచుండెడివారు.

చీనా దేశ యాత్రికుడగు 'హ్యూయనిసంగు'(Hiuen Tsiang)ఇండియా దేశమునకువచ్చి తిరిగి చైనా దేశమున కేగుచున్నపుడు అస్సాం దేశపు రాజగు భాస్కరవర్మ యాతనికి రాజభటుల తోడొసంగి చైనా దేశమునకు తిరిగి పంపించెను. అదేప్రకారము (Itsing) యిట్సింగు యాత్రికుడుగూడ తామ్రలిప్తి రేవునుంచి బయలుదేరి చైనాకు చేరెను. ఈ యాత్రలు రెండును యేడవశతాబ్దమునందు జరిగినవి.

—జపాను—

జపాను దేశముగూడ నిట్టిదియే. ఆదేశమునందు సైతము బౌద్ధమతమే రాజమతము. వారికిని మనకును చాల సంబంధములు గలవు. మనభాషలోవలె వారిభాషలో సైతము ద్వ్యర్థి కావ్యములు గలవు. చాలమంది చైనాకు వెళ్లుచు మధ్య జపాను దేశమునకు సముద్రముమీదపోయి పిమ్మట చైనాకేగుచు వచ్చిరి.

హిందూదేశమునుంచి బ్రాహ్మణుడు బోధిసేనభారద్వాజుడనువాడు కొందఱు బ్రాహ్మణుల వెంటపెట్టుకొని కొచ్చిన్ చైనాగుండా పోయి జపానులోని యొసాకా (Osaka) నగరము చేరి పిమ్మట నారా (Nara) పురమున కేగి యచ్చట జపాను దేశీయులకు సంస్కృతభాష నేర్పెను. ఇప్పటికి వారిమఠ మక్కడ గలదు. ఈకాలమునందే జపాను అక్షరము సృష్టింపబడినవి: సంస్కృతభాషావిధానము ననుసరించియే జపాను అక్షరములు నిర్మింపబడినవి. బోధివర్మ జపాను దేశమున కేగి "షోటోకు (Shotoku) యను జపానురాజుతో వాక్యార్థము గావించెను. ఇంకొకబాటసారి "శుభకరు"డనువాడు "కుమెడేరా" (Kumedera) దేవాలయములో బుద్ధతంత్రములు వదలిపెట్టిపోయెను. జపాను దేశములో హోరిమిజు దేవాలయము (Horimizi temple) లోని పౌరోహితులు జదివెడి మంత్రగ్రంథములు బెంగాలిభాషలో వ్రాయబడియున్నవి. క్రీ॥ శ॥ 799 జూలై నెలలో యిండియాదూది జపాను దేశమునకు చేరినట్లు వారియొక్క చరిత్రగ్రంథములందు గలదు.

## యూరోపు.

గ్రీకు దేశమునకు ఆర్యావర్తమునకు గల బాంధవ్య మిదివరకే వ్రాసియుంటిమి. ఆ దేశములోని విద్వాంసులందఱు ఆర్యావర్తమున కరుదెంచి సమస్తశాస్త్రముల చదువుకొని పోవుచుండెడివారు. ఇంత యేల భారతయుద్ధమునాటికే యార్యావర్తసామ్రాజ్యము గాంధారము (Kandahar) యుత్తరకురుస్థానము (Turkistan) వరకు వ్యాపించినట్లు వ్రాసియుంటిమిగాని నిజమున కంతకుముందే యెంతో కాలమునాటికి గ్రీసు దేశముగూడ యార్యావర్తములో చేరియుండె నడుట కేమాత్రము సందియము మాకు కానంబడదు. ఎట్లనిన అసీరియారాజగు 'బలి' (Bali) రాజు రాజ్యము సేయునాటికి యార్యరాజ్యము గ్రీసునుండి కాంభోజమువరకు వ్యాపించి (Greece to Combodia) యుండినట్లు (Profesor Maurice) ప్రొఫెసరు మారిసుగారు తలంచుచున్నారు. ఇట్లుండ (Profesor Pococke) పోకొకుదొరగారు (India in Greece) అను గ్రంథమునందిట్లు వ్రాయుచున్నారు.

"I shall demonstrate that these evidences were but the attendant tokens of Indian colonization with its corresponding religion and language. I shall exhibit dynasities dis appearing from western India appear again in Greece. Clans, whose martial fame is still recorded in the faithful Chronicles of N. W. India as the gallant bands who fought upon the plains of Troy". **India in Greece P. 21**

Not only her language, but her philosophy, her religion, her rivers, her mountains, her tribes, her subtle turn of intellect, her political institutes and above all the mysteries of that noble land irresistably prove her colonization from India. The premitive History of Greece is the premitive History of India. **India in Greece P 19.**

(ఈ గ్రీసు దేశములోని నిదర్శనములన్నియు హైందవమతముతోడను, హైందవ వాఙ్మయముతోడను సమేతముగాన గ్రీసు దేశమున కవతరించిన యార్యవిజ్ఞానము యొక్క చిహ్నములే యని నేను ఋ

జువు సేయగలను. పడమటియిండియాలో న స్తమించిన రాజవంశములు తిరిగి గ్రీసు దేశములో నుదయించినట్లు నేను నిదర్శనములు జూపెదను. ఏవీరయోధులుయొక్క శౌర్యప్రతాపాగ్ని తేజ ముత్తరహిందూస్థాన గాథావళియందు కొనియాడబడి వెలుంగుచుండెనో యావీరయోధులే “ట్రాయి” రణరంగమునందు పోరాడినట్లు జూపించెదను. (ఆర్యమాత) తనభాష నేగాక తనవిజ్ఞానమును,తనమతమును, తన నదులను, తనకొండలను, తనజాతులును, తనసునిశితమేధాశక్తిని, తనరాజ్యాంగసరణిని ఇదియదియననేల యీమహనీయ గ్రీసుదేశమందలి సర్వోన్నతినిగూడ స్వయముగా దానమొసంగినట్లు ప్రబలసాక్ష్యములు గలవు. గ్రీసుదేశ సనాతనచరిత్ర వ్రాసిన యిండియాదేశ సనాతనచరిత్ర వ్రాసినట్లేసుమీ!)

ఆర్మేనియాదేశము ‘ఆర్యమణి’ దేశము. దీనిలోనికార్యులు భారతయుద్ధానంతరము వలసవచ్చిరి. దీనికి నిదర్శనముగా (Encyclo pedia Brittanica) యను విజ్ఞానసర్వస్వగ్రంథములో నిట్లు వ్రాసియున్నది:-

Between 600 and 640 B. C. Armenia was conquered by an Aryan people who imposed their language and possibly their name also upon the vanquished. **Encl,Brittanica P. 687.**

(క్రీ॥శ॥600-640 పూర్వము ఆర్మేనియాదేశ మార్యులచేజయింపబడినది. అప్పుడార్యులు తమభాషను పరాజితులకొసంగుటయేగాక తమపేరుగూడనిచ్చిరి.)

జర్మనీదేశము చాలాకాలముక్రిందట నార్యబ్రాహ్మణులచే నాక్రమించుకొనబడియున్నది. సంస్కృతములోని ‘శర్మన్’ శబ్దమునకును ‘జర్మన్’ శబ్దమునకు చాల సాదృశ్యముగలదు. శకారమునకు ప్రాయికముగా జకార మాదేశ మగుచుండును మనుజుడు-మనుష్యుడు. ఆర్యులకు మనువులున్నట్లు వారికిగూడ మనువులుగలరు.

German mythology recognises Manus as the ancestors of Tuetons. **Mr. Muir.**

(జర్మన్ పురాణము లన్నియు మనువును ట్యూటన్ జాతికంతకు మూలపురుషునిగా నంగీకరించుచున్నవి:—)

జర్మనీభాషలో మనుష్యపదము మనిషిగా మారినిల్చినది. మనముగూడ సాధారణముగా “మనిషి”యనుట గలదుగదా?

Their (Germans') loose flowlng robe, their long and braided hair tied in a knot at the top of head are so emblamatic of the Brahmins. **Col Tod.**

(వదులుగానుండి జీరాడెడిదుస్తులును, పొడవులై యుండి నడినెత్తిన ముడిగావేయబడిన తలవెండ్రుకలునుచూచినచో జర్మనులు బ్రాహ్మణులే యనుకొనవలసియున్నది.)

ఇంతియేగాక (Csoma De Coras) కోరసు యను పండితుడు టిబెటుకోశగ్రంథమువ్రాయుచు:—

The Hungarians will find a fund of information from the study of Sanskrit respecting their origin, manners, customs and language.

(సంస్కృతము చదువుకొన్నచో హంగేరియనులు తమయుత్పత్తిసాంప్రదాయము, యాచారము, భాషయొక్క విషయమై చాల తెలుసుకొనగలుగుదురు అని వ్రాసియున్నాడు.)

ఇంగ్లండు

ఇంగ్లండు దేశము ద్రావిడులచే నధివసింపబడినది. బౌద్ధమతము నవలంబించిన ద్రావిడులు కొందఱు యిండియానుండి బయలుదేరి ఇంగ్లండులో చిరకాలము నివసించిరి. వీరు బ్రాహ్మణులయొక్క పౌరోహితులని 'హిగ్గిన్సు' (Godfrey Higgins)దొర వ్రాసియున్నాడు. ఇంతియగాక "ఐర్లండు (Ireland) దేశము (Arya land) నకు 'ఆర్యభూమి' యనియర్థము. ఇచ్చటికి యొకయార్యశాఖవలన వచ్చి దీనికి 'యార్యభూమి' యని నామధేయమొసంగిరి. ఇచ్చటి కోటలు, వంతెనలు, ఘంటాపథములు, దేవాలయము లన్నియు యార్యసాంప్రదాయములే గాని వేరుగాదు. కెల్టికు (Keltic) భాషయంతయు సంస్కృతభాష నుండి జనియించుటంజేసి యూరోపియనుల జాతులన్నియు యార్య జాతులే కావలెను.

స్కాండినేవియా యనునది 'స్కందనాభి' దేశము. ఇచ్చటికినవల నవచ్చినజాతి క్షత్రియులు. డేరియను హిస్టాపసు (Darius Hystaspes) క్రీ॥శ॥పూర్వము 500 యేండ్లకు రాజ్యము సేయుకాలములో హిందూ దేశమునుంచి 'ఓడను' డనువాడు స్కాండినేవియాకువచ్చెను. ఈతని

తరువాత గోతముడను వాడు వచ్చి యోదనువద్ద నిలిచెనని పింకెర్టన్ (Pinkerton) దొరగారు వ్రాసియున్నాడు. వీరి వేదమును యెడ్డములని పిలుచుచున్నారు. అది వేదమునుంచి పుట్టిన గ్రంథమే సుమీ!

స్కాండినేవియా దేశపు చరిత్రకారుడగు 'జర్నసుజర్నా' యను పండితుడు తన దేశ పురాణములన్నియు హిందువుల పురాణములనుండి నకలెత్తబడినట్లు వ్రాసియున్నాడు.

౨ అమెరికా. ఖం

ఇయ్యది యొక గొప్పఖండము. ఇప్పుడు జరుగుచున్న స్థితిగతులు చాల యర్వాచీనములు. ఏలయనగా అమెరికా దేశములోని దిబ్బలు త్రవ్వించగా భూగర్భమునుండి పట్టణములు, పల్లెలు, కోటలు, బురుజులు, తటాకములు, ఘంటాపథములు, జలదారులు వెలువడుచున్నవి. ఈపట్టణము లేనాటివో గదా! ఏనాడీవైభవ మడుగంటెనో తిరిగి పాడు నడి యడుగంటిన పట్టణములపై వేరేపట్టణములు మొలచినవి. అట్టి సనాతనవైభవ మాద్యులది కానోపును. ఏలయనగా అమెరికాను పాశ్చాత్యులు కంటజూడగలిగిన దిటీవల కొన్ని శతాబ్దములకు పూర్వమేగదా. అంతకుముందున్న వైభవము నెవ్వరెఱుంగరుగదా ! కాని యింకను దేశమునందు పూర్వాచారములు కొన్నినిల్చియున్నవిగలవు. అమెరికా దేశములోని సనాతనపు కట్టడములు ఆర్యసౌధముల ననుకరించుచున్నవట. ప్రొఫెసరు జర్ఫి(Jerfie)గారు

We find the remarkable temples fortresses viaducts, acqueducts all of Aryan group. Dr Zerfu.

(ఇచ్చటికోటలు, వంతెనలు, ఘంటాపథములు, దేవాలయములు, మొదలగునవి అన్నియు నార్యసాంప్రదాయమునకు చేరినవి కాని వేఱుగాదు.)

ఈబొజ్జదైవము హైందవులచే నారాధింపబడెడి గణేశుడే కావలెనని హంబోల్టుపండితుడు (Baron Humbolt) వ్రాయుచున్నాడు. మనలకుగల కూర్మావతారగాథయే వారలకుంగూడ గలదు.

The Striking anology of between the tortoise myth of North America and India is by no means a matter of new observation. It was noticed by Father Laftan 150 years back. (Tylor's history of mankind)

(ఆర్యుల కూర్మావతార గాధకు సరిగా యమెరికనులకుగల కూర్మావతారగాధ సమన్వయించుచున్నదని యిటీవల కనిపెట్టినది గాదు. పాదరుల్ఫ్టాక్ 150 యేండ్లక్రిందనె కనుగొన్నాడు.

ఆర్యులు సర్పముల నారాధించునట్లు అమెరికనులుగూడ నట్లె బూజించుచున్నారు.

ఇట్టిసందర్భములలో నమెరికా దేశమునకుఆర్యులు వలసపోయిన కాలము రామావతారానంతరముగానలెను. ఏలయనగా భారతగాధకు యమెరికాలో నంతప్రచారమున్నట్లు తోచదు. కాని యమెరికాదేశమునకు రాకపోకలు భారతయుద్ధమైనపిమ్మట, చాలశతాబ్దములవరకు గలవు. అర్జునుడు భూప్రదక్షిణము సేయుచో నమెరికాకేగి యులూపిని పెండ్లాడెను. కాని యమెరికనులు రామాయణమునం దతిగౌరవముంచి యున్నారు. దక్షిణ యమెరికాలో ‹‹పేరు’’ దేశములోని (South America Peru) ప్రజలు ప్రతియేట సీతారాముల తిరుణాలగావించుకొనుచున్నారు ఈపండుగ పేరు‹రామసీతా’ ఇదిమన‹నవరాత్రి’ జరుపురోజులలో యేటేట వచ్చుచుండును. పేరూలియనులయొక్క రాముడు మన రాముడె. వారిరాముడు సీతకు మగడట. కౌసల్యకుకొడుకట. సూర్యవంశమందు జననమట. మనకుగూడ నింతియేగదా. విచిత్రముగానున్నది.

మనము ‹‹భూదేవి’’ని పూజించునట్లు వారుకూడ భూదేవిని పూజించుచున్నారు. వీరపురుషుల పాదుకల పాదచిహ్నముల పూజించుచున్నారు. అమెరికాలో పురోహితుల మెడయందు శివ, కాళీ విగ్రహముల కున్నట్లు సర్పచిహ్నములు గలవు. అమెరికాలోని దిబ్బలను త్రవ్వించగా నందు శ్రీకృష్ణవిగ్రహములు యేనుగుమొగము పెద్దబొజ్జగల (వినాయకుడుకాబోలు) ప్రతిమలు దొరికినవి. నేటికాలమునకుగూడ మెక్సికనులు గజాననుడు లంబోదరుడునగు దైవమును పూజించుచున్నారు.

ఇంక నేమిగావలెను. మెక్సికనులు వినాయకుని పూజించుచున్నారు. పెరూలియనులు శ్రీరామచంద్రుని సీతాదేవి నారాధించుచున్నారు. ఆర్యవిజ్ఞాన మేనాడచటికి పోయిచేరెనోగదా! భూగర్భమునందడుగంటిన మహావైభవోపేతములగు నగరు లెవ్వరివో మాచదువరు లూహించెదరుగాక. కావుననే మానన్యారుసెల్బాను యనుపండితు డిట్లు వ్రాయుచున్నాడు:—

The influence of that civilization worked out thousands of years ago in India is around us, about us, every day of our lives. It pervades every corner of the civilised world. Go to America and you find there,as in Europe the influence of that civilization which came originally from the banks of the Ganges.

(హిందూదేశమం దెన్నెన్నియో వేల యేండ్లక్రిందటనుంచి-పెంచి పోషింపబడిన విజ్ఞానవికాసబలమే మన జీవితమునందలి ప్రతికళయందును, ప్రతిదినచర్యయందును, సంపూర్ణముగా నావరించుకొని యున్నది.ఇంతియెగాక సమస్తనాగరిక ప్రపంచకముయొక్క మూలమూలలయందుగూడ ఆర్యుల తత్త్వజ్ఞానమే వ్యాపించియున్నది. అమెరికాదేశమునకు పోయిచూడుము. ఈమన యూరోపునందువలెనే యచ్చటనుంగూడ గంగాతీరమునుండి యవతరించివచ్చిన విజ్ఞానవికాసబలప్రభావమే నేటికి నెల్లెడల ప్రకాశించుచున్నట్లు నీవే తెలిసికొనియెదవు.)

చదువరులారా! ఆర్యవైభవము ప్రవహించినట్టి వలసరాజ్యములనుచూచిన వారి విజ్ఞానము లోకమునందలి మూలమూలలయందు వ్యాపించినట్లు నిర్ణయింపవచ్చును. ఇంక సనాతనార్యసామ్రాజ్యములలోని విజ్ఞానవైభవములను కొంతసంక్షేపముగ నిచట సూచించెదము.

---

# వే ద భూ మి.

12-వ ప్రకరణము.

## వి జ్ఞా న వై భ వ ము లు.

ఆర్యులీభూగోళమం దెంతవరకు వ్యాపించిరో, యార్యసామ్రాజ్యము లేయేఖండములందఖండవైభవముతో నెట్లువిరాజిల్లెనో,కొంతకొంత 'వలసరాజ్యములు' యను శీర్షికక్రింద వ్రాసియుంటిమి. పర్యవసానమున తేలినదేమనగా:—ఆర్యులు మెట్టనట్టి భూభాగమే లేదు. పాశ్చాత్యచరిత్రకారు లుగ్గడించినవిధముగా ఆర్యులీమధ్యమలోకములో మూలమూలలయందుప్రసరించి వారివిజ్ఞానకాంతుల దిగంతములవరకు

వెదజల్లిరి. సామాన్యముగా నీనాటికి" బ్రిటిషుసామ్రాజ్యముపై సూర్యు డస్తమించుటయేలేదు" అని చెప్పుకొనుచున్నారుగదా ! ప్రపంచము నందలి మూలమూలలకుకూడ వ్యాపించిన యార్యసామ్రాజ్యమువిష యమై మనమేమనవలెను? సనాతనార్యసామ్రాజ్యముపై నొకసూర్యు డేకాదు; సూర్యుడు చంద్రుడు నక్షత్రములునుగూడ నస్తమించుటలే దని మేము జయభేరీలతో ప్రకటించగలము. కాని, యార్యవిజ్ఞానవైభవ ములనిరూపణమాత్రమని కొంతకొంత నిరూపించినగాని మామనోరథము పూర్తికాజాలదు. కావుననే యిచట వానిరెంటియొక్క గౌరవపరిమాణ ములను కొంచెము శాఖాచంద్రన్యాయముగా వ్రాసిజూపెదము.

—మే ధా శ క్తి.—

సర్వశాస్త్రసంచయము, సర్వకళాసముదాయము సంపూర్ణవైభ వముతో విలసిల్లిన యార్యావర్తదేశమునందుగల జనులమేధాశక్తి గణ నాతీతము. ఏలయనగా కొన్నికొన్ని శాఖలయందు వారుచేసిన పరిశ్రమ యింతవరకు పండితులకుగూడ నంతుపట్టుటలేదు. వారిమేధాశక్తికి వారివా జ్మయమే ప్రబలసాక్ష్యము. సంస్కృతభాష గ్రీకుభాషకంటె చక్కనిద నియు, ల్యాటిన్ భాషకంటె పెద్దదనియు, భాషలకెల్లతల్లిభాషయనియు, మోక్షమూలరు పలుకుచున్నాడు. వారివ్యాకరణమే వారివిజ్ఞానవైశద్య మును చాటుచున్నది. పాణినివ్రాసిన యష్టాధ్యాయినిగురించి వర్ణించు చువిలియంసు (Sir M. Williams) ఇట్లు వ్రాయుచున్నాడు:—

No other country can produce any grammatical system at all comparable to it in the originality of plan or analytica z subtelties. His works are a perfect meracle of condensation. (Indian wisdom)

ప్రతిపాదనపద్ధతియొక్క యపూర్వతయందును, విభజించి సునిశి తముగా బోధించుక్రమమునందును, సంస్కృతవ్యాకరణమువంటిగ్రం థమీ ప్రపంచములో నేజాతియుగూడ నిర్మింపజాలదు. పాణిని వ్యాకరణ గ్రంథమునందలి సంక్షేపక్రమము పరిశీలించినచో నింద్రజాలమేమో యనితోచుచున్నది.

(పతంజలియొక్క మహాభాష్యము విషయమై (most wonderful grammatical work that the genius of any country has ever produced. (లోకములోని సమస్తదేశజాతులునిర్మించిన వ్యాకరణము

లన్నింటిలో మహాశ్చర్యకరమై యనన్యమేధాప్రతిభను సూచించునట్టి వ్యాకరణగ్రంథ)మనుచు వేనోళ్లపొగడియున్నాడు.

మానింగుదొరసాని (Mrs. Manning) చక్కగా చారిత్రపరిశ్రమగావించి సనాతన హైందవచరిత్ర (Ancient history of India) వ్రాయుచు.

Such grammatical works are originated as are unrivalled in the ancient history of other nations. The Hindu had the wldest range of mind man is capable of.

**Mrs Mannings (Ancient and Medeival India)**

(ప్రపంచకమునందలి సర్వజాతులం దెచ్చటనుగూడ నిర్మింపబడజాలని వ్యాకరణగ్రంథము లార్యులచే నుత్పాదింపబడినవి. మానవ ధిషణావికాసముయొక్క పరాకాష్ఠ యార్యులందుగలదు.)

సంస్కృతభాషయం దింతవరకు రచింపబడినట్టి గ్రంథముల సంఖ్య 10,000 కంటె పైనయున్నది. ఈగ్రంథసంఖ్యచూడగా యిటలీ గ్రీసు దేశముల రెంటియొక్క వాఙ్మయముచేర్చినను గూడ వానిని రెంటినిమించియున్నది. ఇట్టి వాఙ్మయముయొక్క పరిమాణము ఆర్య విజ్ఞానవైశాల్యమును చాటుట కేమిసందేహామున్నది ? రామాయణ మహాభారతములవంటి గ్రంథము లితరదేశీయులకు లేనేలేవు. గ్రీకుదేశస్థులకు గూడ రెండిట్టిగ్రంథములుగలవు. అవి "యిలియడు,వోడెస్సా" (Illiad and Odyssay) యనుగ్రంథములు. అయినను యీ రెండుగ్రంథములుకలిపినను మహాభారతమున కొకవీసముపాలునకైననుగాని తూగవు. ప్రొఫెసర్ మెక్డానెల్లు (Proffesor Macdonnel)

The Mahabharata is about 8 times as large as the Illiad and Odyssay put together.

**Macdonnel's Sanskrit Letarature. P. 282**

("ఇలియడు యొడెస్సాలు రెండుచేర్చినను మహాభారతముయొక్క యెనిమిదవ పాలునకు చాలవని వ్రాయుచున్నాడు.)

ఇంకను మనగ్రంథజాలముల చదివి వేనోళ్లపొగడిన విద్వాంసుల యభిప్రాయములు వేలకువేలుగలవు గాని వానినిచట గ్రంథవిస్తరభీతిచే నుదహరింపమానితిమి.

## శరీరసౌష్ఠవము.

ఆర్యావర్తము పవిత్రమగుభూమి. ఇచ్చట స్వర్గసమానసౌఖ్యము లమరియున్నవి. చక్కని నదులు, ఎత్తగు కొండలు,పవిత్రవాయువులు, పరిశుభ్రజలములు అన్నవస్త్రములకు కొఱతయెఱుంగని ప్రజాసమూహములు. ఇంకేమికావలెను. తురుష్క గ్రంథమగు టజీటల్ అంసార్ (Taziyat-ul-amsar) లో నిట్లు వ్రాయబడియున్నది:—

"ఈదేశమునందలి ధూళిసైతము గాలికంటెపవిత్రము. గాలియన్ననో పవిత్రతకంటె పవిత్రము. ఈదేశమునందలి యుద్యానవనములు కేవల స్వర్గములే. మరచితిని, స్వర్గము సైతమీదేశసంపద్వైభవముల తోసరితూగునో లేదోయని భయముగానున్నది.స్వర్గము స్వర్గమునులోక మార్యావర్తమే కావచ్చును."

ఇప్పటికి రెండువేలమూడువందల యేండ్లక్రిందట మనదేశమునకు రాయభారిగావచ్చిన మగస్థనీశుడు(Magasthanes)యేమి చెప్పుచున్నాడో తెలుసుకొన్నచో భారతయుద్ధానంతరమే యింతమహావిభవమమరియున్న యీదేశమునందు తత్పూర్వమునందు ద్వాపరవైభవము చుక్కలజూచునాడెట్లుండెనో హెచ్చువేసి కనుగొనగలముగదా? మగస్థనీశుని వర్ణనల కొంతవ్రాసిచూపెదము:—

("ఈదేశమునందు చాలవరకు వ్యవసాయమువ్యాపించియున్నది. సంవత్సరములకు 2 తార్లు పంట. పరదేశరాజు లీదేశమునుతాకినట్లు లేదు. దేశమునం దేనాడుగాని కరువువచ్చినట్లు కనుపడదు. ప్రజలందఱు గంభీరాకృతులు, ఆజానుబాహులు, చక్కని తేజోవంతములగు శరీరములు, అన్నవస్త్రములకు కొఱతయెరుంగరిజనులు, యూరిబైట యుద్ధములు జరుగుచున్నను కృషీవలురకు మోసములేదు. వారిజోలి కెవ్వరునుపోరు. వాలికుని కింతసౌఖ్యముగల దేశమిదియేసుమీ. నాగలి కొక్కొక్కదానికి 24 యెద్దులు కట్టుచుండువాడుకగలదు. (ఇవి యెట్టినాగళ్లో) కాశీ భారద్వాజుడను బ్రాహ్మణునికి 500 అరకలవ్యవసాయము కలదు. మానవులబలమిట్లుండ కొన్నిపాములు యెద్దులనుమ్రింగుచుండెను. అభిసార మహారాజు రెండుపాముల బెంచుచుండెను. అందొకటి 80 మూరలపొడుగు. రెండవది 140 మూరలపొడుగు. బంగారము త్రవ్వునట్టి చీమలు

గలవు. ఆచీమలు మనుష్యులతో పోరాడి చంపి భక్షించుచుండుట కలదు. ఆర్యులకు తరుచు రోగములు వచ్చుటయే లేదు.

ఈజనులయొక్క శరీరపుష్టిని తనూవిలాసమునుచూచి నాకుగొప్ప యాశ్చర్యముకలుగుచున్నదిగాని దేశమునందు దరిద్రము లేమిచే కడుపు నిండయన్నమును,దొంగతనము లేకుండుటచే కంటినిండ నిద్రయును గలిగినయీజాతికి శరీరములిట్లుండక యింకెట్లుండును? ఈ దేశమునందలి పవిత్రవాయువుల బీల్చి పరిశుద్ధజలముల ద్రావిన ప్రజ లిట్లుండెదరు కాబోలు.'' ఈధోరణిలో నార్యావర్తప్రజల శరీరసౌష్ఠవముజూచి విభ్రమము నెందుచున్నాడు. ఈతడొక్కడేగాదు ఇంకచాలమంది చరిత్రకారులు యిదేవిధముగా వ్రాసియున్నారు. మిగిలినవిషయములలో కొన్నింటి యందు మనల చెడతిట్టిన మిల్లు(Mr. Mill)చరిత్రకారుడు సైతముయార్యుల దేహవిభవమును, గమనగాంభీర్యమును సంస్తుతిగావించక తప్పినది కాదు. ఇట్టి సనాతనార్యులు నూరేండ్లకుమించి జీవించిరన్నచో విచిత్రమేమిగలదు? కావుననే మేమిటీవల పరిశీలింపగలిగిన కొన్ని చరిత్రగ్రంథములలోని రాజులు నూరేండ్లకుపై కాలము రాజ్యముసేసినట్లు కన్నులారజూచిన సమకాలికులగు చరిత్రకారులు వ్రాసియున్నారు.

ఇంతియెగాక ఆనెసెక్రిటసు (Onesecritres) యను చరిత్రకారుడు సింధుదేశములో ప్రజలు ప్రాయికముగా 130 యేండ్లు జీవించుచున్నట్లు వ్రాసియున్నాడు.

సనాతనార్యసంపదకును నేటియొక్క సంపదకును సరిపోల్చు చదువరులే యాశ్చర్యపడెదరుగాక. నేటియార్యునిసంపద దినమునకు 1½ పూర్ణాయుర్దాయము.సగటునసుమారు20 ఏం.ఇయ్యది కర్మపరిపాకప్రభావము.

## పట్టణములు.

సనాతనార్యావర్తములోని పట్టణముల విషయమై మేమిదివరకే కొంత వ్రాసియున్నాము. పాలిభోత్రాపట్టణముయొక్క వైభవమును గ్రీసు చరిత్రకారులు కండ్లజూచివ్రాసిన సంగతులు కొన్నింటిని మాత్రమే తెలిపితిమి. పాలిభోత్రాపట్టణముయొక్క వైశాల్యము 8 మైళ్లపొడుగు 15 మైళ్లవెడల్పు కలదట. పట్టణము చుట్టు నొక గొప్పకోటగలదట. ఆ కోటకు 570 గోపురగృహములు, 64 కోటవాకిళ్లునుగలవు. అందలి జన సంఖ్య 4 లక్షలు. పట్టణములందలి జనులు వారివృత్తులయందవ్యాహత

ముగా నిర్భయముగా సంచరించుచుండిరి. దొంగలభయము లేనేలేదు.

Ancient India knew no thieves nor knew why to shut the doors of its houses. Page 488 Starbo (1587 End)

(సనాతనార్యావర్తమునందు దొంగతనమన్న మాటయే లేదు. ఆనాటి యార్యులు తలుపులుమూసుకొనుట యేమిటో యెఱుంగరు) అని స్ట్రాబో పండితుడు వ్రాయుచున్నాడు. సమస్తదేశాధీశుల రాయ భారు లిందు నివసించుచున్నారు. 10 వేల యేనుంగులు, గుఱ్ఱములు, లెక్కలేని రక్షకభటులు, ప్రజలు తరుచు వ్యాజ్యములకు పోవుటయే లేదు. సమస్తకళలు సర్వవైభవోపేతములు. ఈ పాలిభోత్రానగరము పాటలీపుత్రము (Patna) కుసుమపురము. పరదేశీయులచేసైతము కొని యాడబడియున్నది. చీనాదేశగ్రంథములలో 'మైకాతో' మగధదేశ మునకు రాజధాని 'కై-సో-మో-పోలు' (కుసుమపురి) యని వ్రాసిరి. దీనినే యింకొకచోట 'పాటోలి-త్సీ' యనిపిలిచిరి. 'త్సీ' యనగా చైనా భాషలో పుత్రుడని యర్థముగాన 'పాటోలి-త్సీ' యనగా పాటలీపుత్ర ము. ఇట్లే మనదేశములందలి పట్టణములపేర్లన్నియు పరదేశీయుల సం సర్గముచే వికృతాకారములనందినవి. పాలిభోత్రానగరమునందు చికిత్సా లయములుగూడ చాలగలవు. ఇచ్చటికి దేశదేశములనుండి రోగులు వచ్చి మందు తినుచుండిరి. వైద్యులు రోగులనెప్పుడు కాపాడుచుండిరి. వారికి చక్కనివసతులు గలవు. మందిచ్చుటయేగాక అన్నవస్త్రాదులిచ్చి రోగములు నయమైనపిమ్మట వారినింటికంపుచుండెదరని వ్రాయబడి యున్నది. రెండువేలయేండ్లకే ఇట్టియపూర్వములగు ధర్మచికిత్సాలయ ములుండినవి. యూరోపులో ప్రథమచికిత్సాలయము క్రీ॥శ॥10వ శతాబ్ద ములో (అనగా 900 యేండ్లక్రిందటనేగదా) జన్మించినది. నేటికాలము నకు మనకెట్లోలభించిన యీయాగూనుపత్రులు మనకుక్రొత్తలుగావు. సనాత నార్యావర్తమునందేగలవు. ఇట్టిమహత్తరనగరములు హైఫానిను (విపాశీ) నదివద్ద 1500 పట్టణములుగలవట. ఏకరథుడు పంజాబులో నిట్టిసహస్ర పట్టణములకధిపతియట. ఇట్లే అయోధ్య (Ayodhya) వైభవముగూడ వర్ణనాతీతము. ఆపురమందొకానొకకాలమునాటికి 30,000 దుకాణము లు, 6000 పాటకచ్చేరీలుండెనని యొకజర్మనీ చరిత్రకారుడు వ్రాసియు న్నాడు. గ్రీకువిద్వాంసుడు టోలిమి (Ptolomy) యార్యావర్తమునందు క్రీ॥శ॥ పూర్వమే మహావైభవముతో విలసిల్లెడిపట్టణముల నొక్కొక్క

దానిని విడివిడిగా వర్ణించుచు నొక గొప్ప గ్రంథము వ్రాసియున్నాడు. ఆ గ్రంథము పరిశీలించగా మా కానామధేయములు వికృతములగుటచే గుర్తింప దుష్కరమని తోచి ప్రస్తుతము విడిచితిమి. ఆతడు గ్రంథము వ్రాయురోజులలో నాంధ్రులు గంగాతీరమందుండినట్లు వ్రాసియు న్నాడు. కొన్ని యాంధ్ర నగరములుగూడ వర్ణింపబడియున్నవి.

ఇట్లు సర్వసంపదలతో తులదూగునట్టి నగరులలోని ప్రజలు కడుపునిండ తిని కంటినిండ నిదురించు భాగ్య మానాటికే 2400 యేండ్ల క్రిందటి కాలమునకే సమకూరినది. ఈ కాలమునాటికి భారతయుద్ధముచే దేశము డీలుపడియుండెనని వ్రాసితిమి. ఆర్యావర్తసంపద్భానుడు భారతయుద్ధమునకు పూర్వమే నడినెత్తికివచ్చి నిల్చి తన మధ్యాహ్న తేజముతో నీభూభాగమునంతయు వెలిగించుచుండెను. కురుక్షేత్రసంగ్రామముతో నాసూర్యుండు వ్రాలి యస్తమించుటకు ప్రారంభించెను. కావున నియ్యది సాయంకాలపు ముదియెండ యొక్క ప్రతాపతేజమే యిట్లున్నది. సూర్యుడుదయగిరినుండి గగనభాగమం దారోహించి నడినెత్తిన నిల్చినపుడా మధ్యాహ్నకాల మెట్లుండెనో గదా? భూప్రజ "డెందానన్ జెయివెట్టుకొని గదా నిదురించెన్" ఆనాటికే దేశము సర్వసంపన్నమగుటచే తస్కరాభావమై యుండ నీనాటికి మనప్రభువుల 'లండన్' నగరమును జాన్సన్ కవి యెట్లు వర్ణించుచున్నాడో మాచదువరులు కొంత పరిశీలించెదరుగాక.

Prepare for death if here at night you roam
And sign your will before you sup from home.

(Johnson's London)

తే.గీ. రేయిలండనువీధుల దిరిగెదేని
చావునకు సర్వసిద్ధమై సాగవలయు
రాత్రి తినినీవు బయటికి రాకమునుపే
'వీలు' పత్రాన చేవ్రాలు వేసిరమ్ము.

ఔరా! లండన్ పట్టణమునందు ప్రాణమింత సురక్షితముగాబోలు.

## సత్యవాక్యము.

సనాతనార్యుల సద్గుణసామగ్రి నెన్నుటకు మేము చాలుదుమో లేదో యని మాకే జంకుపుట్టుచున్నది. అయినను సాహసించి పెద్దల యభిప్రాయముల గొన్నిటిని సూచించెదము:—

The Indians are distinguished by their straight forward-ness of charactor. With regard to riches they never take things unjustly, with regard to notice. they make excessive concession.
(Heuen.Thasang)

"ఇతరులు మోసముసేయుగుణ మార్యులకు లేనేలేదనియు, ఋజుమార్గానుసరణమే వారికి సహజగుణ మనియు, యన్యాయార్జితసంపదలకు వారాసపడువారు కారనియు, యపరిమితదయారసముతో న్యాయస్థానములందు తీర్పులివ్వబడుచున్నవనియు, చైనా బాటసారి హ్యూనితాసంగు తానుకళ్ళారజూచి వ్రాసియున్నాడు."

ఇదే యభిప్రాయమును 'కంగతాయి' యను చైనా బాటసారి కూడ ప్రకటించెను. తురుష్క చరిత్రకారుడగు 'అబూల్ ఫాజలు' హిందువులు దైవభక్తిగలవారనియు, యతిథులయందు మర్యాదగలవారనియు, విద్యాప్రియులనియు, న్యాయావలంబకులనియు, సత్యవాక్యపరిపాలకులనియు, వారుచేయు ప్రతిపనియం దఖండనమ్మకముండుననియు సంస్తుతిగావించుచున్నాడు. ఇంక 'సర్ జాన్ మాలకలన్' హిందువుల సద్గుణములు వర్ణించినచో నొక చక్కని వినోదమగు నవలాగ్రంథమగుననియు ప్రపంచకములో వారినిమించి నమ్మదగిన జాతి లేనేలేదనియు ప్రకటించుచున్నాడు. ఇట్టియభిప్రాయములే కోట్లకొలదిగలవు గాని యొక చైనాపండితుడు, తురుష్కచరిత్రకారుడు ఆంగ్లనాయకుడు చెప్పెడినుడువులతో ముగించివిడిచితిమి. కానిమానవుని సర్వసద్గుణగణములలో సింహాసనార్హునుగున దొక్కటియేసుమీ! అది సత్యము సత్యము సత్యము. మానవులయొక్క తక్కుంగల సద్గుణములు సత్యమున కంగోపాంగములు ఇట్టిసత్యము విజ్ఞానబీజమునుండి పుట్టిన కల్పవృక్షమువంటిది. ఏలయనగా మానవునకు తగినంతవిజ్ఞానసంపద లమరియున్ననేగాని సత్యవాక్యమునందు గౌరవముమెలువదు, నిలువదు, విద్యాబలసంవర్ధితమగు వైరాగ్య మెఱుంగని మొరకులు ప్రాయికముగా స్వార్థపరులై తమోదూషితులై సత్యవాక్యము పరిపాలించుక జారవిడిచెదరుగదా! ఏజాతియందైనను సత్యవాక్యమునరియుండెనో, వారివిజ్ఞానవైభవము లప్పుడే నిర్ణయింపవచ్చును. నడిచిన కలియుగములో నగబడకమునుపే మనల నేలింగిన విద్వాంసు లేమిచెప్పిరో చూతము:—

స్ట్రాబోపండితుడు (గ్రీసు):—

(1) They are so honest as neither to require locks to their doors nor writings to bind their agreements.

(ఆర్యు లెంతనమ్మదగినజాతియనగా వారిలో తలుపులకు తాళములుగాని, వాగ్దత్తములకు పత్రములుగాని వాడుకయే లేదు.) స్ట్రాబో

ఆర్యన్. చరిత్రకారుడు (గ్రీసు):—

(2) No Indian was ever known to tell an untruth.

(Indica)

(హిందూదేశీయు లేనాడుగాని కల్ల మాటాడినట్లు కనుపడదు)

(ఆర్యన్)

మార్కోపోలో యను గ్రీకుచరిత్రకారుడు:—

(3) They would not tell a lie for anything on earth.

(సప్తసముద్ర ముద్రితమగు నీధరణీచక్రమంతయు లంచమొసంగినను కూడ హిందువు లసత్యమాడరు.) (మార్కోపోలో)

అబూల్ ఫాజల్. (Abul Fazal):—

(4) The Hindus are admirers of truth

(హిందువులకు సత్యమునం దఖండగౌరవముగలదు.)

ఫిల్లిమూర్ (Phellimore):—

(5) They were a pecuriarly truthful people.

(వారు కడువిచిత్రమగు సత్యవాక్యప్రియులు)

మాక్సుమూలరు (Max Muller):—

(6) No one ever accurred them of falsehood

(హిందువు లసత్యవాక్కులని వారి నెవ్వరుగూడ నిందించియుండలేదు)

హావెల్ (Mr. Havell):—

(7)" They have displayed a far greater respect for truth than we are accustomed to even in Europe & America"

(యూరోపు అమెరికాలలో మనము సత్యవాక్యమున కలనడిన గౌరవముకంటె నెన్నోమడుంగు లధికముగ సనాతనార్యులు ప్రకటించియున్నారు.)

ఇదేప్రకారము ఆర్యులయొక్క సత్యవాక్యపరిపాలనత్వము నెంక తెందఱో మహావిచిత్రముగా వర్ణించియున్నారు. పాశ్చాత్యవిద్వాంసు లిండియాకువచ్చి హిందువుల స్తుతించకపోయిన బాగుండదనియెడి జంకుచే ముఖప్రీతి కట్లువ్రాసిరని కొందఱు మనవారే తలంచెదరుకా బోలు—ఇది కేవలము పొరపాటు.

Max Muller:— It was love of truth that struck all the people that came in contact with India— There must be surely some ground for this, for it is not a remark that is frequently made by travellers in foreign countries in our town that their inhabitants invariably speak the truth. Read the account of English travellers in France and you will find very little said about French honesty.

(ఆంగ్లేయులొకరిముఖప్రీతి కాసించి యేజాతినిగాని సత్యవాక్య పరిపాలురని స్తోత్రముగావించియే యుండలేదనియు, హిందువులయం దీగుణవైభవ మెంతోయుండిననేగాని వారు కొంతయైనను వ్రాసి యుండరనియు, మోక్షమూలరు పండితుడు చెప్పుచున్నాడు.)

ఇయ్యది ముఖప్రీతికై చేయంబడిన సంస్తవనము కాదనియు నిరూపించుట కింకొక నిదర్శనముజూపెదము. 'స్లీమను' యను న్యాయాధికారి తనయొక్క ప్రత్యక్షానుభవము నీక్రిందిరణిలో వెల్లడించెను:—

(నావద్ద వందలకు వందల వ్యాజ్యములుగలవు. అన్నివ్యాజ్యము లయందును ప్రతివాది యబద్ధమాడినచో, "వారివద్ద నేనప్పుపుచ్చుకొన లేదు, నేనెఱుగను." అని పల్కినచో కొన్ని వేలకువేల ఋణధనము చెల్లించ నవసరములేకుండ దప్పిపోవును. దస్తావేజులు లేవు. నోటిమాట మీద ఋణములు. ఇంతవీలున్నను యొక ప్రతివాదిగాని నావద్దకు వచ్చి నేనెఱుగననుటయే లేదు. కావున నన్నిదావాలలో తీర్పులివ్వవలసి వచ్చెను. త్రోసివేయుట కిసుమంత యవకాశము లభించలేదు. నోటి మాటమీద యివ్వబడినట్టి యప్పులుసైత మింత సురక్షితములుగా నున్నచో యీజాతియొక్క సత్యవాక్యపరిపాలనత్వము నేమనవలెనో నాకేతోచకున్నది. విచిత్రము, అపూర్వము.) ఇంతకంటె ప్రబలతర మగు సాక్ష్య మేమి గావలెను?

—శిల్ప పరిశ్రమలు, శిల్పములు, ౘూ—

సమస్తపరిశ్రమలయం దార్యులు మహత్తరపరిణతిని గడించియున్నారు. వానినన్నింటి నొక్కొక్కటిగావర్ణించుటకు మాకిచట నవకాశములేమిచే కొన్నింటిలో మాత్రము వారి యపూర్వకౌశల్యమును నిరూపించెదము. ఆర్యులచే నిర్మింపబడిన సామగ్రియంతయు పూర్వకాలమునం దితరదేశముల కెగుమతియగుచు వచ్చెను. ఆర్యులు సౌధనిర్మాణమునం దెంతో నేర్పువహించియుండిరి. మహమ్మదుగజినీ హిందూదేశమునకువచ్చి దేవాలయముల ధ్వంసముసేసి శిలావిగ్రహముల పగులగొట్టి, కాశీవిశ్వనాధుని దేవాలయము పాడుసేసి, మనదేశము కొల్లగొట్టి దోచుకొనిపోవుచు మధురనుండి కలీఫా కొకయుత్తరము వ్రాయుచు హిందూదేశములోని కట్టడములు మనమహమ్మదీయమతముకంటె నెంతో బలిష్ఠములని తెలియపఱచియున్నాడు. ఇంతియగాక 'తైమూరు లేన్' (Timur Lane) యను తురుష్కరా జిండియాను కత్తికి కానుకగా సమర్పించి తిరిగి యింటికిపోవునప్పుడు ఫిరోజాబాదులో మసీదు కట్టినశిల్పికారు లందఱను చెరబట్టుకొని తన దేశమునకు కొనిపోయెను. సామరఖండులో నట్టిమసీదు నొకదానిని గట్టించెను. ఈవిధముగా సైతమార్యవిజ్ఞానము వ్యాపించుట కవకాశము లభించినదిగదా! ఈ శిల్పకారులయొక్క వంశీకులే తరువాత 'షాజహాన్' చక్రవర్తి 'టాజమహాల్' (Tajmahal) కట్టునప్పుడు తిరిగి యిండియాకు పిలిపించబడిరి. వేలకు వేలు సంవత్సరములు గడిచినను చెక్కుచెదరక నిల్వగల కట్టడముల నార్యులు కట్టినారని 'తారంటన్' (Mr. Thorntan) చరిత్రకారుడు వ్రాయుచున్నాడు. గృహనిర్మాణకౌశల్యము నిట్లుండనిత్తము.

నేతపరిశ్రమవిషయమై యెంతవ్రాసినను చాలదు. ఆర్యయువతీమణులు రాటములుత్రిప్పుచు పాటపాడుచు వ్రేళ్లసందుగుండ కంటిచూపుకందని వేగముతో జారిపోవు దారమును స్పర్శపరీక్షతోడనే గురితించి చక్కజేయుట ఆర్మి (Mr. Orme) దొరచూచి విచిత్రపడుచున్నాడు.

హిందూదేశవస్త్రములు సర్వదేశముల కెగుమతికాబడుచుండెను. హిందూదేశమునుండి వచ్చిన పట్టుసెల్లాలుగాని రోమనుదొరసానులు ధరించరు కావున నీసెల్లాలను యెత్తుకెత్తు బంగారమిచ్చి కొనుచుండెడివారలట.

1. It so allured the Roman ladies that it sold for its weight in gold. (Encly Britt Vol IX. P 459.

(ఎత్తుకెత్తుబంగారమిచ్చియైన కొనవలెనను సంకల్పము రోమను దొరసానులకు పుట్టించునంతవరకు సెల్లాలు వారిని మోహింపజేసెను)

2. Under the Parsian Empire it is said to have been exchanged by weight in gold. (Indian Shipping. P 88)

(పారసీకసామ్రాజ్య మఖండవైభవముతో నున్న రోజులలో నీ సెల్లాలు బంగారున కెత్తుకెత్తుధరలిచ్చి కొనబడుచుండెడివి.) ఇంక నూలు గుడ్డలనునేయుటలో వారినైపుణ్యమును ఢక్కా-సెల్లాలే చాటుచున్నవి.

3. The beauty and delicacy of which was so long admired and which in fineness of texture has neveryet been approached in any country. Mr. Elphinston's Historyof India)

(ఈసెల్లాలయొక్క సన్నదనము, సొగసుందనములు ప్రపంచకములో సర్వజనులయొక్క స్తోత్రములకు పాత్రములయ్యెను. ఏజాతి యునుంగూడ నింతనాజూకునేతను నేయజాలకున్నది.)

4. Its fabrics the most beautiful that human art has any where produced are sought by merchants at the expense of great toils and dangers. (Murrays History of India)

(మానవపరిశ్రమచే నిర్మింపబడిన వస్త్రములన్నింటిలో ఇంత చక్కనివస్త్రము లెచ్చటనులేవు. వీనిని వర్తకులెంతో శ్రమపడి సాధించి సంపాదించుచుండెడివారు.)

ఇంతచక్కని నేతపని ప్రపంచకములో నెచ్చటనుగూడ లభించ నట్లు యిద్దఱు చరిత్రకారులు సాక్ష్యమిచ్చుచున్నారు.

గంగయను నారీమణి ఢక్కా-సెల్లా ధరించియుండగా నామె దేహకాంతులు సెల్లాపై కగుపడుచుండుట బుద్ధుడు జూచి స్త్రీలకీసెల్లాల నిషేధించెనట. ఔరంగజేబు కుమార్తె సెల్లాను ధరించియుండగా నామె శరీరము పైకి కనుపించుటజూచి పాదుషా తనకుమార్తెనుపిలిచి "అమ్మాయి! సెల్లాను జములుపొరగాకట్టుకొనుచుండిన బాగుండదా" యనెనట. దానికి కుమార్తె నవ్వి 'నాయనగారూ! నాయొడలిపై రేందు పైజామాలు గలవ'ని బదులుచెప్పెనట. డాక్టరు వాట్సను (Dr. Watson)

దొర యింతవర కీలోకములలో నిట్టి సుందరమైననూలు తయారుకానే లేదని వ్రాయుచున్నాడు.

ఈనాటి కిన్నియంత్రములున్నను గూడ డక్కా సెల్లాతో సరిపోల్చగలగుడ్డ తయారుకాజాలకున్నదని పాశ్చాత్యదేశములో దొరవ్రాయుచున్నాడు:—

"With all our machinery and wondrous appliances, we have hitherto been unable to produce a fabric which for fineness of utility can equal the woven air of Decca"

(మనకెన్నో యంత్రములున్నను యెన్నోపరికరములున్నను యీనాటివరకింత సుందరమైనట్టియు, పురిగల్గినట్టియును డక్కా సెల్లాలయొక్క గాలినేతకు సరిపోల్చదగినట్టియును నూలును తయారుచేయజాలకున్నాము.)

రోమనుదొరసాను లీసెల్లాలను £ 60 లిచ్చి(అనగా రు 900-0-0) యిచ్చి కొనుచుండెడివారు.

ఇంతేగాక, తివాసీలు నేయుటలో గూడ చక్కని నైపుణ్యము సనాతనార్యులు సంపాదించిరి. కాశ్మీరశాలువలు జగద్విఖ్యాతములు గదా ! ఈశాలునలు కడుపురాతనములు. ఏలయన సీతాకళ్యాణకాలమునకే కాశ్మీరశాలువలు కట్నములై బరగుచుండెను.

ఇంక నిట్టిపరిశ్రమలు చాల గలవు. లోహపరిశ్రమలు సైతమార్యులచే తరుచు సేయంబడుచువచ్చెను. ఆర్యులచే నిర్మింపబడిన ఖడ్గము లితరదేశముల కెగుమతియై తత్తద్దేశవీరుల హస్తములందు మెరయుచుండెను. ఉక్కు సేయుటలో వీరెంతో నిపుణతవహించియున్నారు. దీనికి చిన్నినిదర్శనము జూపెదము. ఢిల్లీవద్ద 'కుతుబుమినారు' పేరుగల యొక ఉక్కు స్తంభముగలదు. ఈ స్తంభములోని యుక్కుమహాత్త్వమేమోగాని 1500 యేండ్లనుంచి యెండలకు యెండుచు వానలకు నానుచున్నను గూడ కొంచెమైనను తుప్పుపట్టుటలేదు. ఇట్టి స్థితి పలువురకు గొప్పవింతయై పరిణమించెను. తుదకు జనరలుకన్నింగుహాం (General Cunningham) దొరగారీ స్తంభములోని దొక చిన్న యుక్కుముక్కనరికించి డాక్టరుముర్రె (Dr. murray) దొరచేత శోధింపించెను. ఇంకొక శకలము డాక్టరు పెరిసీ (Dr. Parecy)గారిచే శోధింపబడెను. ఇద్దఱు

డాక్టర్లుగూడ చక్కగాపరిశీలించి అన్యలోహసంపర్కముచే నావంతయు దూషింపబడని నిష్కల్మషమైనట్టి చక్కని యుక్కుముక్కలని నిర్ణయించిరి. 1851,1862 సంవత్సరములందుజరిగిన ప్రదర్శనములో సనాతనార్య ఖడ్గములు ప్రదర్శింపబడినప్పుడా యుక్కునుచూచి పలువురాశ్చర్యపడిరి.

"It is still for the entrinsic merit of their steel that they are most highly praised.

(ఈఖడ్గములలో మున్ముందు ఉక్కుయొక్క పరిశుద్ధతయే స్ఫుటముగా గనుపడుచుండుటచే మిక్కిలి పొగడబడుచున్నవి.)

సనాతనార్యఖడ్గముల సునిశితత్వము పారసీగ్రంథములందు చాల చోట్ల నుతింపబడియున్నది. తుదకది వారిలో సామెతగా పరిణమించెను. "సబామొలాకా"యను ఫారసీగ్రంథములో, దగ్గర చుట్టములు ద్రోహముసేయుట హిందూదేశపుకత్తులచేత చేయబడ్డ గాయములకంటే బాధాకరము.అతనిమాటలు హిందూదేశపుకత్తులకంటే పదునుగానున్నవి. 'వాడు హిందూదేశపు కత్తివేటువలె బదులిచ్చెను.' అనుచు నీప్రకారముగా వాడుకలో సామెతగా మారినది. లోహపరిశ్రమయం దింతనైపుణ్యముగలిగినట్లు సాక్ష్యముల జూపితిమి. ఇంకశిల్పముల కొంచెము విచారింతము.

ఆసేతుహిమాలయముగల దేవాలయములు హిందువుల శిల్పనైపుణిని ప్రకటించుచున్నవని మాచదువరు లెఱుంగుదురు. ఇంతియేగాక జావా సుమత్రాది ద్వీపములలోని దేవాలయములుసైతము కడు విచిత్రముగా నున్నవి. బోరబొడూరు దేవాలయమువంటి దీలోకములో నింకొకటిలేదట, అట్లే ప్రేమబాణములోని గుడికూడ కడువింతగానున్నట్లును ప్రపంచములో నిట్టిది తాను జూచియే యుండలేదనియు (Sir. St. Raffles) సర్సటంఫర్డురాఫిల్సు గవర్నరు చాటించుచున్నాడు. ఇవి యుండనిమ్ము. సమస్త విచిత్రదాయకములగు గుహాలయము లున్నవి. కొండలలో తొలువబడిన దేవాలయము, గర్భగుడులు, వంతెనలు, మేడలు, మెట్లు. స్తంభములు, సావళ్లు, విగ్రహములు, ప్రతిమలు, సర్వము కొండలోనే తొలువబడినవి.మానవునకు శిల్పనైపుణ్య మెంతయున్నను యిట్టి యసాధ్యవస్తునిర్మాణము సేయజాలునా ? యని కొంచెము పాశ్చాత్యపండితు లబ్బురపడియున్నారు. (Dr. Griffath) డాక్టరు గ్రీఫితుగారు స్వానుభవ మిట్టువ్రాయుచున్నాడు:—

During my long and careful study of the caves, I have not been able to detect a single instance where a mistake has been made by catting away too much stone for if once a slip of this kind occured it could only have been repaired by the insertion of a piece.

(చిరకాలము శ్రద్ధతో నీ గుహాలయశిల్పమును పరీక్షించితినిగాని యదేమివిచిత్రమో యొక్క చోటనేనియు శిల్పకారు డెక్కువరాతిని పొరపాటునం దొలిచినట్లు తప్పు నాకు దొరకనేలేదు ఏలయనగా, నట్లు తప్పు నేసియుండిన వేరొకరాతిముక్క యతుకు వెట్టవలెనుగదా! అది జరుగకుండనే గుహాలయములు తొలచబడినవి.)

ఇట్టి యపూర్వమును అమానుషమును అగు కౌశల్యముండుటచేతనే గాబోలు కొందఱఖండవిద్వాంసు లీగుహాలు మానవనిర్మితములు గావనియు, భగవద్రచనలోనే యిట్లు తయారై పోడమియుండెనేమో యనియు సందేహపడుటకు సాహసులై యుండిరి. పోనీ మానవునివల్ల కాజాలకుండిన కాజాలకుండుగాక. ఈవిద్వాంసు లీశ్వర రచనయందైనను యిట్టివి సంభవములే యని నమ్మకలిగినందుకు మాకు సంతోషముగా నున్నది. ఇట్టిగుహాలు సనాతనార్యశిల్పనైపుణికి ప్రత్యక్షనిదర్శనములుగావా?

వాణిజ్యము-ధనము.

ఆర్యుల వాణిజ్య మతిపురాతనము. క్రీస్తుపుట్టుటకు 3000 యేండ్లక్రిందటికాలమునకె "బెబిలియోనా"లో దూరభాగున రాజ్యము సేయుచుండగా హిందూదేశము "బెబిలియోనా"తో సముద్రాంతరముగా వ్యాపారము సేయుచుండెను. ఇది యించుమించుగా కలికాలప్రారంభము. ఆనాటికే వాణిజ్యము చుక్కలం జూచుచుండెను. ఓడలనిర్మించుటలో నార్యులు చాలవర కారితేరియున్నారు. వంగదేశపాలకుండగు సింహాపుడు తనకుమారు నెక్కించిపంపినపడవలో 700 మనుష్యులుగలరు. యువరాజగు విజయునిభార్యను సింహాళమునకు గొనిపోయిన యోడలో 800 మనుష్యులుండిరి. సముద్రవణిజజాతకములోని పడవలయందు వేయిజనులు వెళ్లియున్నట్లు వ్రాయబడియున్నది. ఇంత పెద్దయోడల నానాటికే యార్యులు నిర్మించగలిగిరి. క్రీ॥శ॥ 23 A. D.లో కొందఱు హిందువులు బయలుదేరి సముద్రముమీద తుపానుతగిలి జర్మనీదేశ

మునకు కొట్టుకొనిపోయిరి. పూర్వమీ దేశము సమస్తఖండములతో వ్యాపారము జరుపుచుండెను. క్రీ॥పూర్వము 1000 B.C. లో సాలమన్ (Soloman of Isriel) హీరంరాజులు(Hiram of Tyre)రాజ్యముసేయు నప్పుడు ఇండియానుండి సరకులు తెచ్చుటకు పడవలపంపిరి. 'అఫీరు' దేశమునుండి నెమళ్లు, యేనుగుదంతములు, బంగారు, వెండి, రత్నములు, చందనము మొదలగు సరకులా పడవలలో పంపబడినవి. ఈ 'అఫీరు' దేశమెక్కడిదోయని పలువురు తర్కించుచున్నారు. కాని నెమళ్లు మొదలగునవి యాఫ్రికాలో లేకుండుటచేతను,యేనుగుదంతముగూడ నచ్చట దొరకనందువల్లను 'ఆభీర' మాఫ్రికాలోనిదికాదు. ఇంకెక్కడనున్నది? హిందూదేశమూలోగల 'ఆభీర' జాతికిచేరినదిగ్నె యుండవలెను. ఇంతియగాక చక్కెర, రంగుగుడ్డలు, సుగంధద్రవ్యములు, నీలి, తగరము, సెల్లాలు, రత్నములు, యుక్కులు,మిరియములు,మొదలగునవి యన్నియు యెగుమతి కాబడుచు వచ్చెను. 'రోము' రాజ్యముయొక్క సనాతన వైభవము మహోన్నతదశయందున్న రోజులలో సైత మార్యనిర్మితము లగు సామగ్రులు రోమన్ రాజాస్థానములందు ప్రతిరోమన్ యింటియందుగూడ వెలుంగుచుండెను. పరదేశవస్తువు లీనాడు మనదేశము నెట్లుముంచి తేల్చుచుండెనో యానాటి కార్యవస్తుసమూహము లే దేశములోజూచినను పొర్లిపోవుచుండెడివి. వ్యాపారప్రతినిధు లన్నిఖండములందుగలరు. నాటి కొక్కరోమురాజ్యమే ప్రతిసంవత్సరము సరుకుల కిమ్మతుల క్రింద ఇండియాకు కోటిసిస్టరులు (సుమారు 2 కోట్లరూపాయలు) చెల్లించుచుండెను. కొన్ని కొన్నిసంవత్సరములలో 6 కోట్లరూపాయిలు కూడ చెల్లించబడినవి. పిటోల్మీలు రాజ్యముసేయునాటికే రేవులో 125 సరుకులపడవ లొకనాడునిలిచియుండెనట. ఈజిప్టు,అరేబియా,బెబిలోనాతో వ్యాపారమధికముగా జరుగుచుండెడిది. ఈజిప్షియనులలో పెద్దలు చనిపోయినప్పుడు శవముపై డక్కా సెల్లాలముసుగు వేసిగాని భూస్థాపన సేయుటలేదు. రోమనులుమాత్ర మొక్కరే యిన్నికోట్ల ధనము ప్రతివర్షము సెల్లించుచున్నచో యితర దేశము లెన్నెన్నియో యీవిధముగా నెంతధనము చెల్లించుచుండినవో గదా! ఇంతవ్యాపారమే లేకున్నచో సింధునదిలో నేవేళజూచినను 40,000 యోడ లాడుచుండవలెనా? ఇట్టి వ్యాపారమునందు ప్రాముఖ్యత వహించినది కళింగదేశము.

కళింగరాజులు సింహాసన మారోహించుటకు పూర్వమే చక్కని వాణిజ్యపద్ధతును, సముద్రమార్గమును నేర్చుకొనుట యాచారమై పరగుచుండెను. ఆర్యావర్తము ప్రాయికముగా నీజిప్టుదేశముతోడనే గాక ఆఫ్రికాలోని జాంజిబారు, రెడ్‌సీ(Red Sea)నద్దగల చాలపట్టణములతోను వర్తకము సేయుచుండెను. ఇట్లే చీనా, జావా, జపాన్ మొదలగు దేశములతో గూడ వ్యాపారముండెను. చోళదేశాధీశులకు గొప్ప నౌకాదళముగలదు. ఆనాటి కిప్పటివలె యోడలకు పేర్లుండెను. పెరిప్లసుకాలము నాటికే బందరులో జరిగెడి వాణిజ్యవైభవము వర్ణింపబడియున్నది. తరువాత 1666 A.D. లో టవర్నరు(Tavernor)దొర తానీషా రాజ్యము సేయుచుండగా యిండియాకువచ్చి తానీషాకు కొన్నిరత్నముల నమ్మినప్పుడుగూడ బందరు రేవునుండి యోడ లసంఖ్యాకములుగా బెంగాలు, అరకాన్, పెగ్గు, సైయాం, సుమత్రా, మడగాస్కరు (ఆఫ్రికా) దేశములకు సరుకులతో సాగిపోవుట తాను చూచినట్లు వ్రాయుచున్నాడు.

ఇంక సింహళముతో వ్యాపారము చెప్పనక్కరలేదు. గ్రీసుచరిత్రకారులు వచ్చినప్పుడు సిలోను(Ceylon) ద్వీపమునకు సింహళమనుపేరింకను రాలేదు. ఏలయనగా గ్రీసుచరిత్రలలో క్రీ॥శ॥ పూర్వం దీనిని టాప్రాబన్ దేశమని పిలిచిరి. 'టాపీ' అనగా ద్వీపము. 'రాబన్' అనగా రావణుడు. కావున 'టాప్రాబన్' అనగా రావణద్వీపమనియర్థము. క్రీ॥శ॥ పూర్వము 550 B. C. లో వంగదేశాధీశుడగు విజయుడీద్వీపము జయించి తనతండ్రి (సింహపుని) పేరు దీనికొసంగెనని మహావంశగ్రంథములో వ్రాయబడియున్నది. ఇట్లు సనాతనార్యావర్తము సమస్తప్రపంచకమునకు తనయొక్క సరుకులనమ్ముచు ననన్యవైభవము ననుభవించినట్లు స్పష్టమగుచున్నది:—

రోమనులు ప్రతిసంవత్సరము సరుకులఖరీదు క్రిందచెల్లించిన కోట్లకోట్లధనము నిదివరకే వ్రాసియుంటిమి. అయ్యో! ఇంతడబ్బిండియాకు యేటేట పోవుచున్నదేయని పెద్దప్లీనీ(Elder Pliny)కడుచింతపడి కట్టా! యీరోమన్‌దొరసానుల షోకుకోస మెంతసొమ్ము పరదేశములపాలు సేయుచున్నామో గదా యని దూరుచున్నాడు సనాతనార్య దేశములోని సంపదలు గణనాతీతములు. ధన మెచ్చటజూచినను పొర్లాడుచుండెను. క్రీ॥శ॥పూర్వము కొంతకాలమీసింధు దేశములో కొంచెము పశ్చి

యూనసామ్రాజ్యములో లీనమైయుండినరోజులలో రెండుకోట్లవరకు బంగారుకప్పము చెల్లించుచుండెనట. ఆర్యావర్తసంపదగాదా పరరాజులకు కన్నుకుట్టుపుట్టించి దండయాత్రలకు పురికొల్పి తెచ్చినది? పారికులుడు, బచ్చుడు,సమరీమసురాణి,సీరసురాజు,అలెగ్జాండరు వీరందఱకుగూడ హైరందవసంపద నోరూరజేసినది.తుదకక్కటా మహమ్మదుగజనీకిగూడ మనోరథముపుట్టించినది గజనీచేసిన గజిబిజి గనుగొన్న దేహాము వణఁకును. దేవాలయములు నేలమట్టమైనవి. విగ్రహములు పగలఁగొట్టబడి యందున్న మణులు తస్కరింపబడినవి. ఇంక నేమేమియో గావింపబడినవి. ధనము గోతములలో కట్టి యొంటెలమీఁద వేసి దోచుకొనిపోబడినది. బంగారు మణులు హిందూదేశమునందు సమృద్ధిగానుండెను. రోమనుచక్రవర్తి జూలియసుసీజరు(Julius Ceasar)బ్రూటసు (Brutus) తల్లికిసమర్పించిన ముత్యముల సరము, క్లియోపత్రా (Cleopatra) యొక్క చెవులపోగులును గూడ నిండియానుండి పంపబడెను. కోహినూరుమణి (Kohi noor) మనదేగదా! ప్రపంచకములోని మణులకెల్ల మణిరాజమియ్యదియేసుమీ! ఇట్లే మన దేశమునుండి పిట్టు (Pitt) రత్నముగూడ ఫ్రెంచిరాజులపాలయ్యెను. అది యిప్పటికిని ప్యారిసులోగలదు. దానియొక్క నేటి కిమ్మతు రు 72,00,000;కోహినూరరత్నము రు 21,00,000. ఇంతకుమించిన రత్నములే లేవు. ఈరత్నములు మన హిందూదేశజనితములు. కావున సనాతనార్యసంపద గణనాతీతమై యుండెను. ద్రౌపదివంటి యువతీమణుల సొగసుందనము కీచకులవంటి దుర్మార్గులను ద్రోహమునకు పురికొల్పినట్లుగా ఆర్యావర్తసంపదగూడ మహమ్మదుగజనీ,తైమూరులెక్,నాదర్షా మొదలగు క్రూరుల కెందఱకో దుర్బుద్ధులు పుట్టించినదిగదా! తుదకర్థమనర్థమై పరిణమించెను. కాని, సంపదలయొక్క రాకపోక లీశ్వరాధీనములు.

### శాస్త్రములు, కళలు.

వేదములు, వేదాంతములు, షడంగములు, షడ్దర్శనములు, ధనుర్వేద, మాయుర్వేదము, బీజగణితము, క్షేత్రగణితము, సంగీతము మొదలుగాగల సర్వశాస్త్రములం దార్యజాతి కపూర్వమగు పరిణతి సమకూరినది ; గాని యొక్కొక్కదానిని వేర్వేర నిరూపించి తచ్ఛాస్త్రానుగత కౌశల్యమును వర్ణించుటకు మా కవకాశము చాలదు.

సమస్తశాస్త్రములం దగ్రగణ్యములు, వేదములు, వేదాంతములుగదా! బ్రహ్మజిజ్ఞాసయందు వీరుసంపాదించిన పరిపూర్ణతను యేజాతియున్నా గడించియుండలేదు. ప్రపంచమునందలి గ్రంథము లన్నింటిలో నుపనిషత్తులు కడు శ్రేయస్కరములనియు, తన జీవితకాలమం దానందమొసంగి మరణకాలమునందు శాంతి నొసంగుననియు, షోపెనహారు (Schopenhaur) పేరుగల జర్మనీవిద్వాంసు డుద్ఘోషించుచున్నాడు. మానవునికెంతయో విజ్ఞానవైరాగ్యము లమరియున్నగాని బ్రహ్మజిజ్ఞాసాపథమందు కాలు కదలజాలదు. బుద్ధి మెదల్పజాలదు. ప్రజల కన్నవస్త్రములుండవలెను. దేశమునందు శాంతి సంపద లుండవలెను. బుద్ధులైహికసుఖలోలుపములు గాకుండవలెను. అట్టిజనులకే సాధనసంపన్నజనితమైన జిజ్ఞాస జనించును. ప్రొద్దుపొడిచినది మొదలుకొని ప్రొద్దుక్రుంకువరకు పొట్టబుజానగట్టుకొని పొరలాడు దౌర్భాగ్యులకు జిజ్ఞాస కవకాశమే సర్వశూన్యముగదా? బ్రహ్మజిజ్ఞాసలో నార్యులు పరిపూర్ణముగా సమస్తసంశయముల ఛేదించియున్నారు. ఆర్యులు సహజముగా వేదాంతులని మోక్షమూలరు ప్రకటించుచున్నాడు. సమస్తదేశములందు వ్యవహరింపబడు మతసిద్ధాంతములన్నియు వేదాంతములందు గలవు. వాటి నన్నింటిని పూర్వపక్షము గావించుకొని యద్వైతము సిద్ధాంతము గావింపబడియున్నది. ఇతరదేశములనుండి విద్వాంసు లిండియాకరుదెంచి వేదాంతము చదువుకొని పోవుచుండెడివారు. గ్రీసులో డిమిత్రసు (Demetrius) యను భూస్వామి తనసర్వస్వమును మిత్రులకు వ్రాసియిచ్చి "నేనార్య బ్రాహ్మణులమధ్య చచ్చెద" నని బయలుదేరి యిండియాకు వచ్చెను. ఇట్లే సర్వశాస్త్రములయందు గూడ పరిణతినిగడించిరి. ఆయుర్వేదమునందు సుశ్రుతము, చరకము, జగద్విఖ్యాత గ్రంథములు. ఈరెండు గ్రంథములను బెగ్డాడుకలీఫా 950 A.D. సంవత్సరములో నరబ్బీబాషలోనికి తర్జుమా సేయించెను. 531 A.D. లో నోషర్వాన్ రాజునకు సమకాలికుండగు బొరుజోయాసాహెబు యిండియాకువచ్చి వైద్యము నేర్చుకొనెను. చరకము, సుశ్రుతము, వాగ్భటములు మూడును టిబెటుబాషలోనికి మార్చబడినవి. కలీఫాహారునల్ రషీదు (Kalif Hareen al Rashid) నకు శరీరములో జబ్బుచేసినప్పుడు మన దేశమునుండి 'మంకు' డను వైద్యుని తీసుకొనిపోగా నాతడు కలీఫాను రోగము నయముచేసెను. ఆరో

జులలోనే యాతనిచే చరకము పారసీభాషలోనికి మార్చబడెను. సాలీడను యింగ్లోకవైద్యుడు చిరకాలము హరూన్ రాజ్యము సేయునప్పుడు బాగ్దాదులో నివసించి తుదకు పాలెస్టైను యీజిప్టులు చూచిపోయి యీజిప్టులో చనిపోయినందున యచ్చటనే సమాధిగట్టిరి. వైద్య మిండియానుండి బయలుదేరి యరేబియాకేగి యచ్చటనుండి క్రమక్రమముగా యూరోపునకు బ్రాకినది. ల్యాటిన్ భాషలోనున్న వైద్యగ్రంథములందున్నైతము చరక మనేకపర్యాయము లుదాహరింపబడియున్నది. గ్రీకు వైద్యులుగూడ హిందూవైద్యమునే యవలంబించిరి. ఆక్టీరియను, ఈటను, యను గ్రీకువైద్యులు త్రిఫలప్రకరణ మవలంబించియున్నారు. గ్రీకు వైద్యులకు పాముకాటు నయముసేయుట తెలియనందున యలెగ్జాండరుచక్రవర్తి పాముకాటు నయముసేయగల హిందూవైద్యుల తనయాస్థానమం దుంచుకొనుచుండెను. ఇట్లే గణితశాస్త్రములయందు పరిశ్రమగావింపబడినది. జ్యోతిశ్శాస్త్రము విషయమై యిదివరకే కొంచెము వ్రాసియుంటిమి. దానియందుగూడ నపూర్వకౌశల్యము కనుపరచబడినది. విస్తరించివ్రాసినచో వేఱొక గ్రంథమగునని విడువవలసివచ్చినది.

నేటికి నాగరికతాసంపన్నమైన యీయుగములో నెన్నెన్నియో విచిత్రముల కండ్లజూచుచున్నాము. ధూమశకటములు, మోటారుబండ్లు, టెలిఫోనులు, టెలిగ్రాములు, వాయువిమానములు, ఇంకనిట్టివిచిత్రములు వేలకువేలుగలవు. యుద్ధభూమియందున్నైతము జర్మనులచే విషవాయువులు, దూరశతఘ్నికలు మొదలగు విచిత్రము లెన్నియో నేటికి వెలయింపబడినవి. చదువరులారా! మనయార్యులకుగూడ వాయువిమానములు, దూరశతఘ్నులు గలవని చెప్పిన నమ్మెదరా! నమ్మరుగదా! అవన్నియు పుక్కిటిపురాణములని త్రోసివేయుదురుకాబోలు! పోనీ యిప్పటికి 50 యేండ్లక్రిందట నెవ్వరైన వాయువిమానముల విషయమైగాని, నమ్మోహన వాయువిషయమైగాని మీకుచెప్పిన మీరునమ్మియుందురా? నేడుకండ్లారచూచుచున్నాము గదా? భారతయోధులచే ప్రయోగించబడిన నమస్కార, కుశల, బాణముల నమ్మెదరా? అట్లే మానవుడు పాశ్చాత్యనాగరికతా వ్యామోహమునందు మునింగి సనాతనార్య విజ్ఞానవైభవమును సంశయపథమందుత్రోయ సాహసించుచున్నాడు. కాని సనాతనార్యులు పిచ్చివారుకారు. వారుగడించిన వైభవములో సహస్రాంశ

మింక నీపాశ్చాత్త్యులచేత గణింపబడియుండనేలేదు. సముద్రముమీద యుద్ధముసేయు విద్య సనాతనార్యులకు క్రొత్తవిద్యగాదు. ఏలయనగా రామాయణకాలముననే 500 యోడలతో కైవర్తకులు శత్రుసైన్యము నడ్డగించినట్లున్నది. మనుస్మృతియందుగూడ నౌకాయుద్ధము లుదాహరింపబడినవి. ఈనాటికి ధనుర్వేద మంతరించినందున మనకీ నిర్భాగ్య దశ వచ్చినది. ఆర్యుల శరకౌశల్యము వర్ణింప నలవికాదు. బాణములు యంత్రముక్తములు, హస్తముక్తములు, ముక్తాముక్తములు, అని పలు తెఱంగులుగలవు. అందులో నొకరకపు బాణములు లక్ష్యము తప్పిపోయిన తిరిగి విలుకానికి వచ్చిచేరునట. ఇది మనకసంభవముగా తోచునేమోగాని నిజమునకు దూరముగాదు. చాలమంది యీవిచిత్రము నిటీవలవరకు నమ్మలేదు. గాని ఆస్ట్రేలియాలో "భూమరంగ" మని పిలువబడు బాణము లిట్టివేయనియు, నిప్పటికిగూడ గలవనియు ప్రొఫెసరు విల్సన్ వ్రాయుచున్నాడు. ఇంక నాగ్నేయాస్త్రములెట్టివో విచారింతము. సురేకారము,గంధకముచేర్చి సేయబడు తుపాకిమందును సనాతనార్యులెఱుంగుదురు. దీని నాధారముసేసికొని యనేకరకములగు యాగ్నేయాస్త్రములు భార్గవుల యాధిపత్యముక్రింద నిర్మింపబడినవి. ఇవి హస్తముక్తమయినచో బాంబులు (Bombs) యంత్రముక్తమైనచో దూరశతఘ్నులు (Machine Guns) కానోపును. కొందఱు దీని నికనమ్మకపోదురేమో ? కండ్లారజూచివ్రాసిన చరిత్రకారుల వ్రాత లిచట జూపెదము.

"The Brahmins were fighting at a distance with lightning and thunder". (Themistius)

(బ్రాహ్మణులు దూరమునుంచి పిడుగులను, మెరుపులను శత్రువులపై వెదజల్లుచు యుద్ధముగావించిరి.) (తెమిస్టసు)

ఆర్యులయొక్క యాగ్నేయాస్త్రములను స్వయముగా రుచిచూచిన యలెగ్జాండరు చక్రవర్తి యింటికిపోయి అరిస్టాటిల్ (Aristotle) కొక యుత్తరము వ్రాయుచు,

"నాసైన్యము హిందూదేశములో దావాగ్నిసన్నిభంబులగు యస్త్రములలో ముంచివేయబడెన"ని జాలితో వ్రాసియున్నాడు.

ఇంతియగాక ఫిలోస్ట్రాటసు (Philostratus) చరిత్రకారు డిట్లు వర్ణించియున్నాడు:—

"Should an enemy make war upon them they drive him off by means of tempests and thunders as if sent down from Heaven. The sages remained unconcerned spectators until the assualt was made when it was repulsed by fiery whirl winds and thunders which being hurled from above dealt destruction on invaders". (Philostratus)

(విరోధులెవ్వరేని వారిపైకి యుద్ధమునకునచ్చినచో యాకసము నుండి జార్చినట్లు తుపానులను, పిడుగులను, శత్రువులపై వెదజల్లి తరిమివేసెదరు. శత్రురాజులు ముట్టడించునరకు బ్రాహ్మణఋషీశ్వరులు నిశ్చింతగా జూచుచుండి, వారు ముట్టడిసాగించినవెంటనే నిప్పుల సుడిగాడ్పులను, పిడుగులను, మింటినుండిగురిపించి వారల నాశనముగావించి పారద్రోలియున్నారు.) (పిలోస్ట్రాటసు)

ఈ ఆగ్నేయాస్త్రములు యెక్కడ బగులవలయునో యక్కడనే బగులును. ఎప్పుడు బగులవలయునో యప్పుడే బగులును. ఈ పిడుగుల ధ్వని 10 కోసులవరకు వినంబడునట. ఒకానొకవిధమగు యగ్నిగోళము గాలిలో నెగిరిపోవుచు నింతటిధ్వనిసేయునట. ఇట్టియంత్రములే పూర్వము కోటలబురుజులపై నెక్కించబడినట్లు రామాయణాదిగ్రంథములు సాక్ష్యమిచ్చుచున్నవి.

నారీమణులయొక్కనింపను నగలెట్లు పెట్టబడి యలంకరింపబడునో యట్లే యయోధ్యకోటపై నుహత్తరములగు యుద్ధయంత్రములు స్థాపించబడినవి. ఈశతఘ్నులు యినుముచే చేయుబడి యొక పెద్దచెట్టుబోదెను బోలియుండును. ఇదియంతయు మన పూర్వుల రణకౌశల్యమును చాటుచున్నది.ఇంతియగాక నేటివర కితరులచేకనుగొనంబడని దింకొకటి గలదు. గ్రీసుచరిత్రకారులు కేవలము వారుచూచినంతవరకు సూచించిరేగాని యేమిటో చక్కగా కనుగొనలేకపోయిరి. (Ctesias, Elian, Phelostratus) టీసియసు, యెలియాన్, పిలోస్రాటసు ముగ్గురు చరిత్రకారు లొకతైలమును వర్ణించుచున్నారు. ఈతైలమును దూరమునుంచి కోటగోడలపైనను, పట్టణములపైనను చిలకరించినచో కోటలు బ్రద్దలగుటయేగాక యీయగ్నిచల్లార్చ వీలుకాదట. యోధులను దహించుటయేగాక వారలచేతిలోని ఖడ్గములనుగూడ కరిగించివేయునట. ఇట్టితైల

మింకను పాశ్చాత్యజాతులు తయారుచేయనే లేదుగదా! ఇట్లేసమ్మోహన విషవాతాస్త్రములు నిర్మింపబడినవి. వీనిని చాలకాలమువఱకు పాశ్చాత్యులు కనుగొనజాలకపోయిరి. గాని 1915 A D. జరిగిన భయంకర జర్మనీ యుద్ధములో శాస్త్రజ్ఞులచే ప్రయోగింపబడినవి. జర్మనీ సమ్మోహనాస్త్రప్రధాన మార్యసమ్మోహనాస్త్రముకంటె నింకను కొంచెము తక్కువయే సుమా!

" It enveloped the enemy in an atmosphere of poisonous gases filled with awe striking shadowy shapes and with awful sounds". (Col Olcott)

(భయంకరములగు పులుల సింగముల బొబ్బరింతలతోడను భీకరాకృతులగు ఛాయాప్రతిరూపములతోడను నిండినట్టి విషవాయువితానములో (ఆర్య) సమ్మోహనాస్త్రము శత్రువుల ముంచివేయును.

ఇట్లే వాయువిమానములుగూడ పూర్వమార్యులచే నుపయోగింపబడుచువచ్చినట్లు సాక్ష్యములుగలవు.

"They could navigate the air. Not only navigate it but fight battles in it like so many war eagles". (Col Olcott)

(ఆర్యులు గాలిలో ప్రయాణము సేయగలరు. ప్రయాణముసేయుటయే గాక గ్రద్దలవలె గాలిలో యుద్ధములు సేయగలరు.)

ఇట్లే యింకెన్నియో నిదర్శనము లార్యసనాతనవైభవమును వేనోళ్లచాటుచున్నను మనకు నమ్మకము చిక్కకున్నది.

పాశ్చాత్యవిజ్ఞాన మింకను కొన్ని విచిత్రముల కనుగొనవలసియున్నది. సర్వదాహకతైలము తయారుకావలసియున్నట్లిదివరకే వ్రాసియుంటిమి. ఆధునిక నాగరికతవల్ల మానవుని కన్నిసౌకర్యములు లభించినవి. కూరుచున్నచోటనుండి లేవకుండగనే సమస్తలోకవ్యవహారములు చక్కబెట్టగల పరికరము లబ్బినవి. టెలిఫోనులు, టెలిగ్రాములు, వైర్లెసు టెలిగ్రాములు, వాయువిమానములు, రైళ్లు, మోటార్లు, నింక వేలకువేలు సాధనములు కనిపెట్టబడినవి. సనాతనార్యుల కివి తెలియనివికావు. ఇన్ని యసాధ్యము లాచరింపగలిగిన ప్రస్తుత మానవుని మేధాశక్తిసైత మార్యమేధతో సరితూగవలెనన్నచో నింకను చాలకార్య

ము లాచరింపవలసియున్నది. గాలిలో విమానములెగిరినచాలదు. మానవుడు రెక్కలపిట్టవలె గాలిలోనికెగసిననే తప్ప సనాతనార్య మేధాప్రతిభ కించుమించు కనుచూపుమేరకు పాశ్చాత్యశక్తి సమీపించజాలునేమోగాని వేరు రాదు. మానవుడు గాలిలో యీదునన్న నమ్మెదరా? ఎట్లునమ్మగలరు? వాయువిమానముల విషయమై 50 యేండ్లక్రిందట చెప్పినప్పుడు పుక్కిటిపురాణములనుచు త్రోసిపుచ్చియుండలేదా? నేటికి కండ్లచూచితిరిగదా. అట్లే మానవుడు గాలిలోపల నీదుటగూడ మన మనుమలో మునిమనుమలో చూచెదరుగాక.

ఏలయనగా గాలిలోపిట్టవలె నీదుకొనిపోవుట మన యార్యులెఱుంగుదురు. హనుమంతుడు సముద్రము లంఘించలేదా? సైంధవుడు, ఘటోత్కచుడు మొదలగువారు గాలిలో కెగయలేదా? ఉషాదేవి చెలికత్తె గాలిలో నెగసి యిాజిప్టునుండి యిండియాకురాలేదా? రావణుడు సీతనెత్తుకొని గాలిలో పోలేదా ? ఇవన్నియు పుక్కిటిపురాణములని మన్నాక్షేపించెదరు గాబోలు. ఇవి సత్యములేయని మేము మువ్వాటికి చాటగలము. ఏలయనగా మానవుడు గాలిలోని కెగురుట పాశ్చాత్యుల కింకను తలకెక్కలేదుగాని మనపూర్వులకు తెలియును. ప్రొఫెసరు విల్సన్ (Professor Wilson) తనస్వానుభవ మిట్లువ్రాయుచున్నాడు:—

"A Brahmin appeared to sit in the air wholly unsupported to remain so sitting on one occasion for 12 minutes and on another occasion for 40 minutes."

(ఒకానొక బ్రాహ్మణుడు గాలిలో నిరాధారముగా కూర్చుని వ్రేలాడుచుండెను. మొదటితూరి యాతడు 12 నిమిషము లట్లు గాలిలో వ్రేలాడెను. రెండవతూరి 40 నిమిషము లట్లే గాలిలోకూర్చుండి క్రిందికిదిగెను.)

క్రీ॥ శ॥ పూర్వము 300 యేండ్లకే అలెగ్జాండరుతోగూడ నిండియా కరుదెంచిన (Onisicritus) అని సిక్రిటను చరిత్రకారుడు తాను జూచిన యోగుల నతివిచిత్రముగా వర్ణించియున్నాడు అలెగ్జాండరు తనవెంట "కళ్యాణ" యోగిని కొంపోయెనేగాని యాతడు యీజిప్టుచేరగనే యేకారణములవల్లనో యలెగ్జాండరుఅనుమతినివడసి యగ్నిప్రవేశము గావించెను. ఇంకొకచోట యోగులచర్య నిట్లువర్ణించియున్నారు.

"Suddenly he still retaining his sitting posture rose perpendicularly into the air to the height of two cubits and then floated in the air without the motion of a single muscle like a cork in still water".

(అకస్మాత్తుగా నాయోగి కూర్చున్నవాఁడు కూర్చున్నట్లే నిటాలున గాలిలో నిలువెడెత్తు కెగసెను. అట్లుచట నిలువుడెత్తున గాలిలో కూర్చుండి నిలకడనీటిపై జీలగబెండీదుపట్లుగా నొక్క యవయవమైనను కదల్చకయే గాలిలో నీదుకొని పోనసాగెను.)

ఆనీసిక్రటసు, ప్రియసు దొరలు 'ఈయోగులు కండ్లు పోగొట్టుకొనకుండ నిర్నిద్రులై సూర్యునిపై దృష్టులునాటి జాములకొలది యెట్లుందురో విచిత్రముగానున్నద'నుచున్నారు. రాణారంజితుసింగు రాజ్యముసేయురోజులలో నొకయోగిని పెట్టెలో పెట్టి భూస్థాపనము గావించి యుంచిరి. 40 పగళ్లు, 40 రాత్రిళ్లు గడచినతర్వాత రాణాయున్న, రాణాయొక్క మనుమఁడును, సర్దాలున్నా, జనరల్ వెలటం, కెప్టెన్ వేడి, డాక్టరు మాగ్రగరు యను ముగ్గురు జాతిదొరలును కలసి మహావైభవముతో భూస్థాపనసేసినచోటికేగి పెట్టె తీయించి తెరచిచూచినప్పుడు యోగి నమస్కరించి మాట్లాడెనట. తత్క్షణమే కోటగోడలనుండి ఫిరంగులు కాల్చబడెను. రాణారంజితుసింగు తానే స్వయముగా యోగిమెడలో బంగారుగొలుసు తగిలించెను. ఈచరిత్రమునంతయు ప్రత్యక్షముగా కండ్లారజూచిన ముగ్గురు జాతిదొరలలో నొకఁడగు డాక్టరు మాగ్రీగరు (Dr. Megreger History of Sikhs) తన సిక్కులచరిత్రలో వ్రాసి యున్నాఁడు.

చదువరులారా ! జీలగబెండు నీటిలో నీదినవిధముగా గాలిలో మానవుఁడీదెడికాలమువచ్చుట యసంభవమా? పాశ్చాత్యవిజ్ఞాని యింత వరకు యెదుటనున్న వస్తువులలో గలట్టిశక్తిని గవేషించి కనుగొనుచున్నాఁడేగాని తనలోనున్న మహాత్తరశక్తి నెఱుంగజాలకున్నాఁడు. అది గూడ నెఱింగినచో నింకతరువాత రావలసినవిచిత్రము మానవుఁడు గాలిలోని కెక్కుటయే సుమీ!

మనసనాతనార్యులయం దింత సామర్థ్యమున్నను జాతిద్వేషకలుషితుఁడగు యేపాశ్చాత్యచరిత్రకారుఁడో 'మీపూర్వు లడవిమృగము

లని చెప్పినంతమాత్రముననే పాశ్చాత్యవ్యామోహాంధులై పిచ్చివ్రాత లు పాకశాలలో నారిపోసినప్పు డమాయకత్వముచేతన్రావి వానినే నిజ మని నమ్మి యాధునికులలో మనవారు చాలమంది యాత్మగౌరవమును సమూలముగా ధ్వంసము గావించుకొని చెడిపోవుచున్నారు గాని లాస్టు సర్జన్' నిష్పక్షపాతముగా నెట్లు వ్రాయుచున్నాడో చూడుడు.

(మనకింకను గోచిపెట్టుకొనునంతటి తెలివి తేట లుదయించక పూర్వమే, యార్యులసామ్రాజ్యవైభవము చుక్కలజూచుచుండెను.)

ఇదే యభిప్రాయమును వైద్యశాస్త్రవిషయమై వ్రాయుచు (Dr. Firnell) డాక్టరు ఫర్నెల్ దొర ఇట్లు వెల్లడించి యున్నాడు:—

" Hindu Physicians were unrivalled in all branches of midicine at the time when the Britons were savages and used to go abaut quite naked. " Dr Furnell

(బ్రిటీషువారు రవవిమనుష్యులవలె గోచీలైనను పెట్టుకొనక చేత గాక దిగంబరులుండిన రోజులకే హిందూవైద్యులు సనుస్తవైద్యశా ఖలయందు దక్షులైనట్టియు యసదృశంబైనట్టియు విజ్ఞానమును సంపా దించి తేజరిల్లుచుండిరి.) (డాక్టరు ఫర్నెల్)

ఆర్యవిజ్ఞానవైభవములు నింతవర కెంతో క్లుప్తముగా వ్రాసియు న్నారము. వారలవిజ్ఞానము, వారివైభవము సాటిలేనిదనియు,నిరూపిం చితిమి. ఇంక మాగ్రంథమును పైప్రకరణముతో నుపసంహరించెదము.

---

# వే ద భూ మి.

## 13-వ ప్రకరణము. ఉపసంహారము.

చరిత్రపరిశోధనము మిక్కిలి గౌరవపాత్రమగు పరిశ్రమ. సర్వ కాలములయందు నయాగరనము సంతతతరంగములుగా ప్రవహించు హృదయము నైదున్యన కొల్లావశ్యకమని శాస్త్రకారులు నిర్ణయించిరో యట్లేచరిత్రపరిశోధకులకు జాతిద్వేషరహితమైనట్టి నిష్పక్షమచిత్తముండి తీరవలయును. లేకున్న మానవునకు సహజమగు స్వజాత్యభిమానమిళిత మైన పరజాతిద్వేషము కొంతవర కడుగడుగున కడ్డుపడి సిద్ధాంతము

లన్నింటిని వక్రీంపసేయును. సర్వవిధముల కాలుష్యవిహీనమైన చిత్త వృత్తిగల విద్వాంసుడుగాని చరిత్రమును శోధింప నర్హుడుకాజాలడు.

చరిత్రపరిశోధనమునందు మనవార లంతగా శ్రద్ధవహించి పరిశ్రమ సేసియుండలేదు. ప్రప్రథమునందు కొందఱు పాశ్చాత్యవిద్వాంసులు హిందూదేశమునకు వచ్చి చక్కగ సంస్కృతభాష నభ్యసించి వేద, శాస్త్రపురాణాదుల నవలోకించి విచిత్రములగు సారాంశముల నిష్కల్మషములగు మనస్సులతో పెల్లగించి లోకసంగ్రహార్థమై వారివారి సిద్ధాంతముల లోకమునందు ప్రకటించిరి. ఇట్టి విద్వాంసులలో మోక్షమూలరు (Professor Maxmuller) పండితు డగ్రగణ్యుడు. ఈపండితుడు వెలువరచిన సిద్ధాంతము లివి:—

1. ఆర్యు లందఱికంటె సనాతనమయిన జాతివారు.
2. వారినుండియే మిగిలినజాతు లుద్భవించినవి.
3. వారి విజ్ఞాన మనాదివైభవము గలది.
4. వారి సంస్కృతభాష సర్వభాషలకు మాతృభాష.

ఇంక నిట్టి సిద్ధాంతములు చాలగలవు. కాని మనకింతవరకే ప్రసక్తములుగాన వీనినిమాత్ర ముదహరించితిమి. ఈపై సిద్ధాంతములను వారు ప్రకటించినవెంటనే తక్కుంగల విద్వాంసులకు మిక్కలి యాగ్రహము పుట్టినది. కడుపులోనుండి యుబికివచ్చు దురభిమానమును దాచజాలక "నాగరికతయే యెఱుంగని హిందూదేశమా నాకు జన్మస్థానము? హైందవార్యులు మొరటుజాతులే, వారిలోనున్న రక్తమా మానాడులలో పారునది" యని యెక్కుడి రౌద్రముబూని మోక్షమూలరు మొదలగువారిని తిట్టసాగిరి. ఇట్టి దురభిమానులం దగ్రగణ్యుడు యిసకు టైలరు (Isac Tayler) ఇతడు తన ఆర్యోత్పత్తియను (Origen of Aryans) గ్రంథములో:

He has asserted that the same blood flows in the veins of English soldiers as in the vice of dark Bengalees. Iage 5.

More mischivows words have seldom been uttered by a great Scholar,

(కారురంగుగల బంగాలీబాబుల దేహములందున ప్రవహించునట్టి రక్తమే యాంగ్లేయయోధుల శరీరనాళములందున్నూ పారుచున్నదని చెప్ప సాహసించినాడు.)

(ఇంతకంటే పోకిరికూతలను విద్వాంసులలో నెవ్వండు నింతవర కుచ్చరించియుండలేదు.)

ఔరా! యెంతటిరోషము కలిగినది. ఇదేవిధముగా నీతని సర్వ సిద్ధాంతములు దురభిమానముచే వక్రించిపోయినట్లు సూచదువరులు ఎఱింగియే యున్నారుగదా ! ఇట్టివారు చరిత్రపరిశోధనమున కిష్ఠు లగుదురా? వీరివల్ల తత్వనిర్ణయ మావంతయు కాజాలునా! ఏసిద్ధాంత మును ప్రతిపాదింపదలచినను స్వజాత్యభిమాన జాతిద్వేషములు ముల్లు కర్రలవడి పొడిచిపొడిచి బుద్ధిని కలుషితము గావించి పెడదారిని ద్రొక్కించును. ఇట్టిచరిత్రకారులలో 'మిల్లు' (Mill) దొర పరమపండితుడు. సంస్కృతభాషయందు సూర్యునకు 30 పేర్లు, చంద్రునకు 20, గృహ మునకు 20, రాతికి 6, ఆకుకు 5, కోడికి 10, కాకికి 9 శబ్దములుగలవట. ఇది భాషయొక్క నీచత్వమును సూచించునట. భాషయొక్క సమృద్ధి సంపదల సూచించదు గాబోలు. ఆర్యులు నోటిమాటలమీద నప్పు లిచ్చుట వారి విజ్ఞానవిహీనతను ప్రకటించుచున్నదట, వారి సత్యవాక్య ప్రియత్వమును చాటుటలేదుగాబోలు? కొండలనుండి తొలచబడినగుహా లయములు నాగరికతావాసనయే యెఱుంగని యార్యులచే నిర్మింపబడి నవనుట కేవల మసంభవములట; సృష్టిలోనే యట్లవతరించి యుండవలె నట, ఈజిప్టులోని పేరుమేడ (Pyramids) లాకసమునుండి జారి యిండి యాలోని గుహాలయములు కొండలలో నారునీరునెఱుంగకయె మొల చినవిగాబోలు, హిందువులు ప్రాయికముగా వేదాంతపరిశోధకు లగుట చేత వారిమూఢత్వమును సూచించుచున్నదట. ఏలయన పనిపాటలు చేతగాక యెందులకుకొరగాని నిర్భాగ్యులకుదక్క వేరెవ్వరికిని వేదాంత పరిశోధనపై బుద్ధి ప్రసరింపజాలదట, అతీంద్రియవిద్యాశోధనయనునది పరిణతధిషణావికాసమునకు నిదర్శనము కాదుగాబోలు. చదువరులారా? ఇంతకంటె కుంటిసిద్ధాంతములను మీరెచటనైనను కనివిని యెఱుంగు దురా? ఇట్టిసిద్ధాంతములకు మన మబ్బురపడ నక్కరలేదు.

This is the creation of Mills diceased uniagination its tendency is will. (Prof: Wilson)

(ఇది మిల్లుదొరయొక్కచచ్చుబడి కుళ్లిబారిన తెలివితేటల ప్రభా వము. దీనిఫలితము కడుహానికరము.)

The whole of this reveen......is full of of serious defects arising from invetesald prejudices and imprefect knowledge.

He has elaborated a portrait which has no resembeance whatever to the original and which almost outrages humanity.

(ఈచరిత్రగ్రంథమంతయు బలవత్తరమగు జాతిద్వేషముచేతను, అసమగ్రమగు తెలివితేటలచేతను నిబిడీకృతమైయున్నది. అసలునకే కోశమునందును సరిపోలనట్టి యొక్కహైందవవిగ్రహము నీచరిత్రకారుడు వ్రాసియున్నాడు. ఇయ్యది సర్వమానవజాతులగౌరవమును సమూలముగా కలుషితముగావించి సామాన్యమానవాళినిగూడ నుద్రేకింపజేయుచున్నది.) (ప్రొఫసర్ విల్సన్)

The book which I consider most mischivous and nay which I hold responsible for some of the greatest misfortunes that have happend in India is mills History of India.

**Prof Max Muller.**

(ప్రపంచకములోని గ్రంథజాలములలో మిక్కిలి పోకిరిదైనట్టిదియు, నేటికి ఇండియాలో సంభవించిన విపత్తులకు మూలకారణమైనట్టిదియు నగు గ్రంథము మిల్లుదొర హిందూదేశచరిత్రయేసుమీ!)

(మాక్సుమూలరు)

కావున మనము విచారపడ నక్కరలేదు. పాశ్చాత్యవిద్వాంసులే యాతనిని చక్కగా చీవాట్లువెట్టినారు.

ఇంతకును మూలకారణము వేఱేయున్నది. అనాదికాలమునుండియు సర్వనాగరికతా సంపన్నమైనను, సర్వవిజ్ఞానకళా శోభితమైనను, సర్వప్రపంచకమునకు మూలకారణభూతమైనను, స్వాతంత్ర్యభూషితముగాక నేటికి దారిద్ర్యదూషితమై వేదభూమి బీదభూమి యగుటచే పరదేశీయులు తమకు, తమవిజ్ఞానమునకు మూలస్థాన మార్యావర్తమని యంగీకరింపజాలకున్నారు. మనుజులయందున్న దుర్బలగుణములలో బీదవారిని తమవారినిగా నంగీకరించకుండుట యొకటి. ధనసంపన్నులెంత దూరబంధువులైనను కాకున్ననుగూడ తత్క్షణమే మేము తాతసహోదరుల మనుచు నిముషములో చుట్టరికము కలుపుకొందురు.

ఏమండీ! మాయూరిలో పౌరోహిత్యముసేయు పాపావధానులుగారు మీకేమిగావలెను? వారుగూడ మీయింటిపేరుగలవారేనే యని

ప్రశ్నించినవెంటనే "రామరామ! యెబ్బెబ్బె! వారికిని మాకును దశరాత్రాలుగూడా లేవు స్నానసంతోనరే" యని బదులుచెప్పెను. కావుననే లోకములో బీదవారలయొక్క నిర్భాంధన్యమును ప్రకటించుట మానవులకు నైజమునిగదా వ్రాసితిమి. అట్లే యీబీదబారిన వేదభూమియొక్క యపూర్వసనాతనవిజ్ఞానమును కెవ్వడు చూచిచూచి సమ్మతించగలడు? ఓమహానుభావా! "దారిద్ర్యదోషో గుణరాశినాశీ" యని ఢంకాగొట్టి చాటినట్టి నీకెంత లోకానుభవమున్నదోగదా!

## వేదకాలము

మున్ముందువచ్చిన పరిశోధకులచే కొన్నిసిద్ధాంతములు ప్రకటించబడినది. అందార్యులే మూలపురుషులనియు సంస్కృతభాషయే మూలభాషయనియు నిర్ణయించబడినది. కాని తరువాతవచ్చిన విద్వాంసులీసిద్ధాంతముల సప్రమాణముగా ఖండించినట్లు నటించి వారి కనుకూలమగు కొన్నికొన్ని రాద్ధాంతములు బయలువెట్టిరి. ఇండియా మూలభూమి కాదనిరి. ఇండియనులకుగూడ మూలభూమి వేరే యింకొకటి యుండవలె ననిరి. సంస్కృతభాష మూలభాష కాదనిరి. సంస్కృతభాషకుగూడ తల్లియగు నింకొకభాష యొకటి యుండితీరవలెననిరి. ఈ రెండు ప్రమాణరహిత సిద్ధాంతములు ప్రసరించినకొలది యార్యులకు ఆర్యభాషలకు పూర్వపరిశోధకులొసంగిన ప్రాముఖ్యత నశించినది. ఇంక నీబీదభూమిని సింహాసనమునుండి క్రిందికిలాగిరి. "ఏదోభూమి, ఏదోభాష"కై వెదకుటకు శోధకులందఱారంభించిరి. సనాతనార్యగ్రంథములగు వేదములు, యవెస్టాలు, వారియనుకూలతర్కమున కడ్డమైనందున వేదములు బ్రాహ్మణులు తప్పుడు వ్రాతలనియు, (Forgeries of Brahmins those vile pausts) యవస్టాలా నోట నానోటనుబడి ఎంగిలిబడ్డవనియు నొక్కపెట్టున గెంటివేసిరి. ఇంకనెన్నియేని యపసిద్ధాంతములు వెలార్చవచ్చును. చేతికడ్డమా! నోటికడ్డమా! కావుననే (Cambridge university History of India Vol. I) క్రేంబ్రిడ్జికళాస్థానపరిషత్తుచే వ్రాయబడినహిందూదేశచరిత్రము మొదటిభాగమునం దిట్టిసిద్ధాంతములు యథేష్టముగా యేకరువువెట్టబడినవేగాని (37-42) యాపుటలలో నొక్కనిదర్శనమైనను సూచించబడలేదు. ఎట్లు సూచించగలరు? స్వచ్ఛందసిద్ధాంతములకు ప్రమాణములు గలవా? వేదములను, యవెస్టాలను నెట్టివేసిన

తరువాత "భాషాజనని" నొకదానిని నిర్మింపవలెనని గుపంగి కలగూర గంపగా సర్వభాషలుపిసికి ముద్దజేసి దానిలో నొక "సర్వభాషామాత" బొమ్మగావించిరి. ఇట్టిసర్వభాషామాతయొక్క నిర్మాత యీభాషలో నొక చిన్నకథవ్రాయుట దుస్సాహసమని ప్రసిపుచ్చిరి. ఇంతవరకా 'ఏకోభాష' దొరకనేలేదు. ఏనాటికి దొరుకునో పరమేశ్వరుడే యెఱుంగగలడు. హిందూదేశ మాదిమవిజ్ఞానసంపన్నమగు దేశమని యంగీకరించుటకు మనసొప్పక చరిత్రపరిశోధకు లింక నెన్నాళ్లాడెదరో చూతము.

Truth to tell however, we are not yet ready to fix the site of the original home. Before this can be done many factors as yet imperfectly known must be more completely ascertained. Encl: Britt: P 498

(నిజమునకింకనుసనాతనార్యప్రధమనివసతిని నిర్ణయింపజాలకున్నాము. తన్నిర్ణయమున కింకనుసానుకూలపరిస్థితు లనేకము లుదయించవలసియున్నది. ఇప్పుడు మనకు తెలిసినవిషయములు చాలవరకపర్యాప్తములు.)

ఆర్యులయొక్క మూలస్థానమును మూలభాష నెఱుంగుటకు నింకప్రబలతరములగు పరిస్థితు లుదయించవలెనట ఉదయించుగాక. మన ముదాసీనులవలె వారిప్రయాసము చూచుచుందుముగాక.

ఆధునికతాపాదన (Modernisation)

పాశ్చాత్యపండితుల మేధాశక్తి 6000 సంవత్సరములనుమించి వెనుకకు తిరిగి చూడజాలకున్నది. గావున సర్వవస్తుసముదాయమీ యాఱు వేలయేండ్లకు లోపల నిమిడ్చి తర్కించుకొనవలసివచ్చినది. అంతియగాక కొందఱకు సనాతనవస్తువులు నిన్నమొన్నటివని తర్కించుటయందధికకుతూహలము పుట్టినది. వేదములు క్రీ॥పూర్వము 1500 సంవత్సరములకు వ్రాయబడినవట, రామాయణభారతాదులు నిన్ననేటివట, ఋగ్వేదము ముందు బుట్టెనట, ఇతరసంహితలు, బ్రాహ్మణములు, ఉపనిషత్తులు క్రమముగాపుట్టినవట, ఇట్లేమేమో యథేష్టముగా సిద్ధాంతములను ప్రతిపాదించి సర్వవేదజాలమిటీవలదని నిర్ణయము గావించియున్నారు. ఇట్లు సర్వవస్తుజాలమునకును సనాతనత్వమును నిర్మూలించి యాధునికత్వము నాపాదించు వీరితర్కములచే (Mr. Justice Telang) టెలాంగు విద్వాంసుడు విసికి వేసారి ఇట్లువ్రాయుచున్నాడు:—

These foregone conclusions...(are) doing damage to its antiquity. To borrow Chelleng worths language "they dream what they desire and believe their own dreams"...What right has he to express or feel "likings"... I feel bound to lodge my humble but emphatic protest on this present occasion.

Mr. Justice Telang.

The tendency of most European scholars and antiquarians is to modernise every being Hindu. Prof: Bhandarkar.

(ఇట్టి యభేష్టసిద్ధాంతములచే మన గ్రంథములయొక్క సనాతనత్వమును నాశనముగావించిరి. పలువురుచెప్పుసామెతకు కోడుగా కావలసినప్రకారము కలగందురు కలగన్నప్రకారము నమ్ముచుందురన్నట్లున్నది. ఇది యశాస్త్రీయమగు చిత్తవృత్తియని మేముచెప్పనక్కరలేదు. వీరిట్లు నిర్ణయించుట కెవ్వరధికారమొసగిరో తెలియదు. ఇట్టి సిద్ధాంతములక్రమములని నేనిప్పుడు నాప్రబలతిరస్కారమును ప్రకటించవలసి వచ్చినదని వ్రాసియున్నాడు.)

ఇట్లే పాశ్చాత్యవిద్వాంసులు మనగ్రంథములకు ప్రాచీనతను మాయించిరి. వేదములు 1500 B.C. లోనివైనచో నంతకుమున్నె భారతయుద్ధకాలమునాటికే వేదములుండలేదా! అప్పటికీవైభవము లుండలేదా! వేదములోని కొన్నిమంత్రముల పరీక్షించినచో వేదములు క్రీ.శ. పూర్వము 4000 సంవత్సరములకుండదగిన పరిస్థితుల ప్రకటించుచున్నవని (Prof: Jacobi) జాకోబి పండితుడు నిర్ణయించి యున్నాడు. అనగా సూర్యుడాకాలమునందు ఫల్గునీనక్షత్రమునందున్నట్లును, తత్కాలమునాటికి సంవత్సరాది ఫాల్గుణమాసములో నేవచ్చినట్లును వ్రాయబడియున్నది.యిట్టి కాలచక్రస్థితిపుట్టి నీకస మిప్పటికి 4000 సం. కావలెను. ఇట్లెన్నిపర్యాయములు సూర్యుడు ఫల్గునిలోనికి వచ్చిపోయెనో తెలియదు. ఇది యెన్నవతూరియో యెఱుంగుటకు వీలులేకున్నది. ఏలయనగా ఈ మన్వంతరమున ఇది ౨౮-వ కలియుగమైనప్పుడు కాలచక్రమందు సూర్యుడు ఫల్గునిలోనికివచ్చుట సుమారు 28-పర్యాయములైనను జరిగియుండవలదా, పోనీ! వానినన్నింటి నసంబద్ధములని విడిచినను కడపట జరిగినట్టి యీగ్రహస్థితి యిప్పటికి 4000 యేండ్లక్రిందట బుట్టియుండవలెనుగదా! అప్పటికైనను వేదములుండకపోయినచో వేదమంత్రములం దీయభిప్రాయము కేవల మసంభవముగదా?

ఇంతయేల వేదములో సృష్టిక్రమముగలదే! దాని గతియేమి కావలెను? ప్రథమోదయము, ప్రథమవృష్టి మొదలగునవి కండ్లారజూచినట్లు వర్ణనలుగలవే? వానిగతియేమిగానోపును ? అబద్ధములందుమా? కానేరదు. ఏలయన నేటికీపాశ్చాత్యులు కనిపెట్టనిదికూడ నింతియేగదా! ఇట్టి యాదిమకాలిక స్థితిగతు లెట్లు వేదములోనికివచ్చి యవతరించగలిగినవో విచారించవలసియున్నది:—

ఇట్లుండ మాచదువరుల కింకొక యపూర్వవినోదమును వెల్లడించెదము. వేదములలో సనాతనకాలస్థితివర్ణన లుండుట యనునది వేదములు నిన్నమొన్నటివని తర్కించుటకు గొప్ప ప్రతిబంధకమైనందున పాశ్చాత్యవిద్వాంసులయొక్క యాధునికతాపాదన సిద్ధాంతముల కంఠమునకు కత్తెరలై పరిణమించుట తటస్థించినది. కావున వారెట్లును గుక్కత్రిప్పుకొనజాలక వేదములుమాత్రమే ఇటీవలివనియు, నందువర్ణింపబడిన సందర్భములుమాత్రము కడుపురాతనము లనియు, నట్టిసందర్భములు తండ్రినుండి కొడుకునకు బోధింపబడుచు వంశపారంపర్యముగా దిగివచ్చినవనియు చెప్ప సాహసించిరి. ఇది తాత్కాలికమునకు నిజమేయని మేముగూడ నంగీకరించితి మనుకొందము. వేదము లలేఖ్యము లగుటంజేసి యామ్నాయములై తండ్రినుండికొడుకున కవతరించుచు వచ్చెననియు సమ్మతించితిమి. అట్లగుటంజేసి వేదములలో చక్కగా కండ్లతోజూచినట్లు వర్ణింపబడిన సృష్ట్యాదివిచిత్రముల నేత్రపర్వముగా తిలకించ గలిగినట్టి కడుపుచల్లని భాగ్యశాలియగు తండ్రి యెవ్వండైన నొకడుండ నక్కరలేదా? అట్లెవ్వరైన నొక యాదిమదంపతు లుండిననే గదా వారు జూచి తమ కొడుకునకు జెప్పి పారంపర్యముగా నిట్టి విజ్ఞానము నవతరింపసేయగలరు. లేకున్న నేటికాలమునకు శాస్త్రవేత్తలకు గూడ నంతుపట్టని సృష్ట్యాదిప్రక్రియలను వేదఋషు లెట్లు తెలుసుకొన గలిగిరి?

అదియునుంగాక తండ్రినుండి కొడుకున కీవిజ్ఞాన మవతరించినదని చెప్పుటచే కొడుకున కాతనితండ్రి, యాతనికాతనితండ్రి, యాతనికాతని తండ్రి చెప్పుకొనుచు వచ్చిన యీతండ్రికొడుకుల చాలునకు మొదలుండజాలదు. విత్తుమొదలా? చెట్టుమొదలా? అన్నట్లు పరిణమించినది. కావున తర్కమున కనవస్థాదోషము తగిలినది. ప్రపంచకముయొక్క ప్రారంభవైభవముల జూడగలిగిన యాదిమపురుషుడు మానవమాత్రుడగుట యసంభవముగాన పరమేశ్వరుడని చెప్పవలయును.

కావుననే వేదము లనాదులంటిమి. అపౌరుషేయము లంటిమి. కాలము పరబ్రహ్మస్వరూప మంటిమి. ఈప్రకారముగా సర్వ మనిర్వచనీయమనంటిమి. దీని కింతవర కాయాసపడి స్థాపించితిమి. కావుననే యిక ముందు వేదపురాణాదులకు కాలనిర్ణయమును సేయ సాహసించుట కట్టిపెట్టి మాగ్రంథసారాంశముల క్రోడీకరించెదము.

## సారాంశములు.

ఆర్యావర్తమును సర్వజాతుల కాదిమభూమిగా నంగీకరించుటకు మనసొప్పక క్యాస్పియన్ తీరము మూలస్థానమని యంగీకరించిరి. మేమిది వరకే మధ్యయేషియాసిద్ధాంతములచర్చించుచు నిట్టితర్కములఖండించి యుంటిమి. అయిన నింకపూర్వపక్షసిద్ధాంతములు కొన్నిగలవు వానిని చర్చించి ఖండించిన గాని గ్రంథము నుపసంహరింపజాలము.

హైందవార్యులు బాక్ట్రియానుండి వలసవెడలి హిందూదేశము నాక్రమించుకొనిరనుటకు పాశ్చాత్యులు కనుపరచిన పేలవకారణములు.

పూర్వపక్షసారాంశములు.

౧. టర్కిస్థాన్‌లో పాతిపెట్టబడిన తావులు:—సీర్ దొర యీ సిద్ధాంతపితామహుడు (Sir aniel spien) ఇతనికి టర్కిస్థాన్‌లో కొన్ని శాసనములు దొరికినవి. ఇంకేమున్నది తారణోపాయము లభించినదని చంకలెగరవేసినాడు. ఆశాసనములో టర్కిస్థాన్‌లోని కొన్ని తావులు కాటకముచే విసర్జింపబడినట్లును, తత్క్షామమునుండి జనులు బయలు వెడలి నానాదేశములకు పోయినట్లును వ్రాయబడియున్నదట. ఈజాతియే యిదేవిధముగా నిండియాకేగి యాక్రమించుకొని యుండవలెనని చెప్పుచున్నాడు. కాని సూక్ష్మపరీక్షగావించగా నీశాసనములు క్రీ॥ శ॥ పూర్వము 100 B. C. నుంచి క్రీ॥ శ॥ తదనంతరము 900 A. D. వరకు గడచిన కాలమునకు సంబంధించినట్లు తేలినది. ఇట్టి శాసనములెట్లు ప్రమాణములగును? క్రీ॥ శ॥పూర్వమే సుమెరియను, సిరస్, యలెగ్జాండరుకాలమునాటికే సర్వవైభవోపేతమై దనరారినట్లు మనకు ప్రబలప్రమాణములు వేలకువేలుండగా వానినన్నింటినిమరచి క్రీ.శ. పూర్వము 100 B. C. లో వలస లారంభించినట్లుగ నంతకుముందుగూడ జరిగి యుండనోపునుగదా? ఈశాసనములు మధ్యకాలపరిస్థితుల సూచించునే గాని సనాతన కాలస్థితినిగాని, ప్రథమవలసలనుగాని సూచింపగలవా?

ఇట్లే పూర్వకాలమునందుగూడ జరిగియుండవలెనని యూహింపదగదు. ఎట్లనిన కాటకములచే దేశత్యాగముగావించి పరదేశములకేగుట హిందూదేశములోనుండి యంతకుముందే యారంభించినది. అట్లగుటంజేసి హిందూదేశమునుండియే మొదట సర్వజాతులు వలస వెడలినట్లుచెప్పిన తప్పేమిగలదు? క్రీ. శ. పూర్వము (100 B. C.) "అరకోసిసా" (అర్యకోశ) దేశమునకు హిందూదేశమునుండి వలసపోయినవారలంత అచ్చట తమస్థావర మేర్పరుచుకొని దానికి "తెల్లహిందూదేశము" (White India) యని పేరు పెట్టుకొనిరి. ఇది నిదర్శనముగాదా! ఇంతియగాక యానాటి యార్యసామ్రాజ్యము "ఆర్య" ఆర్యకోశ పరోపనిషదం(Aria Arachosia Paropanisadai) దేశములవరకు వ్యాపించినట్లు చరిత్ర నిదర్శనములున్నవే వానిగతి యేమిగావలయును?

౨. అసురవాణీపాలుని భాండాగారము. 700 B.C:— వాణీపాలు డనునది యార్యనామధేయమేగాని యసురశబ్దముండుటంజేసి యాతడు పారసీకజాతివాడు కావలయును. ఈతని భాండాగారమునందున్న గ్రంథములలో సూర్యశబ్దము, మరుత్ శబ్దము, హిమాలయము మరికొన్ని కొన్నిశబ్దములుండెను. ఇతడు 'కాశీతు' జాతివాడు 'కాశతు' జాతివారి దైవతములు పేర్లును సంపూర్ణముగా నార్యజాతీయములే. పైన మేము దహరించిన కారణములే దీనికి సమన్వయించి ఖండింపగలవు. ఇదిగూడ తగినంత ప్రమాణముగాదు. ఏలయన క్రీ. శ. 700 B. C. కాలమునకు మునుపే హిందూరాజులా ప్రాంతదేశముల పాలించుచుండిరి గదా! ఇంకేమి కావలయును?

3. బోగాజుకొయిశాసనము. క్రీ. శ. పూ 1400:—ఈశాసనము 1907 సంవత్సరమున కప్పడోసిసా దేశములో (ఏషియామైనరు) హ్యూగో వింక్లరు (Hugo Vinckler)యను జర్మనివిద్వాంసునకు భూమిలో దొరికినది. ఈశాసనమునందలి భాష యేమో తెలియుటలేదు గాని యందు 'ఇంద్ర, వరుణ, నాసత్య' శబ్దములుగలవు. దీనిని పట్టుకుని పలువురుప్రాకులాడిరిగాని యిది క్రీ. శ. పూర్వము 1400 B. C. కాలమునాటికే కాని యంతకంటె పురాతనముకాలము నాటిదిగాదు. అంతకుముందే యిండియానుండి పారసీకులు తరిమివేయబడినట్లు నిదర్శనములున్నవి. వారి దైవతములు చాలవరకు హిందూదైవతములేగదా! ఈశాసనము పారసీకులదో తత్సంబంధజాతిదో లేక యిండియానుండి యచ్చటికి వలసపో

యిన యార్యశాఖకు సంబంధించినది కాగూడదా? అదియునుంగాక నీశాసనమునం దా దేవతలు భూషింపబడిరో దూషింపబడిరో తెలుసు కొనుట చాలదుర్లభమయ్యెను. ఏలయనగా నందులోనిభాష తెలియరా కున్నది. ఆర్యదైవతముల పూజించెడి పారసీకాదిజాతులు వేదకాలము నకే నచ్చటికేగిరిగాన యీశాసనము వారలదిగా నోపును. ఇట్లుండ డబి స్థాకపత్రములో హిందూరాజులు బాక్ట్రియాలో క్రీ. శ. పూ. 5000 యేండ్లకాలమునాటికే రాజ్యము సేయుచుండలేదా! ఈ శాసనమా హిందూరాజులదై యుండును. కావున 'బోగాజుకాయి' శాసనమంతగా మనకు సహాయకారి కాజాలదు. కాని పలువురు దీనినే పట్టుకుని యేమే మోరాద్ధాంతముల పెళ్ళగింప ప్రయత్నించుటకడంగడుహాస్యాస్పదము.

౪. టెలలు అమర్నా లేఖలు:—1746 B.C:—ఈలేఖలు 1746 B. C. నుంచి 1180 B. C. వరకుగలవు. ఈలేఖలయందు హిందూరా జులపేర్లుగలవు. ఈరాజు లుత్తర మెసపటోమియాలో రాజ్యముసేసిన "మిటాని" జాతివారు (Mitanis) ఇందుదహరింపబడిన పేర్లు చాల వరకు వికారముజెందినను యార్యనామము లని స్పష్టముగా తెలియు చున్నది. మూడుపేర్లుగలవు (1) ఆర్తతముడు (2) తస్రటుడు (3) సుతా ర్ణుడు "ఆర్తతముడు"=ఆర్యతముడు అర్ధధాముడు తస్రటుడు=దశరథుడు సుతార్వాడు=సుధార్ణ్వుడు ఈలేఖలుగూడ మనకంతగా సహాయకారులు గావు. ఏలయనగా హిందూరాజులా ప్రాంతదేశముల రాజ్యముసేయుట కారంభించి యంతకుముందెన్నెన్నియో శతాబ్దములైనవి.డబిస్థాకపత్ర సందర్భములకీ రాజనామధేయములను పుష్టికరములుగదా. ఇంతమా త్రముచేతనే హైందవార్యు లచ్చటివారని చెప్పుటకు వీలులేదు.

౫. దండయాత్ర 2500 B.C:—హైందవార్యు లిండియాకు బా క్ట్రియానుండి వలసవచ్చిరని వ్రాయుచు నట్టివలస 2500 B. C. లోజరి గినట్లు ప్రకటించియున్నారు. ఇయ్యది స్వైరసిద్ధాంతమగుటచే పాశ్చా త్యవిద్వాంసులు ప్రమాణము కనుపరచజాలక యేదోపుర్రెకు దోచిన ట్లుగా వ్రాసినప్పుడు మనమెట్లు దాని ఖండించగలము. (Cambridge University History of India Vol. I) కేంబ్రిడ్జివారి హిందూదేశ చరిత్రలోని 89,40,41,42 పుటలజూచిన నీదండయాత్రలు దురుహాకల్పి తములనియు, ప్రమాణరహితము లనియు, కేవలము నిరాధారము ల నియు మాచదువరలకే తెలియగలదు.

౬. ద్రావిడులు, బ్రాహూవీలు:—ఆర్యు లిండియా నివాసులుకారనియు, యిండియాలోని నివాసులు ద్రావిడులనియు, యీద్రావిడు లార్యులచే నోడింపబడిరనియు నింకనేమేమో సిద్ధాంతముల పుట్టించిరి. ఆర్యులచేత తరుమబడినవారై పూర్వనివాసులగు ద్రావిడులు దక్షిణ యిండియాలో డాగిరట. ఈసిద్ధాంతములు పాఠశాలలోగూడ చలామణియగుచున్నవి గాని ద్రావిడజాతివారు దక్షిణ హిందూస్థానమందేగాక యాఫ్గనిస్థానులోనున్నూ, మెసపొటేమియాయందును గూడగలరే దానికేమి కారణము? ఆఫ్గనిస్థానులోని "బ్రాహూవీ" జాతి కలదు. మెసపొటేమియాలో "సుమేరు" జాతికలదు. కావున ద్రావిడులు సైతము యార్యులవలెనే మధ్యయేషియానుంచి యిండియాకు వలస వచ్చినట్లు కొన్నాళ్లు పాటలుపాడిరేగాని తరువాత తరువాత వారితప్పు వారలకే తెలిసినది.

The assumption thsa Dravidians are aborginals is no longer tenable·

P: 42 Cambridge History of India Vol I

(ద్రావిడు లాదిమనివాసులను తర్కము నేటికి స్తమించినది.—)

కేంబ్రిడ్జి హిందూదేశచరిత్ర ౧-భా ౧.

ఆర్యులు ఇండియాకురాకముందు ద్రావిడు లిండియాలో నివాసమున్నట్లు చెప్పుసిద్ధాంతములుకట్టిపెట్టి క్రొత్తదారితొక్కి నేటికిద్రావిడపూర్వ జాతులు కొన్నిగలవని ప్రకటించసాగిరి. వీరు (Pre·Dravidians) ద్రావిడపూర్వులట. ఈద్రావిడపూర్వుల చరిత్రకూడ దురూహాకల్పితమే గాని వేరుగాదు. ఏలయనగా ద్రావిడపూర్వులకు వేరేభాషలేదు, వారి భాషగూడ ద్రావిడభాషయే గనుక వారు ద్రావిడపూర్వులు కాజాలరు. వారును ద్రావిడులే కావలయును. ఇట్టి సందర్భములందు యార్యులకాదిమనివాస మీయార్యావర్తమే గావలయును.

౭. కేశవర్ణాదితర్కములు:—కేశవర్ణతర్కములు, తలపుర్రెలతర్కములు,హాస్యాస్పదములనియు, వాటిని నమ్ముటకు వీలులేదనియు పాశ్చాత్యవిద్వాంసులే నిర్ణయించియున్నారు. గాన (108పుట)నీతర్కప్రతిష్ఠితమగు సిద్ధాంతము కేవలము దురూహాకల్పితము గావలయును. కనుక యార్యావర్తమే యార్యుల జన్మభూమి కావలయును.

౮. చక్రక్రమతర్కములు:—వలసలు చక్రక్రమమనుసరించవలె ననుతర్కముగూడ యసంభవమని (31-పుట) నిరూపించబడుటచే యార్యావర్తమే జన్మభూమి కావలయును.

౯. నదీక్రమతర్కములు:—నదీక్రమతర్కముగూడ విద్వాంసులను కొంతపొరబెట్టినది. మంత్రములలో నుదహరింపబడిన నదులవరుస వారు వలసవచ్చిన దారిని జూపుచున్నదని కొందఱు జెప్పిరిగాని దీనికి ప్రమాణములు లేకపోవుటం జేసి నమ్ముటకువీలుకలుగలేదు. ఈతర్కముగూడ దురూహాకల్పితమని త్రోసివేయబడుటచే యార్యావర్తమే యాదిమనివాసము కావలయును.

## సిద్ధాంతసారాంశములు.

౧౦. ఆర్యావర్తమాదికాలముననే చక్కని శీతోష్ణస్థితులుకలిగి నివాసయోగ్యమయి యుండుటచేతను.

౧౧. ధ్రువఖండమునుండి యార్యులిండియాకు రానవసరములే కుండుటచేతను.

౧౨. ప్రథమకాలమేఘము పురాతనార్యులచే నార్యావర్తమునందు జూడబడుటచేతను.

౧౩. సృష్ట్యాది సూర్యోదయమునుగూడ నార్యావర్తమునందే ఆర్యులు చూచియుండుటచేతను.

౧౪. ఇంద్రపరాక్రమము లన్నిటి కార్యావర్తమే ప్రథమరంగమగుటచేతను.

౧౫. సంస్కృతభాషకంటే పురాతనమగుభాష యింతవరకు లభించకుండుటచేతను.

౧౬. శ్రైడరుదొరయొక్క తరుశాఖాతర్కమునందు బలములేకుండుటచేతను.

౧౭. మధ్యయేషియానుండి యార్యులిండియాకు వలసవచ్చుటకు దారిలేనట్లు కర్జనుదొరచే నిర్ణయింపబడుటచేతను.

౧౮. పూర్వజాతుల నోడించినట్లు విజిగీష నెచ్చటను ప్రకటించి యుండక పోవుటచేతను.

౧౯. ఆర్యులు సింధు సరస్వతీ మొదలగు యార్యావర్తనదులందు యెక్కుడు గౌరవము జూపుటచేతను.

౨౦. సరస్వతీనదినుండి విపాసభయము నార్యులు వేదములో ప్రకటించుటచేతను.

౨౧. ఇండియాకు పైదేశములన్నియు (బాక్ట్రియా మొదలగునవి) మ్లేచ్ఛదేశములని చెప్పంబడుటచేతను.

౨౨. ఆర్యావర్తమే దేవభూమిగా నిర్ణయింపబడుట చేతను.

౨౩. వేదములో యింద్రుడీభూమిని తా నార్యుల కిచ్చినట్లు ప్రకటించుటచేతను.

౨౪. ఆర్యుల యజ్ఞవాటిక యార్యావర్తములోనే యున్నట్లు చెప్పంబడుటచేతను.

౨౫. సోమ మార్యావర్తములోనే జన్మించినట్లు వేదములందు నిర్ణయింపబడుటచేతను.

౨౬. సోమరసమును పారసీకులు తిట్టి తరువాత వారుపూర్వాచారపరాయణత్వ మవలంబించిసోమపానమును మొదలుపెట్టుటచేతను.

౨౭. ధ్రువరాత్రులు,ఋతువులు దేవనిర్మితములుగాక యార్యావర్తీయకాలవిభాగమే యనాదియగుటచేతను.

౨౮. హిమప్రళయము తరువాత తిరిగి యార్యావర్తమునకు వచ్చినయార్యులు ఉత్తరగిరియని హిమాలయమును పిలుచుటచేతను.

౨౯. పారసీకు లసురులనియు, ఆర్యులు దేవతులనియు చెప్పంబడుటచేతను.

౩౦. దైవతాసుర శబ్దములకు తరువాత తరువాత దూష్యార్థములు కలిగిన పరిస్థితులచేతను.

౩౧. ఆర్యస్పర్థకు యాగీయపశుహింస, సోమపానము కారణములగుటచేతను.

౩౨. పారసీకహైందవరణరంగమార్యావర్తమే యగుటచేతను.

౩౩. దస్యు, దాస, రాక్షస జాతులు గూడ నార్యజాతులేయని నిరూపించబడుటచేతను.

౩౪. వేదములోనన్య దేశనామధేయమేయగుపడకపోవుటచేతను.

౩౫. జెండవెస్టాలో మన సప్తసింధు దేశ ముదహరింపబడియుండుటచేతను.

౩౬. ఆర్యదైవతములకు నివాస మార్యావర్తమే యని నిరూపించబడుటచేతను.

౩౭. ధ్రువరాత్రులు హైందవార్యులకు క్రొత్తలగుటంజేసి భయ మిచ్చుటచేతను.

౩౮. మనదైవతముల పారసీకులు దూషించుటచేతను, ఇంద్రు నీవిధముగా దూషించి యింకొక పేరుతో భూషించుటచేతను.

౩౯. పారసీకసేనాని పలాయన ధోరణిలోని సంగతులచేతను.

౪౦. దాశరాజ సమిధములోని పరిస్థితులచేతను.

౪౧. ఆర్యావృత్తులు దేశద్రిమ్మరులకనుపయోగకరములగుటచేతను.

౪౨. ఆర్యావర్త మన్ని దేశములకంటె సనాతనవైభవముకలదై యుండుటచేతను.

౪౩. వేదజ్యోతిష మపారమగు కాలమును సూచించుటచేతను.

౪౪. ఆర్యవిజ్ఞానము ప్రపంచమునం దన్నిమూలలకు వ్యాపించి యుండుటచేతను.

౪౫. ఆర్యజాతియొక్క పరిశ్రమలను,శిల్పములను పరీక్షించినచో నవి వారి యనాదివిజ్ఞానమును చాటుటచేతను.

౪౬. వేదము లతిపురాతన గ్రంథములని సర్వజనులచే నంగీక రింప బడుటచేతను.

౪౭. ఈజిప్టుదేశవిజ్ఞానముకంటె యార్యావర్తవిజ్ఞాన మతిపురా తన మగుటచేతను.

౪౮. బాక్ట్రియా తదితరయేషియామైనరుదేశములందును,హిం దూరాజులు రాజ్యముసేసినట్లు డబిస్టాక్ పత్రము నిర్ణయించుటచేతను.

౪౯. చరిత్రపరిశోధనగావించి తమ యభిప్రాయముల వెల్లడించిన పలువురు పాశ్చాత్యవిద్వాంసుల సిద్ధాంతములచేతను.

౫౦. మా "వేదభూమి"లోని సారాంశములచేతను.

ఇంక నెన్నెన్నియో కారణములచేతను గూడ

ఆర్యావర్తమే యార్యులకు జన్మభూమియని యు,

ఆర్యులు బయటి దేశమునుండి యిచ్చటికివలసరాలేదని యు,

ఆర్యావర్తమందే వేదములు పుట్టిపెరిగినవని యు,

నిరాఘాటముగా నిస్సందేహముగా నిర్ణయింపబడినది. మామనోరథ సిద్ధి సమకూర్పబడినది.

తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

# గ్రంథకర్తృకృత గ్రంథ ప్రశస్తి.

క. శ్రీసాంబ! శంకరా! మీ, భాసురకరుణాకటాక్ష బలమునదీనిన్
వ్రాసితి నాచంద్రార్కము, గాసిఁగులిడి "వేదభూమి" గావుముతండ్రీ!.

తే-గీ. సద్బుధుండు మార్కండేయశర్మగారి
విమలప్రోత్సాహ సాహాయ్య విభవమంది
అచ్యుతుని వంశజుడు 'వేంకటాచలపతి'
రావురచియించె శివ! దీనిఁ బ్రోవుమయ్య.

క. ఈపొత్తమునకుముద్రిత, రూపమొసఁగ 'వేదభూమి' రోచులదిశలన్
జూపుస్వధర్మప్రకాశిని, నీపత్రిక శాశ్వతముగ నిల్పుము తండ్రీ.

తే-గీ. దేవనిర్మితార్యావర్త దేశమిపుడు
వివిధదుస్తర్కపంకిల విభవమయ్యె
తత్కళంకము దొలగింప దలచినేడు
'వేదభూమి' జగంబుల బాదుకొనియె.

ఉ. ఇచ్చెను "వేదభూమి" పరమేశుడు మాదగు భక్తిమెచ్చి మే
మెచ్చుటనుండియో వలసలెత్తుకవచ్చిన మాట కల్ల! మీ
వుచ్చిన శుష్కతర్కముల పుత్తెకుదోచిన పక్కినెల్లెటో
యిచ్చకువచ్చినట్లు లిఖియించి జగంబుల పారజల్లి మా
సచ్చరితంబులన్ మురికి సల్పకుడయ్య నమస్కరించెదన్.

వేదభూమి గ్రంథము - సమాప్తము.